

# శ్రీ తాళ్ళపాక అన్నమయ్య కృష్ణ శతకము



వ్యాఖ్యాత

డా. పాలెం వేణుగోపాల్, పి.హెచ్.డి.,




వ్యాఖ్యాత

**డా.పాలెం. వేణుగోపాల్**, పి.హెచ్.డి.,

ఆంధ్రోపన్యాసకులు

సెయింట్ జోసఫ్స్ జూనియర్ కళాశాల, కడప.


**2006**

# KADAPA RAAYANI ANNAMAIAH KAPPURAPU KEERTANALU

By

Dr. P. Venugopal

ప్రథమ ముద్రణ : నవంబరు, 2006

ప్రతులు : 1000

అన్ని హక్కులు రచయితవి

వెల : రూ. 150/-

ప్రతులకు :

శ్రీమతి పి. విజయ లక్ష్మీదేవి,
లక్ష్మీకుమార ప్రచురణలు,
7/383-7, భాగ్యనగర్ కాలని,
కడప - 516 002.
ఫోన్ : 08562 - 277170

ముద్రణ :

సాయి మహేష్ గ్రాఫిక్స్
ఎన్.జి.ఓ. కాలనీ, కడప.
సెల్ : 98491 40204



తిరుమల తిరుపతి దేవస్థానం

వారి

ధార్మిక గ్రంథ ప్రచురణ

ఆర్థిక సహాయ పథకం క్రింద లభించిన

సహాయంచే ముద్రితం

# అంకితం



పరోపకార పరాయణుడై

నన్నభివృద్ధి పథాన నడిపించిన

స్నేహశీలి

**కీ॥ శే॥ ఆచార్య జి. నాగయ్య గారి**

పాదపద్మములకు

**- డా॥ పాలెం. వేణుగోపాల్**

**వేటూరి సుందర రామమూర్తి,**
చలనచిత్ర గేయరచయిత,
020, సనాలీ హెవెన్స్
అమీర్‌పేట, హైదరాబాదు - 48.

హైదరాబాదు,
05-07-2006.

# అభినందన

శ్రీనివాస సాహితీ భాండాగారంలో అన్నమయ్య.

కడపరాయని కప్పురపు కీర్తనలు శృంగార రసబిందు రత్నాలు. కడప దాటి, కనుమలు దాటి కొండల నాటుకొని తిరుమలలో నెలకొన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని కడప రాయుడుగా కీర్తిస్తూ కడప మాండలీకుడైన అన్నమయ్య కప్పురపు కీర్తనలు మాలగా వేశాడు. తెలుగు సాహితికి జీవగఱ్ఱ అన్నమయ్య నెరతెనుగు పదం. ఈ కప్పురపు కీర్తనలు ప్రముఖంగా శృంగార సంకీర్తనలు. భక్తి శృంగారాలను వెవ్వేరుగా చూడని రసిక భక్తుడు అన్నమయ్య. దేహాశ్రయంగా శ్రీవారి చేత కామయజ్ఞం చేయించినవాడు అన్నమయ్య.

శ్రీ పాలెం వేణుగోపాల్ రాసిన ఈ ఉద్గ్రంథం చారిత్రికంగా, భౌగోళికంగా అన్నమయ్య ఉనికిని, మనికిని, పలుకుని, పదాలను పరిశోధించి విశ్లేషించిన అరుదైన రచన. మధ్యాంధ్రదేశం అంటే కడప మండలమని ఏనాడో శ్రీవేటూరి ప్రభాకర శాస్త్రి గారు సోప పత్తికంగా నిరూపించారు. ఈ గ్రంథం చదివితే ఆ నిరూపణ నిరాక్షేపణీయమని తెలుస్తుంది. అపారమైన అంకిత భావంతో సాగిన రచన ఇది. అన్నమయ్యవే కాక ఆయన వంశీకుల రచనల వన్నెని, వాసిని తలస్పర్శిగా శ్రీ వేణుగోపాల్ గారు ఉదహరించారీగ్రంథంలో. అన్నమయ్యగారి మాండలిక మాణిక్యాలను, పలుకుబళ్ళ పగడాలను, సామెతల స్వర్ణాభరణాలను కొల్లగా సేకరించి చేసిన రచన ఇది.

ఒక విధంగా వేణుగోపాల్ గారి ఈ రచన అన్నమయ్య జీవన సంకీర్తనా కోశమని చెప్పవచ్చు. భాషా పరిణామ శాస్త్ర విద్యార్థులకు ఈ గ్రంథం " సవిధ మేరు నగంబు" అని చెప్పక తప్పదు.

నా చిరు ఎరుకలో అన్నమయ్య సాహితీ సంప్రదాయాన్ని గురించిన వివిధ విశ్లేషణలతో కూడిన ఇటువంటి చారిత్రిక పరిశోధనా గ్రంథం వేరొకటి లేదు. అన్నమయ్య కవితలతోపాటు అతని కదలికలు, కవళికలు, చేరికలు, చెల్లుబాట్లు, దేశాటనాది కథానికలు, సంకీర్తనల టీకలు, తాత్పర్యములు ప్రోగుచేసుకొన్న పొత్తము వేరొకటి కానరాదు.

ఈ పరిశోధనా గ్రంథం డాక్టర్ పాలెం వేణుగోపాల్ గారు " చాలా నేరిచి" మనకిచ్చిన నిధానమని చెప్పక తప్పదు.

విద్వద్విధేయుడు,

(వేటూరి సుందరరామమూర్తి)

**డా॥ ఆర్. అనంతపద్మనాభరావు,**
**కో-ఆర్డినేటర్,**
**తిరుమల తిరుపతి దేవస్థానముల ప్రాజెక్టులు,**
**తిరుపతి.**

**తిరుపతి.**
**05-05-2006.**

# భక్తిరస సామ్రాట్

తెలుగు సాహిత్యంలో భక్తిరసాన్ని పండించిన కవులు, వాగ్గేయకారులు అనేకులున్నారు. శివకవితా పారమ్యంతో పాల్కురికి సోమన, మల్లికార్జున పండితారాధ్యుడు వీరశైవ కవితా వాఙ్మయాన్ని అందించారు. భవిజన దర్శన స్పర్శన భాషణాదులు నార్జించిన వీరశైవ మత ప్రచారానికి బసవపురాణము, మల్లికార్జున పండితారాధ్య చరిత్ర వంటి ద్విపద కావ్యాలు వెలయించారు. మొల్ల మధుర భక్తి పారవశ్యంతో రామాయణ కావ్యగానం చేసింది. మందారమకరంద మాధుర్యంతో పోతనామాత్యుడు ఆంధ్రమహాభాగవతాన్ని తెలుగువారికి ఆరాధ్యగ్రంథం చేశాడు. రామదాసు, క్షేత్రయ్య, త్యాగయ్య వంటి వాగ్గేయకారులు తమ సంగీత రచనలతో భగవంతుని మెప్పించారు. శివభక్తి రసావిష్టుడై ధూర్జటి కాళహస్తీశ్వరుని కొలిచి తరించాడు. ఇలా భక్త కవుల శ్రేణిలో తలమానికం తాళ్లపాక అన్నమాచార్యుడు.

అన్నమయ్యకు ఆ అలిమేలు మంగానాథుడు అహరహం ప్రత్యక్షమై 32 వేల సంకీర్తనలు ఆయన నోట పలికించాడు. ఆశ్చర్యంవేస్తుంది. ఒక్క శ్రీ వేంకటేశ్వరుని వివిధ కోణాలలో సన్నివేశాలలో, సందర్భాలలో, సంఘటనలలో దర్శించి కృతులు రచించాడు. అన్నమయ్య అలివేలుమంగాపతిని ఒక్కక్షణం కూడా ఏకాంతంగా వదలలేదు. విడువలేదు. మరువలేదు. ఆయనకు రాతిలో నాతిలో ప్రత్యక్షమయ్యాడు. అన్ని అవతారాలలోను శ్రీ వేంకటేశుడే. శ్రీ వేంకటేశ్వర ముద్రతో వెలయించిన అన్నమయ్య కవితలు ఆంధ్రజాతికి స్వర్ణనిధి.

అన్నమయ్య కీర్తనలకు సాహిత్య పరిశోధనల ద్వారా గౌరవప్రతి పత్తులు కల్పించిన వారిలో ప్రాతఃస్మరణీయులు సర్వ శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి, రాళ్లపల్లి

అనంతకృష్ణ శర్మ, గౌరి పెద్దిరామ సుబ్బశర్మ వేటూరి ఆనందమూర్తి తదితర పండితులు. రాగి రేకులలో నిక్షిప్తమైన ఆ అనర్ఘమణులను పరిష్కరించి 60 సంవత్సరాల క్రితం తిరుమల తిరుపతి దేవస్థానం పక్షాన తొలిసారిగా ముద్రణ చేయించారు. ప్రస్తుతం 29 సంపుటాలలో అవి లభిస్తున్నాయి. ఎందరో పరిశోధనా పరమేశ్వరులు ఆకృతులపై విశేష పరిశోధనలు చేశారు. అట్టి వారిలో మిత్రులు వేణుగోపాల్ ఒకరు.

వేణుగోపాల్ పరిశోధనాంశం కప్పురపు కీర్తనలైన కడపరాయని కృతులు. కడపరాయని కీర్తనలకు వివరణలు, విశేష వ్యాఖ్యలు సమకూర్చారు. అందులో భాషా సౌరభాన్ని ప్రస్తుతించారు. పలుకుబడులు, పద ప్రయోగాలు అకారాది క్రమంలో యిచ్చి వాటికి ఆకరాలుకూడా చూపారు. భాషా సాహిత్య పరిధులలో అన్నమయ్య కృతుల విశిష్టతను విశ్లేషించారు. కందువనవ్వులు, కందువలు, కందువ మాటలు - ఇలా పదప్రయోగ వైచిత్రిని ప్రస్ఫుటం చేశారు. దాదాపు 200 పదబంధాలు కష్టపడి సేకరించారు.

కడపరాయుడుగా ప్రసిద్ధికెక్కిన దేవుని కడపలోని ప్రసన్న వేంకటేశ్వర స్వామిని కీర్తిస్తూ వ్రాసిన 64 పాటలను క్రోడీకరించారు. అందులో అన్నమయ్య వ్రాసిన 54 పాటలకు వ్యాఖ్యానం వ్రాసి పాఠకులకు తనివితీరేలా విషయాలు అందించారు.

పరిశోధనలో ప్రధానంగా విశ్లేషణ ముఖ్యం. ఎంచుకొన్న పరిశోధనకు న్యాయం చేయడం ఎంచుకొన్న కవిలోని గుణరసజ్ఞ స్ఫూర్తిని వెలికి తీయడం కష్టంతో కూడినపని. అందునా 14 వేల పాటలలో తన పరిశోధనాంశానికి సరిపడే కృతులు విడమరిచి వెలికి తీయడం మట్టిలో నుంచి వజ్రాలు వెలికి తీయడమే. ఆవెలికి తీసిన వజ్రానికి సానపట్టి నగిషీలు చెక్కి ఎన్ని క్యారెట్లో తెలపడం కేవలం గుణగ్రహణ పారిణత తెలిసిన సేఠ్‌జీలకే సాధ్యం. వేణుగోపాల సేఠ్ అందులో ఘనాపాఠీ.

మొదటి నాలుగు అధ్యాయాలలో కడప చరిత్రను, దేవుని కడప ప్రాశస్త్యాన్నీ, అన్నమయ్య జీవిత విశేషాలను, అన్నమయ్య సంకీర్తనల ప్రాధాన్యాన్ని, భక్తి, శృంగార తారతమ్యాలను విపులంగా చర్చించారు. వివిధ గ్రంథాలను పరిశోధించి తన అభిప్రాయాలను భావ వ్యక్తీకరణతో ప్రస్ఫుటం చేశారు. ఐదవ అధ్యాయం పూర్తిగా కడప రాయని కీర్తనలు – వాటి వ్యాఖ్యానము. ఆరవ అధ్యాయం ఈ గ్రంథానికి నాడి. భాషా సౌరభాన్ని నలుదిక్కులా విరజిమ్మారు. ఏడవ అధ్యాయం సంగీత సౌరభ రసతుందిలం. అన్నమయ్య కీర్తనలను ఇతర వాగ్గేయకార సాహిత్యంతో తులనాత్మక పరిశీలన రచయిత చక్కగా చేశారు. అన్నమయ్య పరిశోధనా జగత్తులలో ఈ గ్రంథం ఒక అమూల్యరత్నం.

అభినందనలతో

(డా॥ ఆర్. అనంతపద్మనాభరావు)

**ఆచార్య కె. సర్వోత్తమరావు**
విశ్రాంత ఆంధ్ర ఆచార్యులు,
శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం,
తిరుపతి.

తిరుపతి.
23-03-2006.

# నీరాజనం

పదకవితా పితామహుడయిన తాళ్ళపాక అన్నమయ్య సాహిత్య వైశిష్ట్యం గుర్తించడంలో, పరిశీలించడంలో విశ్లేషించడంలో, వినూత్న సిద్ధాంతాలను అందరికి తెలియజేయడంలో ఆలస్యం జరిగిందనడంలో సందేహంలేదు. అయినా ఈ దశాబ్దిలో తాళ్ళపాక సాహిత్య గనులను త్రవ్వే కార్మికులు బయలుదేరారు. పద సాహిత్య సముద్రంలో తాళ్ళపాక వారి అస్తిత్వాన్ని రుజువు చేయడానికి గజ ఈత గాళ్ళు సిద్ధమయ్యారు. మతపరంగా, సాహిత్య ప్రక్రియలపరంగా, భాషాపరంగా తాము కనుక్కొన్న అంశాలను మొక్కలుగా నాటి పరవశించినవారు కూడా తయారయ్యారు.

ఏది ఏమయినా అన్నమయ్య ప్రత్యేకతలలో ఒకటి స్థానిక వైష్ణవాలయాల సందర్శనం, ఏతద్దివ్యదేశ సంకీర్తనలు. తొలినాటి వైష్ణవులు నాలాయిరంలోని 108 దివ్య తిరుపతులకే దండం పెట్టేవారయితే సమతాదృక్పథం గలవారు సాగర శయనుని అర్చావతారాలను దివ్య తిరుపతులుగా భావించారు. ఈ దృక్పథంవల్ల వైష్ణవం తమది అనే భావన, ఆత్మీయత రెండూ సిద్ధించాయి.

వాగ్గేయ కారులలో బహదూరపు బాటసారి అన్నమయ్య. ఆళ్వారులలో తిరుమంగై ఆళ్వారులలాగా అనేక దివ్యదేశాలను దర్శించి కీర్తించి తరించినవాడు ఈ అంశంపై డా. శివప్ప తాళ్ళపాక అన్నమయ్య సంకీర్తనలలో తెలుగునాడు అనే సిద్ధాంత గ్రంథాన్ని నా పర్యవేక్షథలో కొనసాగించాడు. ప్రస్తుతం డా. పాలెం వేణుగోపాల్, కడప రాయని అన్నమయ్య కప్పురపు కీర్తనలు ఇంకా సూక్ష్మాతి సూక్ష్మాంశాలతో ప్రకటిస్తున్న విశిష్టరచన.

అన్నమయ్య దివ్యదేశ సంకీర్తనలలో ఎక్కువ భాగం కడప మండలంలోనివే. దీనికి కారణం పుట్టిన మండలం మీది ప్రీతి కావచ్చు. దర్శించడానికి కీర్తించడానికి అనువయినవి కావచ్చు. రచయిత తన వేణువుతో సప్తస్వరాలను పలికించినట్లు వ్యాసాన్ని సప్త అధ్యాయాలుగా విభజించాడు. చరిత్రలో కడప దేవుని కడప అన్నమయ్య జీవితవిశేషాలు. పదం. పదకవిత , భక్తి శృంగారం, కడప రాయని కీర్తనలు, కడపరాయని కీర్తనల భాషా సౌరభం కడపరాయని కీర్తనలు సంగీత సౌరభం అని. దేనికది స్వతంత్రమూ.

అన్నమయ్య సంకీర్తనలకు భావవివరణ ఇవ్వడము అంత తేలికపని కాదు. గ్రామీణ భాష తెలియాలి. మాండలికపు సొగసు తెలియాలి. సామాన్య ప్రజల భావ సరళి, హావభావ ప్రదర్శనల వైఖరులు తెలియాలి. అన్నిటికంటె ఆ శృంగార సంకీర్తనలలోని ' ఆధ్యాత్మికతా రహస్యం' పట్టుకోవాలి. ఇవన్నీ తెలియకపోతే పాఠకుడు ' జారుడు కంబం' ఎక్కినట్లే. డా. వేణుగోపాల్ ఈ అంశం పట్ల చేసిన పరిశ్రమ స్వామికి అర్పించే ' నీరాజనం' లాంటిదే. అందుకే కప్పురపు కీర్తనలు అన్నారేమో. ఆ నీరాజనం కళ్ళకు అద్దుకొందాం.

అభినందనలతో

కె. సర్వోత్తమరావు

(ఆచార్య కె. సర్వోత్తమరావు)

**డా॥ యం. గోవిందస్వామి నాయుడు**
**శాఖాధిపతి, భాషాశాస్త్ర విభాగం,**
**శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం,**
**తిరుపతి.**

**తిరుపతి.**
**13-05-2006.**

# అభినందన

ఆంధ్రసాహిత్యంలో పద్యం కన్నా పదం ముందు పుట్టిందనడం నిర్వివాదాంశం పదమంటే చాలా కాలంగా ' పాట' అనే అర్థం లోకంలో రూఢి అయ్యింది. గాన యోగ్యమయినందున ఇది గేయమయింది. తెలుగులో కృష్ణమా చార్యులు రచించిన సింహగిరి నరహరి వచనములతో ప్రారంభమయిన పదసాహిత్యం తాళ్లపాక అన్నమాచార్యుల కాలం (కీ.శ. 15వ శతాబ్దం) నాటికి మూడు పువ్వులు ఆరు కాయలుగా విల సిల్లిందంటే అతిశయోక్తి కాదు. అందుకే ఆయన పద కవితా పితామహుడయ్యాడు.

అన్నమాచార్యులు తిరుమల శ్రీ వేంకటేశ్వరుని మీద రోజుకొక్కటి చొప్పున ' 32 వేల ' సంకీర్తనలు రచించినట్లు ప్రతీతి. కానీ ప్రస్తుతం 13వేల సంకీర్తనల వరకు మాత్రమే లభ్యమవుతుండగా తక్కినవి కాల గర్భంలో కలిసిపోయాయి. లభ్యమయిన సంకీర్తనలను తిరుమల తిరుపతి దేవస్థానముల వారు పరిష్కరించి ముద్రించి పాఠకులకు అందజేయడం ఎంతైనా ముదావహం.

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి నుద్దేశించి కీర్తనలు రచించిన అన్నమయ్య కడప సమీపంలోని ' దేవుని కడప ' లో వెలసిన ప్రసన్న వేంకటేశ్వర స్వామి మీద కూడా కీర్తనలు రచించడం విశేషం. ప్రసన్న వేంకటేశ్వర స్వామి నుద్దేశించి అన్నమయ్య 54 కీర్తనలు, ఆయన కుమారుడయిన పెద తిరుమలయ్య 8 కీర్తనలు, మనమడయిన చినతిరుమలయ్య 2 కీర్తనలు వెలయించి ఉండడం గమనార్హం. ఇందులో రెండు మూడు మాత్రమే ఆధ్యాత్మిక సంకీర్తనలు కాగా తక్కినవన్నీ శృంగార సంకీర్తనలే. 'కప్పురపు కీర్తనలు' అన్నమాట ఈ అర్థాన్నే

తెలియజేస్తూ ఉంది. కడపరాయడుగా ప్రసిద్ధి చెందిన ప్రసన్న వేంకటేశ్వర స్వామి నుద్దేశించి రచింపబడిన ఈ సంకీర్తనలను పాఠకుల దృష్టికి తెచ్చేందుకు ప్రయత్నించిన పరిశోధక కృషీవలుడు డా. పాలెం వేణుగోపాల్ అందరికీ పరిచితుడే.

' కడప రాయని అన్నమయ్య కప్పురపు కీర్తనలు' అన్నశీర్షికను బట్టే ' దేవుని కడప ' లో వెలసిన ప్రసన్న వేంకటేశ్వర స్వామి మీద అన్నమయ్య గానం చేసిన శృంగార సంకీర్తనలు అన్న అంశం బోధపడుతూ ఉంది. ఈ రచనలో ఎనిమిది అధ్యాయాలున్నాయి. మొదటి అధ్యాయం చరిత్రలో కడప, దేవుని కడపల ప్రాశస్త్యాన్ని తెలియజేయగా రెండో అధ్యాయం అన్నమయ్య జీవిత విశేషాలను ఆయన సందర్శించిన ప్రదేశాలను ఏ కరువు పెట్టింది. పద కవిత ఆవిర్భావ వికాసాలతోబాటు అన్నమయ్య సంకీర్తనలను గురించి మూడో అధ్యాయం ముచ్చటించగా భక్తి, శృంగారాలను గురించి నాలుగో అధ్యాయం స్పష్టం చేసింది అయిదో అధ్యాయం కడపరాయని కీర్తనలను పరిచయం చేయగా ఆరో అధ్యాయం ఆ కీర్తనలలోని భాషా సౌరభాన్ని వెదజల్లింది. ఇక కడపరాయని కీర్తనలలోని సంగీత విశేషాలను ఏడో అధ్యాయం వివరించగా, ఎనిమిదో అధ్యాయం తెలుగు సాహిత్యంలో అన్నమయ్య కీర్తనలకు గల స్థానాన్ని నిర్ణయించింది. అన్నమయ్య రచించిన కడపరాయని కీర్తనలతోబాటు పెద్ద తిరుమలయ్య చిన తిరుమలయ్యలు గానం చేసిన కీర్తనలు కూడా ప్రస్తుత రచనలో చోటు చేసికోవడం వల్ల ఈ రచనను ' తాళ్ల పాక కవుల కడప రాయని కీర్తనలు' అంటే సరిపోతుందేమో ! ఏది ఏమైనా పరిశోధకుని కృషి ప్రశంసనీయం.

అన్నమయ్య తిరుమల రాయణ్ణి వివిధ అవతారాల మూర్తిగా కీర్తించినట్లే కడప రాయణ్ణి కూడా కీర్తించడం విశేషం. పైగా తిరుమల వేంకటేశ్వర స్వామికి, దేవుని కడపలో వెలసిన ప్రసన్నవేంకటేశ్వర స్వామికి అభేదభావం చెప్పి కీర్తించడం ప్రత్యేకత "కాంతుడు శ్రీ వేంకటాద్రి కడపరాయడు" (కీర్తన 55) అనీ, "కలవు శ్రీ వేంకటాద్రి కడప రాయా" (కీర్తన 403) అనీ పేర్కొన్నాడు అన్నమయ్య. కడపలో వెలసిన మూర్తి కాబట్టి ఆ స్వామిని పలు కీర్తనలలో ' కడప రాయ !' అని

సంబోధించాడు. (కీర్తనలు : 458, 500, 403, 472 , 326) ' చెలువరాయ' ! (కీర్తన : 108) అని కూడా సంబోధించడం విశేషం. మొదటి రెండు కీర్తనలలో (కీర్తనలు 90,93) కృష్ణావతార విశేషాలను, మూడవ కీర్తనలో (కీర్తన 209) విష్ణువు గొప్ప దనాన్ని విశదపరచడం పద కవితా పితామహుని ప్రత్యేకత ఇంకా ఆయన అహోబిల నరసింహ స్వామిని ' ఔబళేశుడని' ( < ఓబళేశుడు < అహోబళేశుడు < అహోబల + ఈశుడు) కీర్తిస్తూ (కీర్తన 190) ' వేంకటాద్రి ఔబళేశుడ'ని పేర్కొన్నాడు. తిరుమల వేంకటేశ్వరుణ్ణి కీర్తించిన విధంగానే అన్నమయ్య తాను పర్యటించిన ఆయా క్షేత్ర స్వాములను స్తుతించాడు. అంటే తాను పర్యటించిన క్షేత్రాన్ని దర్శించిన అర్చా మూర్తిని, ఆమూర్తికి జరిగే ఉత్సవ విశేషాలను గానం చేసి తరించాడు తన తరువాతి వాగ్గేయ కారులందరికీ మార్గదర్శకుడయ్యాడు.

అన్నమయ్య కడపరాయని కీర్తనల ద్వారా భగవంతుని చేతలను తాను ప్రశ్నిస్తూ ఆవేదన పొందడం, చెలికత్తెగా మారి స్వామిని మందలించడం, పద్మావతికి తండ్రియై అప్పగింతలు చేయడం, నృసింహావతార విశేషాలు, శరణాగతి తత్త్వం, అష్ట విధనాయికల తీరుతెన్నులు వంటి అంశాలెన్నిటినో ధ్వనింపజేశాడు. అన్నమయ్య కుమారుడయిన పెద్ద తిరుమలయ్య కూడా కూడితివి “శ్రీ వేంకటగిరిపై కోరిక మీఱఁ గడపరాయ!” (కీర్తన 296) అనీ, “కన్నచో శ్రీ వేంకటాద్రి కడప రాయడవై” (కీర్తన 386) అనీ కీర్తించి తిరుమల వేంకటేశ్వరునికీ కడప రాయనికీ అభేదభావాన్నే తెలియజేశాడు. ఇలాంటి కీర్తనలను సేకరించి వాటికి భావ సమన్వయం చేసిన డా. వేణుగోపాల్ అభినందనీయుడు.

తాళ్లపాక కవుల సాహిత్య సౌందర్యంతోబాటు భాషా విశేషాలయిన సామెతలు, జాతీయాలు, పలుకుబడులు పద ప్రయోగాలను సయితం పరిశీలించి అకారాది క్రమంలో వాటిని కూర్చడం పరిశోధకుని ప్రయత్నానికి పరిపూర్ణతను చేకూర్చింది. వీటితోబాటు అపురూపబంధాలు, వ్యాకరణాంశాలయిన సంధి విశేషాలు, సమాసాలు, క్రియాపదాలు కూడా చర్చింపబడడం ఆనందదాయకం. ఇంకా ఆ కీర్తనలలోని సంగీత విశేషాలను చర్చించి అన్నమయ్య పాడిన

రాగాలనుసయితం తెలియజేసి తన పరిశోధనకు సమగ్రతను చేకూర్చాడు డా.వేణుగోపాల్. చివరగా తెలుగు సాహిత్యంలో అన్నమయ్య కీర్తనల ప్రాముఖ్యాన్ని, సమాజంలో వాటి స్థానాన్ని గుర్తించడం సంతోషదాయకం. అనుబంధంగా తాళ్లపాక కవుల కడపరాయని కీర్తనలను అందలి రాగాలను అకారాది క్రమంలో పొందుపరచడం కఠిన పదాలకు అర్థాలను తెలియజేయడం లాంటివి డా. వేణుగోపాల్ నిశిత పరిశీలనా దృష్టికి నిదర్శనాలు.

కడప చరిత్రను, దేవుని కడప ప్రాముఖ్యాన్ని, తాళ్లపాక కవులు కడప రాయని వైభవాన్ని కీర్తించిన వైనాన్ని, ఆ కీర్తనలలోని పలు సాహిత్యాంశాలను, వివిధ భాషా విశేషాలను ఆంధ్ర పాఠకలోకానికందజేసిన డా. పాలెం వేణుగోపాల్‌ను మనసారా అభినందిస్తున్నాను. ఇంకా ఆయన కలం నుండి ఇలాంటి రచనలెన్నో వెలువడాలని ఆకాంక్షిస్తున్నాను.

అభినందనలతో

యం. గోవిందస్వామినాయుడు

(డా॥ యం. గోవిందస్వామి నాయుడు)

# అంజలి

"దాచుకో నీ పాదాలకు ㄈదగనేㄷ జేసిన పూజలివి
పూచీనీకీరితి రూపు పుష్పము లివియయ్యా' - అని

ముప్పైరెండు వేల సంకీర్తనలతో అనంతుడగు ఆ వేంకటవిభుని అర్చించి తరించాడు అన్నమయ్య. అట్టి పరమ పురుషుని నివాసమైన తిరుమలకు తొలిగడప 'కడప'యని ప్రసిద్ధి. తిరుమలలోని స్వామి తిరువేంగళనాథుడైతే కడపలోని స్వామి ప్రసన్న వేంకటేశ్వరుడు కాగా 'కడపరాయడని' కీర్తనల ద్వారా ప్రసిద్ధుడు. ఇప్పటి వరకూ లభించిన కీర్తనలలో కడప రాయనివిగా నున్నవి అరవైనాలుగు. అయితే ఇంతవరకు కన్నవి... విన్నవి కొన్ని మాత్రమే. అట్టి కడప రాయని కీర్తనలన్నింటిని ఒకేచోట చేరిస్తే బాగుంటుందనే సద్భావనచే అలా చేసి వ్యాఖ్యానించటం జరిగింది. కానీ అన్నమయ్య కీర్తనలను వ్యాఖ్యానించడం "సముద్రానికి ఏతం" ఎత్తుటవంటిది. అందుచే దొరికిన ఆధారాల నాధారంగా స్థాలీపులాక న్యాయంగా సరళ వ్యాఖ్యానం చేయప్రయత్నించాను. ఈ భావనా శకలాలను గుణగ్రహణ పారీణులగు విద్వద్వరేణ్యులు, రసజ్ఞులు సాదరంగా స్వీకరించి దోషాలను సహృదయతతో మన్నిస్తారని నా కాంక్ష.


ఇక ఈ కార్యాచరణకు నాచే 'నాంది' పలికించిన విశ్రాంతాచార్యులగు శ్రీ ఎం. జనకీరాం (కడప) గారికి నా తొలి కైమోడ్పులు.

పిమ్మట విశ్రాంత సౌధోపవిష్టులైన బహు కార్యవ్యగ్రతతో అవిశ్రాంతులై వుండి కూడా కేవల పరిచయ మాత్రంచే నాపై అవ్యాజవాత్సల్యాన్ని చూపి అడిగినదే తడవుగా ఎన్నో శ్రమలకోర్చి అప్త వ్యాక్యాలనందించిన బ్రహ్మశ్రీ వేటూరి సుందర రామమూర్తి గారికి, ఆచార్య సర్వోత్తమరావు గారికి, డాక్టరు అనంతపద్మనాభరావు గారికి నా మనఃపూర్వక నమస్సులు.

మరియూ ఈ వ్యాఖ్యానానికి రూపాన్నివ్వడంలో చివరి వరకూ చేయూతనిచ్చిన అప్తమిత్రులు శ్రీ ఎ. రామచంద్రయ్య (విద్యామందిర్, కడప.) డా. ఎం. గోవిందస్వామి నాయుడు (తిరుపతి) గార్లకు...

ఇంకా కావలసిన పుస్తకాలనిచ్చి సహకరించిన సి.పి. బ్రౌన్ గ్రంథాలయ (కడప) సిబ్బందికి, రచనకుపకరించిన ఆయా గ్రంథకర్తలకు, ఈ పుస్తకం వెలుగు చూడటానికి తగిన ఆర్థిక సహాయాన్నందించిన తిరుమల తిరుపతి దేవస్థానం వారికి, ఇంత అందంగా రూపుదిద్దుకోవడానికి తోడ్పడిన సత్యం (వాసవీ కంప్యూటర్ శిక్షణాలయం, కడప), సలీం, శ్రీమతి రాధిక మరియు శ్రీ సాయిమహేష్ గ్రాఫిక్స్ (కడప) వారికి, చివరగా ఈ ప్రయత్నం నిరభ్యంతరంగా నెరవేరడానికి జతకలిసిన షట్కర్మిష్ఠి నా శ్రీమతి విజయలక్ష్మీదేవికి, చిరంజీవులు వైష్ణవి, షణ్ముఖ సాయిలకు ఇంకా ఆయా సందర్భాలలో తోడ్పడిన మిత్రబృందానికి

నా కృతజ్ఞతాసుమాంజలి



(డా. పాలెం. వేణుగోపాల్)

# విషయ సూచిక


| | పుటలు |
| --- | --- |
| **ఒకటవ అధ్యాయం** | 1-11 |
| చరిత్రలో కడప - దేవుని కడప | |
| 1. 1ః చరిత్రలో కడప | 3 |
| 1. 2ః దేవుని కడప | 6 |
| 1. 2. 1 పుష్కరిణి | 9 |
| 1. 2. 2. ఉత్సవాలు | 10 |
| **రెండవ అధ్యాయం :** | 13-33 |
| అన్నమయ్య జీవిత విశేషాలు | |
| 2. 1ః జీవిత విశేషాలు | 15 |
| 2. 2ః దర్శించిన ప్రదేశాలు | 18 |
| **మూడవ అధ్యాయం :** | 35-55 |
| 3. 1ః పదం - పదకవిత | 37 |
| 3. 1. 1ః వ్యుత్పత్తి | 38 |
| 3. 1. 2ః విభజన | 41 |
| 3. 1. 3ః వికాసం | 42 |
| 3. 2ః కీర్తన - సంకీర్తన - కృతి | 45 |
| 3. 2. 1ః అన్నమయ్య సంకీర్తనలు | 47 |
| 3. 3ః వాగ్గేయ కార విధానం | 49 |
| **నాలుగవ అధ్యాయం** | 57-65 |
| భక్తి - శృంగారం | |
| 4. 1ః భక్తి | 59 |
| 4. 2ః శృంగారం | 60 |
| **అయిదవ అధ్యాయం** | 67-138 |
| కడప రాయని కీర్తనలు | |
| పెద్ద తిరుమలాచార్యుని కీర్తనలు | 125 |
| చిన్న తిరుమలాచార్యుని కీర్తనలు | 135 |

**ఆరవ అధ్యాయం** 139-167
కడప రాయని కీర్తనల భాషా సౌరభం.
6.1: సామెతలు - జాతీయాలు 141
6.2: పలుకుబడులు - పదప్రయోగాలు 143
6.2.1: అపురూప పదబంధాలు 163
6.3: సంధులు 163
6.4: సమాసాలు 166
6.5: క్రియా పదాలు 167

**ఏడవ అధ్యాయం** 169-174
కడప రాయని కీర్తనలు సంగీత సౌరభం
7.1 అన్నమయ్య ఉపయోగించిన రాగాలు 173

**ఎనిమిదవ అధ్యాయం** 175-182
సమాజంలో అన్నమయ్య కీర్తనల స్థానం

**అనుబంధాలు** 183-202
అనుబంధం - 1
అనుబంధం - 2
అనుబంధం - 3
అనుబంధం - 4
అనుబంధం - 5
అనుబంధం - 6
ఉపయుక్త గ్రంథావళి.

# ఒకటవ అధ్యాయం

# చరిత్రలో కడప - దేవుని కడప

## 1.1 :చరిత్రలో కడప :

"ఈ సీమలో ప్రవహించే ప్రతి నదికీ ఒకపాట వుంది. వినిపించేందుకు ప్రతి కొండకూ ఒక కథ వుంది. కానీ దురదృష్టవశాత్తు అవి పాడలేవు-పలుక లేవు. అవి నోరు విప్పినా వాని భాష ఆధునిక చరిత్రకారునికి అర్థం కాదు. ఈ నదులూ, కొండలే ప్రాచీన చారిత్రక సన్నివేశాలకు ప్రతీకలు. అందుకే కడపచరిత్ర ముద్ర విప్పని పుస్తకమైంది" - అని పాశ్చాత్య విమర్శకుడు కల్నల్ విల్క్స్ అనినట్లుగా రాయలేలిన రతనాల సీమ రాయలసీమకు కేంద్రంగా నిలిచిన "కడప జిల్లాకు" చారిత్రక నేపథ్యం ఎంతో వుంది.

తూర్పున నెల్లూరు జిల్లా, దక్షిణాన చిత్తూరు జిల్లా, పడమట అనంతపురం జిల్లా, ఉత్తరాన కర్నూలు జిల్లాలు సరిహద్దులుగా ఏర్పడిన ఈ కడప ఉత్తర అక్షాంశం $13^0$-14' నుండి $150^0$ - 15' వరకూ, తూర్పు రేఖాంశం $77^0$ - 55' నుండి $79^0$ - 30' వరకూ వ్యాపించి ఉంది. దీనికి 'కొండల జిల్లా' అని కూడా పేరు. కారణం శేషాచలం కొండల నుండి వెలిగొండలు, పాలకొండలు అనేవి రెండు పాయలుగా చీలి ఈ జిల్లా గుండా వెళ్తున్నాయి. అలాగే భానుకోట కొండలు, మల్లేల కొండలు, నల్లమల్లలు, గండి కోట గుట్టలు కూడా ఈ జిల్లాలో విస్తరించి ఉన్నాయి. అదేవిధంగా మైసూరు నంది కొండలలోని చెన్నకేశవ గుట్టలో పుట్టి గౌరిబిదనూరు పట్టణం గుండా ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించిన పెన్నానది, చిత్రావతి, కుముద్వతి (కుందు), పాపాఘ్ని, గుంజన, చెయ్యేరు (బాహుదా) తుమ్మలవంక వంటి ఉపనదుల ప్రవాహ కారణంచే ఈ జిల్లాను పెన్నేటి జిల్లాగా కూడా అభివర్ణించవచ్చు. మరియు సీసం, బైరైటీస్, ఆస్‌బెస్టాస్ (ముగ్గురాళ్ళు, రాతినార) వంటి ఖనిజ నిక్షేపాలు సమృద్ధిగా నున్నందున ఖనిజ సంపదకు కూడా ఈ జిల్లా పుట్టినిల్లేననియు చెప్పవచ్చు.

ఈవిధంగా భౌగోళిక ప్రాధాన్యం కలిగిన ఈ కడప జిల్లాకు చారిత్రక నేపథ్యం కూడా ఎంతో వుంది. ఈ జిల్లాకు వాయవ్యదిశలో దాదాపు 50 కి.మీ. దూరంలో వుండే రాజుల మందగిరి (కర్నూలు జిల్లా పత్తికొండ తాలూకా)లో దొరికిన అశోకుని (క్రీ.పూ. 274 - 236) నాటి శాసనాన్ననుసరించి అతని సామ్రాజ్యంలో యిది భాగంగా

ఉండినదని చెప్పవచ్చు. ఇంకా శాతవాహనులు, ఇక్ష్వాకులు, తొలి పల్లవులు, చాళుక్యులు, రేనాటి చోళులు, బాణులు, వైదుంబులు, రాష్ట్రకూటులు, కల్యాణి చాళుక్యులు, కాకతీయులు, కాయస్థులు, తెలుగు చోళులు, విజయనగర రాజులు, మట్లిరాజులు, నవాబులు, ఆంగ్లేయులు ఈ ప్రాంతాన్ని పాలించినట్లు ఆధారాలున్నాయి.

వివరంగా చెప్పాలంటే మౌర్యుల తర్వాత శాతవాహనుల పాలనలోకి వచ్చింది ఈ ప్రాంతం. గౌతమీ పుత్ర శాతకర్ణిని ములకనాటి ప్రభువుగా పేర్కొనడంచే ములకనాడే ములికినాడుగా వ్యవహరింపబడుటచే ఈ జిల్లాలోని కొంత ప్రాంతం ములికనాడైనదని చారిత్రకుల అభిప్రాయం. వీరి కాలంలో రోంనగరంతో ఈక వోకలుండెడివి. దొమ్మరి నంద్యాలలోను, అత్తిరాలలోను దొరికిన నాణేలను బట్టి శాతవాహనులకు ఈ జిల్లాతో ఉన్న సంబంధం వ్యక్తమవుతుంది. పిమ్మట మొదటి శాంతమూలుని ద్వారా ఇక్ష్వాకుల పాలన ప్రారంభమైంది. వీరికాలంలో ఈ జిల్లాను హిరణ్య రాష్ట్రంగా వ్యవహరించే వారు. నాగార్జున కొండలో దొరికిన 'ప్రాకృత బ్రాహ్మీ శాసనాన్ననుసరించి హిరణ్య రాష్ట్రంతో ఇక్ష్వాకులకు రాజకీయ సంబంధాలున్నట్లు తెలియవస్తున్నది. పిమ్మట చోళుల కాలానికి కడప జిల్లాలోని నేటి ప్రొద్దుటూరు, కమలాపురం, జమ్మలమడుగు తాలూకాలు, కర్నూలు జిల్లా కోయిలకుంట్ల తాలూకాలోని కొన్ని భాగాలు కలిసి ఏడువేల గ్రామాలున్న 'రేనాటి సీమ।గా మారింది. ఆ కారణంచే వారు రేనాటి చోళులైనారు. వీరు తమ రాజ్యాన్ని తూర్పున రాజంపేట తాలూకా పొత్తపి వరకు, పడమట కర్ణాటకలోని తుంకూరు జిల్లా పావగడ తాలూకాలోని నిడుగల్లు, ఎరిగల్ వాడి వైపుకు విస్తరించినారు. ఈ చోళులలోని కొందరు విడిపోయి 'పొత్తపి'ని రాజధానిగా చేసికొని పొత్తపి చోళులైనారు. ఈ చోళవంశీయులు దాదాపు క్రీ.శ. 6వ శతాబ్ది నుండి 10వ శతాబ్ది వరకు పాలన సాగించారు.

చోళుల పిమ్మట కడప జిల్లాతో సంబంధమున్న రాజవంశీయులలో చాళుక్యులు, బాణులు, వైదంబులు, రాష్ట్రకూటులు ప్రసిద్ధులు. వీరి పాలనాకాలంలో కడప జిల్లా రాజకీయంగా అభివృద్ధిని సాధించింది. రాష్ట్రకూటుల పతనం తర్వాత మధ్యాంధ్రలో అనిశ్చిత పరిస్థితి ఏర్పడగా, దాన్ని అవకాశంగా తీసికొని చోళులు – చాళుక్యులు తమ అధికారాన్ని విస్తరింప జేసికొనే యత్నంలో వీరికి మధ్యాంధ్ర దేశానికి మధ్యనున్న కడప జిల్లా యుద్ధభూమి అయింది. పరస్పర యుద్ధాలలో తలమునకలుతూ పన్నెండవ ~~శతాబ్దం~~

వరకూ పాలించారు కల్యాణి చాళుక్యులు. వీరి పాలన పన్నెండవ శతాబ్ది చివరి పాదంలో అంతం అయింది. కానీ చోళుల పరిపాలనాధికారం ఇంకొక అర శతాబ్ది పాటు కొనసాగింది. పిమ్మట కాకతీయుల ఏలుబడిలోకి వచ్చిందీ ప్రాంతం. ఆ సామ్రాజ్యం అంతమయ్యే వరకూ వారి సామంతుడైన జుట్టయలెంక గొంకారెడ్డి అధీనంలో వుండినది. వీరి తర్వాత కడపపై ప్రభావం చూపిన ప్రముఖ రాజవంశం విజయనగర రాజవంశం.

విజయనగర రాజ్యస్థాపన జరిగిన కొన్ని దినాలకే ఈ జిల్లా ఆ రాజ్యంలో భాగమైంది. కంపరాయలు క్రీ.శ. 1343 నుండి 1354 వరకు కడప జిల్లాతో కలిపి నెల్లూరు జిల్లాలోని కొన్ని ప్రాంతాలతో కూడిన ఉదయగిరి పాలకుడై ఉండినాడు. ఇతని తర్వాత క్రీ.శ. 1369 వరకు పాలించిన బుక్కరాయల పుత్రుడు భాస్కరుని కాలంలో ఈ జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. పిమ్మట ప్రసిద్ధుడైన శ్రీకృష్ణ దేవరాయలు చెలరేగిన పాలెగాళ్లను అదుపులోకి తెచ్చి జిల్లాలో శాంతిని స్థాపించాడు. రైతుల సంక్షేమార్థం శిస్తుబకాయిలను 'శిశిల - బాకీ' అనే పుస్తకం ద్వారా నమోదు చేస్తూ శిస్తు తగ్గింపు ఉత్తర్వులను జారీ చేశాడు. ప్రజలలో యుద్ధభయం లేకుండా చేశాడు. గండికోట సీమ మిక్కిలి ప్రాభవాన్ని పొందింది. రక్షసతంగడి యుద్ధం తర్వాత దశాబ్దాలలో విజయనగర సాంప్రదాయాలను కొనసాగించిన వంశం మట్లి రాజవంశం. దేవచౌడ వంశానికి చెందిన వీరు కడప జిల్లా రాయచోటి తాలూకా 'మట్లి' ప్రాంతంవారు. మూడు శతాబ్దాలు యీ జిల్లాతో సంబంధం కలిగి వుండినవారు వీరు. వీరికాలంలో పొత్తపి దగ్గర, చిన్నమ కాల్వ నిర్మాణం, ఎల్లమరాజు చెరువు, చెన్నూరు చెరువు నిర్మాణం అయ్యాయి. 12 అన్న సత్రాలను నెలకొల్పి, అనేక దేవాలయాలను మంటపాలను, గోపురాలను కట్టించారు. సిద్ధవటంలో మట్టికోట స్థానంలో రాతికోట నిర్మితమైంది. మట్లి తిరువేంగళ నాథభూపాలుడు అనేక పాలెగాళ్ళను అదుపులోకి తెచ్చాడు.

మట్లి రాజులనంతరం - ఈ ప్రాంతాన్నాక్రమించుకోవడానికి గోల్కొండ, మొగల్ చక్రవర్తులు తలపడి చివరకు మొగలుల పాలనలో జరిగిన యుద్ధాలకు, కడప 'మజిలీ కేంద్రం'గా మారిపోయింది. వ్యాపారులపై అడపాదడపా దాడులు జరుగుతూండేవి. ఔరంగజేబు హైదరాబాదు - కర్ణాటక ప్రాంత పాలనలో కొన్ని మార్పులు తీసుకొచ్చాడు. ఈ ప్రాంతంలో భాగంగా సిద్ధవటం, గండికోట, గుత్తి, గుర్రంకొండ, కడప ఉన్నాయి. వీరి తర్వాత మయానా నవాబులు ముఖ్యులు. వీరిలో మొదటివాడు సమర్థుడు. నేటి

కడప నిర్మాత అయిన నబీఖాన్ పాలెగాళ్ళ నణచి, కప్పాలను వసూలు చేసి సిద్ధపటం, చిన్న పసుపులలోమసీదులు కట్టించి, భూములను దానం చేశాడు. వ్యవసాయాభివృద్ధికై పాత కడప చెరువును త్రవ్వించి, అందలి నీటికై బుగ్గవంకపై ఆనకట్టను కట్టించాడు. అయితే తర్వాత వచ్చిన వరదలకు అది బలియైంది. క్రమేణా మైసూరు నవాబు హైదరాలీ గోల్కొండను వశపరచుకోవడంతో మయానా నవాబుల పాలన అంతమైంది. అట్టి నేపథ్యంలో కొంతకాలం హైదరాలీ అధీనంలో వుండింది ఈ కడప జిల్లా. హైదరాలీ మరణం తర్వాత కొంతకాలం టిప్పుసూల్తాన్ అధీనంలో వుండింది. పిమ్మట ఆంగ్లేయుల రాకతో అనేక మార్పులొచ్చాయి. సర్. థామస్. మన్రో, సి.పి. బ్రౌన్, కల్నల్ మెకంజీ వంటి వారి నేతృత్వంలో.కడప జిల్లా గణనీయమైన అభివృద్ధిని సాధించిందనే అనవచ్చు. పాలెగాళ్లను అణచివేసి, రైత్వారీ విధానాన్ని ప్రవేశపెట్టి, 'మన్రో' వ్యవసాయాభివృద్ధి చేయగా, మరుగున పడియున్న సాహితీ సంపదను పునరుద్ధరించి తెలుగు సూర్యుడని పించుకున్నాడు 'సి.పి.బ్రౌను'. ఇక అపారమైన చారిత్రక సామాగ్రిని 'కైఫియత్తు'ల రూపంలో సేకరించి 'కల్నల్ మెకంజీ' జిల్లాకు ఎంతో అభ్యుదయాన్ని చేకూర్చినాడు. అన్ని రంగాలలోనూ ఎంతో మెరుగుపడి ఖ్యాతిని గాంచింది. సాంస్కృతిక పరంగా ఎందరెందరో కవులు అనగా నన్నెచోడ రాజకవి, నాచన సోమన, తాళ్లపాక అన్నమయ్య, అల్లసాని పెద్దన, రామరాజు భూషణుడు, అయ్యలరాజు రామభద్ర కవి, మొల్ల, +నాదయోగి త్యాగయ్య,మట్లి అనంతరాజు, వీరబ్రహ్మం వంటి ప్రాచీన కవులు కడప సీమ నలంకరించినారు. వీరేకాక జనమంచి శేషాద్రిశర్మ, గడియారం వేంకటశేషశాస్త్రి, పుట్టపర్తి నారాయణాచార్యులు, దుర్భాక రాజశేఖర శతావధాని, ఉమర్ ఆలీషావంటి ఆధునిక సాహితీ వేత్తలతో కడప జిల్లా అలరారింది.

## 1.2 : దేవుని కడప :

పూర్వం జనమేజయ మహారాజు తిరుపతిని దర్శించుకొని వస్తూ దారిలో విశ్రమించగా, కలలో శ్రీ వేంకటేశ్వరస్వామి కనపడి కడపలోని చెరువు గట్టున తన మందిర నిర్మాణం గావించుమని కోరినాడట. ఆ ప్రకారమే ఆయన చేసి దానికి 'దేవుని కడప' అని పేరు పెట్టినాడని పురాణ కథనం. ఇక్కడ కానుకలు సమర్పిస్తే నేరుగా తిరుపతిలోని స్వామికి అందుతాయని కూడా ఆయన అన్నట్లు చెప్పబడింది. ఇదిలా వుండగా జిల్లా చరిత్ర పుస్తకాలలో 'కడప కోవెల' అని రాయబడి వుంది. అయితే ఈ ప్రాంతాన్ని భక్తులు, బ్రాహ్మణ పూజారులు ఆక్రమించుకుని నెలవుండిన కారణంచే

'దేవర కడప'గా వ్యవహరింపబడుతూ కాలక్రమేణా 'దేవుని కడప'గా రూఢి అయింది. ఆ దేవుని కడప వెనుక భాగాన 'కడప' అనే గ్రామం ఉండేది. అది 'పాతకడప'గా పిలువబడుచుండేది. ఈ పాతకడపకు కొద్దిదూరంలో అబ్దుల్ నబీఖాన్ మయానా ఉండేది. అతని సుబేదారు దానికి 'నేఖ్ నామాబాద్' అని పేరు పెట్టాడు. అదే క్రమేణా కడప పట్టణం అయింది. అయితే 'గాఫ్' అనే పారశీక అక్షరం రూపాంతరం చెంది కాఫ్‌గా మారినట్లుగా ఆ విధంగా కడప - గడప అయిందని ఉర్దూ రచయిత రాహీఫిదాయి గారి అభిప్రాయం. టాలెమి అనే భాషావేత్త దీనిని కరిగె, కరిపె అని పిలిచేవారు. మద్రాసు ఓరియంటల్ లిఖిత ప్రతుల గ్రంథాలయంలోని రికార్డులలో 'KADAPA' అని లిఖించబడి ఉంది. ప్రాచీన కాలంలో యిది పావన కృపాశ్రయం. కురు కులాచార్యుడగు కృపాచార్యుని పేర ఈ ప్రాంతం 'కృపావతి'గా వ్యవహరింపబడి క్రమేణ 'కృప' గా మారి పిదప 'కురుప' అయి చివరకు 'కడప' అయింది. ఇలా వ్యవహరింపబడిన ప్రస్తుత కడపకు రెండు కిలోమీటర్ల దూరంలో వెలసిన క్షేత్రం దేవుని కడప. అక్కడ ఉన్న స్వామిపేరు తిరువేంగళనాథుడు. ప్రసన్న వేంకటేశ్వరుడని జన వ్యవహారం. అయితే తిరువేంగళనాథుడనియే ఆలయ శాసనం.

అన్నమాచార్య సంకీర్తనల రాగిరేకుల మీద మలచబడిన "స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలివాహనశకవర్షంబులు 1346 అగు నేటిక్రోధి సంవత్సరమందు తాళ్ళపాకఅన్నమయ్య అవతరించిన పదారు యేండ్లకు తిరువేంగళనాథుడు ప్రత్యక్షమైతేను అది మొదలుగాను శాలివాహన శక వర్షంబులు 1424 అగు నేటి దుందుభి సంవత్సర ఫాల్గుణ బహుళ 12 నిరుధానకు తిరువేంగళనాథుని మీద అంకితంగాను తాళ్లపాక అన్నమాచార్యులు విన్నపం చేసిన అధ్యాత్మ శృంగారకీర్తనలు"-అనెడి వాక్యాలు వేంకటేశ్వరునికి తిరువేంగళ నాథుడనే పేరున్నట్లు సుస్పష్టం. తెలుగు దేశాన్నేలిన తెలుగు చోళులలో 'తిరు' శబ్దం సార్థకమైనట్లు శాసనాలు తెలుపుతున్నాయి. ఈ తిరు శబ్దానికి 'శ్రీప్రదం' 'పవిత్రం' అని సూర్యరాయాంధ్ర నిఘంటువు. తిరుపతి యనగా శ్రీ వేంకటేశ్వర స్వామి వుండు పుణ్యక్షేత్రమనే అర్థాన కూడా 'తిరు' శబ్దం ప్రయోగితం. సంగం కాలంనాడు తమిళ భాగానికి ఉత్తర భూభాగాన్ని 'తొండై మండలం' అన్నారు. ఈ మండలానికి ఉత్తర సరిహద్దుగా ఉన్న పర్వతాలకు 'వెంగడం' అనిపేరు. ప్రముఖ తమిళకవి 'మామూలనర్' వెంకటేశ్వరుని 'తిరువేంగడ ముడైయన్' అని ప్రస్తుతించాడనీ, దీనికి క్రీ.శ. 10, 11 శతాబ్దులనాటి తమిళశాసనాలు కూడా సాక్ష్యమిస్తున్నాయి. తన 'తిరుపతి చరిత్ర' అనే

ఆంగ్ల గ్రంథంలో టి.కె.టి. రాఘవాచార్యగారు తెలిపినారు. ఈ వెంగడ పర్వతాలు విస్తరించిన ప్రాంతాలు ప్రస్తుతం చిత్తూరు జిల్లా, చంద్రగిరి, కాళహస్తి ప్రాంతాలు, కడప జిల్లా పరిసర ప్రాంతాలు కలవి. అయితే మనం 'శేషాచలమని' వ్యవహరిస్తున్న వెంగడం కొండలు ఎర్రమలై కొండల శాఖలే. వీనిలో ఎర్రమలై, ఎరుమామలై, ఎళుమలైగా రూపాంతరంచెంది తెలుగులో ఏడు కొండలుగా మారింది. అందుచే ఏడుకొండలలోని వెంకటేశ్వరునివలె కడపలో కూడా ముమ్మూర్తులా అటువంటి మూర్తియే మనకు దర్శనమిస్తుంది. కనుక వేంగళనాథుడే వేంకటేశ్వరుడు 'తిరు' యే 'శ్రీ' కాగా వెరసి శ్రీ వేంకటేశ్వరుడయ్యాడు. ఎవని ముఖాన్ని వీక్షించిన మనసు నిర్మలత్వం పొంది సంతోష పారవశ్యమగునో అటువంటి మూర్తి ఆలయ గర్భగుడిలోని విగ్రహమందు కనబడుచుండుటచే కడప నగర మందలి జనులు ఆయనను 'ప్రసన్న వేంకటేశ్వరుడని' కొనియాడారు.

ఈ ఆలయమందు అక్కడక్కడ పల్లవ శిల్పాలు కనపడుతుంటాయి. ఇక విజయ నగర శిల్పం సరేసరి. ఆలయ నిర్మాణం పల్లవులతో మొదలై విజయనగర రాజుల పర్యవేక్షణలో ముగిసిందనవచ్చు. కృష్ణదేవరాయల ప్రధాని తిమ్మరుసు పూజా పునస్కారాల కోసం సూర్యగ్రహణ కాలంలో కొన్ని భూముల్ని ధారా పూర్వకంగా ఇచ్చినట్లు క్రీ.శ1517 నాటి దేవుని కడప శాసనం సాక్ష్యమిస్తోంది. ఇంకా తిమ్మయ దేవమహారాజు (శా.శ. 1396), చిన్న అవుభల రాజు (శా.శ. 1476), మహామండలేశ్వర ఓబులరాజు (శా.శ. 1480), నంద్యాల అవుభలేశ్వర దేవమహారాజు (శా.శ. 1484), అరణం సర్వప్ప (శా.శ. 1629) మున్నగు వారు దాన మొసగినట్లు ఆలయకుడ్య శాసనాలు తెలుపుతున్నాయి. వీరిలో అరణం సర్వప్ప స్వామికి కిరీటాన్నిచ్చినట్లు తెలుస్తూంది. తిరుపతి శ్రీనివాసునికి కడప వేంకటేశ్వరుడు ప్రతీక. అన్నమయ్య ఇతనిని 'కడప రాయడని' కీర్తించాడు. తిరుమల వరాహ క్షేత్రమైతే ఇది హనుమక్షేత్రం. గర్భగుడిలోని మూల విరాట్టుకు వెనుకనున్న గోడ యందలి హనుమాకారమే ఇందుకు సాక్ష్యం.

ఇక ఆలయ ప్రవేశం చేయగానే దక్షిణాభిముఖుడైన గణపతి దర్శనమిస్తాడు. ఆ గణపతికి నిలువు నామాలుండుటం విశేషం. ఆలయ గోపురం మట్లి రాజుల కాలంలో నిర్మితమైంది. గోపుర ద్వారానికిరువైపుల రాయలవంశీకుల శాసనాలున్నాయి. గర్భగుడి లోని స్వామి వక్షంపై కుడివైపున శ్రీవత్సాంకిత మహాలక్ష్మి మూర్తిచెక్కబడి ఉంది.

అట్లే యజ్ఞోపవీతం. నాలుగు కంఠాభరణాలు మలచబడిన తీరు మనోహరం. వీనితో స్వామి సర్వాంగ సుందరంగా కనిపిస్తుంటాడు. అందుకే ప్రసన్న వేంకటేశ్వరుడై నాడు. స్వామికి వామభాగంలో ఒకప్పుడు దుండగుల ఆగడాలకు బలియై, పునర్నిర్మితం గావింపబడిన మహాలక్ష్మి మందిరం ఉంది. ఇప్పటి అమ్మవారి విగ్రహం క్రీ.శ. 2, 3 శతాబ్దాల నాటిదని జనశ్రుతి. అమ్మవారి మందిర మంటపంపై భాగంలో రాతి బల్లుల నిర్మాణం కావింపబడి ఉంది. వానిని తాకినచో దోష నివారణ కాగలదని జనుల విశ్వాసం. అమ్మవారి మందిరంతో పాటు విశాల ఆలయ ప్రాంగణంలో విష్వక్సేన మందిరం, శమీవృక్షం, నాగులు, ఆండాళమ్మ మందిరం, ధనుర్మాస మంటపం, పాకశాల, బృందావనం - బావి, ఆళ్వారులు, వాహన అలంకారాల మందిరాలున్నాయి. వీనిలో ఇటీవల నిర్మితమైన అద్దాల మందిరం భక్తులను విశేషంగా ఆకర్షిస్తోంది. ఈ ఆలయ గాలిగోపురం, తిరుపతి గోవిందరాజుల ఆలయ గోపురం ఏకకాలంలో నిర్మింపబడినట్లు తెలుస్తున్నది. మట్లి రాజుల కాలంలో నిర్మింపబడిన ఈ శిథిల గోపురాన్ని థామస్ మన్రో బాగుపరచినట్లు చరిత్ర చెప్తోంది. ఇటీవలికాలంలో అనగా క్రీ.శ. 1997లో శ్రీశ్రీశ్రీ పరమపూజ్య 45వ జియ్యర్ శ్రీమదహోబిల పీఠాధిపతులు శఠకోపనారాయణ యతీంద్రుల వారి ఆధ్వర్యంలో ఆలయ చతుర్ద్వార గోపుర మహాకుంభాభిషేకోత్సవం కన్నుల పండుగగా జరగడం ఒక విశేషం.

## 1.2 : 1 : పుష్కరిణి :

ఆలయానికి సమీపంలో గల పుష్కరిణి పవిత్రమైంది. దీనికి హనుమత్పుష్కరిణి అని పేరు. వరాహ పురాణంలో

స్వామి పుష్కరిణీ స్నానం సద్గురోః పాదసేవనమ్
ఏకాదశీ వ్రతం చాపి త్రమ మత్యన్త దుర్లభమ్
దుర్లభం మానుష జన్మ దుర్లభం తత్రజీవనమ్
స్వామి పుష్కరిణీ స్నానం త్రయ మత్యన్త దుర్లభమ్ ॥

(వరాహపురాణం 35వ అధ్యా. శ్లోకం 26)

అని పుష్కరిణి ప్రశంస ఉంది. స్వామి పుష్కరిణి యందు స్నానం, సద్గురుని సమాశ్రయం, ఏకాదశీ వ్రతానుష్ఠాన సిద్ధి అనే మూడు సంఘటనలు సమకూరడం పుణ్యవిశేషం. మనుష జన్మ లభించడం దుర్లభమని, అందునా స్వామి పుష్కరిణి యందు ఒకసారైనా స్నానమాచరించడం మరీ దుర్లభమని భావం. తిరుమలలో వలెనే ఈ పుష్కరిణికి

కూడా అంతటి పవిత్రత ఉంది. దీని యందు నిరయ మంటపం, వెలుపల పడమర దిశ తీర్థవాశి మంటపం ఉంది. దగ్గరలోని పాతకడప చెరువు నీరు ఇందులోకి చేరుతాయి. నీటి రాకపోకలకు అనువైన మార్గాలున్నాయి. గతంలో ఈ పుష్కరిణి పుండరీక శోభతో అలరారుతూ తెప్పోత్సవాలను ఘనంగా జరుపుకుంటూ ఉండేది. అయితే మరలా కొంత కాలగ్రహణం తీరిన పిమ్మట 2002వ సంవత్సరం నుండి ఆలయ సిబ్బంది సహకారంతో గత వైభవాన్ని సంతరించుకొంది.

## 1.2.2 : ఉత్సవాలు :

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వలెనే కడపరాయడికి కూడా సర్వపూజలు. విశేష ఉత్సవాలు నిర్వహింపబడుతుంటాయి. 'ఉత్సూతే సుఖమితి ఉత్సవః' అనే వ్యుత్పత్తి ప్రకారం ఉత్సవమంటే ఆనందాన్ని అధికంగా కలిగించేదని అర్థం. అలాగే ఉత్ + సవః = ఉత్సవం. సాంసారికమైన దుఃఖసాగరాన్ని తరింప చేసేది. మంగళకరమైనది. ఉత్కృష్టమైనదని అర్థం. ఇవి రెండు రకాలు. (1) మూల విగ్రహానికి జరిపేవి. (2) ఉత్సవ విగ్రహానికి జరిపేవి. వీనిలో మరలా సామాన్య ఉత్సవాలు, పర్వతోత్సవాలు అనేవి రెండు రకాలు. తిరుమలలో స్వామివారికి నిత్యోత్సవాలు, వారోత్సవాలు, పర్వతోత్సవాలు వైభవంగా జరుగుతాయి.

దేవుని కడపలోని స్వామి వారికి జరిగే ఉత్సవాలలో ధనుర్మాస పూజలు. నవరాత్రి, బ్రహ్మోత్సవాలు గమనింపదగినవి. వీటన్నింటితోపాటు మాఘశుద్ధ పాడ్యమి నుండి సప్తమి వరకు జరిగే "తిరునాళ్ళు" కూడా పేర్కొనదగినవి. చివరిదినం జరిగే రథోత్సవానికై ముత్యాలశేషయ్య అనునాతడు ఒక శతాబ్ది క్రిందట 'తేరు'ను నిర్మించాడట. అట్లే ఆ దినం మహంతు ప్రయాగదాసుగారు ఆలయానికిచ్చిన రెండు పెద్ద గొడుగుల క్రింద మహావైభవంగా స్వామివారు ఊరేగి రథాలంకృతులవుతుంటారు. ఈనాటికి కూడా కడప పట్టణం నుండియే కాక పరిసర గ్రామాల ప్రజలుకూడా తండోప తండాలుగా తరలివచ్చి రథోత్సవాన్ని తిలకించి స్వామివారి కృపకు పాత్రులగుచుంటారు. ఆనాటి సంబరాలు అనుభవైక వేద్యాలు. ఇతర మతస్థులు కూడా ఈ ఉత్సవంలో పాల్గొనడం విశేషం. తాళ్ళపాక అన్నమయ్య కూడా ఒకనాటి రథోత్సవాన్ని తిలకించి పులకితగాత్రుడై 'కన్నుల పండుగలాయె కడప రాయని తేరు' (3.93) అని దివ్యకీర్తన నాలపించినట్లు గ్రంథాలు సాక్ష్యమిస్తున్నాయి.

దేవుని కడప శివకేశవ క్షేత్రమని కూడా చెప్పవచ్చు. కారణం శ్రీ స్వామివారి పుష్కరిణి సమీపంలో శ్రీ సోమసుందరేశ్వరస్వామి పేరున పరమశివుడు పురాతన శిల్ప శోభతో ఆలయ రూపాన అలరారుతున్నాడు. ఇంకా పరిసరాలతో దుర్గాలయం,

ఆంజనేయాలయాలు కూడా చోటు చేసుకొని వున్నాయి. దేవస్థానం వారి ధర్మసత్రం కూడా భక్తులను ఆదుకుంటోంది. తిరుమల గడపగా ఇది ప్రసిద్ధి కెక్కినందున తిరుమలకేగు యాత్రికులందరికీ ఈ కడప రాయని అనుమతి, అనుగ్రహం అవసరం. ఈ స్వామికి మొక్కులు చెల్లించి కానీ కొండెక్కరు. ఒకవేళ మరచినచో తిరిగి వచ్చిన పిమ్మట 'క్షంతవ్యుల'మని అర్థిస్తూ వేడుకుంటారు. ఇంకా శక్తి చాలనివారు తిరుమల స్వామికి మ్రొక్కిన మ్రొక్కులే ఈ స్వామికీ సమర్పించుకుంటారు. ఇక్కడ కూడా 'తలనీలాలు' సమర్పించే ఆచారం ఉంది. ఒక్కమాటలో చెప్పాలంటే అక్కడి తిరుమల రాయడే ఇక్కడి కడపరాయడు.

## ఆధార గ్రంథాలు :


1) కడప చరిత్ర - సి. బాలిరెడ్డి, తి.తి.దే. ప్రచురణ, 1968.
2) కడప జిల్లా శాసనాలు సంస్కృతి చరిత్ర - డా॥ అవధానం ఉమామహేశ్వరశాస్త్రి - 1995, మిత్రజ్యోతి, 6/24, గాంధిరోడ్, ప్రొద్దుటూరు.
3) కడపోత్సవ సంచిక - 2003
4) జిల్లా సమాచార దర్శిని - 1992
5) తాళ్ళపాక అన్నమయ జీవిత చరిత్ర - డా॥ కేసర్లవాణి, తి.తి.దే. ప్రచురణ, తిరుపతి - 1997.
6) తాళ్లపాక పెద తిరుమలాచార్యుని శృంగార సంకీర్తనలు, సంపుటం - 23, తి.తి.దే. ప్రచురణ, తిరుపతి - 1976.
7) వ్యాసవింశతి - ఆచార్య నేతిఅనంతరామశాస్త్రి,


+ త్యాగయ్య ముత్తాతలు ఒకప్పటి కడప జిల్లాకు చెందిన ప్రస్తుత ప్రకాశం జిల్లాలోని కంబం సమీపంలోని కాకర్ల గ్రామవాస్తవ్యులు. క్రీ.శ. 1600 ప్రాంతంలో తంజావూరికి వలస వెళ్ళారు. - 'తెలుగు పెద్దలు'


**మల్లాది కృష్ణానంద్**
మెహర్ ఏజన్సీస్, 103, సాయిదర్శిని అపార్ట్‌మెంట్,
సత్యం థియేటర్ రోడ్, బాపూపేట, అమీర్‌పేట, హైదరాబాద్.

# రెండవ అధ్యాయం

# అన్నమయ్య జీవిత విశేషాలు

## 2.1 : జీవిత విశేషాలు :

తెలుగు సాహిత్య చరిత్రలో క్రీ.శ. 15వ శతాబ్దానికి ఒక విశిష్ట స్థానముంది. గురుపద్య విద్యకు స్థానమైన తెలుగు కవిత అనేక సోయగాలను సంతరించుకుంది. పద్యవిద్యతో పాటు 'గేయవిద్య' కూడా పెరుగుతూ వచ్చింది. అయితే పద్యం విశిష్ట సమ్మతమైన కారణంచే గేయం అణగద్రొక్కబడింది. ఫలితంగా గేయం సభామర్యాదను కోల్పోయింది. "ముదివిటులు విధవలంజలు, పదకవితలు మారుబాస బాపన వారల్ చదువని పండితవర్యులని"[1] గేయకవులు నిరసింపబడుతూ వచ్చారు. కానీ సన్నిహిత భాషలైన కన్నడంలో దాససాహిత్యం, తమిళంలో ద్రావిడ ప్రబంధం, హిందీలో భక్తి సాహిత్యం, మహారాష్ట్రలో అభంగ గీతాలు, బెంగాలీలో వైష్ణవ సాహిత్యం గేయనిబద్ధమై నీరాజనాలందుకున్నాయి.[2] ప్రథమశ్రేణికి చెందిన కవులతో పాటు పదకవులకు కూడా స్థానం లభించింది. చండీదాసు, విద్యాపతి, సూరదాసు, మీరాబాయి, పురందరదాసు, ఆండాళ్, తుకారాం వంటి వారెందరో ఆయా భాషలలో కీర్తికెక్కినారు. తెలుగుదేశంలో అలా నిరసింపబడిన గేయ కవితకు జానపద గేయరీతులను జోడించి, అనిబద్ధమైన వానిని నిబద్ధం చేసి 'పదకవిత' అనే నూతన ప్రక్రియగా ప్రవేశపెట్టి తాళ్లపాక అన్నమయ్య పదకవితా పితామహుడుగా ఖ్యాతి గడించాడు. రాజాశ్రయానికో, ఆత్మానందానికో, యింకా మరేదేనికో కాక ఒక ఉద్యమంగా దానిని చేపట్టి జనజీవనంలో నిక్షిప్తమై వుండిన వాఙ్మయ సంపదను వెలికితీసి తనదైన ప్రత్యేక శైలిలో నడిపించి సంకీర్తనా చార్యుడై నాడు.

ఆ విధంగా నుతికెక్కి సంసారియైనా అహరహం ఆ సర్వేశ్వరునికే తన జీవితాన్ని అంకితం చేసి పరమ భాగవతోత్తముల పంక్తిన నిలిచిన అన్నమయ్య క్రీ.శ. 1408వ సంవత్సరం నేటి కడపజిల్లా రాజంపేట తాలూకాలోని (ఒకనాటి పొత్తపి నాడు మండలం) తాళ్ళపాకలో జన్మించాడు.[3] మహాపురుషుల జీవిత చరిత్రలను పరిశీలిస్తే పుట్టుటకు ముందే వీరిరాక జోస్యం ద్వారానో, అశరీరవాణి ద్వారానో, కలలోనో తెలియ జేయడం, ఎవరో ఒకరి అంశతో జన్మించడం, పుట్టిననాటినుండి అల్లరిగా తిరుగుతూ అసాధారణ ప్రజ్ఞను కనబరచడం, ఏదో ఒకకళలో ప్రావీణ్యతను కలిగి వుండటం, ఏదో ఒక

సంఘటన ద్వారా సాధారణ జీవితం మలుపు తిరగడం, దానికి గురూపదేశం కూడా కారణం కావడం వంటివి తటస్థిస్తుంటాయి. అందులకు జయదేవుడు, లీలాశుకుడు, తులసీదాసు, కబీరు, నమ్మాళ్వారు, నారాయణతీర్థులు, వ్యాసరాయలు, పురందరదాసు, రామదాసువంటి వారల జీవిత చరిత్రలే సాక్ష్యులు. వీరి చరిత్రలను యింకా పరిశీలిస్తే ప్రాణదానం చేయడం, శత్రువునైనా రక్షించడం, రాజాజ్ఞలను, ధనాన్ని, సుఖాన్ని త్యజించడం వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. సరిగ్గా ఈ ఘటనలే అన్నమయ్య జీవితంలో జరిగాయిని చెప్పవచ్చు. ఈయన పూర్వీకులలో కూడా దాదాపు ఇటువంటి లక్షణాలే కనిపిస్తాయి.[4] అన్నమయ్య కూడా ఆయన తాతగారి పోలికలనే పుణికి పుచ్చుకున్నాడు. అన్నమాచార్యులు పుట్టుకతో నందవరీక స్మార్త బ్రాహ్మణశాఖకు చెందినవారు. నందవరీకులందరూ ఋగ్వేదులు, అశ్వలాయన సూత్రులు. అయితే తాళ్ళపాక వారిది భరద్వాజసగోత్రం. ఈ ఇంటిపేరుతో అన్యగోత్రాల వారు కూడా ఉన్నట్లు తెలియుచున్నదని శ్రీ గౌరి పెద్ది రామసుబ్బశర్మ గారభిప్రాయపడినారు.[5] ఈ భరద్వాజస గోత్రంలో శ్రీనివాస వరప్రసాదంగా నందకాంశంలో జన్మించిన శిశువుకు ఆగమోక్త ప్రకారం జాతకకర్మ నిర్వహించి "అన్నం బ్రహ్మేతి - వ్యజనాత్" అనే శ్రుతి ప్రకారం తల్లిదండ్రులైన నారాయణ సూరి, లక్కమాంబలు 'అన్నమయ్య' అని నామకరణం చేశారు. ఈ అన్నమయ్యకు అన్నమయ్యంగారు, అనమాచార్య, అన్నమాచార్యులు, అన్నయగురు, అన్నయార్య, కోనేటి అన్నమయ్యంగారు అనే నామాంతరాలు - తాళ్ళపాక సాహిత్యంలోనూ శాసనాల్లోనూ కనిపిస్తాయి.[6] పన్నిద్ధ రాళ్వార్లలో ఒకరైన నమ్మాళ్లార్ కూడా ఈ నందకాంశంలో జన్మించారని విజ్ఞుల విశ్వాసం. విష్ణుభక్తి ఉగ్గుపాలతో అలవడింది అన్నమయ్యకు. 'శ్రీనివాస ప్రసాదమని' చెప్పకుంటే ఉగ్గుకూడా తాగేవాడు కాడు. బాల్యం నుండియే శ్రీనివాసునిపై మరులు పెంచుకుంటూ వచ్చాడు. ఆయన దయచే పిన్ననాడే సకల విద్యలూ నేర్చాడు. ఎప్పుడు 'దండె' భుజాన తగిలించుకొని పాటలు పాడుతూ కూనిరాగాలు తీస్తుంటే ఇంటివారికి నచ్చేదికాదు, బంధువులు కూడా ఈసడించుకొనే వారు. అయినా ఎవరు పనిచెప్పినా విసుగు చెందక చేసేవాడు.

వదిన ఆజ్ఞానుసారం ఒకనాడు అడవికి గడ్డికోసుకొని రావడానికై వెళ్లాడు. గడ్డి కోస్తుండగా వేలు తెగి రక్తం కారుతుంది. బాధతో 'శ్రీహరీ' అనికేకపెట్టాడు అన్నమయ్య. వాల్మీకి శోకం నుండి శ్లోకం పుట్టినట్లు ఆ రక్తంతో తన కర్తవ్యం గుర్తుకొచ్చి, దారిన

వెళ్తున్న భక్తావళితో కలిసి తిరుపతి చేరుకున్నాడు. అడుగడుగునా కనబడిన దేవతలను మొక్కుకుంటూ తిరుమల కొండ నెక్కడం మొదలు పెట్టి, కొద్దిదూరం చేరేటప్పటికి అలసి నిద్రించాడు. అలా అలసిన అన్నమయ్యకు అలిమేలు మంగ సేదదీర్చింది. వెంటనే అన్నమయ్య ఆశువుగా చెప్పిన పద్యధారలే వేంకటేశ్వర శతకమైంది.[7]

అరిసెలు నూనెబూరియలు నౌగులు జక్కర మండిగల్ వడల్
బురుడలు పాల మండిగ లపూపము లయ్యల మేలు మంగానీ
కరుదుగ విందు వెట్టు పరమాన్న చయంబులు నూప కోటియున్
నిరత వినిర్మలాన్నములు నేతుల సోనలు వెంకటేశ్వరా.[8]

పిమ్మట స్వామిని సాక్షాత్కరింప జేసుకున్నాడు. తిరుపతిలో 'ఘనవిష్ణు' వనే వైష్ణవ యతి ద్వారా పంచసంస్కార దీక్ష[9] గ్రహించి అన్నమయ్య అన్నమాచార్యుడైనాడు. అంతదాకా తామసులుగా ఉండే తమవంశాన్ని పరమసాత్త్వికులనుగా చేశాడు. స్వామి అనుగ్రహించే తిమ్మక్క అనే నామాంతరం గల తిరుమలమ్మ, అక్కలమ్మలను పెండ్లి చేసుకున్నాడు. ఆ తర్వాత అహోబిల పీఠాధిపతులైన ఆదివన్ శఠగోప యతీశ్వరుల వద్ద విశిష్టాద్వైతాన్ని సమగ్రంగా నేర్చి, జీవితాంతం ఆ మతాభ్యుదయానికే అంకిత మయ్యాడు.

అలాంటి రోజుల్లోనే తాళ్ళపాకకు దగ్గరనున్న టంగుటూరిని పాలిస్తున్న సాళువ నరసింహరాయలు అన్నమయ్యను ఆదరించి రాజబయకార పదవినిచ్చి ఆశ్రయమిచ్చాడు. (రాజబయకార (వాగ్గేయకార) పదవి ప్రథమంగా ప్రౌఢ దేవరాయని కాలానికే ఉన్నట్లు, శ్రీనాథుని కనకాభిషేక సమయాన రాయల ఆస్థానంలో చతురుడనే ప్రజాభి నామం పొంది, సాక్షా సంగీత దేవత, అభినవ భరతాచార్య, రాయబయకార, తోడరమల్లు అనే బిరుదాలు కల్గిన 'కల్లి నాధుడనే' వ్యక్తి బిరుద ప్రబంధాలు పాడిఉంటాడని 'రజనీకాంతరావు గారి ఊహ. -ఆంధ్ర వాగ్గేయకారచరిత్రము-పుట 33, 34) సాళువ నరసింహరాయలు అన్నమయ్య బాల్యసఖుడు.[10] "తన బాల్య సఖ్యంబు తలంచి సంపదల-దనయంతవానిగా తనరజేసితి"[11] ననివాపోతూ సాళువభూపతి ఆగ్రహించే అన్నమయ్యను చెరలో పెట్టించగా ఆగ్రహాన్ని అనుగ్రహాన్ని ఒకేవిధంగా భావించే అన్నమయ్య చలించక చేసిన భగవన్నుతిచే రాజు అహంకారం పటాపంచలై భక్తుడే అన్నిటా స్వతంత్రుడన్న భావన అంతటా వ్యాపించడంతో ఆతనిమహిమలు కూడా జగద్విదితమైనాయి.[12] పిమ్మట తిరుమలజేరి సంసారిగావుంటూ ఆనందాతిరేకంచే "కంటి గంటి నిలువు చక్కని మేను దండలును,

నంటు జూపులను జూచే నవ్వు మోము దేవుని" కీర్తిస్తూ" ఇదిగాక సౌభాగ్యమిదిగాక తపము మరి, యిదిగాక వైభవంబిక నొకటి గలదా"[13] అని ముప్పైరెండు వేల[14] అధ్యాత్మ శృంగార కీర్తనలచే ఆ స్వామి నర్చించి క్రీ.శ. 1503వ సంవత్సరం ఆ స్వామిలో లీనమైనాడు.

ఇదిలా వుండగా కీ.శే. తుమ్మలపల్లి రామలింగేశ్వరరావు తన 'అన్నమయ్య' నవలలో అన్నమయ్య చరిత్రను కొంత ప్రత్యేక శైలిలో చెప్పి వుండటం గమనార్హం. అది "అన్నమయ్యకు తన తండ్రి నారాయణయ్య సహవాసియగు బమ్మెర పోతనామాత్యునితో కాశీలో పరిచయం ఏర్పడడం, ఆయన ద్వారా అన్నమయ్య మంత్రోపదేశం పొందడం, పిమ్మట మేనమామ కుమార్తె తిరుమలాంబను వివాహమాడుటకై మాడుపూరు వెళ్తుండగా దైవఘటనచే మార్గమధ్యంలో తన తండ్రి ప్రాణ స్నేహితుడు, ప్రధాన రాజోద్యోగి టంగుటూరు వెంకటాచలమయ్య కుమార్తె అక్కలమ్మను చంద్రగిరి యువరాజు సాళువ నరసింహరాయల సమక్షంలో, తల్లి, మేనమామల అనుమతితో వైభవంగా వివాహం చేసుకోవడం జరుగుతుంది.

ఈ కథలో టంగుటూరు నానుకొని వున్న మట్లిరాజులు సాళువ నరసింహరాయల కనుకూలురైనందున అప్పుడప్పుడూ టంగుటూరుకు రాకపోకలు సాగిస్తూ ఉండిన నేపథ్యంలో రాయలు అన్నమయ్యకు మిత్రుడైనాడని తెలుస్తూ ఉంది. ఈ సందర్భంలోనే రాయల కుడిభుజమైన తుళువ నరసనాయకుడు అన్నమయ్య అనుగ్రహంచే మట్లి రాజకుమార్తె నాగలాంబను వివాహమాడినట్లు జగదేకవీరుడగు కుమారుడు (శ్రీకృష్ణదేవరాయలు) కలుగువిధంగా వారిని ఆశీర్వదించినట్లునూ చెప్పబడింది. మరియు అల్లసాని పెద్దన అన్నమయ్యకు స్వయాన వేలు విడిచిన మేనమామ కుమారుడని, ఇతని ఆదేశానుసారమే పెద్దన శఠగోపయతీంద్రుల వద్ద విద్య నేర్చినాడని, సాళువ రాయల ఏకాంత మందిరంలో అన్నమయ్య పాట పాడే సమయాన వెంట పెద్దన కూడా ఉండేవాడని పిదప కొంతకాలానికి బాల కృష్ణదేవరాయలను అన్నమయ్య ఆశీర్వదించినట్లు కూడా చెప్పబడింది". (స్వయం వ్యక్తక్షేత్రం - సిద్ధవటం. పుట : 142-149).

## 2.2 : దర్శించిన క్షేత్రాలు :

అన్నమయ్య పంచ స్సంస్కారదీక్ష స్వీకరించిన దాదిగా భక్తితోనూ, మతప్రచార దృష్టితోనూ, కడప, కర్నూలు, బళ్ళారి, అనంతపురం, చిత్తూరు, చెంగల్పట్టు, ఆర్కాడు,

నెల్లూరు, గుంటూరు, తంజావూరు, తిరుచురాపల్లి, విజయనగరం లాంటి ప్రదేశాలలో సంచారం చేస్తూ ఆయా క్షేత్ర పాలకులను కీర్తిస్తూ వచ్చి చివరగా తన వార్ధక్యాన్ని తిరుమలలోనే (తిరుపతి) గడిపినట్లు ఆతని కీర్తనా వాఙ్మయం ద్వారా తెలియవస్తున్నది. అయితే ప్రస్తుత వ్యాసం కడప రాయని కీర్తనా విశేషాలతో కూడినట్టిది గాన కేవలం కడప జిల్లాలో ఆయన సంచరించిన ప్రదేశాలను తెలియజేయడమే సముచితమని ఆ వివరాలిక్కడ పొందు పరచడం జరిగింది.

| **కడప** | **జమ్మలమడుగు** | **రాజంపేట** |
|---|---|---|
| **ఓగునూతల (వేయినూతల)** | **గండికోట** | **ఊటుకూరు** |
| **కంభం** | **చింతకుంట** | **తాళ్ళపాక** |
| **కోన** | **నల్లబల్లి** | **నెలదలూరు (నందలూరు)** |
| **తుమ్మలూరు** | **పోట్లదుర్తి** | **వత్తలూరు** |
| **మాచనవోలు (మాచనూరు)** | **మాచనవోలు** | **సిద్ధవటం** |
| **కమలాపురం** | **ముడియం (పెద్దముడియం)** | **ఒంటిమిట్ట** |
| **కామలాపురం (కమలాపురం)** | | **మాడుపూరు** |
| **చెప్పలి** | **పులివెందుల** | |
| **నల్లబల్లి** | **రాయచోటి** | |
| **పాలగిరి** | **కనకగిరి** | |
| **సంబటూరు** | **మండెం** | |

## 2.2 .1 : ఓగునూతల :

అన్నమయ్య తన కీర్తనల ద్వారా శ్రీ వేంకటేశ్వరస్వామి తర్వాత నరసింహస్వామినే ఎక్కువగా కీర్తించి యున్నాడు. ఆంధ్రదేశంలో అనేక నరసింహ క్షేత్రాలున్నాయి. వానిలో కొన్ని నవ నారసింహక్షేత్రాలైనాయి.[15] ఇవిలా ఉండగా కడప జిల్లాలో కూడా చిన్న దాసరిపల్లెకు సమీపాన (జిల్లాకు పశ్చిమదిక్కు) కొండ లోయ నడుమ వేయినూతులు గల ప్రదేశముంది. ఈ ప్రాంతాన్ని 'మందల పాలకొండ' అంటారు. సుందరమైన ప్రకృతి దృశ్యాల నడుమ నరసింహస్వామి ఆలయముంది. ఇక్కడున్న ఆలయంలోని క్రీ.శ. 1553లో అచ్యుత రాయల పాలనా కాలంలో 'ఓగునూతలపల్లె అహోబలేశ్వరాల యానికై గండికోట సీమపాలకుని కార్యకర్త యగు బాచరసు తాళ్లపాక తిరుమలయ్యగారి

ఆజ్ఞననుసరించి దుర్గన్నాయని వర్తనగా సమర్పించిన వివరంగల శాసనానన్నుసరించి, ఓగునూతలలోని స్వామిపేరు 'అహోబలేశ్వరస్వామి' యని తెలియుచున్నది. కాలక్రమేణ ఈ ఓగునూతలే 'వేయినూతల'గా మారింది.

ఇందలి స్వామిని అన్నమాచార్యులు ఆయన మనుమడగు చిన తిరుమలాచార్యులు అనేక కీర్తనల ద్వారా ప్రశంసించియున్నారు.

<u>దేసాళం - రాగం</u>

చేయివట్టి తీసెబో నే సిగ్గువడి రాకుంటినా
బాయిట నందులకే తా ౘ బచ్చి సేసీనీ
వోయమ్మ శ్రీ వేంకటేశు డోగు నూతులాడ నన్ను
చాయలకే కూడెబో వేసాలు సేసీనీ

సంపు. 21-1193వ రేకు - 490 కీర్తన

<u>రాగం - సాళంగనాట</u>

ఔభళేశ వోగునూతులౌభళేశ
శోభనము నీకు నాకు జోడు గూడెగాదా

సంపు. 26 - రేకు 1601 - కీర్తన 3

ఇంకా 4-80, 10-18, 11-385, 24-178 కీర్తనలు చూడదగును.

### 2.2.2 : కంభం :

ఇక్కడి స్వామి శృంగార వేంకటేశ్వరస్వామి. ఈయనకు కంభంరాయడని పేరు.

<u>రాగం - ముఖారి</u>

కందర్పకోటి రూప కంభము రాయ ఇంతి
గందువల గూడితివి కంభము రాయ

- సంపు. 18 - రేకు 871 - కీర్తన 420

కంభం రాయని కాంత ఆయన తొడనెక్కి పూలమాలను వేయుచున్నట్లు అన్నమయ్య చమత్కరించినాడని ఆచార్య గుమ్మా సాంబశివరావు గారు చమత్కరించారు.[16]

### 2.2.3 : కోన :

కడప జిల్లా, నంది మండలానికి దక్షిణ దిక్కున గల పర్వతమందలి కోనలో సుందరమగు ప్రదేశాలున్నాయి. అందు చెన్నకేశవాలయమున్నది. ఆ స్వామి

శృంగారమూర్తి. అందరినీ వశపరచుకొనేవాడు. కనుకనే చిన తిరుమలాచార్యుడు కూడా ఆ స్వామిపై శృంగార కీర్తనలు చెప్పియున్నాడు.

<u>రామక్రియ - రాగం</u>

వేగిరమా కోన తిరు వెంగళేశ నిండె
తేగపు వలపు కోన తిరు వెంగళేశ

- సంపు. 26 - రేకు 1631 - కీర్తన 182

ఇంకా 10-19, 62, 68, 11-432, 23-242 కీర్తనలు చూడదగును.

## 2.2.4 : తుమ్మలూరు :

<u>రాగం - పాడి</u>

మిగుల నన్ను గూడి మేను మరచినప్పుడే
నగకుండ దగదా నే నగితి గాక
చిగురు మేని తుమ్మలూరి చెన్నుడా శ్రీ వేంకటేశ
తగ పంతమిచ్చితే (తేనే) దక్కి మెచ్చితి గాక

- సంపు. 24 - రేకు 1430 - కీర్తన 179

## 2.2.5 : మాచనవోలు :

ఇది కడప జిల్లా, ప్రొద్దుటూరు తాలూకాలోని మాచనపల్లె కావచ్చు.[17] 'మాచన' అనే అతడు నిర్మించినట్లు స్థానిక చరిత్ర. మెకంజీ కైఫియత్తు 'మాచనూరు' అని చెప్తోంది.

<u>రాగం - నాద రామక్రియ</u>

చెప్పరాని మహిమల చెన్నకేశా మాకు
చెప్పిలె మోవి యిచ్చితి చెన్నకేశా
యిప్పుడే శ్రీ వేంకటాద్రి నిందు మాచన వోలిలో
చెప్పగా నన్నేలితివి చెన్నకేశా

- సంపు. 20 - రేకు 1027 - కీర్తన 157

ఇంకా 21-495 కీర్తన చూడదగును.

## 2.2.6 : కామలాపురం :

కడప జిల్లాలోని నేటి కమలాపురమే నాటి కామలాపురమని మెకంజీ కైఫియత్తు (1110-7:240-30) సాక్ష్యమిస్తున్నది.[18] అచటనున్న మూర్తికి కంచి రాయడని పేరు.

## రాగం - నాద రామక్రియ

కాగిలించి ఆకె నిట్టె కరగించ రాదా
ఆగి నన్ను కూడితివి అందు కేమి
మూగుచు c గామలాపురమున c గంచి రాయడవై
చేగ దేర నేలితివి శ్రీ వేంకటేశుడా.

– సంపు. 26 – రేకు 1627 – కీర్తన 162

## 2.2.7 : చెప్పల్లి :

కడప జిల్లా, కమలాపురం తాలూకాకు దక్షిణ దిక్కున నున్న గ్రామం. నేడిది పెద్ద చెప్పల్లి, చిన్న చెప్పల్లి అని రెండుగాఐనది. వీనిలోని పెద్ద చెప్పల్లియే నాటి చెప్పల్లి. ఇందలి వేంకటేశ్వరుని వెంకటరాయ, చెన్నరాయ, కేశవరాయ, హరికృష్ణరాయ అని సంబోధిస్తూ అన్నమయ్య కీర్తించినాడు. ఈ కీర్తనలో ముఖ్యంగా సంభోగ శృంగారం వర్ణితం.

## రాగం - శంకరాభరణం

కాగిలిదె చాలదా కన్నుల మొక్కగ నే (నేల)
నాగు వారె ననుపుల నను బోటికి
ఆగి కూడితివి నన్ను అలసితి రతులలో
వీగేవు చెప్పల్లి శ్రీ వేంకటరాయ

- సంపు. 7 - రేకు 152 - కీర్తన 307.

## 2.2.8 : నల్లబల్లి :

కడప జిల్లా, కమలాపురం, పులివెందుల, జమ్మలమడుగు తాలూకాలలో 'నల్లబల్లె'లున్నాయి. అందున్న చెన్నకేశవాలయాలు ప్రసిద్ధమైనవి. వీనికి నల్లబల్లె, నల్లబల్లి, నల్లపల్లె అని నామాంతరాలు. మెకంజీ కైఫియత్తు 1119 - 265 ప్రకారం కిరాతులు నల్లరాయి విగ్రహం చేయించి 'నల్లసానెమ్మ' అనే దేవతను ఏర్పాటు చేయగా తద్వారా 'నల్లబల్లె' అనే పేరు వచ్చినట్లు తెలియుచున్నది.

ఈ కేశవస్వామిని చెన్నుడని, చెన్నరాయడని, చెన్నకేశవుడని, ఆదికేశవుడని పలు విధాల తాళ్ళపాక కవులు పేర్కొన్నట్లు విదితం.[20]

## రాగం - రామక్రియ

చే కొనుమీ నల్లబల్లి చెన్న కేశవా
యీ కడ నీ కన్నీటికి నిదివో మొక్కేను

- సంపు. 7 - రేకు 190 - కీర్తన 534.

## 2.2.9 : పాలగిరి :

కడప జిల్లా, కమలాపురం తాలూకాలో వుంది. ద్వాపర యుగంలో సాంతపనుని ఆశ్రమానికి మునులు రాగా, ఆకలి బాధలు తీర్చేందుకు సాందీపదు (సాంత పనుదు) నిజాశ్రమమైన పర్వత ప్రాంతంలోని వృక్షాలను యాచించి వాటి శాఖల నుంచి క్షీర వృష్టి కురియించి నందువల్ల ఆ పర్వతానికి క్షీరగిరి అని పేరొచ్చిందని, జనుల వాదకంచే 'పాలగిరి' అయిందని స్థానిక చరిత్ర చరిత్ర. మెకంజీ కైఫియత్తు 1119-114, 115.[21]

## రాగం - శంకరాభరణం

కంటిరా నీగుణ మెల్ల కడగడనే
పంట మోవి తేనె కూడా పాలగిరి రాయడా

-సంపు 24 - రేకు 1431 - కీర్తన 182.

## 2.2.10 : గండికోట :

'ఘండికోట' అని నామాంతరం గల ఈ ప్రాంతం జమ్మలమడుగు తాలూకాలో ఉంది. ఇందులో చెన్నకేశవ, మాధవరాయ, రామచంద్ర, శ్రీకృష్ణాలయాలు బహు సుందరంగా వుండేవి. ఆయా సందర్భాల్లో అనేక విధాలుగా అనేకమార్లు అన్నమయ్య కీర్తించియున్నాడు.

## రాగం - సామంతం

గరిమ నందరి నొక్క గాడి గట్టి కూడితివి
శిరసు పూవులు రాల చెన్నకేశవా
ఇరవై శ్రీ వేంకటాద్రి యిది యంటా గూడితివి
గొరబు చేతల గండికోట చెన్నకేశవా

-సంపు 27 - రేకు 1753 - కీర్తన 314.

ఇంకనూ 18 - 367,19-165, 20-50, 23-323, 27-314, కీర్తనలు చూడదగును

## 2.2.11 : చింతకుంట :

కడప జిల్లా ప్రొద్దటూరు, జమ్మలమడుగు తాలూకాల్లో రెండున్నాయి,'చింతకుంట్ల' అని నామాంతరం. త్రిభవన మల్లదేవరాయల వారి ప్రధానియైన అణ్యణ చోళ మహారాజుల నాడు రాజ్యమేలే పెద్దన చోళ మహారాజుల వారి నగరిలో 'చింతమ్మ' అనే బోనకత్తె 'కుంట' కట్టించి నామకరణం చేసిందని స్థానిక చరిత్రగా మెకంజీ కైఫియత్తు1119-62 సాక్ష్యమిస్తోంది. అలాగే ఒక అత్త చింత పోగొట్టడానికై కోడలు కట్టించిన ఊరని మరొక ఐతిహ్యం [22] జమ్మలమడుగు లోని ఈ గ్రామ మందలి స్వామికి కంభం రాయడని పేరు. అన్నమయ్య ఈ స్వామిని దర్శించి కీర్తించినాడు.

### <u>రాగం - సామంతం</u>

ఘనుడవు చింతకుంట కంభము రాయ,మము

గనుగొని రక్షించు కంభము రాయ.

-సంపు 23 - రేకు 1335 - కీర్తన.209.

**2.2.12 :పోట్లదుర్తి :** కడప జిల్లా కమలాపురం తాలూకాలో పెన్నానదీ తీరాన ఉన్న గ్రామమిది.'పొట్లదొరితి' అని నామాంతరం.

### <u>రాగం - భైరవి</u>

వేగమె నీవు గూడితె వెస భ్రమసితిగాని

చే గల నీమేను పచ్చి సేయ నైతిగా

భోగపు శ్రీ వేంకటేశ పోట్ల దొరితిలోన

నీగతి చెన్నుడవైతే నెనసితిగా.

-సంపు 21- రేకు 1195 - కీర్తన 499.

**2.2.13 : పొదటూరు** :కడప జిల్లాకు పశ్చిమంగా పెన్నా తీరాన వెలసిన గ్రామమిది. నేటి ప్రొద్దటూరు కావచ్చు. ఇందలి వెంకటేశుడు చెన్నరాయుడు. అన్నమయ్య ఒక శృంగార కీర్తన చెప్పి యున్నాడు.

## రాగం - శుద్ధ వసంతం

చీరలునీ వియ్యగాను చేకొని కాగలించిరి
మేరతో శ్రీ వెంకటాద్రి మీదనే నిన్ను
గారవించి యిందు నందు కందువలు మెరసిరి
వూరటగా నీకు పొదటూరి చెన్నరాయా

-సంపు 7 - రేకు 190 - కీర్తన 537.

**2.2.14 : ముడియం :**కడప జిల్లా జమ్మలమడుగు తాలూకాలో కుందేరు నది యొడ్డున గల గ్రామమిది. ఇక్కడ అనేక ప్రాచీనాలయాలు ఉండేవి. వానిలో నరసింహాలయం ఒకటి.అన్నమయ్య ఈ స్వామి పై చెప్పిన కీర్తన ననుసరించి లక్ష్మీనరసింహుడు కావచ్చునని వేటూరి వారి ఉహ [23]

## రాగం -సాళంగ నాట

జయమాయె నీకు నాపె సరసములూ
నయగారి ముడియము నారసింహా

-సంపు 11 - రేకు 324 - కీర్తన 139.

**2.2.15. పులివెందుల :**పులివిందల, పులివింద్దల, పులిమిదళ, వ్యాఘ్రపురి, పులివిందళ శీమ,పులిమందల, పుల్వింద్దులపేట అని నామాంతరాలు. స్థానిక చరిత్ర ప్రకారం మున్నీ ప్రాంతంలో పెద్ద పులులు విశేషంగా వుండేవని, వేటకాండ్రు మందలుగా ఉండే తావులకు వెళ్ళి చంపేవారని, ఆ కారణంగా దీనికి ఈ పేరు వచ్చిందనిచెప్తారు. 'పులిమందలు' అని పూర్వం చెప్పుకునేవారు. అయితే 'పులివెందులు' అనగా ఆడుపులులు ఎక్కువగా ఉన్న చోటగుచే ఆ పేరు వచ్చినదని జనమంచి శేషాద్రిశర్మ గారాభిప్రాయపడినట్లు ఒక కథనం [24] ఇందులోని స్వామిపేరు రంగనాథస్వామి.

## రాగం - మాలహరి

వెలినవ్వేల పదారువేల బెండాడితివి
బలిమి కాదవు గావా భావించిన దే
చెలగి పులివిందు శ్రీ రంగ దేవుడవని
కలసితిమి దె శ్రీ వేంకటరాయనేము

-సంపు 14 - రేకు603- కీర్తన 15.

**2.2.16. ఊటుకూరు :**ఇది కడపజిల్లా రాజంపేట తాలుకాలో ఉంది. దీనికి 'ఊట్కూరు' అని పేరు. ఇక్కడి వేంకటేశ్వరుడు కోనేటి రాయడు.

<u>**రాగం - సామంతం**</u>

కోరిక లీడేరె నేడు కోనేటి రాయ.ఇట్టె

కూరిముల వూటుకూరి కోనేటిరాయ

-సంపు26 - రేకు1650- కీర్తన 299.

ఈ స్వామినే 'చెన్నరాయా' అని సంబోధిస్తూ చినతిరుమలాచార్యుడు కూడా ఒక శృంగార కీర్తనను చెప్పియున్నాడు.(10-2-24)

**2.2.17. తాళ్ళపాక :**ఇది కూడా నేటి రాజంపేట తాలుకాలోని భాగమే మునుపు ఈ ప్రాంతంలో తాటి వనం ఉండేదని, ఈంద్ర వాళ్ళు గ్రామం కట్టుకున్నారు కనుక తాళ్ళపాక అనే పేరొచ్చిందని స్థానిక చరిత్ర చెప్తుంది[25](మెకంజీ కైఫియత్తు 1134.15). దీనికి తాడ్లపాక, తాళపాక అనియూ పేర్లు. వీనితో పాటు తాళమపాక, తాళుకపాక అని కూడా నామాంతరాలున్నట్లు స్పష్టం [26]

ఈ గ్రామంలో, ప్రసిద్ధమైన చెన్నకేశవాలయం ఉంది. ఆ స్వామి ని అనేక కీర్తనల ద్వారా అర్చించారు అన్నమయ్య. ఈ ఆలయం రమణీయంగా ఉంటూ ఎంతో వైభవాన్ని నేటికీ సంతరించు కోవడం విశేషం.

**2.2.18. నెలదలూరు :**

నేటి కడపజిల్లా రాజంపేట తాలుకా లోని నందలూరే నాటి నెలదలూరు. దీనికి నిరంతపురం, శ్రీ కులోత్తుంగ చోళ చతుర్వేది మండలం అని నామంతరాలు. మరియు నిరందలూరు, నిరందనూరు, నెలందలూరు, నెలందనూరు నెలదలూరు అనియా పేర్లు.

ధృష్టద్యుమ్నుని కుమారుడు నిరంత మహరాజు నిరంతపురమనే అగ్రహారాన్ని కట్టించగా, బాహుదానదీ వెల్లువచే ఈ అగ్రహారం కనిపించకుడా పోయింది. పిమ్మట 'నెలంద' అనే వేశ్య ప్రభుత్వంచేసి ఈస్థలానికి వచ్చి కొట్టుకొనిపోబడిన స్థలానికి ఉత్తర దిక్కుకు ' నెలందలూరు' అనే పేరు విధించి బ్రాహ్మణులకు సర్వాగ్రహారంగా యిచ్చినట్లు

స్థానిక చరిత్ర [27]. ఇక్కడ వెలసిన స్వామికి సౌమ్యనాథుడని,చొక్కనాథుడని,చెళ్ళపిళ్ళ రాయడని పేర్లున్నాయి.

**రాగం - దేశాక్షి**

చేర బిలువ కే వుంటే సిగ్గతయినా విడిచేవు

గారవించి నంతలోనే కాలుదొక్కేవు

వోరి శ్రీ వేంకట గిరి నుండి వచ్చి కూడితివి

మేరతో నెలదలూరి మేటి చొక్కనాథా!

-సంపు 20 - రేకు1030- కీర్తన 175.

ఈ స్వామిని చిన తిరుమలాచార్యుడు కూడా కీర్తించినాడు. చూడు సం.10-కీర్తన 20.

ఇంకను 17- 297 , 21- 436 కీర్తనలు గమనింప దగినవి.

**2.2.19 : వత్తలూరు:** కడప జిల్లా రాజంపేట తాలూకాలో వుంది. ' బత్తలూరని' వ్యవహార నామం. కంచరి కంసాలిపేట ప్రబలంగా కట్టుకొని ఉన్నందున'బత్తులూర' ని వాడుకలో నుండినదని మెకంజీ కైఫియత్తు 1223-123 సాక్ష్యమిస్తూన్నది[28]ఇక్కడ కృష్ణదేవాలయముండేది. ఆ స్వామిని కేశవుడని కీర్తించాడు అన్నమయ్య.

**రాగం - బౌళి**

వత్తలూరి కేశవా వన్నె లీడ జేసేవా

బత్తిగల వాడ వౌదు పట్టకు వయ్యా

-సంపు 22 - రేకు1217- కీర్తన 106.

**2.2.20 :కనకగిరి :** కడప జిల్లా రాయచోటి మండలానికి పూర్వం 'కనకగిరి'అని పేరు [29]

**2.2.21 : సంబటూరు :** కడపజిల్లా కమాలాపురం తాలూకాలోని గ్రామమిది. దీనికి శ్రీ భాష్యపురమని నామాంతరం 'చమటూరని' వ్యవహారనామం. పూర్వం చ్యవనముని ఆశ్రమం ఉండేది కనుక చ్యవనాశ్రమం చమటూరయినదని స్థానిక చరిత్ర [30] ఈ గ్రామమందలి స్వామికి 'చెన్నడని' నామధేయం.

## రాగం - వరాళి

పన్నీరే చిలికేవు పట్టితేనెయలికేవు

అన్నువ నాకాగిలింత యలపటవే

వున్నతి శ్రీ వేంకటాద్రి నుండి వచ్చి సంబటూరి

చెన్నడవై కూడితివి చేకొంటి వటే.

-సంపు 21 - రేకు1194- కీర్తన498.

ఇంకనూ 10- 23, 11-162, 23-245, 554 కీర్తనలూ చూచునది.

**2.2.22 : మండెం** :కడప జిల్లా రాయచోటి మండలంలోని నేటి చినమండెం గ్రామమిది. అన్నమాచార్యులు ఈ గ్రామంలోని నృసింహస్వామిని 'మండెం రాయడని' పరిపరి విధాల కీర్తించి యున్నాడు.

## రాగం - వరాళి

కులికి కులికి నిన్ను గోర జిమ్మేనని వచ్చి

నలినలిమేను చూచి నవ్వే నేను

చెలగి మండెములోన శ్రీ వేంకటేశ కూడితి

నలువంక చెలులతో నవ్వే నేను.

-సంపు 27- రేకు1760- కీర్తన360.

ఈ కీర్తనలలో నృసింహస్వామిని నవమూర్తి నారసింహుడని కీర్తించారు. [31]ఇంకనూ 1-259, 3-94, 5-162, 7-229, 17-154, 23-214 కీర్తనలు చూచునది. చిన్న తిరుమలా చార్యుడు కూడా ఈ స్వామిని కీర్తించాడు. 10 - 34, 35,66 ,74, 88, కీర్తనలు గమనింపదగినవి.

**2.2.23 :ఒంటిమిట్ట** :కడపజిల్లా సిద్దవటం తాలూకాలో వుంది ఈగ్రామం. ఒంటడు, మిట్టడు అనే యిద్దరు బోయలు కట్టించిన కారణంచే ఒంటిమిట్టఅయినదని స్థానికుల కథనం. [32]ఒట్టిమెట్ట, వొంటిమిట్ట, యొంటిమిట్ట, ఏకశిలా నగరం అని మారు పేర్లు.

## రాగం -నాట

ఇందులోనే కాన వద్దాయితడు దైవమని

విందు వలె నొంటి మెట్ట వీర రఘురాముని

-సంపు 1 - రేకు95- కీర్తన 477.

**2.2.24 :మాడుపూరు :** ఇది కూడా కడపజిల్లా సిద్ధవటం తాలూకాలోనిది. అన్నమయ్య మేనమామగారి ఊరు. బాల్యం కొంతకాలం అన్నమయ్యకు అక్కడే గడిచింది. క్రీడా వినోదితాలు వర్ణింపబడుటచే పై ఊహకు బలం చేకూరింది. మాడుకూరని మెకంజీ కైఫియత్తు. [33]

## రాగం -పాడి

చేరి యందెల మోతలతో చెన్నకేశవా

యారీతి మాడుపూరిలో నిట్లాడేవా

-సంపు 12 - కీర్తన 179.

ఇంకనూ 7-47, 14-277,229,232,233,237, కీర్తనలు చూడదగును. ఈ విధంగా బాల్యం నుండి అనేక ప్రాంతాలు దర్శించి ఆయా క్షేత్రస్వాములను కీర్తించినాడు. ఆయనలాగేపెదతిరుమలాచార్యులు, చిన తిరుమలాచార్యులు, కూడా ఈ జిల్లాలోని అనేక ప్రాంతాలు పర్యటించి ఆయా అర్చా మూర్తులను కీర్తించినారు. వానిలో చిన తిరుమలా చార్యుని జమ్మలమడుగు తాలుకా కొసనేపల్లె (10-71) ,రాజంపేట తాలూకా ఊటుకూరు (10-24)కీర్తనలు ప్రశంసనీయాలు.

ఇవన్నియు కాక తాళ్ళపాక చూట్టూఉన్న కనుమలను కూడా సందర్శించినట్లు శృంగార కీర్తనల 21వ రేకు115 వ సంకీర్తన ద్వారా తెలియుచున్నది. శృంగార రసాంకితంగా వర్ణింపబడిన ఈ కనుమల విశేషమేమంటే ఇవన్నీ షట్చక్రాకృతిలో ఉన్నాయి. ప్రతి కనుమలోనూ చెన్నకేశవాలయా లున్నాయి. నేడివన్నీ దాదాపు శిథిలావస్థలో నున్నాయి వీనికి సుదర్శన చక్రంలోని షట్కోణాలకు షట్చక్రాలకు మంత్ర శాస్త్ర పరంగా ఏదైన సంబంధముండి వుండ వచ్చునని యిప్పటి కోడురు మండలం బుడుగుంట పల్లెనివాసి శ్రీ మైనంపాటి వేంకటసుబ్బయ్యగారు తెలుపగా, ఈ కనుమల వ్యవహారం ఈ వాఙ్మయంలో మరెక్కడా కనబడదని,దీనిపై విస్తార చర్చ జరగాల్సివుందని శ్రీగౌరిపెద్ది రామ సుబ్బశర్మ గారభిప్రాయ పడినారు [34].

**1.సోమశిల కనుమ :**నెల్లూరు జిల్లా సరిహద్దున ఆత్మకూరు తాలుకా - సిద్ధవటం తాలుకా సరిహద్దులో ఉంది.

సొంపుల నీ వదనపు సోమశిల కనుమ
యింపు లెల్ల జే కొనగ నిల్లు నీపతికి

-శృం. సంకీ సంపు,12-115 కీర్తన.

**2.గద్దె రాతి కనుమ :** ఇది తాళ్ళపాక సమీపంలో ఉంది. నేడు ' సుద్దరాతి కనుమ' యని వ్యవహారం.

కలికి నీ పిరుదనే గద్దెరాతికనుమ
మొలనూళ్ళల తలనే ముంచుకొన్నది.

-శృం. సంకీ సంపు,12- కీర్తన. 115.

**3.ఎఱ్రశిల కనుమ :** ఇది రాజంపేట సమీపంలో పోలి - అప్పరాజుపేట దగ్గర ఉంది. దీనికి 'కడియాల పల్లె కనుమ' అని నామాంతరం.

" ఇదివొ నీ కెమ్మోవి యెఱ్రశిల కనుమ
కదిసి లే జిగురుల cగప్పు కొన్నది

-శృం. సంకీ సంపు,12- కీర్తన. 115.

**4.దొంగల సానికనుమ :**ఇది సిద్దవటం తాలూకా ఓబుళం దగ్గర ఉంది.

" కాంత నీచిత్తమే దొంగల సాని కనుమ
యింతటి వేంకటపతి కిరవైనది

-శృం. సంకీ సంపు,12- కీర్తన. 115

**5.గుబ్బలి కొండ కనుమ :** ఇది నందలూరు దగ్గర ఉన్నది.'లంజెకనుమ' అని నేటి వ్యవహారం.

'పంతపు నీ గుబ్బలే గుబ్బలి కొండ కనుమ'

-శృం. సంకీ సంపు,12- కీర్తన. 115

**6. మంతనాల కనుమ :** ఇది లేబాకుకు సమీపంలో (నడిగడ్డ దగ్గర) ఉంది. ఇప్పుడు దీన్ని'నాగేళ్ళ కనుమ' అని అంటారు.

"మంతనాల కనుమాయ మగువనీ పతికి "[35]

-శృం. సంకీ సంపు,12- కీర్తన.115

**సూచికలు :**


1. చాటు పద్యమణి మంజరి - సంపు. 1 - పుట. 130
2. అన్నమాచార్య సాహిత్య కౌముది- పుట 1
3. అన్నమయ్య జనన కాలాన్ని గురించి అనేక వాదోపవాదాలు జరిగాయి. వివరణకు చూడు తాళ్ళపాక అన్నమాచార్యుని సంగీత, నృత్య కళాభిజ్ఞత - డా॥ శౌంఠి - శారాదాపూర్ణ -1998 - పుటలు 5 నుండి 8 వరకు.
4. సమగ్రాంధ్ర సాహిత్యం - 6 వ సంపుటం - ఆరుద్ర.పుట 141
5. అన్నమయ్యశృంగార సంకీర్తనలు - సం. 12 ( పాతది)
6. శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల జీవిత చరిత్ర - డా. కేసర్లవాణి
7. ఇందులోని విషయ వ్యాప్తిని బట్టి ఇది ' మూగాంబిక శతకమ'ని కీ.శే.వేటురి ప్రభాకర శాస్త్రి గారి అభిప్రాయం.
8. వేంకటేశ్వర శతకం - 50 వ పద్యం
9. పంచ సంస్కారదీక్ష ః తప ః పుంద్రః తధానామ మంత్రోయం గశ్చ పంచమః
   అమీ పరమ సంస్కారా పారమై కాంత్య హేతవః
   - శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల జీవిత చరిత్ర
   డా॥ కేసర్ల వాణి
10. సమగ్రాంధ్ర సాహిత్యం - అరుద్ర 6 వ సంపుటం - పుట. -152.
11. అన్నమాచార్య చరిత్ర - చిన్నన్న - పుట. 37
12. పుల్ల మామిడి తియ్య మామిడిగా మారడం ( పుట. 43 ), పేద బాపని వివాహానికి ధనాన్ని సమకూర్చడం ( పుట. 65), దండనాథుడుగా నుండిన సాళువ రాయలు పెనుగొండ ప్రభువు కావడం( పుట.32 ) వంటివి.

13. అన్నమయ్య శృంగార సంకీర్తనలు - సంపుటం 12- కీర్తన - 17.

14 అహోబిలంలో అన్నమయ్య శఠకోపయతి వద్ద పొందిన 'నరసింహ మంత్ర పఠన ప్రభావంచే అక్షరానికి వేయి చొప్పున ముప్పై రెండు వేల కీర్తనలు రచించారని

శ్రీ గౌరి పెద్ది వారి అభిప్రాయం.

15 నవనారసింహులు :

1. కదిరి (ఖాద్రి) లక్ష్మీనరసింహం,

2. వెంకటాద్రి - లక్ష్మీనరసింహం

3. నగరి -జ్వాలా నరసింహం,

4. వేదాద్రి - యోగానంద లక్ష్మీనారసింహం

5. భార్గవూటు - ప్రహ్లోద నరసింహం

6. మట్టెమళ్ళ - లక్ష్మీనరసింహం

7. కానుగ మాను - వరాహపు లక్ష్మీ నరసింహం

8. అహోబిలం - ప్రహ్లోద నరసింహం

9. బొమ్మిరెడ్డి చర్ల - ప్రహ్లోద నరసింహం
- తాళ్ళపాక పదకవితలు - బాషా ప్రయోగ విశేషాలు
- వేటూరి ఆనంద మూర్తి-1976

16. అన్నమాచార్య సంకీర్తనలలోని వర్ణనలు - పుట. 176,
గుమ్మా సాంబశివరావు - 1990

17. అన్నమాచార్య సంకీర్తనలలోని వర్ణనలు - పుట 52.
గుమ్మా సాంబశివరావు - 1990

18. కడప జిల్లా ఊర్ల పేర్లు - డా॥ కేతు విశ్వనాథరెడ్డి.

19. కడప జిల్లా ఊర్ల పేర్లు -డా॥ కేతు విశ్వనాథరెడ్డి - పుట. 341

20. తాళ్ళపాక కవుల పద కవితలు - భాషా ప్రయోగ విశేషాలు -పుట 295

21. కడప జిల్లా ఊర్లపేర్లు - పుట. 361

22. కడప జిల్లా ఊర్ల పేర్లు - పుట. 278

23. తాళ్ళపాక కవుల పద కవితలు - భాషా ప్రయోగ విశేషాలు - పుట. 301

24. కడపజిల్లా ఊర్ల పేర్లు - పుట. 365.

25. మెకంజీ కైఫియత్తు. 1134 - 15, కడప జిల్లా ఊర్ల పేర్లు పుట. 306

26. చెళ్ళ పిళ్ళరాయ చరిత్ర - తాళ్ళపాక అన్నమయ్య - పీఠిక - ఆశావాది ప్రకాశరావు

27. మెకంజీ కైఫియత్తు -1134, 5 6, కడప జిల్లా ఊర్ల పేర్లు - పుట. 332

28. మెకంజీ కైఫియత్తు -1134, 5 6, కడప జిల్లా ఊర్లపేర్లు - పుట. 454

29. తాళ్ళపాకకవుల పదకవితలు -భాషాప్రయోగ విశేషాలు - పుట. 310

30. కడప జిల్లా ఊర్ల పేర్లు పేర్తు - పుట 472. మెకంజీ కైఫియత్తు 1190 - 19,20

31. తాళ్ళపాక కవుల పదకవితలు - భాషాప్రయోగ విశేషాలు - పుట 298

32. మెకంజీ కైఫియతు 1170- 56, 58.

33. మెకంజీ కైఫియతు 1424 - 503, కడపజిల్లా ఊర్లపేర్లు - పుట. 418.

34. అన్నమయ్య శృంగార సంకీర్తనలు - సంపుటం 12- పీఠిక

35. అన్నమయ్య శృంగార సంకీర్తనలు - సంపుటం 12- పీఠిక

# మూడవ అధ్యాయం

# పదం - పదకవిత- కీర్తన -సంకీర్తన

## 3.1 పదం - పదకవిత :

" రమణీయ సంగీత రత్నాకర ప్రబం
ధాధ్యాయమున నుక్తమయ్యె పదము
సముచిత సంగీత చంద్రి కాదేశైశ
యందు మిక్కిలి తేటమయ్యె పదము
అతుల తత్సం వాదమై నట్టి సంగీత
చూడామణికి పల్కుచోటు పదము
ధన్య సంగీత సుధాకర గ్రంథంబు
నందు మిక్కిలి చెలువొందు పదము

తానె యిన్నింటి కిని మూలమైన భరత
మందు పంచ దశాధ్యాయ మందు విమల
వృత్త చూర్ణ నిబంధ కవి విధనామ
భవ్య లక్షణములకు నాస్పదము పదము"[1] - అని పదం యొక్క

ప్రాచీనతను గురించి గేయంగా లేదా సంకీర్తనగా ప్రాచీన గ్రంథాలలో ఎక్కడెక్కడ 'పదం' చెప్పబడిందో తెలియజేశాడు అన్నమయ్య. పదమంటే చాలా కాలంగా 'పాట' అనే అర్థంలో లోకంలో రూఢియైంది. ఈ కారణంచే పాటలుగా ఉన్న భాగాన్ని పదభాగమనీ పద్యాలుగా ఉన్న భాగాన్ని పద్య భాగమనీ అనవలసి వస్తుంది. [2] కానీ వస్తురీత్యా వీనికి అంతగాభేదం కనిపించదు. ఆలోచిస్తే పద్యం కన్నా ముందుగా పదం పుట్టిందని పలువురి అభిప్రాయం . సంతోషం కలిగినప్పుడు మానవుడు చిందులు వేస్తూ కూని రాగాలాపనతో సామన్య పదకవిత్వం ప్రారంభిస్తాడు. కానీ స్సంస్కృత భూయిష్టమైన పద్య కవిత్వం మొదలు పెట్టడు [3] .మరి కొందరి అభిప్రాయం ప్రకారం పని పాటలు చేసేటప్పుడు కష్టం తెలియకుండా ఉండటం కొరకై కూనిరాగాలు తీయడం, ఏవో మాటలు 'లయ'తో అనడం సంభవిస్తుంది, పడవ లాగే వారు, కల్లాల దగ్గర పని చేసేవారు, బండ్లు లాగే వారు, వడ్లుదంచే వారు, పిండివిసరేవారు పాటలు పాడుకుంటూ పని చేస్తూండటం వింటూనే ఉన్నాం. ఆ విధంగా పాటలు ఏర్పడతాయి. కాబట్టి పదం అంటే పాటకావచ్చు, పద్యమూ కావచ్చు. అటువంటి పద్యాన్ని చదవనూ వచ్చు, పాడనూవచ్చు. అన్నట్లుగా పాటను కూడా పాడనూ వచ్చు చదువనూ వచ్చు. ఈ

పాడటం, చదవటం అనేది శబ్దాలకు సంబంధించి తాళ, లయ పూర్వకమై రాగానుగుణంగా నడిచే విరుపులతో కూడిన రచన రచనపై అధారపడి ఉంటుంది కానీ సూక్ష్మంగా ఆలోచిస్తే చదవడం వేరు, పాడటం వేరు. పద్యాన్ని చదవడానికి రాగ, తాళ, లయ లక్కర లేదు. పాడటాని కవి ఉండి తీరాలి. అయితే ఆ పద ప్రక్రియ ప్రధానంగా నాట్యానికి సంబంధించినదని శ్రీ రాళ్ళపల్లి వారి అభిప్రాయం. నాట్య మనగా " త్రైలోక్య సర్వభావాను కీర్తనం, నానాభావ సంపన్నం, నానావస్థాంతరాత్మకం లోక వృత్తాను కరణం నాట్యం "అని భరతముని. అనగా సుఖ దుఃఖాలతో కూడిన లోక స్వభావాన్ని ప్రదర్శించి లోకులకు మన శ్శాంతి నుపదేశించు నట్టిదని భావం.[4] అటు వంటి నాట్యంలో 'పదం'అత్యంత ప్రధానమైన పాత్ర నిర్వహిస్తుంది. నాట్యంలో మొదటి భాగం అలరింపు, జతి స్వరం. శబ్దం, వర్ణం కాగా, రెండవ భాగం అభినయం. అనగా రాగ, తాళాలను మేళవించి హృదయంగమమైన భావాలను వెలువరించే భాషను అలంకరించడం. అది కేవలం పదాల ద్వారానే సాధ్యం. అప్పుడే పద రచనకు కూడా పూర్ణ రూపం ఏర్పడుతుంది.

**3.1.1 : వ్యుత్పత్తి :** పద శబ్దానికి చిహ్నం, వంచన, కళాస్థాన భేదం, పాదం, పదన్యాసం, వ్యాజం, స్థలం,రక్షణ, కిరణం, ప్రయత్నం, ఉద్యోగం, సుబంత తిఙ్గన్త శబ్దాలు, బాణం, పదార్థం,పీటకోడు, వాక్యం, కాలి అడుగుజాడ,పాట అనే అర్థాలు ఉన్నట్లు నిఘంటువులు పేర్కొంటున్నాయి.[5] కానీ కాలిఅడుగు, పద్యభాగం అనే అర్థాల్నే విమర్శకులు గ్రహించారు. కాళిదాసు ఈ పద శబ్దాన్ని మాట, వాక్యం, కాలి అడుగు అన్నమూడు అర్థాలలో ప్రయోగించగా [6] కవి జనాశ్రయ కర్త శబ్ద సంబంధమైన,వాక్య సంబంధమైన,కాలి అడుగు, పద్యపాదం అనే నాలుగర్థాలలో ప్రయోగించాడు. నృత్యపరంగా అయితే పాట,గీతం ,గేయం, కీర్తన అనే అర్థం చెప్పారు. అయితే పదశబ్దం పాదశబ్దానికి పర్యాయపదమేకానీ, పాదశబ్దం పదశబ్దానికి పర్యాయపదం కాదు. పాద శబ్దానికి ఎన్ని అర్థాలున్నాయో అన్నింటినీ పద శబ్దానికి చెప్పవచ్చు. కానీ పదశబ్దానికున్న అర్థాలన్నింటినీ పాదశబ్దానికి చెప్పరాదు. ఉదా. పదశబ్దానికి శబ్దం (సుంబతం, తిఙ్గన్తం) అని అర్థం ఉంది. కానీ పాదశబ్దానికి పైఅర్థం చెప్పరాదని అంటారు డా॥ వడ్లమూడివారు.

ఈ పదానికి సామాన్యర్థంలో 'పాట' అని అర్థం. అది స్వర సహితంగా నైనా ఉండవచ్చు లేదా స్వరరహితంగా నైనా ఉండవచ్చు. ఈ విషయం జానపదంలో స్పష్టంగా తెలుస్తుంది జానపద గేయాల్లో కొన్నింటిలో రాగం మాత్రమే (విసర్రాయి, కపిలపాటలు) ఉండగా,కొన్నింటిలో తాళం కూడా ఉంటుంది (కోలాటం, దంపుళ్ళు). ఈ రెండింటిలోను 'లయ' ప్రాధాన్యం వహిస్తుంది. కాబట్టి రాగ, తాళ,లయ ప్రాధాన్యత కలిగినదిగా జానపదుల వ్యవహారంలో గుర్తించబడింది. భరతముని చాలా కాలం క్రితమే స్వర తాళ పదాత్మకమైనది గాంధర్వమని,స్వరతాళాను భావకమైన పదమే వస్తువని, అర్ధ సహిత క్షరాలతో కూడినది 'పదమని', ఇది నిబద్ధం- అనిబద్ధం, అతాళం- సతాళమని నిర్వచించాడు [7] సంగీత పరిభాషలో ఈ పదాలను ప్రబంధాలని పిలుస్తారు.కాకతి గణపతి దేవునికి సమకాలికుడు, రాజకీయ ప్రతి స్పర్ధి అయిన దేవగిరి యాదవరాజు సింఘణుని కొలువులోని శార్ఙ్గదేవుడు తన అమోఘ పరిశ్రమచే వెలువరించిన ' సంగీత రత్నాకరః' అనే సంగీత లక్షణ గ్రంథంలో ప్రబంధాంగాలను చెబుతూ స్వరం, బిరుదం,పదం,తేనకం,పాట, తాళం అనే షడంగాలలో ఈ' పదం' కూడా ఒకటన్నాడు.

' ప్రబంధో2_ ంగాని షట్ తస్య స్వరశ్చ బిరుదం పదమ్

తేనకఃపాట తాలౌచ ప్రబన్ధ పురుష్యతే!! - ఇలా ఈ 'పద' శబ్దాన్ని మతంగుడు,వేంకటమఖి వంటి సంగీత కారులు కూడా సంగీత పరంగా ఉపయోగించారని తన ఆంధ్ర వాగ్గేయకార చరిత్రలో డా. బాలాంత్రపు రజనీ కాంతరావు గారు తెలియజేశారు.

ఇక పదకవితా పితామహుడని పేర్గాంచిన అన్నమయ్య, వచన సంకీర్తనా చార్యుడుగా ప్రసిద్ధి కెక్కిన కృష్ణమాచార్యుల వచన సంకీర్తనలను,ధ్యాన సంకీర్తనలను జానపద గేయ ఛందోరీతులను దాక్షిణాత్య,ఔత్తరాహ సంగీత సంప్రదాయాలను నాట్య పద్ధతులను సర్వం పరిశీలించి సమన్వయ దృష్టితో నిబంధ పదరచనల నారంభించి తెలుగున సంకీర్తన పదరచనా ప్రక్రియకొక సమగ్ర స్వరూపాన్ని కల్పించి దానిని సుస్థిర పరచడానికై 'సంకీర్తన లక్షణ 'మనే సంస్కృత గ్రంథాన్ని రచించి తర్వాతి వాగ్గేయకారులెల్లరకు మార్గదర్శకుడయ్యాడు. అలా తాళ్ళపాక వారు నిర్మించిన సుప్రస్థిపద రచనా

సౌధానికి పునాదులు వేసిన వారిలో కృష్ణమాచార్యుడు ప్రముఖుడనవచ్చును [8] ఈ గ్రంథాన్ని అతని మనుమడగు చిన తిరుమలాచార్యుడు తెలుగు లోని కనువదించినాడు. అందులో కుడా చాల వరకు భరతదులమాతాన్నే స్వీకరించినాడు..

భరతాదులు గ్రంధంబుల
విరచించిన లక్షణములు వేంకట భూమి
ధర వరకీర్తన లక్ష్యము
లురు పదకవితా పితామహుడేర్పచెన్ [9]

అయితే 'పద' మంటే కేవల ' సంకీర్తనా నామకం' అని అన్నమాచుర్యు లెక్కడా పేర్కొన లేదని 'పద' శబ్దాన్ని ఎవరైనా సంకీర్తనార్థంలో వాడితే సందర్భాన్ని బట్టి ఆ అర్థం చెప్పుకోవాలే తప్ప, దాన్ని పుర స్కరించుకొని వృతం-పద్యం అనే అర్ధం లేదని, సంకీర్తన-గేయం-వృత్తం-పద్యం అని ఏ విధంగా నైనా గ్రాహ్యమవుతాయని, ఈ రహసాన్ని గుర్తించనందు వల్లనే సంగీత సాహిత్య విమర్శకులు పదమంటే కేవలం ' సంకీర్తన' అనే అయధార్థాభిప్రాయనికి లోనైయ్యారని డా॥ వడ్లమూడి వారు తన సుదీర్ఘ చర్చలో తెలియజేశారు. [10]అలాంటివారిని అనగా పదవిజ్ఞానంలేని వారిని పదవిజ్ఞానాంధులన్నాడు. పద ప్రామాణికతా నిరూపణకోసం భరతముని చెప్పిన పరమ ప్రామాణిక లక్షణ స్వరూపమేమిటో తన ' సంకీర్తన లక్షణంలో 'స్పష్టంగా తెలియజేశాడు.

బంధుర వృత్త పదంబుని
బంధ పదము చూర్ణ పదము భరతాగమసం
బంధంబున పద విజ్ఞా
నాంధులకును తాళ్ళపాకన్నయ తెలిపెన్ [11]

ఈ విషయం మిట్లుండగా ' గాన కళాసింధు 'వగు శ్రీ రాళ్ళపల్లిగారు శృంగారమయమై ఎక్కువ విలంబ కాలమందు క్వచిత్తుగా,మధ్యమ కాలమందు నడచుచూ పల్లవాను పల్లవములు, మూడింటికి తక్కువగాని చరణములు గలిగి, ప్రాచీన రక్తి రాగములలో చేయబడిన గేయ రచనకు పదాలని పేరు. కృతులలో వలె సాహిత్యాన్ని గాని కీర్తనలలో వలె సంగీతాన్ని గాని దిగమ్రింగుటకు పదాలలో అనుమతిలేదు. రెండింటికి సమాన ప్రాధాన్య మీయగల సంగీత శిల్పికి తప్ప తక్కిన వారి కిందులో పప్పుడకదు " [12]అని పదాన్ని గురించి ఖచ్చితమైన అభిప్రాయన్నివెలిబుచ్చారు. కానీ 'పదం' అంటే కేవలం సంకీర్తన, పాట అనేగాక పద పద్యాలకది సంకేతమవుతుందని

కేవల శృంగార పదాలే పదం కాదని, సమస్త పదాలు అందులో గతార్థమవుతాయనే డా॥ వఝమూడి వారి అభిప్రాయాన్ని డా॥ గంగయ్యగారు సిద్ధాంతీకరించారు.

**3.1.2 : విభజన :** పదాలు శృంగార, వైరాగ్యాలని రెండు రకాలు. శృంగార పదాలు గ్రామోక్తులతో ఉండవచ్చుననీ, అగ్రామ్య విష్ట చరితోదారమై ఉండవచ్చుననీ సంకీర్తన లక్షణం చెప్తోంది.

> పదములు శృంగార వధూ
> మృదు మధుర మనోజ్ఞ వాక్య మిశ్రములైనన్
> విదితార్థ గ్రామ్యోక్తులు
> పదిలముగా పొంక మెరిగి పలుకగ c జెల్లున్.[13]

వైరాగ్య పదాలకే అధ్యాత్మ పదాలనియుపేరు. వీనికి కూడా పద్యాలవల యతి ప్రాసలు వర్తిస్తాయని భరతాదుల మతం. ఇంకా ఈ పదాలు వృత్త, నింబంధ, అనిబంధ పదాలని మూడు రకాలు. నిబంధ పదంలో నాలుగు పాదాల చరణ మొకటిగానీ,అంతకు మించిగానీ ఉండవచ్చు. వీనితో పాటు చరణాల భావాన్ని సంక్షిప్తీకరిస్తూ ఏక వాక్యతతో పల్లవి కూడా ఉంటుంది. ఇది శిఖా పదం, పల్లవి అని రెండు రకాలు. పద సమాన మాన పాదయుగ్మం గలది ' పల్లవి.' అందులో సగం ఏక పాదం గలది 'శిఖా పదం.' నిబంధ పదంలో పల్లవి ఉంటే శిఖాపదం ఉండదు. శిఖాపదం ఉంటే పల్లవి ఉండదని పదకవితా శబార్థాన్ని వివరిస్తూ అన్నమయ్య సంస్కృతంలో సంకీర్తన లక్షణమనే లక్షణ గ్రంథం రాశాడు.

ఇక ప్రముఖ విమర్శకా గ్రేసరుడగు శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మగారు 'పదా'నికి పాదం, కాలు అనే మూలార్థాలున్నా తాత్పర్య వృత్తిచే రెండింటి లేక నాల్గింటి ఒక భాగమని అర్థం చేసుకోవచ్చునని, పదశబ్దం పద్యమను పేరులోనే అంతర్గతమై ఉందని, పద్యం చతుష్పాదని, కాని ద్విపదలో రెండవ భాగమని,షట్పదిలో ఆరవ భాగమని లాక్షణికులు అభిప్రాయపడినా, ప్రాయికంగా అన్ని భాషలందు పద్యానికి నాలుగు పాదాలే ఉంటాయని అన్నారు.నాలుగు మూలల చౌకమందే - చతురస్రమందే మన దృష్టికి అందంగా, సహజంగా, స్పష్టంగా అనుభవానికి వస్తుందని అన్నారు. సంస్కృతంలో జయదేవుని గీతగోవిందానికి అష్టపదని పేరుండినా, దీనిలో ఒక్కొక్కపాటకు ఎనిమిది పదాలు,నుడుగులండుట అందుకు కారణం. కాని తెలుగునందు కన్నడమందు 'భాగం' అనే అర్థం పోయి 'నిండుపాట' అనే అర్థం నిలిచిందని తెలిపినారు.[14]

**3.1.3 : వికాసం :** పదకవితా వికాసాన్ని తెలుసుకోవాలన్నప్పుడు ఆయా కాలాల్లోని పదకవితా చరిత్రను అధ్యయనం చేస్తే అది సాధ్యమతుంది. ఒక విధంగా ఆలోచిస్తే పదకవితా చరిత్రే పదకవితా వికాసమనిపిస్తుంది. కాబట్టి పదకవితా వికాసాన్ని తెలుసుకోవాలంటే సాహిత్య చరిత్ర లాగే వాగ్గేయ కార చరిత్రను కూడా పఠనం చేయ వలసిన అవశ్యకత ఎంతైనావుంది. పదసాహిత్యం అనగానే సర్వశ్రీ సుబ్బరామ దీక్షతులు, రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ, వడ్లమూడి గోపాలకృష్ణయ్య, బాలాంత్రపు రజనీ కాంతరావు, వేటూరి ఆనందమూర్తి, ఆచార్య గంగప్ప గార్ల రచనలే మదిలో మెదల్తాయి. కానీ అవి కూడా సమగ్రం కావేమోనన్న అభిప్రాయం కూడా లేక పోలేదు. ఉన్నవానిలో శ్రీ బాలాంత్రపు రజనీ కాంతరావు వాగ్గేయకార చరిత్ర'యే నిండైన దనిపిస్తుంది. వాఙ్మయ చరిత్రవలెనే ఆయన వాగ్గేయ కార చరిత్రవలెనే అయన 'వాగ్గేయ కార చరిత్రను కూడా సామగాన యుగం,గాంధర్వయుగం,ఆఖ్యాన యుగం, ధృవాగాన యుగం, యక్షగాన యుగం,ధాతు కల్పనా పరిణామ యుగం,సభాసంప్రదాయయుగం, హరికథాయుగం[15] అని విభజించినారు. అయితే ఈ యుగ విభజనకీ, వారి గ్రంథ ప్రణాళికకు అంతగా పొంతన కుదర లేదని,విస్తృత ప్రణాళికపై ఈ విభజన చేసినట్లు తెలుస్తూన్నదని చెబుతూ పదకవితా పితా మహుని వంటి వాడైన అన్నమయ్య కాలాన్ని ఆధారంగా చేసికొని పదసాహిత్యాన్ని అన్నమాచార్య పూర్వయుగం (కీ.శ.1400 వరకు), అన్నమాచార్య యుగం (1400-1600), క్షేత్రయ్యయుగం (1600- 1750), త్యాగయ్య యుగం ( 1750 -1850),ఆధునిక యుగం (1850 నుండి నేటి వరకు) [16] అని డా॥గంగప్ప గారు ఐదుగా విభజించారు.

వీనిని పరిశీలించిన ఫిమ్మట మొదలు పదకవితాపితామహుడు అన్నమయ్య కనుక ఆయనకు పూర్వమున్న వాగ్గేయకార వాఙ్మయాన్ని అంతా ఒక భాగంగాను, ప్రత్యేకించి అన్నమయ్య వాఙ్మయాన్ని ఒక భాగంగాను, అన్నమయ్య తర్వాతి వారి వాఙ్మయాన్ని మరొక భాగంగాను విభజించడం సమంజసమని నా అభిప్రాయం. ఆ విభజన యిది.

1. అన్నమాచార్య పూర్వయుగం ( క్రీ .శ. 1400 వరకు)
2. అన్నమాచార్య యుగం (క్రీ .శ. 1400-1600 వరుకు)
3. అన్నమాచార్య తర్వాతి యుగం ( క్రీ. శ. 1600. నుండి నేటి వరకు)

ఈ విభజన ననుసరించి పదకవితా వికాసం ఏ మాత్రం జరిగిందో తెలియ జేయడం ఈ వ్యాసం ప్రధానోద్దేశం.

The popular or traditional ballad is folk poetry, i.e. poetry that has originated usually in oral form among a homo geneous, nonliterary people, and has been handed down among them by word of mouth, is generally conceeded. But the exact method of origin is a question still under discuss [17] అని

R.G.Moultonఅభిప్రాయపడిన విధంగా అనాదిగా గేయ రూపమైన పద వాఙ్మయం తెలుగు లో ఎప్పుడు ప్రారంభమైందో చెప్పలేం. కానీ పద,పద్య కవితలలో పదమే ముందు పుట్టిందన్న సిద్ధాంతం అందరి ఆమోద ముద్రను పొందింది. ఈ పదం కూడా నన్నయ్య, నన్నెచోడుల కంటె ముందుగా పుట్టినా పాల్కురి సోమన దీనిని బాగా ప్రచారంలోనికి తెచ్చాడనిపిస్తోంది. [18] అయితే గేయసాహిత్యం ప్రారంభమైన తర్వాత కూడా దాదాపు ఆ రేడు సంవత్సరాల వరకూ వాటి స్వరూపం ఒక పద్ధతిలో లభ్యం కాలేదు. [19] అవి జానపదుల వల్లింపు మీద ఆధారపడి ఉండటమే అందుకు కారణమనిపిస్తుంది. కానీ తెలుగులో అదీ 12 వ శతాబ్దంలొ కన్నడ వాఙ్మయంలో శైవ మత ప్రచారోద్దేశంతో ఆరంభించిన బసవేశ్వరుడు ఈ సోమనకు ప్రేరకుడైనాడు. ఏది ఏమైనా 12 వ శతాబ్దిలోని కృష్ణమాచార్యుని " సింహగిరి వచనముల " తోనే స్వచ్ఛమైన సంకీర్తన వాఙ్మయం ఆరంభమైంది. ప్రాచీన కాలం నుండి ఆలయాల్లో సంకీర్తనలుండే వని వేటూరి వారు శాసనాల ద్వారా నిరూపించారు. [21] ఈయన తర్వాత చెప్పుకో దగ్గ పదకర్త గార్ల పాటి లక్ష్మయ్య. వీరికి యాగంటి వారు,ఆగంటివారు, అగంటివారు అనే పేర్లు వ్యవహారంలో ఉన్నట్లు తెలుస్తోంది ఏగంటి వచనాలని అవి ప్రసిద్ధికెక్కినాయి. [22]

ఇక శ్రీ నాథుని కాలానికి వస్తే పదకవితలను అయన ' ముదివిటుల ' కింద తీసి పారేశాడనే నెపం వుంది. అయితే శ్రీనాథునికి పదకవితలపై అభిమానముందనడానికి "కీర్తింతురెద్దాని కీర్తి గంధర్వులు గాంధర్వమున యక్షగాన సరణి" అని పామరుల యక్షగాన పద్ధతిని చెప్పడమే చాలు. [23] అయితే సంగీత చరిత్రలో ప్రౌఢదేవరాయల ఆస్థానంలో సాక్షాత్సంగీత దేవత, అభినవ భరతాచార్య, రాయ బయకార తోదరమల్లు అనే బిరుదాలు పొందిన 'కల్లినాథుని తోనే రాజ వాగ్గేయకార ఉద్యోగం మొదలైందని చెప్పవచ్చునని శ్రీ రజనిగారి అభిప్రాయం. [24]అందుచే ఆనాడు గేయ ప్రబంధాలుండి ఉండవచ్చునని తలంచడం అసమంజసం కాదు. [25] పిమ్మట స్మరింప దగిన వ్యక్తి తాళ్ళపాక

అన్నమయ్య.స్వామి సాక్షాత్కారం పొంది తను దివ్యధామం చేరుకొనే వరకూ దినాని కొక కీర్తన చొప్పున ముప్పది రెండు వేల కీర్తనలను ఈ స్వామి పై చెప్పి పదకవితామహుడని ఖ్యాతికెక్కినాడు. తాళ్ళపాక వారి పదకవితలు అనాటి నుండి తెలుగు తల్లికి ఎనలేని మణిహారాలైనాయి.అంతకుమునుపే బీజప్రాయంగా ఉండిన పదకవిత ఈయన కాలంలో ఫలించింది. పదకవితల కర్థం తెలియని వారికి పద్య-గేయ రచనలు ఒక కోవకు చెందిన వనే జ్ఞానం లేని వారి అంధత్వాన్ని రూపుమాపడానికి సంస్కృతంలో ' సంకీర్తన లక్షణ' మనే గ్రంథం రాశాడు . ఈయనే కాక ఈయన సతీమణి, కుమారులు మనుమలు కూడా ఆయన మార్గాన్ననుసరించి సిద్ధి పొందారు.

అన్నమయ్య మొదలు నేటి వరకూ ఈ పదకవిత బహుముఖమైంది. పదకవితా చక్రవర్తియని పేర్గాంచిన క్షేత్రయ్య తర్వాతి పదకవులలో ముఖ్యుడు ఈయన కూడా అన్నమయ్య వలెనే జీవితకాల పర్యతం మువ్వగోపాల పదాలను చెప్పి సంగీత సాహిత్యాలతో పాటు అభినయానికి కూడా ప్రాధాన్యత నిచ్చి వాగ్గేయకార లోకంలో ఉత్తమ స్థానాన్నందుకున్నాడు చేసింది పదరచనే అయినా పదకవితాచక్రవర్తిగా అత్యుత్తమ మధుర భక్త్యుపాసకుడుగా తన వైశిష్ట్యాన్ని నిలుపుకున్నట్టి మహాను భావుడాయన.[26] ఇతనిని గూర్చిరాళ్ళపల్లివారు" తెలుగు పదకవితా కన్యకకు పితామహుడు తాళ్ళపాక అన్నమయ్యగారంటిని . కాని జనకుడే క్షేత్రయ్య. తాత మొదలు పెట్టిన పనిని తలపొలము దాకా ఈడ్చిన తండ్రి యితడు "[27] అనిన మాటలు విచారించదగినవి. ఈ పదకవితలు తంజావూరు రాజులకాలంలో పదోన్నతిని పొందాయి. ఆ నాటి పాలకుడైన విజయ రాఘవ నాయకుడే సాక్షి.అయన ఆస్థానంలో ఎందరో పదకర్తలు వుండినారు. క్షేత్రయ్య వారిలో ప్రసిద్దుడు .

క్షేత్రయ్య పిమ్మట చెప్పుకోదగ్గ వాగ్గేయకారుడు సారంగపాణి. అన్నమయ్యతో అరంభమైన పదకవిత సారంగపాణితో విస్తృతిపొందింది. ఈ సారంగపాణి కార్వేటినగర సంస్థాన విద్వాంసుడుగా, విద్యాధికారిగా వాగ్గేయకారుడుగా ప్రసిద్ధికెక్కినవాడు. ఈయన తోపాటు సోదరులు గోవింద సామయ్య, కూవనసామయ్యలు కూడా పదకవులుగా ప్రసిద్ధికెక్కినారు. ఈ విధంగా వివరించుకుంటూ పోతే 17వ శతాబ్దిలో రఘునాధ

నాయకుడు, విజయరాఘవ నాయకుడు వంటి వారలేగాక కంచెర్ల గోపన్న పురుషోత్తమ దీక్షితుడు, కోనేటి దీక్షిత చంద్రుడు, మన్నారుదేవుడు ,చల్లా సూరయ్య, పెదకెంప రాయుదు, కంఠీరవ వదనరాజు, నారయణ తీర్థులు,శహాజీ, వాసుదేవ కవి,నివర్తి శేషాచలపతి కవి, శరభోజి,తుళుజరాజు, బాలకవి సుబ్బన్న, రామకవి, దర్భాగిరి రాజకవి అన్నదానం వెంకటాంబ,తిరుమల కవి, ఏకోజీ, భాస్కర శేషాచలకవి, అలూరికుప్పన్న, పిన్నబయలాచార్యులు, నుదురుపాటి వెంకన్న, మాతృభూతకవి, మెరట్టూరు వెంకట రామశాస్త్రి, త్యాగరాజు, శివాజి, వంటి వారలు అనేకులు పెక్కు విధాలుగా పద సాహిత్యాన్ని వెలువరించారు [28] వీరిలో త్యాగయ్య సంగీతానికి అధిక ప్రాధాన్యత నిచ్చి అనేక రాగాల సృష్టికర్తయై అన్నమయ్య వలెనే తాను రాముణ్ణి ఉపాసించి రామాయణశ్లోక సంఖ్యతో సమాన మైన ఇరవై నాలుగువేల కీర్తనలతో పదకవితా వాహన చేసి రామసాన్నిధ్యాన్ని పొందాదు. ఇంకా పరిశోధనాలోకానికి తెలియని పదకవితాకర్తలెందరో ఉన్నారనుకుంటే అతిశయోక్తి కాదు. ఈ విధంగా పాల్కురికి సోమన నాడు బీజప్రాయంగా ఉండిన పదకవిత అన్నమయ్య నాటికి మొలకెత్తి చక్కగా పెరిగి క్షేత్రయ్యకాలనికి పాదులతో విస్తరించి వృక్షమై సారంగపాణి నారాయణ తీర్థుల కాలానికి శాఖోపశాఖలుగా విస్తరించి త్యాగయ్యతో ఫలపుష్పభరితమైనదని చెప్పవచ్చు.

**3.2 కీర్తన - సంకీర్తన- కృతి :** ' కృాత సంశబ్దనే'- కీర్తించునది కీర్తనం. మనసుకు గోచరింపని దివ్య శక్తిని స్తుతించునది కీర్తనం. ఈ కీర్తన 15వ శతాబ్దాంతానికి ఉపయోగంలోనికి వచ్చినట్లు తెలుస్తున్నది. ఇందులో సంగీతం కంటె సాహిత్యంపాలు ఎక్కువగా ఉంటుంది. ఆ సాహిత్యం భక్తుల గురించి కాని, మతాన్ని గురించి కాని, దైవాన్ని గురించి కాని తెలియజేయడమే ప్రధానం కాబట్టి ఇది పుర్తిగా పుణ్య రచనమని చెప్పవచ్చు. అఖిల భువన సృష్టి స్థితి లయ కారణభూతుడైన సర్వేశ్వరుని నామ సంకీర్తనం చేయుటకై ఒక ధాతుశైలి ననుసరించి రాయబడిన సాహిత్యం కీర్తన మనబడునని ' గానభాస్కరం' లో శ్రీనివాసఅయ్యంగారభిప్రాయ పడినారు. ఒకే తాళ సహిత రాగాలలో పాడ దగిన కృతిని 'కీర్తన' అంటారు.భగవానుని నామం,లీల, గుణం మొదలగు వానిని గూర్చి బిగ్గరగా పాడటం కీర్తనం అంటుంది భక్తిరసామృత సింధువు.

"నామ లీలా గుణాదీనామచ్చైర్భాషాతు కీర్తనం." ( పుట. - 60)
అలాగే సంకీర్తనాన్ని కూడా భక్తిమార్గాల్లో ఒకటిగా చెప్పింది భక్తిరసామృతం.

అభ్యుత్థానమను ప్రజ్యాగతిస్థానే పరిశ్రమః

అర్చనం పరిచర్యాచ గీతం సంకీర్తనం జపః (పుట. 40)

ఇందులో సంగీతం, నృత్యం, సాహిత్యం, భక్తితో పాటు మిళితమై వుంటాయి. అందుచే ఈ సంకీర్తనా ప్రక్రియ ఒక మిశ్రితకళగా, బిగ్గరగా పాడటమే దీనిప్రత్యేకత అని అంటున్నారు [29] డా॥ యద్దనపూడిరెడ్డి శ్యామలగారు. అయితే అన్నమాచార్యులు "మహనీయంబగు సంకీర్తన నామక సంప్రదాయం బెట్టిదనిన "అని పదాన్ని సంకీర్తన నామకంగా పేర్కొంటూ సంకీర్తనగా పదం ప్రాచీన గ్రంథాలలో ఎక్కడెక్కడ చెప్పబడి వుందో తెలియజేశాడు. అంతేగాని పదం అంటే సంకీర్తన అనే అర్థంవచ్చేటట్లు ఎక్కడాచెప్పలేదు. [30] కనుకనే ప్రత్యేకించి ఒకలక్షణగ్రంథం రాయల్సిన అవసరం ఏర్పడింది. [31]

కీర్తనలు పల్లవి, అనుపల్లవి, చరణాలతో కూడి వృత్తాలకు వలెనే యతిప్రాసలు, పల్లవులు సుభోధకంగా చోదన రూపంగా వుంటాయి. పల్లవి లోని అభిప్రాయం అనుపల్లవిలలో, చరణాలలో విశదంగా తెలుపుతూ తిరిగి పాడబడుతూండే పల్లవితో భావం పూర్తవుతూంటుంది. ఇక సంకీర్తనలు పల్లవి, చరణాలు మాత్రమే ఉంటాయి. పల్లవి రెండు ఖండాలుగా ఉండి అనుపల్లవి అనేది లేకుండా నాలుగు పాదాలుగల మూడు చరణాలుంటాయి. పల్లవి రెండు ఖండాలుగా ఉండి అనుపల్లవి అనేది లేకుండా నాలుగు పాదాలుగల మూడు చరణాలుంటాయి. చివరలో కృతి భర్త నామాంకిత ముద్ర ఉంటుంది. కీర్తన అలాకాక స్వనామాంకిత ముద్ర కలిగి ఉంటుంది. ఇంకా కీర్తనలలో దరువు, వాక్యం, అర్ధ చంద్రిక,ఏల, గొబ్బిళ్ళు, చందమామ పదాలు అనేవి రెండు పాదాలతో ఉంటాయి. ఈ కీర్తనలు తొలిరోజుల్లో పదం, సంకీర్తనం అని పర్యాయ పదాలుగా ఒకే అర్థాన వ్యవహారంలో ఉంటూ క్షేత్రయ్య నాటికి శృంగార పదాలని, త్యాగరాజు నాటికి అధ్యాత్మ సంకీర్తలని, కీర్తనలని వ్యవహారం రూఢి అయింది. క్షేత్రయ్య కాలంలో ధాతువు అధికంగా ఉండి, మాతువు తక్కువగా ఉండి విలంబంగా గమక, వరికలతోను, విన్యాసంతోను గానం చేసే పదశైలి వ్యాపించింది. ఆ తర్వాత త్యాగయ్య కాలం నుండి సంగతులు విస్తృతితో కూడిన ప్రస్తావంతోడై నెరవకల్పనలతో, చిట్ట స్వర కల్పనతో మరింత పటిష్టమై 'కృతి' అనే నామం రూఢియైంది. [32] సాధారణంగా వాగ్విషయ

కర్మను కృతి అంటాం. కృతి అనగా ప్రయత్నం చేయట. ఇంకా పుస్తకం, చదువరి, ధన్యుడు, నేర్పరి, సంతానం, వర్గగణితం అనే అర్థాలు నిఘంటువులలో కనిపిస్తాయని, అయితే కేవల సంగీత ప్రధానమైన త్యాగయ్య రచనలను కృతులని పిలుస్తున్నా, రూఢిలో 'పాట' అనే పదానికి పర్యాయంగా వాడుతున్నామని డా॥ పొన్నాలీలావతమ్మ గారు అభిప్రాయ పడినారు.[33] సుప్రసిద్ధసంగీతజ్ఞులైన ప్రొఫెసర్ సాంబమూర్తిగారు కీర్తన, కృతి, పదం అనే విషయాలపై సుదీర్ఘ చర్య గావించి కీర్తన బాల రూపమే కృతియని

" It will be useful at this stage to draw the line of distinction between kriti and Kirtana. Some scholars think that these two terms are synonyms. But it is desirable to restrict the terms kriti to the Composition whose claim to perfomance lies more in its music than in its Sahitya Kirtanas are older than kritis.Kriti is development from the kirtana. The kirtana had its birth in its fully developed from appears about three conturies later"... అని తమ South Indian Music series ... లో వారు తెలిపియున్నారని డా॥ ఎస్. గంగప్ప గారు ఉట్టంకించారు.[34] ఇలా తెలిపిననూ కీర్తనకు, కృతి కొన్ని భేదాలున్నాయని శ్రీమతి ద్వారకా పార్థసారధిగారు తమ అభిప్రాయాన్ని సూచిస్తూ వాని మధ్య భేదాల్ని విశదీకరించారు.[35]

ఇదంతా సంగీత శాస్త్ర మభివృద్ధి చెందిన పిదప ఏర్పడిన అభిప్రాయాలైనందున పదం, సంకీర్తన, కీర్తన, కృతి అనే ఈ రూపాలను ప్రత్యేకార్థంలో అర్థవంతంగా సంగీతజ్ఞులు ప్రయోగిస్తున్నారనే విషయం మరువకూడదు.[36] కృతి అనేది త్యాగరాజుతో పరిణతి చెందినా కొన్నిసందర్భాలలో ఉత్సవ సాంప్రదాయ కీర్తనలని, దివ్యనామ సంకీర్తనలనే పేరుతో త్యాగరాజుగారే రచించి యున్నారు. అలా త్యాగయ్యతో పాటుగా పురందరదాసు రామదాసు,తాళ్ళపాక చిన్నయ్య, నారాయణ తీర్థులు, సదాశివ బ్రహ్మేంద్ర, రామచంద్ర యతీంద్ర, గిరిరాజకవి మున్నగు వారుండినా 'సంకీర్తనా చార్యుడని' ప్రసిద్ధికెక్కిన వ్యక్తి ఒక్క తాళ్ళపాక అన్నమయ్యేనని ఘంటాపథంగా చెప్పవచ్చు.

**3.2.1 : అన్నమయ్య సంకీర్తనలు** : కృతి, కీర్తన అని నేడు పిలువబడుతున్న సంగీత రచనకు అన్నమయ్య నాడు పదమని, సంకీర్తన అని వాడుక. ఇప్పటివరకు లభించిన అన్నమయ్య సంకీర్తన లాధారంగా పరిశీలిస్తే ప్రధానంగా అధ్యాత్మ, శృంగార సంకీర్తనలని రెండు భాగాలుగా కనపడుచున్నాయి. అయన కృతమైన సంకీర్తనా లక్షణ

గ్రంథంలో వాటి లక్షణాలు బోధపడుచున్నాయి. గంభీర పదశ్రేణి,వైరాగ్య వృద్ధిని కలిగించే భావంతో కూడి విష్ణు చరితను ఆపాదిస్తూ, ఆత్మ వివేకోత్సాహమై ధర్మాధర్మద్యూహాపోహాలు గలవి అధ్యాత్మ సంకీర్తనలు.

వైరాగ్య వృద్ధికర
గంభీర పద శ్రేణి పొసగ బెనుపుచున గ్రా
మ్యరమ్య విష్ణు చరితో
దారములై యున్నజాలు ధరణి న్వెలయన్

అలాకాక మృధు మధుర మనోజ్ఞములై. గ్రామ్యోక్తులతో కూడి గూడార్థ భావనలు కలిగినవి శృంగార సంకీర్తనలు.

పదములు శృంగార వధూ
మృదు మధుర మనోజ్ఞవ్యామిశ్రములైనన్
విదితార్థ గ్రామ్యోక్తులు
పదిలముగాఁబొంక మెరిగి పలుకగా జెల్లున్

గాఢంగా లౌకిక జీవితంతో పెన వేసుకపోయినా తన స్వేచ్ఛకు, భక్తికి భంగం కలగని విధంగా ఆత్మ ప్రబోధకాలై ఆత్మానుభవంతో ఆ దేవదేవుని నిత్యభోగాలకు పవళింపులకు, మేలుకొలుపులకు, అర్చనలకు,కల్యాణానికి, గరుడ, రథోత్సవాలకు, తిరునాళ్ళకు, బ్రహోత్సవాలకు నిత్యకృత్యంగా వేలకు వేల కీర్తనలు సహజ సౌందర్యం ఉట్టిపడేలా రచించారు అన్నమయ్య. ఆకీర్తనలలో ఎక్కువ భాగం శృంగారపరమైనవిగానే కనిపిస్తాయి. అష్టవిధనాయికలైన స్వాధీనపతిక, వాసక సజ్జిక, విరహం,సంయోగం, సయోగానంత స్థితులుకూడా వర్ణితాలు. [37] అలాగే అనురాగం, అభిమానం అధిక్షేపం, అలుక, కరుణ, మాత్సర్యం, మమకారం, వినయం, వైరం, సహనం, సౌమ్యం మొదలగు స్వభావాలు కూడా అయా సన్నివేశాలలో సమయానుకూలంగా ప్రదర్శితాలే. [38] అయితే తాళ్ళపాక కవుల కీర్తనల్లో ఇలాంటి అసాంప్రదాయికాలైన నాయికా మనోభావ వర్ణనలు స్వల్పంగానే కనిపిస్తున్నాయని శ్రీ. పి. గణపతిశాస్త్రిగారు అభిప్రాయ పడినారు. [39] ఇంకా అన్నమయ్య కీర్తనల్లో పైన చెప్పిన నాయిక లేగాక పరకీయలు, భోగకాంతలు, చెంచెతలు, బోయస్త్రీలు కూడ వేంకటేశ్వరుని నాయికలైనారు. అలాంటి కీర్తనల్లో తిరుమల తొలిగడపగా ఖ్యాతి

వహించిన 'కడప' లో వెలసిన శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామిని" కడపరాయని "గా సంబోధిస్తూ ఆయనపై శృంగార,ఆధ్యాత్మకీర్తనలను రచించి ధన్యత చెందారు.[40] అన్నమయ్యవలెనే అయన వంశీకులు కూడా ఈ కడపరాయని కీర్తించి ఉండటం గమనార్హం.

## 3.3 : వాగ్గేయకార విధానం :

నాదోపాసన యాదేవా బ్రహ్మవిష్ణు మహేశ్వరాః ।
భవన్త్యు పాసితానూనం యస్మాదేతే తదాత్మకాః ॥ -అని సంగీతరత్నాకరం.

నాద బ్రహ్మ స్వరూపులైన బ్రహ్మ విష్ణు మహేశ్వరులు నాదో పాసనవల్ల నిశ్చయంగా ఉపాసితులగుతున్నారని అర్థం.[41] నాదం నుండి అక్షరం, అక్షరం నుండి శబ్దం,శబ్దం నుండి వ్యవహారం కలుగుతోంది. మానవుడు శరీరం నుండి కలిగెడి నాదం హృదయ కంఠ శిరస్సుల నుండి మంద్ర, మధ్య తారస్థాయిల వల్ల పెరిగి బయలు పడుతుంది. అట్టి ప్రశస్తమైన నాదం నుండే స,రి,గ,మ,ప,ద,ని అనే సంకేతాక్షరాలుగల షడ్జ, ఋషభ, గాంధార, మధ్యమ, పంచమ,ధైవతమనే స్వరాలేర్పడినాయి. అవే సంగీతానికి ఆధారాలైనాయి. ఈ స్వరాలన్నీ సక్రమమైన రీతిలో ఉచ్చరింపబడినపుడే 'రాగం' అవుతుంది అందుచే "సమ్యక్ గీతం సంగీతం " అనే వ్యుత్పత్తి ఏర్పడింది.

ఇక సాహిత్య విషయానికొస్తే ' సహితస్య హితం సాహిత్యం " అన్నారు పెద్దలు. ఆయా దేశ కాల పరిస్థితుల కనుగుణంగా సామాజిక జీవన స్థితిగతులను వివరిస్తూ దానివల్ల కలిగే శుభాశుభాలను విశ్లేషిస్తూ ప్రజానీకాన్ని రంజింపచేస్తూ, భాషలో, భావంలో, రూపంలో ఏక వాక్యతను రూపొందించగలిగేది సాహిత్యం. అప్పుడే మనస్సులో రసస్ఫూర్తి గలుగుతుంది. అట్టి రసస్ఫూర్తిని కలిగించే శబ్దార్థాల సమ్మిశ్రణమే సాహిత్యం[42] అని డా.॥ రావూరి భరద్వాజ గారన్నారు. అట్టి రసస్ఫూర్తన్నది సంగీతం ద్వారా కూడా సాధ్యమే. కనుకనే " సంగీతమపి సాహిత్యం సరస్వత్యాః స్తనద్వయం, ఏకం ఆపాత మధురం అన్య థాలోచనాభిదాయకం "అన్నారు పెద్దలు. అందు చేతనే రెండూ శాస్త్రాలయినాయి. వీనిలో సంగీతాన్ని రసాస్వాదన చెయ్యాలంటే ఎంతో కొంత సహృదయత, అనుభవంకావాలి. సాహిత్యన్ని సృష్టించాలంటే ప్రతిభ ఉండాలి. సహృదయత, అనుభవంఉండి ప్రతిభ లేకపోతే సాహిత్య మార్గం కొంత జటిలమవుతుంది.

అందుకే

" కర్ణం గతం శుష్యతి కర్ణఏవ
సంగీతకం   సైకత వారిరీత్యా
ఆనంద మత్యంత రనుప్రవిశ్య
సూక్తిః కవేరే వసుధాస గంధా" [43] -అని నీలకంఠ దీక్షితులన్నారు.

అటువంటి సంగీత, సాహిత్యాలను సమంగా సృష్టించ గలిగిన వాడే వాగ్గేయకారుడు.

వాఙ్మాతురు చ్యతే గేయం ధాతురిత్య భిధీయతే ।

వాచం గేయంచ కురుతే యస్స వాగ్గెయ కారకః॥ - అనగా శబ్దరూపమైన సాహిత్యం మాతువు, స్వరరూప వర్ణం ధాతువు. ఈ రెంటిని చేసేవాడు వాగ్గేయకారుడు. సుశబ్దాపశబ్దాల చే తెలియదగిన వ్యాకరణం, అమరకోశాది నిఘంటు పరిజ్ఞానం, ఛందో పరిజ్ఞానం, ఉపమాద్యాలంకారాలు, శృంగారాది రసాలు,విభావాది భావాలు, సంగీతాది కళలు, తౌర్యత్రికాలు,సుశారీరం ద్రుతం మొదలైన లయ, చచ్చత్పుటాది తాళాలు అప్పటప్పటికి కొత్తగా వికసింపగల ప్రజ్ఞయనెడి ప్రతిభ, ద్వేషరోష పరిత్యాగం, చిత్తార్ద్రత, ఉచితజ్ఞత ప్రబంధరచనా ప్రౌఢిమ, సభనుజయించడం, అన్యుల చిత్తమెరుగుట, శ్రీ ఘ్రుంగా గీతాలను రచించట,త్రిస్థానాలతో కూడి గమక వ్యాపకాలతో, రాగరూపకాది విశేషాలతో ఆలపించుట, చిత్తైకాగ్రత కలిగిన వాడే వాగ్గేయకారుడని సంగీత రత్నాకారుని అభిప్రాయం.[44] నిని పరిశీలిస్తే ఉత్తమ కవి లక్షణాలకే మాత్రం తీసిపోవని, కవి కంటే కూడా ఉత్తమ వాగ్గేయకారునిలో సంగీతాది కళలలో విశేష పరిజ్ఞానముండాలని పిస్తుందని అచార్య గంగయ్య గారభిప్రాయ పడినారు.[45] శార్ఙ్గదేవుడు క్రీ.శ.13 వ శాతాబ్దం వాడు కాబట్టి ఆ కాలనికి ఇప్పటి వలెనే సంగీతాన్ని కూర్చ గలిగి పద రచన చేయలేని వాళ్ళు, అలాగే పదరచన చేయగలిగి సంగీతాన్ని కూర్చలేని వాళ్ళుపరస్పరం సహాయం చేసుకునే వారని ఊహింపవచ్చు. అటువంటి వారందరిని. ఆధారం చేసికొని ఉత్తమ,మధ్యమ అధమ వాగ్గేయకారులని త్రివిధాలైనాయి.[46] ఈ వాగ్గేయకారులు ధాతు, మాతులను రెంటిని సృష్టిస్తారు కనుక ' బయకారు' డనే పర్యాయ పదం క్రమంగా వాడుకలోకి వచ్చింది. 'బయకార' శబ్దానికి' రాగాన్ని బయలు పరచువాడు' అనే అర్థం-చెప్పుకోవచ్చంటారు రాళ్ళపల్లి వారు. అసలు 'బయకార' అనగా యౌవనమందు బయటపడే శృంగార చేష్ట' అని నిఘంటువు .ఇదిలా వుండగా ఈ బయకార శబ్దానికిగోవింద దీక్షితునిచే రచించపబడిన సంగీతసుధ తృతీయ ప్రకరణంలో

"మాతూంశ్చ ధాతూ నుభయాన్ కరోతి
యస్తం విదు శ్చోభయకార సంజ్ఞం
తమేవ లోకా బయకార నామ్నా
వదంత్య పభ్రంశపదేన సర్వే" – అని వ్యుత్పత్తి చెప్పబడింది.

శ్రీ రజనీగారు కూడా మాతువును ధాతువును బాగా తెలిసిన వాడు ఉభయకారుడని, లోకులంతా ఉభయకారుడు అనడానికి బదులు అపభ్రంశమైన 'బయకార' శబ్దంతో పిలుస్తున్నారని గోవింద దీక్షితునితో ఏకిభవించారు. [47]

శ్రీ రజనీగారు తన ఆంధ్ర వాగ్గేయ కార చరిత్రలో వాఙ్మయ చరిత్రను యుగాలుగా విభజించిన విధంగానే వాగ్గేయకారుల రచనా పద్ధతిలోని లక్షణాలను బట్టి సామగాన యుగం,గాంధర్వ యుగం, అఖ్యాన యుగం, ధృవాగాన యుగం,రాగ కావ్యయుగం, గీత గోవింద యుగం, దేశభాషా సంకీర్తన యుగం, యక్షగాన యుగం, ధాతుకల్పనా పరిణామ యుగం, సభా సంప్రదాయ యుగం, హరికథాయుగం అని పదకొండు భాగాలు చేశారు. అందులో సంకీర్తన స్వర్ణయుగం అని దేశభాష సంకీర్తన యుగాన్ని కీర్తించారు. బాగానే వుంది కానీ ధాతుకల్పనా పరిణామ యుగంలో ఇంతకు ముందు యుగాల కీర్తనలలో మాతురచన ప్రధానంగా వుండి, ధాతురచన – మాతువుకు కవచమాత్రమైన ఉపాంగంగా వుండేదని అనగా అన్నమయ్య కీర్తనలలో మాటలు ప్రధానాలై సంగీతం ఉపాంగంగా ఉంటూ, ఆ సంగీతపు వరుస కూడా అల్లిక జిగిబిగి లేని సరళ పద్ధతిలోసాగిపోయేదని, సంకీర్తనలన్నీ అంతేనని అన్నారు. [48] దీని నాధారంగా శార్ఙ్గదేవుని ప్రమాణం ప్రకారం అన్నమాచార్యుదులను అధమశ్రేణి వాగ్గేయకారులుగా (మాతువులో విదగ్ధుడై ధాతుపుష్టి మందగించిన వాడు) పరిగణించ వలసి ఉంటుందని, రెండవ ప్రమాణం ప్రకారమైతే అన్నమయ్యకాని, క్షేత్రయ్య కాని వస్తు కవులు-అనగ కథాకథనం చేసిన వారు కారు కనుక మధ్యమ శ్రేణికి చెందిన వాగ్గేయకారులుగా పరిగణించవలసి ఉంటుందని నోరి నరసింహ శాస్త్రిగారు అనుమానం వ్యక్తం చేసినారు. ఈ విషయాన్ని సుదీర్ఘ చర్చచేసి చివరగాసాహిత్యంలో మహాకావ్యాలు పాఠకులకు కలిగించే అనందాన్ని అనుభవించే శక్తి లేక నేటి పాఠకులు లఘుకృతులను మాత్రమే చదివివిని అనందించగలుగుతున్నట్లుగానే, సంగీతంలో కూడా నేటి సామాజికులుదీర్ఘమైన వస్తుగేయకావ్యాలను విని ఆనందించ లేని స్థితికి దిగజారి పోయినారా అనికూడాబుద్ధి మంతులు ఆత్మవిమర్శ చేసికోవలసి ఉన్నదని. [49]అనుమాననివృత్తి చేశారు. అందుచే "వాగర్థాలు,నాదభావాలు పరస్పరబంధంతో కవలపిల్లలవలె పుట్టినవైనా అవి స్వతంత్రంగా అన్యోన్య

నిరపేక్షగా పెరిగి పెద్దవై విస్తరిల్లినవి కావడం చేత, ఈ రెంటినీ ఆకళించుకొనే సాహస ప్రయత్నం చేసేవారు కొద్దిమందే. అందులో నెగ్గిన వారి సంఖ్య యింకా తక్కువని చెప్పబనిలేదు. మరి ఆరెంటి కలయికలో స్వతంత్రంగా రచన సాగింపగలిగిన వారిని లెక్కించడానికి చేతిలో పదివేళ్ళు అక్కరలేదన్నది అనుభవ సిద్ధమైన సత్యం" [50] అన్న శ్రీ రాళ్ళపల్లి వారి మాటలలో ఎంతో సత్యం ఉంది.

ఇక ఈ వాగ్గేయకార విధాన మెట్లేర్పడినదని ఊహించినచో కొన్ని విషయాలు బోధ పడ్తున్నాయి. తల్లి బిడ్డను ముద్దాడేటప్పుడు రాగంతో కూడిన పదాలను ఆలపిస్తుంది. ఇందులో లయ మెలికగా సాగుతుంది. కానీ, అందులో సాహిత్యాంశం ప్రధానం కాదు. బిడ్డ ఆదమరచి నిద్రించడం , లేదా హాయిగా ఆడుకోవడం ప్రధానం . ఆ కారణంచే తల్లే మొదటి వాగ్గేయకారిణి అవుతుంది. తర్వాత పెరిగి పెద్దవాడై పిన్ననాడు తాను నేర్చుకున్న ఆ భావ పరంపరను అలాగే వృద్ధిచెందించు కుంటూ వస్తాడు పిమ్మట కొంత కాలానికి ఇచ్ఛాను సారం సంగీత, సాహిత్యాలలో పరిపూర్ణత నేర్పచుకొని తానే వాక్కును సృష్టించి లయ బద్ధంగా, శాస్త్రీయంగా రాగాలాపన చేస్తాడు. అలా వాగ్గేయకార విధానం ఏర్పడి ఉండవచ్చు. మన అన్నమయ్య జీవితచరిత్రను పరిశీలిస్తే ఈ విధానం నిజమేనేమో ననిపిస్తుంది.

మన ప్రాచీన భారతీయ సాహిత్యంలో శార్ఙ్గదేవుడు [51] మొదలుకొని నేటి మంగళంపల్లి బాలమురళీ కృష్ణ వరకూ ఎందరో వాగ్గేయ కారులున్నారు. వీరందరిలోనూ. అన్నమాచార్యులదే అగ్రస్థానం. కారణం ద్రావిడ వేదం కన్నా మిన్నగా (ఆళ్వారులచే రచింపబడి 4000 సంకీర్తనలు గలది ద్రావిడ వేదం) 32 వేల సంకీర్తనలతో ఆంధ్రవేదాన్ని రచించి అదికవి నన్నయ్య ఆంధ్రశబ్ద చింతామణి [52]వలెనే తానునూ సంకీర్తనా లక్షణ గ్రంథాన్ని రచించి తర్వాత వారికి మార్గదర్శకుడై పదకవితాపితామహునిగా, సంకీర్తనా చార్యునిగా పేర్గాంచడమే. అందుకే అయన కీర్తనలు " ఉజ్వల రసాను భూతినొదవించుచూ అనేక దేవాలయాలలోని అర్చా మూర్తుల అభివర్ణించుచూ శరణాగతి మహతత్త్వాన్ని ప్రతి పాదించుచూ నింకనూ అనేక విధాల లోకనీతి ధర్మబోధ భూతదయాది విశేషాంశాల వెలయించుచూ ఎంతో వింతగా, వేడుకగా సంగీత సారస్యంతో, స్వరనిభాషతో, వేదవేదాంతేతిహాసాది సూక్తి తదర్థపతిపాదనలతో వెల్లివిరిసి, విజ్ఞాన నిధులై విరాజిల్లుచున్న"వనే కీ.శే. శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రిగారి వాక్కులే ఇందులకు నిదర్శనాలు.

**సూచికలు :**


1. సంకీర్తన లక్షణం
2. శృంగార పదములు - పీఠిక - డా॥ వడ్ల మూడి గోపాలకృష్ణయ్య
3. గేయరచనలు- ప్రాచీనులు'-'ప్రతిభ'- జులై 1940 - వావిలాల సోమయాజులు.
4. 'పదమల నాట్యను కూలత'- క్షేత్రయ్య పదసాహిత్యం -పుట 1
5. 'శృంగార పదములు - పీఠిక - డా॥ వడ్లమూడి.
6. 'సంగతం మనీషిభిస్సాప్త పదీన ముచ్యతే - కుమార సంభవం
7. నాట్యశాస్త్రం -భరతముని అధ్యా 32- శ్లో. 25- 47
8. ' వచన సంకీర్తనాచార్యుడు- కృష్ణమాచార్యులు - తాళ్ళపాక కవుల పదకవితలు - భాషా విశేషాలు - పుట. 30.
9. తెలుగు సంకీర్తన లక్షణం-డా॥వేటూరి ఆనందమూర్తి-'భారతి'-అగష్టు - 1971.
10. శృంగార పదాలు - డా॥ వడ్లమూడి పీఠిక - 22.
11. సంకీర్తన లక్షణం
12. సారస్వత వ్యాసాలు (1942-43- ఆంధ్రపత్రిక)
13. సంకీర్తన లక్షణం -తాళ్లపాక చినతిరుమలయ్య- 1935.
14. క్షేత్రయ్య పదసాహిత్యం - రాళ్ళపల్లి -సాహిత్యోపన్యాసాలు- సంపు. 3- పుట-4
15. ఆంధ్ర వాగ్గేయకార చరిత్రం - డా॥ బాలాంత్రపురజనీ కాంతరావు. పుట -81
16. తెలుగులో పదకవిత - డా। ఏస్. గంగప్ప - పుట 43
17. " The Modern study of literature" - An introduction to Literary Theory and interpretation- Chicago - 1915-page-6,5
18. "పదములు, పర్వత పదములు, ఆనందపదములు ,  
శంకరపదముల్ వివాళి పదములు వాలేశు పదములు ,  
గొబ్బి పదములు వెన్నెల పదములు సెజ్జ వర్ణన  
మణిగణ వర్ణన పదము లర్ణవ ఘోషణ ఘూర్ణిల్లు చుండ" ---  
పండి తారాధ్య చరిత్ర-పాల్కురికి సోమన-పుట 513

19. శృంగార పదములు - డా॥ వడ్లమూడి గోపాలకృష్ణయ్య - పుట 34

20. దేశిసారస్వత విభూతి (కిన్నెర, డిసెంబరు - 1953) - శ్రీపాద కృష్ణమూర్తి

21. మన సంకీర్తన భాండాగారం - అక్షరార్చన- వేటూరి ఆనందమూర్తి

22. మన సంకీర్తన భాండాగారం - అక్షరార్చన - వేటూరి అనందమూర్తి

23. భీమఖండం - శ్రీ నాథుడు

24. ఆంధ్ర వాగ్గేయకారచరిత్రం - శ్రీ రజనీ కాంతరావు -పుట. 34

25. తెలుగులో పదకవిత -పుట 31.

26. తెలుగులో పదకవిత -పుట-77.

27. క్షేత్రయ్య పదసాహిత్యం - సాహిత్యోపన్యాసాలు - సంపు- 3 - రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ

28. శృంగార పదములు - పీఠిక -పుట. 36

29. అన్నమాచార్యుల పదకవితలు - మధుర భక్తి- డా॥ యద్దనపూడి రెడ్డిశ్యామల.

30. శృంగార పదములు -పీఠిక - పుట 22

31. ఆంధ్ర వాగ్గేయకార చరిత్రము- శ్రీ రజనీ కాంతరావు

32. ఆంధ్ర వాగ్గేయకార చరిత్రము- శ్రీ రజనీ కాంతరావు -పుట 75-77.

33. పదకవితా వైజయంతి - డా॥ పొన్నా లీలావతమ్మ.

34. తెలుగు లో పదకవిత- డా॥ ఎస్.గంగప్ప - పుట -15.

35. గానకళాబోధిని - శ్రీమతి ద్వారకాపార్థసారధి - పుట - 102

36. తెలుగులో పదకవిత - పుట. 15

37. అన్నమాచార్యుల పదకవితలు -మధురభక్తి -డా॥ యద్దన్నపూడి రెడ్డిశ్యామల-పుట. 119.

38. అన్నమాచార్యుల కీర్తనల్లో స్త్రీ స్వభావ చిత్రణ-డా॥పొన్నాలీలావతి -పుట. 94

39. సారస్వతవ్యాసాలు - సంపు .1 పుట 364. ' సాహిత్య అకాడమి ప్రచురణ.

40. సంకీర్తనల వివారాలు చూడు అనుబంధం -3

41. సంగీత సంప్రదాయ దర్శిని - సుబ్బరామ దీక్షతులు.

42. అన్నమాచార్య శృంగార సంకీర్తనలు - సంపు. 3-మంచాల జగన్నాధరావు. (పీఠిక)

43. అన్నమాచార్య శృంగార సంకీర్తనలు -సంపు. 3 మంచాల జగన్నాథరావు. (పీఠిక)

44. సంగీత సంప్రదాయ దర్శిని - సం . 1- సుబ్బరామదీక్షితులు- పుట. 51

45. తెలుగు వాగ్గేయకారులు- డా॥ ఎస్. గంగప్ప.

46. వివరణకు చూడు. 'వాగ్గేయ కారక లక్షణం' - సంగీత సంప్రదాయదర్శిని. పుట. 51.

47. ఆంధ్రవాగ్గేయ కారచరిత్ర - పుట .54

48. ఆంధ్ర వాగ్గేయ కారచరిత్ర - పుట .80

49. "ఉత్తమ వాగేయకారుడు- మునిపల్లె సుబ్రమణ్య కవి" - శ్రీనోరి నరసింహశాస్త్రి. సారస్వత వ్యాసాలు. సంపు. 5 -పుట. 150.

50. 'పరిచయ వాక్యాలు' -రాళ్ళపల్లి- ఆంధ్ర వాగ్గేయకార చరిత్రము - డా॥ శ్రీరజనీగారు.

51. 'శార్ఙ్గదేవుడు' - క్రీ.శ. 1200-1247 ప్రాంతంలో దేవగిరి (నేటి దౌలతాబాదు) రాజధానిగా పాలించిన యాదవ వంశ ప్రభువగు సింహణ భూపాలుని ఆస్థాన పండితుడు.

52. ఆది కవి నన్నయ్య మహాభారత ఆంధ్రీకరణ కాలంలోనే ' ఆంధ్రశబ్ద చింతామణి' అనే గ్రంథాన్ని రచించాడని ఒక అభిప్రాయం ఉంది కాబట్టి.

# నాలుగవ అధ్యాయం

**4.1: భక్తి :** "ధ్యాయన్ కృతే,యజన్ యజ్ఞైః త్రేతాయాం ద్వాపరే ఽర్చయన్
యదాప్నోతి తదాప్నోతి కలౌ సంకీర్త్యకేశవమ్"[1]

కలియుగంలో ధ్యానం, యజనం, అర్చనం, కీర్తనం అనే నాలుగు విధానాలు మోక్షసాధనకు ప్రధానమైనవిగా చెప్పబడుచున్నాయి. నిత్యులు,బద్ధులు, ముక్తులైన జీవులు తరించడానికి, తరింపచేయడానికి తీవ్రమైన తపస్సులు,హఠయోగాలు, రాజయోగాలు, అయామతాల అభిప్రాయానుసారం అనేక మంత్ర తంత్ర విధానాలెన్నో వున్నాయి. ఎన్ని రకాలుగా చెప్పినా జీవుని చరమస్థితి భగవత్ప్రాప్తే. కాబట్టి విశిష్టాద్వైతం భగత్ప్రాప్తిని పంచమ పురుషార్థమన్నది. ఈ పంచమపురుషార్థాన్ని సాంధించడానికి కావలసిందిభక్తి.

భక్తి యనగా భగవత్ కైంకర్యం అంటోంది భక్తి రసాయన సింధువు. ఇహాపరలోక సుఖదుఃఖాలన పేక్షింపక భగవంతుని యందు మనసు లీనం చేయడమే భక్తి. "భక్తిరస్య భజనం,ఏ తదిహాముత్రో పాది నైరాశ్యే నాముష్మిన్ మనః కల్పనమ్" అని సూక్తి.

"అన్యాభిలాషితా శూన్యం జ్ఞాన కర్మాద్యనావృతమ్
అనుకూల్యేన కృష్ణాను శీలనం భక్తిరుత్తమా"[2] అనుకూల పద్ధతిలో

భగవంతుని సేవిస్తూ సంపూర్ణంగా నిమగ్నమైన ప్రవృత్తియే ఉత్తమ భక్తి అనబడుతుంది. ఉత్తమ భక్తుడైన వాడు భగవంతుని సేవిస్తూ సంపూర్ణంగా నిమగ్నమై నిరంతరం కర్మలనాచరిస్తుండాలి. త్రివిధాలైన కర్మలలో మానసిక కర్మల ద్వారా భగవంతుని గూర్చిఆలోచిస్తూ కాయిక కర్మలను చేస్తూ వాచిక కర్మల ద్వారా భగవంతుని లీలలను అభివర్ణించుటే ఉత్తమ భక్తి అవుతుంది.ఇలాంటి భక్తి మార్గంలో పయనించడానికి జాతిమత వివక్షగానీ, స్త్రీ పురుషబేదం గానీ, వయోభేదం గానీ, ధనిక దరిద్ర భేదం గానీ, పాపపుణ్య, అక్షర- నిరక్షరాస్యతా భేదం కానీ ఉండకూడదని

వాధస్యా చరణం ధ్రువస్యచ వయోవిద్యా గజేంద్ర స్యకా
కుబ్జయాః కిము నామరూప మధికం కిం వాసుధామ్నో ధనమ్ ।
వంశః కో విదురస్య యాదవ పతే రుగ్రస్య కిం పౌరుషమ్
భక్త్యాతుష్యతి కేవలం న చగుణైః భక్తి ప్రియో మాధవః॥ అని భక్తి యోగం[3].

కేవలం భగవంతుని సేవలో తరించాలనే తపన ఉండటమే ప్రధానం అని అదే ఉత్తమ భక్తి అవుతుందని భావం. ఇలాంటి భక్తిని సాధించదానికి బుజుత్వం ధైర్యం - శమం -నియమం-బుధ సేవ- నిష్కామం- అహింస-సమస్త ప్రాణుల్లో ఈశ్వర భావం- మనో నిగ్రహం వంటి గుణాలవసరం. వీని వలననే పరమ భక్తి ఏర్పడి ముక్తి లభిస్తుంది. ఈ పరమభక్తి ఆద్యాత్మికంగా భగవంతుని కంటే శక్తి వంతమైనది. అదే భగవానుని అంతరంగిక శక్తి. పరమ భక్తుడైనవాడు దేవ దేవునికి ప్రేమతో కైంకర్యం చేయటతోనే తృప్తి పడతాడు.[4] అట్టివారే వాగ్గేయకారులు. వారి భక్తిలో సంగీత, సాహిత్యం నృత్యం త్రివేణీ సంగమమవుతాయి. ఆ కారణంచే ఆయన లీలా విశేషాలను బిగ్గరగా పాడుతూ తన్మయులవుతూంటారు. అదే సంకీర్తన వాఙ్మయం అయింది కాబట్టే సంకీర్తనకు ఉన్నమరో అర్థమే భగవంతుని గూర్చి బిగ్గరగా గానం చేయడం. [5] అటువంటి సంకీర్తనాన్ని భక్తి మార్గాలలో ఒకటిగా చెప్పింది భక్తిరసామృత సింధువు.[6] అలాంటి సంకీర్తనల ద్వారా ఆయాభక్తులు ఏర్పరచుకున్న సంబంధాలను బట్టి వారి వారి భక్తిభేదాలుగా అన్నమయ్య ప్రకటించాడనిపిస్తుంది. అవే ఉన్మాద, పతివ్రత, విజ్ఞాన, ఆనంద, తురీయ, తామస, వైరాగ్య, రాజస, నిర్మల, నిజభక్తులు.

అధునిక కాలంలో భక్తిని పలువురు పలురకాలుగా నిర్వచించి ఉన్నారు. వాటన్నింటిని పరిశీలించి చూస్తే "భజ్యతే సేవ్యతే భగవదాకార మంతః కరణం క్రియతే అనయా ఇతి భక్తిః "అని వ్యుత్పత్తి చెప్పవచ్చు. ఇక 'భక్తిని' రసంగా చెప్పుకున్నట్లైతే దానికి అలంబన భగవంతుడు. తచ్చరిత్రలు విభావాలు. భగవదాకార చిత్తవృత్తియే స్థాయీ భావం. అదియే భగవద్రతి. అనుభావాలు తాత్కాలానుసారిగా పుట్టిన నేత్రాది వికారాలు వ్యభిచారులు, నిర్వేద, శంక, హర్షాదులు. చివరగా ఆధ్యాత్మిక దృష్టితో సమాజాన్ని దైవపరంగా దర్శిస్తే సమాజమంతా భగవద్రూపంగా కనిపిస్తుంది. దానిని ప్రేమించడమే భక్తి. సేవించడమే ఆరాధన. స్వార్థరహితంగా సమాజానికి తన కర్మఫలాన్ని సమర్పించడమే సాధన. వర్గ వర్ణవృత్తులకతీతంగా మానవునిలోని మాధవుడిని దర్శించడమే భక్తిమార్గం. [8]

## 4.2 : శృంగారం :

"వాగర్థావివ సంపృక్తౌ వాగర్థ ప్రతిపత్తయే
జగతః పితారౌ వందే పార్వతీ పరమేశ్వరౌ "[9]

ఇతర విషయాలలో కంటే సాహిత్యనికి ఒక విశిష్ట ఉంది. హితాలు, హితకారులు అయిన నాలుగు అభినయాల సామారస్యం నాట్యం. నాట్యమే సాహిత్యం. శబ్ధం శక్తి,

అర్థమే శివుడు. శివశక్తియోగం శబ్దార్థసాహిత్యం. అది ఆది దంపతుల నిత్య శృంగారం సాహిత్యంలో అవతరించింది.[10] కనుక సృష్టికి మూలం శృంగారం. అయితే అది సత్త్వగుణంచే ఆదర్శీకరణం పొందితే శృంగారమనిపించుకుంటుంది. అదే లౌకికమయితే కామం అవుతుంది నవరసాల్లో ఏ రసం లేక పోయినా మానవుని బ్రతుకుకేమీ నష్టం కలుగదు కానీ శృంగారం లేకపోయినట్లైతే ప్రాణికోటి సృష్టికే వైపరీత్యం ఏర్పడుతుంది. శృంగార పరమైన భావం, తద్రసోత్పత్తి నాధారంగా మిథున కార్యం జరుగుతుంది. ఈ మిథున కార్యంలో ప్రాణి కోటిలోని స్త్రీ -పురుషులు ప్రధాన పాత్రలు. ఈ స్త్రీ - పురుషులిరువురు రెండు అరసున్నాల్లాంటివారు. రెండు అరసున్నాలు కలిస్తే ఒక నిండు సున్నా అయినట్లు ఇరువురు కలిస్తేనే పూర్ణత ఏర్పడుతుంది. అదే శివశక్తుల సముల్లాసం. ఈ సముల్లాస సృష్టిలో సమస్త ప్రాణులందు శృంగారం వ్యాప్తమై ఉండటం చేత ప్రపంచం యావత్తూ కామానంద భరితమై వుందని శాస్త్రజ్ఞుల ఊహ.[11]శృంగార రసానికున్న ఈ గొప్పదనాన్ని దృష్టిలో నుంచుకొనే మనపూర్వులు శృంగారం రసరాజమన్నారు. వాస్తవానికది రసరాజం కాదు, రసనైజం–నైజరసం.[12]సుఖదుఃఖాత్మకమైనలోక వృత్తమందు విసిగి విశ్రాంతిని కోరు వారు కళామర్గాన్ననుసరించి రసానందాన్ని సాధింప యత్నిస్తున్నారు. ఆ ఆనందాన్ని సంసార సాధనమయిన సంభోగంచే దాన్ని సాధిస్తారు."సంతతిశ్శుద్ధ వంశ్యాహిపరైతేహచ శర్మణే" అనిసూక్తి.అట్టి ఈ శృంగార రసానికి అధిదైవతం శ్రీమహా విష్ణువు. కాబట్టి ప్రాముఖ్యత వహించిందన వచ్చు. అట్టి శృంగారం ధర్మబద్ధమైతే లోక కల్యాణమవుతుంది. అదే ధర్మవిరుద్ధమైతే కేవల ఉపాధేయమైనట్టిదే. అందుకే భగవద్గీత'ధర్మావిరుద్ధో భూతానాం కామోస్మి భరతర్షభ [13] అంటోంది.

లోకంలో అంతటా నిండి వున్న ఈ శృంగారం లేదా కామాన్ని పురుషార్థాల్లో మూడవదానిగా నిర్ణయించినా, కావ్య లోకంలో అత్యంత ప్రాధాన్యాన్నిచ్చారు. సాహిత్య కారులు. దశ రూపకాలలో ప్రకృతియైన నాటక మందు ఒక్కొక్క రసాన్ని ప్రధాన రసమని నిర్ణయిస్తూ అన్నిటికన్నా శృంగార రసానికే ప్రాధాన్యత నిచ్చారు."నవినా విప్రలంబేన శృంగారః పుష్టిమశ్నుతే" అన్నఅలం కారికులమతానుసారం పాశ్చాత్యులు కూడా సుఖదుఃఖోభయ మిశ్రణవలన ఏర్పడిన శృంగార మే అత్యంత ప్రధానమని అన్నారు.[14] అయితే భోజుడు తన శృంగార ప్రకాశంలో ఆత్మస్థితమైన అహంకార గుణ విశేషమే శృంగారమని అంటూ అది నవరసాలలోనిది కాదన్నాడు. అనేక జన్మల పుణ్య పరిపాకం వల్ల మానవునిలో అహంకారం జనిస్తుంది. ఇక్కడ అహంకార మంటే 'గర్వం'కాదు.సాత్త్వికాహంకారం. అదే ఆత్మగుణ విశేషం. దీనివల్లనే పదార్థాలను

అభిమానిస్తున్నాడు. తననుతాను ప్రేమించుకుంటున్నాడు. ఇతరులను ప్రేమిస్తున్నాడు. ఈ అర్థంలో ఇది ఆత్మరతి అవుతుంది. అందుకే "రసోభిమానోహంకార శృంగార ఇతి గీయతే"[15] అని భోజుడు కీర్తించాడు. అంటే మానసికంగా, శారీరకంగా ఐక్యతను కలిగించే సామర్థ్యం ఉన్నకారణంచే దానికి శాస్త్రజ్ఞులు 'రతి' అని పేరు పెట్టినారు. స్త్రీ పురుషాలంబనమే దానికి మూల ప్రకృతి. అందులో ప్రేయో భావం యిమిడి ఉంటుంది. ఈ ప్రేయస్సురసంగా పరిణమించాలంటే స్త్రీ పురుషాలంబనాన్ని ఆపేక్షించి నప్పుడు శృంగార రసం అవుతుంది.[16]

ఇక 'శృంగారం' అనగా దేశం, కాలం, వయస్సు, ద్రవ్యం,గుణం, ప్రకృతి,కర్మ అనే భావ పదార్థాలలో ఉత్తమంగా భావింపబడేదాన్ని 'శృంగం' అంటారు. అంటే'శ్రేష్ఠం'అని అర్థం. అట్టి శ్రేష్ఠతను, ప్రాధాన్యతను పొందేది కాన శృంగారం' అనబడింది. అలాంటిఈ శృంగారంలో ప్రధానంగా సంయోగ శృంగారం, వియోగ శృంగారం అని రెండు రాకాలు కనిపిస్తాయి. కానిభరతుడు నాట్య శాస్త్రంలో వాగాత్మకం,నైపథాత్మకం, క్రియాత్మకం అని మూడు విధాలన్నాడు. అనుకూలురైన నాయికా నాయకులు పరస్పర దర్శన స్పర్శ నాదికాన్ని అనగా అవలోకనం, అలింగనం, అధరపానం,పరిచుంబనాది క్రియలచే అనుభవించేటప్పుడు కలిగే మధురానుభూతి సంయోగ శృంగారం అవుతుంది.[18]కాగా అట్టి వానిచే సుఖానుభూతిని కలిగించనిది వియోగ శృంగారం అవుతుంది. సంయోగ శృంగారం స్వీయ శృంగారం, పరకీయ శృంగారం అని మరలా రెండు రకాలు. వియోగ శృంగారం మానసిక ఐక్యతకంటే శారీరక ఐక్యత పైననే ఎక్కువగా ఆధారపడి ఉంటుంది కాబట్టి దాని నాధారంగా జేసికొని పూర్వ రాగవిప్రలంబం, విరహవిప్రలంబం, ప్రవానవిప్రలంబం, ఈర్ష్యావిప్రలంబం అని భక్తి రసామృతసింధువు నాలుగు భాగాలుగా విభజించింది[19] ఈవిధంగా శృంగారం ఎన్ని రకాలుగా విభజింపబడినా ప్రధానంగా రెండు రకాలని యే చెప్పవచ్చు. అవి ఒకటి లౌకిక శృంగారం. రెండు అలౌకిక శృంగారం. శృంగారాన్ని మానవీయ పరంగా చెప్పినచో లౌకికశృంగారమవుతుంది. అదే భగవంతుని పరంగా చెప్పినచో అలౌకిక శృంగారమవుతుంది. ఈ అలౌకిక శృంగారంలో భగవంతుని ప్రాప్తి కొరకు భక్తుడు పడే వేదనే ప్రధానం కాబట్టి అధ్యాతిక వేత్తలు దీనిని 'మధురభక్తి' అన్నారు. ఈ మధుర భక్తి విషయమై కాస్త దీర్ఘంగా పరిశీలించి చూస్తే శైవ, శాక్త విధానాలలో నున్న శృంగార రీతి వైష్ణవ శృంగారానికి పుష్టినిచ్చినదనవచ్చు. అంటే శాక్తంలో ఉండే సువాసినీ పూజ, శైవం లోని గణారాధన పేరిటనున్న పురుషపూజ

మిళితమై బౌద్ధంలో ప్రేమారాధనగా మారింది. ఆ ప్రేమారాధన క్రమంగావైష్ణవ వ్యాప్తికి ప్రాణమైంది. ఇందలి ప్రేమ పవిత్రమైనది. ఇందలి పురుషుడు కేవల పరమాత్ముడే. మిగిలిన వారంతా స్త్రీలే.శైవం శివుని సమాధిస్థితిలోని వేదనను చెప్పడం శైవుల కిష్టం లేదు కనుక విరహం యొక్క ప్రస్తావన యిందు చోటు చేసికొనలేదు. వైష్ణవంలో దానికి ఎక్కువ ప్రాధాన్యత పెరిగింది. క్రమంగా విరహానికి ప్రాధాన్యతనిస్తూనే 'ఆరాధన'ను కూడా జోడించారు వైష్ణవులు. ఆ ఆరాధనే (విరహము + ఆరాధన) 'మధురభక్తి'గా రూపుదిద్దుకుంది. [20] ఈ పద్ధతిని మొదటగా పద్యరూపంలో ప్రవేశపెట్టిన వాడు పోతన కాగా పదకవిత రూపంలో ప్రవేశ పెట్టినవాడు అన్నమయ్య.

అన్నమయ్య వేంకటేశ్వరుని ప్రాణనాథునిగా భావించుకొని 'పుంసాయ మోహన రూపాయ నమః అని వైష్ణవ శృంగారానికి పెద్దపీట వేశాడు. శృంగారోపధేయాలైన నవ్వులు, పలుకులు, చూపులు, హావభావాలు మొదలైన వానికి అక్షర రూపం ఇచ్చి వానిని సాక్షాత్కరింపచేశాడు. వానితో పాటు అక్కడక్కడా ఓరగిలినిలుచోవడం, సరసాలు, నిట్టూర్పులు, చన్నుల నొత్తడం,సన్నలు చేయడం వంటివి సర్వత్రా కనిపిస్తాయి. వీని ద్వారా భక్తి –శృంగారాలకు అవినాభావ సంబంధాన్ని కల్పించి ఆధ్యాత్మిక అనుబంధాన్ని ఏర్పరచినాడు. ఇంత చేసినా వేంకటనాథుని విరహాన్ని భరింప లేక పోయాడనిపిస్తుంది. అందుకే ఆయకే ఆయన కీర్తనలలో మొదటి రెండు చరణాలలో అత్యధిక విరహం కనిపించినా మూడవ చరణంలో ఏదో ఒక విధంగా స్వామి సంయోగంతో తృప్తి చెందుతాడు. అందుకే సున్నితత్వం, మొరటుతనం, విరహం, సంయోగం, సంయోగానంతరస్థితులు అన్నిటా కనబడతాయి. విరహమధికమైనప్పుడు ఒక్కొక్కసారి బూతులు కూడా కీర్తనలలో కనబడుతాయి. అవన్నీ నాయిక నాయకుని అనుగ్రహాన్ని పొందడానికి పొందే ఆరాటమే తప్ప ఇతరమేమి కాదు. అందుకే "నాయకస్య కవే శ్రోతుః సమానోఽ ను భవో మనః"అన్నట్లు అన్నమయ్య తో పాటు మనకు సమానానుభవం అనగా ఆత్మార్పణ సిద్ధి కలిగినప్పుడు ఆ పాటల్లో పచ్చిదనం అగు పడదు.[21]ఈ కారణంచే దాక్షిణాత్య శృంగార కావ్యాలకు అన్నమయ్యే గురుపీఠమేమో నన్న భావన కలుగుతుంది.[22] ఆ విధంగా రతినాశ్రయించి స్వామిలో లీనం కావాలను కున్నప్పుడు శృంగారాన్ని, విరక్తినాశ్రయించి భగవంతుణ్ణి చేరాలనుకున్నప్పుడు ఆధ్యాత్మికతను పొంది,తన కీర్తనల ద్వారా ఆ వేంకటేశ్వరుని అర్చించి తరించి తొలివాగ్గేయకారు దనిపించుకొన్నవాడు అన్నమయ్య. [23] అన్నమయ్య కీర్తనలన్నీ ఒక్కొక్కటి ఒక్కొక్క శృంగార రసగుళిక. మరొక్క చందమామ గుటిక.

**సూచికలు :**

1. విష్ణుపురాణం - 6.2.17

2. భక్తి రసామృత సింధువు - పుట. 3

3. భక్తియోగం -శ్రీ వత్సాంక సూక్తి - పుట. 26

4. భక్తి రసామృత సింధువు - పుట. 19

5. అన్నమాచార్య పదకవితలు - మధుర భక్తి- డా॥ యద్దనపూడి శ్యామల. పుట-10

6. 'అభ్యుత్థానమను వ్రజ్యాగతిస్థానే పరిక్రమః
అర్చనం పరిచర్యాచ గీతం సంకీర్తనం జపః- భక్తి రసామృత సింధువు - పూర్వవిభాగః శ్లో 85

7. 'అన్నమయ్య భక్తితత్త్వం'-వ్యాసవింశతి-నేతి అనంతరామశాస్త్రి

8. 'భక్తి కవిత్వం - వర్గస్వామ్యం- తెలుగుసాహిత్య చరిత్రలో చర్చనీయాంశాలు- డా॥ జి.వి. సుబ్రమణ్యం-పుట. 136

9. రఘువంశం- కాళిదాసు - 1వ సర్గ 1వ శ్లోకం.

10. క్షేత్రయ్యసాహిత్యం - జమ్మలమడక మాధవశర్మ -పుట. 92.

11. వాత్స్యాయన కామ సూత్రాలు - రెంటాల గోపాల కృష్ణ. పుట 13

12. శృంగార రసమంజరి - జమ్మలమడక మాధవశర్మ -పుట. -పీఠిక xxix

13. భగవద్గీత 7 అధ్యా. శ్లో॥

14. ఆంధ్ర ప్రబంధాలు - శృంగారం - ప్రయోగాలు - డా॥. బి. జయరాములు పుట. 3

15. సరస్వతీ కంఠాభరణం - భోజుడు - 5.1.3.

16. రసనిష్పత్తి వాదాలు- ఓపెన్ యూనివర్సిటీ పాఠాలు, ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాదు.

17. ఆంధ్ర ప్రబంధాలు - శృంగారం- ప్రయోగాలు - డా॥ బి. జయరాములు
పుట. 8

18. దశరూపకం-ధనంజయుడు-పుట. 282

19. భక్తిరసామృత సింధువు -పుట 438

20. భక్తిరసామృత సింధువు -పుట 434

21 అన్నమయ్య, ప్రముఖ వాగ్గేయకారుల తులనాత్మక అధ్యయనం - డా॥ఎస్. గంగప్ప. పుట. 129

22. 'అన్నమయ్య మనస్తత్వం'-శ్రీగౌరి పెద్ది రామసుబ్బశర్మ
తి.తి.దే. అన్నమయ్య శృంగార సంకీర్తనలు సం పు 23. పీఠిక

23. తెలుగుసాహిత్య చరిత్రలో చర్చనీయాంశాలు -డా॥ జి.వి. సుబ్రమణ్యం.
పుట. 145

# అయిదవ అధ్యాయం

# అన్నమయ్య కడప రాయని కీర్తనలు

అన్నమయ్య శ్రీ వేంకటేశ్వర సాక్షాత్కారం పొందిన నాటినుండి కైవల్యం పదం అందుకొనే వరకు ముప్పై రెండు వేల అధ్యాత్మ, శృంగార కీర్తనలు రచించాడన్నది లోకవిదితం. వానిలో ఇంత వరకు దాదాపు పదమూడువేల కీర్తనలు మాత్రమే లభ్యమైనాయి. అందులో కడపజిల్లాలోని దేవుని కడప శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామిని 'కడపరాయని'గా పేర్కొంటూ కీర్తించినవి యాభై నాలుగు (54) కీర్తనలు. ఇతని సంతతి వారైన పెద్ద తిరుమలచార్యులు ఎనిమిది, చిన తిరుమలచార్యులు రెండు కీర్తనలు చెప్పిఉన్నారు. ఈ అరవై నాలుగింటిలో రెండు, మూడు ఆధ్యాత్మికాలు కాగా మిగిలినవి శృంగార పరమైనవి. వైష్ణవ మధురభక్తి సంప్రదాయాన్ననుసరించి వివిధ జీవుల ఆర్తిగా భావించి అతని కటాక్షానికై పొందేవేదనను విరహిణి వేదనగా తలపోసి, తానూ ఒక విరహిణియై లలిత పదకవితలతో శృంగారాన్ని భగవత్పరంగా అన్వయిస్తూ ఆమనోహరుని మురిపించి తరించాడు. పరికించండి.

## రాగం - దేశాక్షి

కన్న విన్న వారెల్లా కాకు సేయరా
వున్నతుడ వైననీకీ వొచ్చెములేలయ్యా ॥పల్లవి॥

దేవతల గాచినట్టి దేవుడా నీకు c బసుల
నీవలcగాచితి వనే హీన మేలా
కావించి పాలజలధి c గాపురముండిన యట్టి
నీవు పాలదొంగవనే నింద నీకేలయ్యా ॥కన్న॥

కాలమందు బలిదైత్యు c గట్టి వేసినట్టి నీకు
రోలc గట్టు వడినట్టి రోత నీకేల
పోలించి లోకాల కెల్ల పొడవైన దేవుడవు
బాలుడవై రేపల్లెలో c బారాడ నేలయ్యా ॥కన్న॥

పాము మీద c బవ్వళించి పాయకుండి నట్టినీకు
పాముతల దొక్కినట్టి పగలేలా
కామించి శ్రీ వేంకటాద్రి కడపరాయడ నీవు
భూమి మాయలణచి నేర్పుల మాయ లేలయ్యా ॥కన్న॥

కీర్తన : 90,217 వ రేకు అన్న.ఆధ్యా.కీ.సం:3

ఈ కీర్తన ద్వారా భగవంతుని చేతలను అన్నమయ్య ప్రశ్నిస్తూ ఆవేదనను పొందుతున్నాడు.

"దేవతలను కాపాడినట్టి నీకు పసుల కాపరని నిందయెందుకు. పాలసాగ రాన పవళించిన స్వామివే వెన్నదొంగవనే నిందను పొందినావు. అట్లే బలిచక్రవర్తిని కాలానికి కట్టి వేసిన స్వామివే రేపల్లె బాలుడవై రోటికి ఎందుకు కట్టబడినట్టు. లోకాలన్నీ వ్యాపించిన నీవు బాలుడవై రేపల్లెలో సంచరించితివి. పన్నగ శయనుడవైన నీవు కాళీయుని పడగలను త్రొక్కినాడవనెడి నింద ఎందుకుస్వామి.?అంతా నీ లీలా కాక మరేమిటి? అలా నింద పడటం నీ కానందమా! చెప్పు" అని ఆవేదనచెందుతున్నాడు.

హరి అవతారాలలో కృష్ణావతారానికి ఎంతో ప్రాశస్త్యముంది సాధారణంగా పెరిగి పెద్ద వారైన పిమ్మట తన మహిమను వ్యక్తం చేయడం పరిపాటి. అయితే పిన్ననాడే తన మహిమను లోకానికి తెలియజేసి తాను 'భగవానుడనే' భావనను కలుగజేశాడు కృష్ణుడు. పాలను దొంగలించడం, పసువుల కాయడం, కాళీయుని మర్ధించడం, రోటబంధింపబడటం వంటి వాని ద్వారా అనంత తత్త్వాన్ని తెలియ పరిచాడు. కనుకనే కృష్ణస్తుభగవాన్ స్వయం' అని కీర్తింపబడ్డాడు.

మానవుడు అజ్ఞానుడైనప్పుడు పశు సమానుడే. ఆ పశుత్వాన్ని పారద్రోలి సుజ్ఞానాన్ని నింపడానికై భగవంతుడు పశుపాలకుడైనాడు. అందుకే అజ్ఞానులై గోపకుల చేష్టలన్నీచూస్తూవారి అమాయకత్వానికి వశుడైవారి నుద్ధరించాడు. అలాగే అహంకారం పతనానికి దిగజారుస్తుందని తెలియ జేయబడినదే బలివృత్తాంతం. అలా అహంకార యుతులైన గంధర్వులు వృక్షాలైనారు నందుని యింట్లో. జగత్తు కంతా నాయకుడననే గర్వంతో మంచి వారినే శిక్షించబూనినాడు బలి. గర్విష్ఠియైనా వినయ సంపన్నుడే. గర్వంతో కూడిన జ్ఞానమెప్పుడూ వినాశకరమే. అటువంటి బలిని త్రివిక్రముడై సకలలోకాలను ఆవహించి శిక్షించి అనుగ్రహించినట్లే తన యింటి పెరటిలోని గంధర్వులను కూడా అనుగ్రహించాడు. పైరెండు విషయాలను చక్కగాసమన్వయం చేశాడు. చివరగా జగత్తు నావహించిన మాయనే జయించిన నీవు మరలా యీ మాయలో పడటమెందుకు? అనిఎంతో అమాయకంగా అడిగాడు అన్నమయ్య.

ఈ కీర్తన మరొక విధంగా పాల్కురికి సోమన 'బెజ్జమహాదేవి'ని తలపిస్తున్నది.

కన్నుల పండుగ లాయె c గడపరాయని తేరు
మిన్ను నేల శృంగారము మితిమీరి నట్లు || పల్లవి ||

కదలె c గదలె నదె గరుడ ధ్వజునితేరు
పొదిగి దేవ దుందుభులు మ్రోయ గా
పదివేలు సూర్య బింబములుదయించి నట్లు
పొదలి మేరువు వచ్చి పొడ చూపి నట్లు || కన్నుల ||

వచ్చె వచ్చె నంత నింత వాసుదేవుని తేరు
అచ్చుగ దేవకామిను లాడి పాడగా
ముచ్చటతో గరుడుడు ముందట నిలిచినట్టు
మెచ్చుల మెరుగులతో మేఘము వాలినట్టు || కన్నుల ||

తిరిగె c దిరిగె నదె దేవ దేవోత్తముతేరు
సరుస దేవత లెల్ల జయవెట్టగా
విరివి c గడపలో శ్రీ వేంకటేశుడు తేరుపై
నిరవాయ సింహాసన మిదే యన్నట్లు. || కన్నుల||

కీర్తన : 93, 217 వ రేకు.
అన్న. అధ్యా. సంకీ. సం :3

అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు తిరువేంకట నాథుడు ప్రసన్న వేంకటేశ్వరుడై 'కడపరాయడు'గా ప్రసిద్ధిపొంది ఏటా ఉత్సవాలంకృతుడవుతుంటాడు. అట్టి నేపథ్యంలో ప్రతి సంవత్సరం వచ్చే మాఘ శుద్ధ సప్తమిని 'రథసప్తమి' గా భావించి రథోత్సవం జరపడం కడపలో ఆనవాయితి. స్వామి వారి ఆలయాధి దేవత గరుడుడు. కురుక్షేత్ర సంగ్రామంలో అర్జునుని రథధ్వజంపై హను మంతుల వారుండి రక్షణ చేసిన విధంగా యీ యుగంలో స్వామి వారి రథధ్వజంపై గరుత్మంతుడు కొలువుండి ప్రీతితో ముప్పదిమూడు కోట్ల దేవతలను రథోత్సవానికి ఆహ్వానిస్తూంటాడు. ఉత్సవ సమయం లో నూతన వస్త్రంపై గరుడుని చిత్రీకరిస్తారు. దీనినే గరుడ ధ్వజమంటారు. ఇది రథం అగ్రభాగం పై ఉంటుంది. పొడవుగా ఉండే ఆరథం భూమ్యాకాశాలను సంధానిస్తున్నట్లుగా శృంగార ప్రభలతో అలంకరింపబడి మిరు మిట్లు గొలుపుతూ, ఉన్నతమై మేరు పర్వతమే కదలి వచ్చినట్లుగా దర్శనమిస్తుంది.

ముందు మంగళవాయిద్యాలు మ్రోగుచుండగా గోవింద నామోచ్చారణల మధ్య ముత్తైదువల నాట్యాలతో (ఆటపాటలతో) సకల దేవ గణాలన్నీ కీర్తిస్తున్నారేమో నన్న విధంగా జయ జయ ధ్వానాలతో ఎంతో అందంగా వీధుల గుండా స్వామివారు ఊరేగుతూంటారు. ఆ వైభవం నిజంగా కన్నుల పండుగే. స్వామి వారి రథం తిరుగాడిన వీధులు కాబట్టి అవి తిరువీధులైనాయి. కనుకే 'తిరువీధుల మెరసి దేవదేవుడు గరిమల మించిన శృంగారములతోడను' అని అన్నమయ్య కీర్తించాడు ఇంకొక కీర్తనలో.

## రాగం -కేదార గౌళ

ఇందిరా నాథుడవు యిందరికి నేలికవు
చిందర వందరలైన చింతలు మరేలా ॥పల్లవి॥

వుండుమంటే నుండవీ (డినవి) వూరకే బ్రహ్మాండాలు
నిండు మంటే నిండినవి నీరధులెల్లా
మెండగు ప్రతాప మిదె మించి నీ వినోద మిదె
వోండుదైవాల గొలువ నూరకే మరేలా ॥ ఇంది ॥

పుట్టుమంటేఁబుట్టిరి పూచిన దేవత లెల్ల
అట్టే యణగిరి గా అసురులెల్ల
పుట్టిన నీ చల మిదె బహుళ స్వతంత్రమిదె
వెట్టి దైవాల పనులు వేరే మరేలా ॥ ఇంది ॥

కమ్మంటే నాయను కైవల్య పదవులు
రమ్మంటే వచ్చె వేదరాసు లెల్లను
కమ్మిన శ్రీ వేంకటాద్రి కడపరాయడ నీకు
యిమ్ముల నీ మహిమిదె యితరము లేలా ॥ ఇంది ॥

కీ. 209,336 వ రేకు

అన్న. ఆధ్యా. సంకీ. సంపు: 4

అన్నమయ్య శరణాగతి తత్వాన్ని తెలిపే కీర్తనయిది.

" శివునాజ్ఞ లేనిదే చీమైనా కుట్టదన్నట్లుగా నీ ఆజ్ఞలేనిదే జలనిధులు నిండవు.

బ్రహ్మాండాలు కదలవు. ఈ చరాచర జగత్తుకు మూలమైన లక్ష్మీదేవికి నాథుడవు . ప్రతి యుగమందు నీ ఆజ్ఞచేతనే దేవతలు ఈ భూమిపై జన్మించి రాక్షసులనణచివేస్తూ వచ్చారు. వేదరాసులన్నీ నీ ఆనతిలోనివే. అట్టి నీ అనుమతి చేతనే మాకు కైవల్యం లభిస్తుంది. ఇంతటి ప్రతాపవంతుడవు కనుక యిక ఇతర దైవాలతో ఏమిపని. వారిని ఎందుకు సేవించాలి"'ప్రభూ ! అంతా నీ మహిమే కానీ ఇతర మేమియూలేదు' అని భావం.

అన్నమయ్యే అందరి పక్షాన ఆ సర్వేశ్వరుని ప్రశంసిస్తూ కీర్తిస్తున్నాడు.

## రాగం -సౌరాష్ట్రం

నయనగారి నీసుద్దులు నాకు cగొత్తలా
ప్రియము లన్నియు దాచి పెట్టి c బెట్టవయ్యా ॥పల్లవి ॥

మిక్కిలి నీవు మెచ్చగా యేనికి వెంగమై తోచీ
దిక్కుల వారు నవ్వేరంతే శాలయ్యా
చక్కెర యేదుగానైతే చవి మొగచాటు గాదా
వొక్క మారే యింత గద్దా వూరకుండవయ్యా ॥ నయ ॥

పూని సారె c బొగడ గా పొందులకు వేగయ్యా
తేనె గారీ c దీపుల నంతే శాలయ్యా
నూనె గొలచె కుంచము నను పెక్కు మీద మీద
ఆనకపై దిగు వారీ నాయ నాయనయ్యా ॥ నయ ॥

నగవు లేదుగాcగా నాము గదు వేసీని
తెగరాని చోట్లు అంతేశాలయ్యా
పగటు శ్రీ వేంకటేశ పై కొంటివి కడపలో
అగపడె రతులు నీయాస లెంతేశయ్యా ॥ నయ ॥

118 వ రేకు కీర్తన : 108
అన్న.శృం.సం.సంపు : 7.

ఖండితయైన ఒక నాయిక అన్య కాంతతో గడిపివచ్చి నాయకునితో తన చేతలు వింత కలిగిస్తునాయని వ్యంగ్యావ్యంగ్యంగా, ధైరాధైర్యంగా కోప ప్రకాశం చేస్తూ పలికిన పలుకులివి.

"నన్నుడికించే నీమాటలు నాకు కొత్తగాదు. నన్ను మెచ్చు కుంటున్నట్లు నీవు మాట్లాడుతుంటే నా మనసుకు వెగటుగా వుంది. ఇలాంటివి వింటే అందరూ నవ్వి

పోతారు. ఉన్నప్రేమ నంతా కుమ్మరిస్తూ నా పొందుకై మాటి మాటికి పొగడవలెనా. అలా పొగడే ప్రేమ ఎక్కువ కాలం నిలువదయ్యా ! అది నూనె కొలిచే కుంచం వలె అవుతుంది. ఈ తేనెమాటలు చాలు. నన్ను మురిపించడానికి లేని నవ్వును కనబరుస్తున్నావు. ఆ పలుకులు ములుకులవుతున్నాయి. ఇక నీ నయవంచన చాలు. చివరగా నీవు చేసిన ప్రయత్నాలన్నీ చూశాను. చాల్లే వయ్యా చాలు."

## రాగం -భైరవి

వట్టి సిగ్గు లిఁక నేల వద్దనున్నది
గట్టి యాయ నీపనులు కడపరాయా ॥పల్లవి ॥

ముంగిట నీకు పారము మోవి తేనెలిటు చూపి
యెంగిలి వలపు చల్లె నిదివో ఆకె
సింగారించుక చన్నుల జిగి నీ మొకముసేసి
అంగడి వలపు చల్లెనదివో నీకు ॥వట్టి॥

కువాడాన ఁ జెప్పరాని గురుతు కన్నుల జెప్పి
నివాళి వలపు చల్లె నీ మీద నాకె
భవంతి మేడలో నిన్ను ఁ బారితెంచి కాగలించి
దువాళి వలపు చల్లె తొయ్యలినీకు ॥ వట్టి ॥

పంతాన నీవు మెచ్చ వుపరి సురతము సేసి
దొంతి వలపు చల్లె దొరసి యాపె
యింతలో శ్రీ వెంకటాద్రి నెనసితివిటు నన్ను
బంతి వలపులు చల్లె పయిపయి నీకు. ॥ వట్టి॥

కీర్తన :530,189 వ రేకు.
అన్న.శృం.సంకీ.సంపు :7

" ఓ కడపరాయా! స్వామి వేంకటపతీ! ఏమీ ఎరుగని అమాయకుని వలె నన్ను వేంకటాద్రిపై యుంచి అక్కడ కడపలో సతితో నీవు సాగించిన రాచకార్యాలు నాకు తెలిశాయిలే"

"నీవు కనపడీ కనపడగానే తన అధరామృతాన్ని మొత్తం నీకందించి (ఎంగిలివలపు)లేని ప్రేమను చూపుతూ తన స్తన పొంకం చే అలరిస్తూ ప్రేమనంతా బయలు పడునట్లు (అంగడివలపు) కనుసన్నలచే కొంటె సైగలచే నీరాజనమిచ్చింది

(నివాళివలపు). అప్పటికి నీవు లొంగని కారణంచే పరుగులిడుతున్న ప్రేమ ప్రవాహాన్నంతా ఒక్కసారిగా గుప్పించి (దువాళివలపు) కౌగిలించి, నీవు మెచ్చుకునేట్టుగా ఉపరిసురతంచే సొగసునంతా ఏకరువు పెట్టి (దొంతి వలపు) ఉన్న ప్రేమనంతా ఒలకపోయగా (బంతివలపు) లొంగిపొయావు. ఎంత జాణవు నీవు? అంత ప్రేమను పొంది ఏమి ఎరుగనట్లున్నావు. చాల్లేవయ్యా".

ఇక్కడ అన్నమయ్య అమ్మవారి తరపున వాదిస్తున్నాడు.

## రాగం -బౌళి

వీడ మింద కోవయ్య వింత వారమా
వేడుకకు వెలలేదు వెరపేల నీకు || పల్లవి ||

కొండవంటి చెలి నిన్ను కొంగు వట్టి తీసితేను
దండి మొగ మాటమున దగిలితివి
దుండగపు వాడవా దోసము నీ వల్ల నేది
నిండినది తగవె పో నీకేల వెరపు || వీడె ||

పొద్దువోని యాపె నీపై బొమ్మల మేలు చల్లితే
గద్దించ జాలక నీవు గై కొంటి వి
దిద్దరాని వాడవా దీనికి వచ్చిన దేది
కద్దు నీ వొళ్ళ నిజము కాదు నీకు వెరపు || వీడె ||

ఆయ మెరిగిన సతి అంటితే c గడపలోన
పాయపు వెంకటేశ పట్టి కూడితి
కాయపు వాడవా కైకొంటివి నన్ను నిట్టే
నీ యందు c గడమేది నీకేల వెరపు || వీడె ||

కీర్తన : 532 వ రేకు190
అన్న. శృం. సంకీ. సం :7

ఒక ప్రౌఢ నాయిక చెలికత్తై ప్రభువు చేష్టలను ఎద్దేవా చేస్తూ నాయక తరపున 'ఇక్కడ నీ వేడుకలకు హద్దులేదు ఎవరూ కొత్తవారు లేరు. ఆనందించడాని కేమీ భయపడనక్కర లేదు తాంబుల మందుకో' అని అంటూ

"ఓ చెలి మీది తగని వ్యామోహంచే పిలువ వెళ్ళావు. మరో చెలితనకేమీ పాలు పోక ఒకానొకప్పుడు ప్రేమతో నీవిచ్చిన ఆభరణాలన్నీటినీ విసరివేయగా ఏమీ అన

జాలక స్వీకరించావు. అందులో నీ తప్పేమీ లేదు. అలాగే ఇంకొక చెలి తన శృంగార పాండిత్యం చూపి ఆరాటపడగా అదనెరిగి కలిశావు. అలా కాక తాళీ యంగా జరిగిన వానికి భయమైందుకు. వారితో ఎలా కలిశావో అదేవిధంగా నన్నూ కలిశావు. ఎందుకు ప్రభూ ఈ వెరపు?" అని స్వామి దక్షిణ నాయకత్వాన్ని వివరిస్తూ తాను నరసమాడుచున్న వైనమిది.

## రాగం -హిందోళ వసంతం

నేను సేసే చేతలలో నెరుసున్నాదా
వీనుల వినుమంటేను వేసరేవు గాక ॥ పల్లవి ॥

కప్పుర మిచ్చితి గాక కవకవ నవ్వితినా
రెప్పల మొక్కితి గాక రేసు రేచేనా
ముప్పిరి నెవ్వతె చేనో ముందు వాడి వచ్చి
దప్పితో నొక్కటొక్కటే తలచేవు గాక ॥ నేను ॥

చిగురందిచ్చితి గాక చేగోరు దాకించితినా
మొగ మోట నుంటి గాక ముంచి కైకోనా
మగువ యెవ్వతె చేనో మర్మాలు తొరలి వచ్చి
పగటుల నూరకే భ్రమసేవు గాక ॥ నేను ॥

రతుల గూడితి గాక రాజసము చూపితినా
సతమై యుండితి గాక సాధు రీతిని
గతియై శ్రీ వేంకటేశ కడపలో cగూడితివి
మతి నెవ్వతో cదలచి మలసేవు గాక ॥ నేను ॥

కీర్తన : 80,214 వ రేకు
అన్న.శృం.సం. సం: 8

కలహాంతరితయైన ఒక ప్రగల్భ నాయిక ధీరయై తన యెడల అనుకూలుడుగా లేడని గ్రహించి, ఎవతెనో ముందుగా అనుభవించి వచ్చి ఆ సంగతులను మరచి పోలేక ఉండినాకూడా సహించి ఒర్పుతో "నేనున్నాకూడా నా చేతలలో ఏదో దోషముందని విసుక్కుంటున్నావు. ఇదేమైనా బాగుందా ! అని" అంటోంది " అక్కడికీ నేను కప్పుర విడెమందిచ్చానే గాని నీ వైనాన్నీ గమనించి నవ్వలేదు కదా! కను సైగలతోనే మన్నించాను. బుజ్జగిస్తూ నా అధరాన్నందిచ్చానే గానీ మొగ మాట పెట్టి నిన్ను దగ్గరికి తీసుకోలేదుకదా! నీకోరిక మేరకే నీ మీద అనురాగంచే రతిలో పాల్గొని సాధురీతినే వర్తించాను కాని

నా రాజసం చూపి నిన్ను నిందించ లేదు కదా.! ఇంత చేస్తున్నా మరలా ఎవతెనో తలపోస్తూ నాపై కోపించడం ఏమిభావ్యం చెప్పు" అని కలహిస్తూ పరివేదన చెందుతున్నది.

## <u>రాగం -బౌళి రామ క్రియ</u>

నేరు పరులకు నెల్లా నీవు సేసినదే పాడి
అరయఁ గడప రాయ అంత వాడ వౌదువు ॥ పల్లవి ॥

కందువ మాటలనే కంకణాలు గట్టికట్టి
సందడి బెండ్లాడేవు చతురుడవు
చందమామ గుటుకల సారెనవ్వి వావులెల్లా
అందలాన c బెట్టు కొంటి వంత వాడ వౌదువు ॥నేరు॥

పోరచి మోవి తేనెలు పొదిగి తోడంటు వెట్టి
సారెకు విందు వెట్టేవు చతురుడవు
కోరి నిన్ను జూచితే నా కొన చూపుల ముత్యాల
హారాలుగా వేసుకొనే వంత వాడ వౌదువు ॥నేరు॥

వొల్లనే చేతులు చాచి వుడివోని వలపులు
చల్లి వుంకువ లిచ్చేవు చతురుడవు
మెల్లగా శ్రీ వెంకటాద్రి నెనసి నా విన్నపాలు
అల్లంతనే వింటి వంత వాడ వౌదువు ॥నేరు॥

కీర్తన : 148, 225 వరేకు
అన్న. శృం.సంకీ.సం: 8

" ఓ కడపరాయడా! మాయ మాటలనేకం చెప్పి, నన్ను పెండ్లాడి, మాటి మాటికి నవ్వుచూ, ఉడికిస్తూ నన్ను చూచి చందమామ గుటుకలు వేస్తావు ఆపై పల్లకిలో ఊరేగిస్తూ ఎఱ్రని పెదవులపై తేనె లొలికిస్తూ నీ చేష్టలచే విందు చేస్తావు. అంతలోనే నిన్నే కోరిన నా ఓర కళ్ళకు నీ చిక్కని నవ్వులనెడి ముత్యాలహారాలతో మరొక్కమారు ఊరిస్తావు. భరించ లేక తిరస్కరించగా అలవి మీరిన ప్రేమచే చేతులు చాచి కౌగిలించి నా విన్నపాలు వింటూ సమ్మతి తెలియ చెబుతావు. ఎల్లాగయ్యా? నీ అంతర్యమేమో తెలియకున్నది. నీ యీ చతురత్వమంతా శృంగారులకు మార్గదర్శక మవుతుందని అంటూ స్వామి దక్షిణ నాయకత్వాన్ని, శృంగార చతురతను స్వాధీన పతికయగు ప్రౌఢనాయిక వ్యంజించుతోంది.

**చందమామ గుటుకలు** :శృంగారంలో వీని ప్రాధాన్యత చాలా వుంది కన్నులకు కనబడక భావనా రూపమైన మనసునందు సంస్కరింపబడిన కళలకు (చేష్టలు) మన్మథ ఆవాహన కలిగినప్పుడు అది కామ కళ అవుతుంది. అది ముఖ్యంగా స్త్రీలలో చంద్రునిలోని పదహారు కళల వలె అంగాంగ పర్యంతం ఆరోహణవరోహణలు కలిగి వుంటుంది. ఈ కళ ప్రతినెలా రజో దర్శనమయిన నాటి నుండి పదునైదు దినాలు ఉంటుంది. స్త్రీ పురుషులలో స్త్రీ శరీరం చంద్ర శరీరం. 'తృప్తిరితివృష్టౌ' అనే తైత్తిరీయ శ్రుతి ప్రకారం ఆ చంద్ర శరీరం వల్ల సంభోగ తృప్తికలుగుతుంది, పురుషుడు రస స్వరూపుడు కనుక అనంద రస సముద్భవమైన ఆ కళలను ఆస్వాదిస్తూ ఆనంద పారవశ్యంతో శృంగార సాగరంలో గుటకలు వేస్తూ మునుగుతాడు. కాబట్టి స్త్రీ లోని ఆ కళాస్థానాలే చందమామ గుటుకలు. అవి అంగుష్ఠం, పాదం, గుల్ఫం, మోకాలు పైభాగం, పిరుదులు, నాభి, వక్షస్థలం స్తనాలు, చంకలు, కంఠం, చెంపలు, పెదవులు, నోరు, నేత్రాలు, నొసలు, మూర్ధం (తలపైభాగం).

## రాగం -సామంతం

నీకేల వెరపు నీవూ నేనూ నొక్కటే
కో కొమ్మని విడె మిచ్చీ cగొంక కువయ్యా ॥ పల్లవి ॥

ముందరనె నిలుచుండి ముసిముసి నవ్వు నవ్వి
కందువలు నీకు జూపీ cగలికి యదే
అందుకు నీ వెరగక అంకెలకు రాకుండితే
విందుకు చెప్పి పిలిచీ వినవయ్యా ॥ నీకేల ॥

చాయలకు మాటలాడి సరసము గొంత చూపి
చేయ నీపై వేసిని చెలియ యిదే
నీ యంత సన్నెర గక నిండుకొని వుండి తేను
ఆయములు గోర నొత్తీ నదె కదవయ్యా ॥ నీకేల ॥

కన్నుల దప్పక చూచి కరగుచు నట్టె మెచ్చి
కన్నె నిన్నుగూడె శ్రీ వెంకట విభుడా
యెన్ని కై కడపలోన నిట్టె నన్ను గూడితివి
విన్నపము నీకు cజేసీ వింటి వటవయ్యా ॥ నీకేల ॥

కీర్తన. 161,277 వ రేకు
అన్న.శృం. సంకీ. సం : 9

స్వాధీన పతికయైన శృంగార నాయిక ఒకతె దక్షిణ నాయకుడైన వేంకటపతి లీలలను కొనియాడుచూ, సుతారంగా అయన్ను దెప్పిపొడుస్తూ " నీవు నేను ఒక్కటే కదా! నన్ను చూస్తే నీకెందు కయ్యా అంత భయం" అని అంటూ 'ఇదిగో తాంబూలం తీసుకో' అని తనను వశపరచుకుంటున్న వైనాన్ని వివరిస్తూ సరసత్వంతో కోకొమ్మని తాంబుల మిచ్చి 'నంగనాచిలా భయపడతావెందుకు? నీవెంత జాణవో నేనూఅంతే " అంటోంది

"ఓ వన్నెలాడి నీముందు నిలబడి ముసి ముసి నవ్వులతో సైగలు చేస్తూ రమ్మనిఆశ చూపుతోంది. అనేక విధాల నీ కనులకు విందులు చేస్తోంది. అప్పటికి నీవు రాని కారణంచే తనే వచ్చి గుసగుసలు పొతు నీ అయపు చోటులను తన గోటితో నొక్కుచూ, కళ్ళలోకి చూస్తూ నీతోనే కూడిన వైనాన్ని తెలిపాను గాదా! విన్నావటయ్య ఓ వెంకటపతి" అని భావం.

ఆత్మస్థితమైన అహంకార గుణ విశేషంచే మనిషి శృంగారిగా మారినప్పుడు రమించడం, విస్మయం చూపడం, ఉత్సాహం చూపడం, స్నేహం చేయడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇది శృంగారంలో సర్వసామాన్యం. ఇదే భక్తి సాంప్రదాయంలో 'మధురభక్తి' గా మారుతుంది. అటువంటి కథా నాయికగా తనను భావించుకొని నాయకుడైన ఆ తిరు వేంకటనాథునితో గారాలు పోతూ అయన గారి దక్షిణ నాయకత్వాన్ని మనకు చవిచూపిస్తున్నాడు అన్నమయ్య.

తర్వాతి కాలంలో నంది తిమ్మన 'పారిజాతాపహరణం'లో సరిగ్గా ఇలాంటి భావననే పొందు పరిచాడనిపిస్తుంది.

**చూడండి :**

"జలరుహ నేత్రుగాంచి సరసత్వము మీఱగ నొక్క వేలుపులఁ
జిలుకల కొల్కి రా చిలుక చే బిలిపించిన సత్యభామ కా
కలికి తెఱంగు శౌరి కడకన్నుల సన్నల జూపె గోపకం
దళ కలుషాయితాక్షి వలనంబుల నా సతి దన్న దల్పగన్."

(పారిజాతా. - 3.20)

ఎవ్వరితో నైనా జేయు మీ మాయలు
రవ్వల బెట్టగ నేము రాపు వారమా || పల్లవి ||

తక్కక నీవు మాపై తలపు గలిగితే cజాలు
అక్కడ యిక్కడె కాదా అందు కే మీ
చొక్కుల cబెట్టుచు మాతో చుట్టరికము నెరప
వెక్కసాన నేడు నీకు వింత వారమా || ఎవ్వ ||

పొద్దు పొద్దు మా ముంగిట cబొలసి వుండితే జాలు
యిద్దర మొక్కటె కాదా యిందు కేమీ
కొద్ది మీర నీవు మమ్ము cగొంగువట్టి తీసేవు
గద్దించి నీతో cబెనగ కడ వారమా || ఎవ్వ ||

సమరతి గూడితివి సారెకు బొగడ వద్దు
తమక మొక్కటీ కాదా దాని కేమీ
అమరె శ్రీ వెంకటేశ అన్నియు cగడపలోన
జమళి బాస లియ్య మెచ్చని వారమా || ఎవ్వ ||

కీర్తన. 204, 284 వ రేకు అన్న. శృం. సంకీ. సం:9

" ఓ కడపరాయడా ! మమ్ములను ఎందుకు మాయ చేయ చూస్తున్నావు. ఎక్కువగా బాధిస్తున్నావు. మేము నీకేమైనా హాని కలిగించామా? లేదే. ఎవరితో నైనా చేయిగానీ మాతోకాదు. రచ్చ చేయడానికి మేమలాంటి వారంకాము."

"మాపై ప్రేమను పెంచుకొన్నదే తడవుగా మమ్ము యధేచ్ఛగా, చుట్టరికం చేస్తూ ఆనందించావు. మరి నేడు మేము నీకు అంత కానివారమైనామా? చెప్పు. మేముయిద్దరమూ ఒకటే. ఎల్లవేళలా మాదగ్గర ఉంటే చాలు. నీవు అనుకున్న విధంగా మాతో సమరతి సాగించావు. అప్పుడే అంత కాని వారమైనామా? కోరికలందరికీ సమానమే. ఈ జమిలి బాసలెందుకు యిప్పుడు స్వామి!" అని స్వాధీన పతికయయిన చెలికత్తె తమతో ఆ వేంకటనాథుడు కడపరాయడై నెరపిన శృంగారాన్ని గుర్తు చేస్తూ ఆక్షేపిస్తోంది

ఎఱిగి వుందువు గాని యిందరి వలె జూడక
మఱవ రాని యట్టి మానా పతి సుమ్మీ ॥ పల్లవి ॥

చెలి చేత మాటాడించి సిగ్గు వడి నీతోను
తలుపు మాటున నుండె తరుణి యదె
బలిమి నీ వంత లోనె పై కొనగా లోనాయ
యిలు వెళ్ళరాని యట్టి యిల్లాలు సుమ్మీ ॥ ఎఱిగి ॥

వొడికాన విడెమిచ్చి వున్నతి జేతులు చాచి
కడపలో ననె వుంది కాంత యదె
చిదుముడి నీ వంతలో చేవట్టుగా లోనాయ
కడు ముద్ద రాలైన ఘనురాలు సుమ్మీ ॥ ఎఱిగి ॥

చేవదేర నిన్ను నదె చిలుకచే ౘబిలిపించి
వోవరిలో ౘబానువుపై నుండి మగువ
నీ వంతలో లోని కేగి నెమ్మి ౘగూడగా లోనాయ
శ్రీవెంకటేశుడ యీపె చిన్ని కన్నె సుమ్మీ ॥ ఎఱిగి ॥

కీర్తన. 248, 292వ రేకు,
అన్న.శృం. సంకీ. సంపు :9

ఒక చెలికత్తె నాయిక స్వభావాన్ని నాయకునకు తెలుపుతూ " ఈమె ముగ్ధయని స్వాధీన పతిక యని, అటువంటి యీామెను అందరిలా చూడవలదని అర్థిస్తూ " ఓ స్వామి! యీామె అభిమానవతి. పతి తిరస్కారాన్ని భరింపలేదు. నీ యెదుటకు రావడానికి కూడా సిగ్గుపడి తలుపు మాటున నుండి చెలితో మాటలాడించేది. బలవంతంగా నీవు లొంగ దీసుకొనగా నీలోనే వొదిగి పోయింది. నేర్పరితనంతో నీవు విడెమిచ్చి లోబరచుకొనగా లొంగిన కడు ఘనరాలైన ముద్దరాలు సుమా! మరొక మారు తాను శయ్యపైనుండి చిలుక రాయబార మంపగా, ప్రేమతో దరిచేరితే పరవశించిన అమాయకపు కన్నె సుమా! కనుక దయతో దరిజేరవలసింది"గామనవి చేస్తోంది.

## రాగం -పాడి

మాన వెప్పుడును నీ మాయ లెల్లాను
నానిన నా నసుపులు నవ్వించీ గానీ ॥ పల్లవి ॥

వాలుక రెప్పలు నీపై వంచి నీ నెంత లోచినా
తాలిమె చూపుదు గాక తత్తరించేవా
వాలాయించి రాతిగుండె వాడ వౌత యెఱుగుదు
పాలు మాలిన నా యాన పాయ నీదు గాని ॥ మాన ॥

ఆయములు సోక మాటలాడి యంత కొసరిన
చాయ కాడవె కాక సమ్మతించేవా
కాయకపు నీసరిత గట్టిగా నే నెరుగుదు
పాయపు నా వేడుకలు పై కొలిపీ గాని ॥ మాన ॥

చిమ్ముచు నీ కాగిటిలో చేత లెంత సేసినాను
కమ్మరించి నా తోను నీ గుట్టు చెప్పేవా
కమ్మటి శ్రీ వేంకటాద్రి కడపరాయడ వై
నెమ్మది cగూడితి విదె నిజమాయ గాని ॥ మాన ॥

కీర్తన : 45, 308 వ రేకు
అన్న. శృం.సంకీ. సంపు :11

ఒక ప్రగల్భయైన అభిసారిక బహు ప్రియా సదృశుడుగు తన నాయకునితో " నా వాలుకన్నులతో నీ మోమునించి ఎంత రెచ్చ గొట్టినా, రహస్యాలు చెబుతూ నీతో కొసరు మాటలాడుతూ నీ కౌగిలిలో ఎన్ని చేతలు చేసినా, నాపై ప్రేమను కుమ్మరించి నీగుట్టు ఏమైనా చెప్పేవా ? లేదు. ఎప్పుడునూ నీ మాయలు మాననే మానవు. నీ ఈసరింతలు నాకు తెలుసు. నేనెంత శృంగార చేష్టలతో నిన్ను మురిపించాలని ప్రయత్నించినా, నీ గుట్టు మాత్రం చెప్పక మెల్లగా నన్ను కూడి ఏదో విధంగా మాయ చేయడానికే ప్రయత్నిస్తావు. ఎంత రాతి గుండె వాడివి నీవు, అయినా నా ఆశ నీనుండి మరలదు కదా! అని వాపోతూంది.

## రాగం -దేసాళం

సాకిరి మీరే సుండి సతులారా
యీకడ నన్నే నేరా లెంచ రాకు రమ్మా ॥ పల్లవి ॥

వుడి వోని తమ కాన వొకటొక టాడ వచ్చీ
తడవము తాకము తానేమీ వీడు
నడుమ నేనే మన్న నానోరే గనమే
వుడుకు నూరువు తోడ నూర కుండే నమ్మా ॥ సాకిరి ॥

చిత్తణి గుణము తోడ చేతులు చాచగ వచ్చీ
బత్తి గలవాని వలె పై పై వీడు
అత్తి నే cగోపగించితే నందరు నన్నే దూరేరు
కొత్త నివ్వెరగు తోడ cగూచుండే నమ్మా ॥ సాకిరి ॥

యెవ్వరి ముందర నైన యెమ్మెకె నవ్వగ వచ్చీ
పవ్వళించా బోనిడు పదరి వీడు
యివ్వల cగడప రాయడిదె శ్రీ వెంకటగిరి
నివ్వటిల్ల నన్ను గూడె నెయ్యమైతి నమ్మా ॥ సాకిరి ॥

కీర్తన : 290, 349 వ రేకు

అన్న. శృం. సంకీ. సంపు : 11

స్వీయ, ముగ్ధయగు నాయిక నాయకుని అనుభవాన్ని మనసులోనుంచుకోని బాధపడుతూ 'నన్నేమీ అనకండి' అని అంటోంది " అమితమైన వ్యామోహంచే మాటలాడ వస్తాడు. కాని దగ్గరకు తీసుకోడు. నన్ను తాకడు తీరని తమకంతో ఉన్నా ఊరకే నివ్వెర పడ్తూంటాడు. నేనేమైనా అంటే నానోరు చెడ్డదని" అంటారు.

" చిత్తాణి గుణం కలవాడు కాబట్టి ఎందరున్నా ఖాతారు చేయకుండా ప్రీతితో నవ్వుతూ వస్తాడు. త్వరగా నన్ను పడుకోనివ్వడు. నవ్వటాలకు కోపిస్తే అందరూ నన్నే నిందిస్తారు. అల శ్రీ వేంకటపతియే అతిశయంచే కడపరాయడై త్వరగా తన కోరిక తీర్చుకోడానికి వచ్చాడు చూడండి. నాలో తప్పు లెంచకండి. మీరే అందుకు సాక్షి"- అని భావం.

## రాగం -శంకరాభరణం

ఎవ్వరితో గొడ వేల యింకా నీకు
రవ్వగా నీయింటికిరమ్మనేవు నీవూ ॥ పల్లవి ॥

యీ యింతిపై మన్నన నీ కేటిదో వొక్క మాటలో
సే యరాని పనులైన సేతువు నీవు
మాయసేసి యాపె నీతో మచ్చిక చల్లితే cజాలు
పాయ లేక నిలువున భ్రమతువు నీవూ ॥ ఎవ్వరి ॥

యెవ్వరైనా నా పెను నేడిటు పేరుకొంటేc జాలు
అవ్వల మూపులు మూడు అవుదువు నీవు
నవ్వులకు నాపెపయి నానలు వెట్టితే cజాలు
నివ్వెరగు పడి అట్టె నిలుతువు నీవూ ॥ ఎవ్వరి ॥

యెంతదడ వాపె నీ యెదుట నుండితే cజాలు
రంతుల గిందు మీదు నరయవు నీవూ
కాంతతో శ్రీ వెంకటేశ కడపలో cదేరెక్కి
యింత నన్ను గూడి వీధు లేగితివి నీవూ ॥ ఎవ్వరి ॥

కీర్తన : 417,370 వ రేకు.
అన్న.శృం.సంకీ. సంపు :11

స్వీయ, ప్రౌఢ, ధీరయయిన కావ్యనాయిక ఖండితగా మారి,నాయకుడగు తిరు వేంకటనాథుడగు కడపరాయడు తన యందు అత్యంత ప్రేమను చూపిస్తూ మరలా అన్యకాంతాసక్తుడైనందుచే ఆ వర్తమానం తెలిసి ప్రత్యక్షంగా,వ్యంగ్యంగా, యిలా అంటోంది."ఒక మాటలో చెప్పాలంటే అమె పై నుండే ప్రేమచే చేయరాని పనులెన్నో చేస్తావు. మాయమాటలు చెప్పి ఆమె నిన్ను మచ్చిక చేసుకుంటే చాలు ఉండలేక ఉబ్బితబ్బిబై పోతావు.ఎవరైనా ఆమె పేరు చెబితే చాలు మిక్కిలి పరవశిస్తావు. నవ్వు లాట కైనాసరే ఆమెపై ఒట్టు వేస్తేచాలు అలాగే నిలుచుండి పోతావు. ఎప్పుడైనా ఆమె నీ ఎదుట ఉంటే చాలు అమితానందంచే ఇతర మేమియూ ఎరుగవు. అంతటి ప్రేమ ఆమె పై వుంది కాబట్టి ఆమెతో కలిసి రథమెక్కి ఊరేగుతావు. కానీ నాతో మాత్రం వీధులలో తిరుగుతావు.

అంతేలే ప్రభూ ! ఆమెపై ఉండే అనురాగం నాపై లేదు. నన్ను మాత్రం నీ యింటికి పిలువాలంటే బాధగా వుంటుంది. అంతా నీ యిష్టమే. ఇక ఎవరితోనైనా గొడవెందుకు చెప్పు"- అని అంటోంది.

## రాగం -శంకరాభరణం

కానీవే తనవేసాలు కనుగొంటి గా
వీనులకు యీసుద్దులు వెరగాయ గా ॥ పల్లవి ॥

చెప్పరే చెప్పరే వీని చేతలు నాకు
అప్పుడే యాపె తో మాటలాడి వచ్చెనా
ముప్పిరి నాకిక నేటి మొక మోటమే
తప్పని బొంకని వాడు తా నెందు వోయీనే ॥ కానీవే ॥

యెంత కెంత వీని సుద్దు లేల దాచేరే
దొంతిగా నాపెను వెంట దోడి తెచ్చెనా
పంతపు మోనము లిక బనికి రావె
సంతసమే చేసె గాక జగడించేనా ॥ కానీవే ॥

యే మంటి రే మంటిరే యెఱగ నేను
చే ముట్టి యాపెను నా చేతి కిచ్చెనా
కామించి శ్రీ వెంకటాద్రి కడపరాయడు నన్ను
గోమున గూడె విదియు గొంత వలెనా ॥ కానీవే ॥

కీర్తన. 501. 384 వరేకు
అన్న. శృం. సంకీ. సంపు : 11

నాయకుని చేతలన్నీ తెలిసి చెలికత్తె నాయికతో ఏకరువు పెడ్తుండగా నాయిక తమకంచే ఆమె మాటలకడ్డు వస్తూ " అతని వేషాలన్నీ నాకు తెలుసుగా కానీలే ఏమి చెప్తాడో చెప్పనీ. అయన చేతలన్నీ వింత గొలిపేవే కదా. ఆమెతో మంతనాలాడివచ్చి అవన్నీ గోప్యంగా దాచి, తన మాటలన్నీ నిజాలని చెప్పి నమ్మించే వాడు. ఎక్కడికెళ్ళాడు ? జతగా ఆమెతో కలిసి వచ్చాడా చెప్పు. పంతాలు యిక పనికిరావు. అప్పటికప్పుడు చెప్పే మాయమాటలు పనికిరావు. అయినా నన్ను మురిపిస్తున్నాడే గానీ జగడమాడ లేదు కాదా! నన్ను నిర్లక్ష్యం చేయక, నా మీది ప్రేమ చే నా చేయిపట్టి ఆమెను కూడా నాతో కలిపి కొంతైనా సంతోషింప జేశాడు. ఇదీ కొంత ఆనందమే కదా! దీన్ని అనుమానించ తగునా-" అని చెలికత్తెతో జగడమాడుతోంది.

## రాగం -మధ్యమావతి

పొదిగి మమ్ము రేచక పోపో నీవు
పొదరు లాడక నీవు పోపో నీవు || పల్లవి ||

గద్దరి నీ మాటలకు కడ మొదలే లేదు
పొద్దు వోయ నలసితి పోపో నీవు
అద్దలించి నన్నే నీవు ఆనవెట్ట వచ్చేవు
బుద్దు లంత నేరవు పోపో నీవు || పొదిగి ||

కడనున్న యాడు వారి కాలు దొక్క వచ్చేవు
పొడవులు చూపక పోపో నీవు
విడు విడు నీ సుద్ది వింతలా మాకేమి నీవు
పుడుకక మ మ్మంత పోపో నీవు || పొదిగి ||

కెరలించ కంత మమ్ము కేరి నీ గుట్టే చాలు
పొరుగు వారు నవ్వేరు పోపో నీవు
గరిమ శ్రీ వెంకటాద్రి కడప రాయడ నన్ను
పురిగొన cగూడితివి పోపో నీవు || పొదిగి ||

కీర్తన : 291.349 వ రేకు
అన్న.శృం. సంకీ. సంపు :11

ఆలస్యంగా వచ్చిన నాయకునిపై మండిపడుతూ " ఏమీ ఎరుగని వాడిలా వచ్చి వినయాన్ని చూపుతూ నన్ను అనందింప జేయడానికి చూస్తున్నావు. ఆ అవసరం లేదు పోపో. చాతుర్యంతో కూడిన నీ మాటలకు ఆది అంతం లేదా? ఎన్నిసార్లు చెప్పినా బుద్ధిరాలేదు. పైగా జాణతనంచే హద్దు మీరి ఆజ్ఞాపించ చూస్తున్నావు. ప్రక్కనున్న వారి కాలు ద్రొక్కి నంగనాచిలా సుద్దులు చెప్తూ వారి ద్వారా నన్ను బ్రతిమలాడ ప్రయత్నిస్తున్నావు. అవేమీ మాకు కొత్తకాదులే. వెళ్లు వెళ్ళుచాలా ప్రొద్దు పోయింది. అంతేకాక ఇలా అంటున్నానని నన్ను మాటుగా కలవాలని ప్రయత్నిస్తున్నావు. ఇరుగుపొరుగు వారు చూస్తే నవ్వుతారు. నీ విషయమంతా నాకు తెలుసులే. ఇంతకు ముందొక సారి ఇలాగే నీ చాతుర్యంచే రెచ్చగొట్టి నన్నేలినావు. ఇక చాలు. మరలా మాయ మాటలు చెప్పకు. వెళ్ళు వెళ్ళు"- అని ఖండితయై నాయిక నాయకుని ఎద్దేవా చేస్తున్నది.

అటువంటి వాడవా అద్దో నీవు
నటన మొక మోటాలు నడపేవు గాకా ॥ పల్లవి ॥

తలపు లోపల నీకు తగులు గలిగితేను
అలరి రాకుండు దువా అక్కడ నీవు
చలముల నెవ్వతో జాగుల బెట్టుక నిన్ను
వెలిలోను మఱపించి వెఱ్ఱి జేసె గాకా ॥ అటు ॥

కడు cదమకము నీకు cగమ్మి పెర రేచితేను
అదరి నాతో మాటలాడ కుందువా
వడి నెవ్వతో నిన్ను వాకట్టు గట్టుక యింత
ముడి వెట్టి విడిచి తా మొప్పె జేసె గాకా ॥ అటు ॥

తటుకున నన్ను cగూడే దయ నీకు లేకుండితే
ఘటన నెదురు కొని కా గిలింతువా
యిటు వలె శ్రీ వెంకటేశ కడపలోన
సటల కెవ్వతో నిన్ను చండి సేసె గాకా. ॥ అటు ॥

కీర్తన. 563. 394 వ రేకు
అన్న. శృం.సంకీ.సంపు : 11

ధీరాధీరమైన స్వీయ నాయిక కలహాంతరితయై అన్యకాంతాసక్తుడైన నాయకుని చూచి తను వ్యధ చెందుచూ, దానిని బహిర్గతం కానీయక పరోక్షంగా వ్యంజిస్తూ, " మనసులో నాపై ప్రేమయున్నట్లైతే సంతోషంగా వస్తావుకదా! తను నాపై అసూయచే నిన్ను మురిపించి వెఱ్ఱిని చేసిందనుకుంటాను. అది తెలిస్తే నేనెక్కడ బాధపడతానోనని మొగమాట పడుతూ జంకుచున్నావనుకుంటాను. నిజంగా నాపై ప్రేమ వుంటే ఎవరెంత వాకట్టు కట్టినా నాతో మాట్లాడకుండా నున్ను కౌగిలించకుండా ఉండగలవా? లేదు. చూస్తుంటే ఇదంతా ఎవతెనో కడపలో నిన్ను మభ్య పెట్టిందను కుంటాను. నిజంగా నీ వటువంటి వాడవా చెప్పు. నాకు నీపై అనుమానమేమియూ లేదు.అదంతా ప్రక్కన పెట్టి ఈ నటనలు చాలించు వెంకటేశా! " అన్నది.

## రాగం -దేశాళం

కంటిమి నీ సుద్దు లెల్ల ౘగడపరాయ
యింటింట దారణలెక్కె నేమి చెప్పేదయ్యా ॥ పల్లవి ॥

కొమ్మల చేత నెల్లాను కొలువు సేయించుకొంటా
కమ్మి వలపు కొటారుగా బెట్టేవు
అమ్మరో పోకకు ౘబుట్టె డాయను సిగ్గులు నేడు
యెమ్మెల సతుల భాగ్యాలేమి చెప్పేదయ్యా ॥ కంటిమి ॥

జలజ లోచనలతో సరసము లాడుకొంటా
మొలక నవ్వులను వాములు వేసేవు
తలపు లోని రతులు తరగని ధాన్యమాయ
యెల జవ్వనుల ముదమేమి చెప్పేదయ్యా ॥ కంటిమి ॥

కందువ నింతుల నిట్టే కాగిట ౘబెనగు కొంటా
చెందుచు మోవుల పై లచ్చెన వెట్టేవు
అంది శ్రీ వెంకటేశ నన్నులమి మెచ్చితివిట్టే
యిందరి మురిపెములు యేమి చెప్పేదయ్యా ॥ కంటిమి॥

కీర్తన.68. 512 వరేకు
అన్న. శృ. సంకీ. సం: 13

స్వాధీన పతికయైన ఒక శృంగార నాయిక "ఓ వెంకటేశా! సతుల సౌభాగ్యాన్ని ఏమని వర్ణింపను?స్త్రీలచే సేవలందుకుంటావు.వలపు కురిపిస్తావు. నీ పోకడ తలచుకుంటూంటే సిగ్గులు హెచ్చినాయి. మా తలపులలో నీ రతి సౌభాగ్యం తరగని సంపద. యౌవనుల అనందం ఏమని చెప్పగలం ? కాంతలను కౌగిట నిలుపుతావు. మోవిపై గుర్తులు నిలుపుతావు. నన్ను మెచ్చి నాకట్టి వేడుక నిలిపితివి. నా వలెనే సతులందరూ రత్యానందాన్ని అనుభవిస్తున్నారు. ఇందరి మురిపెములు ఏమని చెప్పగలను" అంటూ పరవశిస్తోంది.

## రాగం -ధన్నాసి

ఇన్నాళ్ళు నెఱగ మైతి మింతటి వాడ వౌత
తిన్నగా నిప్పుడు చూచితిమిగా యీ భాగ్యము ॥ పల్లవి ॥

వేడుకతో నాపె నీకు విన్నపాలు సేయ గాను
సూడిదెగా సారె సారె సొలయ గాను
వాడికెతో నీ మీద వలపులు చల్లగాను
నీడ నుండే ఇన్నియు గంటి మిగా యీ భాగ్యము ॥ఇన్నాళ్ళు॥

కన్నుల (దప్పక చూచి కానుక నీకియ్య గాను
సన్నలు సేసి యిట్టే జరయ గాను
చన్నులు మోవగ నీ సంగడి -- చుండ గాను
నిన్నా పె మెచ్చ గాను కంటిమిగా యీ భాగ్యము ॥ఇన్నాళ్ళు॥

చేరి కూడి నీతో నాపె సిగ్గున దలవంచ గా (ను)
కోరి నన్నంతలో నీవు గూడ గాను
గారాపు శ్రీ వేంకటేశ కడపలో నిద్దరికీ
నేరిపేవు రతులు కంటిమిగా యీ భాగ్యము ॥ఇన్నాళ్ళు ॥

కీర్తన:197. 544 వ రేకు
అన్న. శృం. సంకీ. సంపు : 13.

ఈ కీర్తనలోని నాయిక కూడా స్వాధీనపతికయే. " ఓ కడప రాయడా! కన్నులవిందైన మా అదృష్టాన్ని ఏమని వర్ణింపగలను? మాటిమాటికి ఆమె నీపై ప్రేమ కురిపిస్తూ, నీతో సరసాలాడటం, నిట్టూర్పులు విడవడం, ప్రేమ చూపించడం, సన్నలు చేయడం, చన్నులుమోపడం, మాటిమాటికి మెచ్చు కోలు చేయడం వంటి మన్మథ శైత్యోపచారాలచే విన్నపాలు చేస్తూండగా నీవు అలసి సొలసిన వైనాన్ని చాటునుండి గమనించాం.ఆమెవలెనే నాకు కూడా సౌభాగ్యాన్ని పంచినావు. ఇంతటిజాణవని యిన్నాళ్ళు తెలుసుకోలేక పోయామని" భావన.

ఈ కీర్తనలో భక్తిని శృంగారంలో మేళవించి వానికి అక్షర రూపం యిచ్చాడు అన్నమయ్య. దీనినే 'కామరూప భక్తి' అంటారు రూపగోస్వామి. ఈ భక్తి ముఖ్యంగా గోపికలందు చూడగలం. ఒకానొక అనిర్వచనీయ మాధుర్యాన్ని పొంది ఆయా క్రీడలకు కారణమగుటచే పండితులు ఈప్రేమను 'కామ' శబ్దంతో పిలుస్తున్నారు.

వివరణకు భక్తి రసామృత సింధువు (1.2.284) చూచునది.

కప్పుర మందు కొంటి ఁగడపరాయ నీకుఁ
గప్పము మా జవ్వనము కడపరాయ ॥పల్లవి ॥

కన్నుల మొక్కే నోయి కడపరాయ నా
కన్నె చన్ను లేలంటేవు కడపరాయ
కన్న వారెల్లా నవ్వేరు కడపరాయ నాతో
సన్న లేల సేసేవు సారె ఁగడపరాయ ॥ కప్పు ॥

కలగంటి గదవోయి కడపరాయ యికఁ
గల చకు మా సిగ్గు కడపరాయ
కలువల వేసేవేల కడపరాయ నీకు
మొలక నవ్వుల తోడ మొక్కేము ఁగడపరాయ ॥ కప్పు ॥

కరుణించి నన్నేలితి కడపరాయ నీ
గరిమ లెల్లా ఁగంటి కడపరాయ
గరిడిసాము రతుల ఁగడప రాయ నీకు
యిరవు శ్రీ వేంకటాద్రి యిట్టే కడపరాయ ॥ కప్పు ॥

కీర్తన : 302. 561 వ రేకు.
అన్న. శృం. సంకీ. సంపు :13

కడప రాయని నాయకునిగా భావించుకొని " అయ్యా! నిను మా కనులారా చూచి మొక్కుతున్నాం. మా యౌవనమంతా కప్పంలా చెల్లించుకుంటాం. రవ్వ బెట్టక కరుణించి మమ్మేలు కోవయ్యా! అని అంటున్నారు నాయికలు.

ఈ కీర్తనలో ప్రకృతి - పురుషులు బంధాన్ని కల్పించారు. అంటే తమను ప్రకృతిగా, భగవంతుడైన ఆ వేంకటేశుని పురుషునిగా భావించి తాదాత్మ్యం చెందినారు. ఆ నాయికలతో పాటు అన్నమయ్య కూడా శ్రుతి కలిపినాడు.

విశేష మేమంటే సగుణో పాసన ద్వారా సాకారాన్ని కీర్తించిన వాగ్గేయ కారులు క్షేత్రానికి కూడా ప్రాధాన్యత నిచ్చి అందులోని మూర్తిని, ఆమూర్తి ఉత్సవ విశేషాల్ని కీర్తించారు. అలా కీర్తించిన వారందరిలో అన్నమయ్య అగ్రగణ్యుడు . తిరుమల వేంకటేశుని కీర్తించిన విధంగానే తాను పర్యటించిన ఆయా క్షేత్రస్వాములను స్తుతించి తరింపజేశాడు . ఆ పరంపరలో కడపలోని ప్రసన్న వేంకటేశ్వరుని 'కడప రాయని' గా సంబోధిస్తూ కీర్తనలు రచించారు.

ఈ భావాన్ని పోలినవే మరికొన్ని కీర్తనలు.
13-458,500 : 18-403,472 : 213- 326

## రాగం -మంగళకౌశిక

ఇందరు నున్నారు మీతో నే మంటినే
దిందు పడి తానేల తిట్టు దిట్టీనే ॥ పల్లవి॥

తగవరితన మెల్లా తన దున్న దంటి గాక
యెగ సక్కేలకు మరి యే మంటినే
చిగురు మోవి మీద చిల్లులున్న వంటి గాక
వెగటుగా నేనేమి వెంగము లాడితినే ॥ ఇందరు ॥

మొక్కలపు cగళలెల్ల మోము నిండె నంటి గాక
యెక్కడా లేని నేరా లేమంటినే
మిక్కిలి వాసనలు నీమేన మించె నంటి గాక
నిక్కమూ గాంతల మీద నింద లేమాడితినే ॥ ఇందరు ॥

చీటికి మాటికిని మై చెమరించె నంటి గాక
యే టికి నలసేవని యేమంటినే
గాటపు శ్రీ వేంకటేశ కడపలో నన్ను గూడి
యేట వెట్టేవంటి గాక యేతులే మాడితినే ॥ ఇందరు ॥

కీర్తన : 357, 570 వరేకు
అన్న. శృం. సంకీ. సంపు : 13

ఖండితయైన ముగ్ధనాయిక అన్యకాంతాసక్తుడైన నాయకుని చూచి కోపోద్రిక్తయై ' సవతులెందరున్నా నిన్నేమీ అనలేదు కదా! ఎందుకు ఊరకే నన్నాడిపోసుకుంటావు లేత పెదవిపై చిల్లుపడినట్లు. అందమైన నీ మనసు పరకాంతపై పారాడుచున్నదని తెలిసీ నీ శృంగార చేష్టలను ఎగతాళి చేయలేదుకదా ! పరస్త్రీ రతులలో కూడి అలసి పోవడమెందు కన్నానే గానీ నీ సఖుల నేమీ అనలేదు కదా ! తొందరపడి నన్ను నిందించడం ఏమైనా బావుంటుందా చెప్పు"-అని ఆక్షేపిస్తోంది.

## రాగం -సాళంగ నాట

కాదనకు నామాట కడపరాయ -నీకు
గాదె బోసె వలపులు కడపరాయ ॥ పల్లవి ॥

కప్పుర మియ్యగ రాదా కడపరాయా - నీకు
గప్పితి నాపయ్యెదెల్ల cగడపరాయ
కప్పుమివే కుcచములు కడపరాయా -వో
కప్పు మొయిలు మేని చాయ కడపరాయ ॥కాద ॥

కందువకు రారాదా కడపరాయా -ముందే
గందమిచ్చిన వాడవు కడపరాయ
కందము నీ మాటలిక cగడపరాయా - వో
కందర్ప గురడ మొక్కే cగడపరాయా ॥కాద॥

కలసితి విటు నన్ను cగడపరాయా-నా
కల నేడు నిజమాయ cగడపరాయ
కలదాననే నీకు cగడపరాయా -వో
కలికి శ్రీ వేంకటాద్రి కడపరాయా. ॥కాద॥

కీర్తన. 458. 587 వరేకు
భావం స్పష్టం . అన్న.శృం. సంకీ.సంపు.13

కానీవయ్య అందుకేమి కడపరాయ - నేము
కానమా నీ చేత లెల్లా కడపరాయా ॥ పల్లవి॥

కప్పురపు నవ్వుల కడపరాయా - నాకుఁ
గప్పవోయి పచ్చడము కడపరాయా
కప్పులు దేరీనీ మోవి cగడపరాయ యివి
కప్పముగా నెవ్వ తిచ్చె cగడపరాయా ॥ కానీ ॥

గరగరని వాడవు కడపరాయ- నాకుఁ
గరగి వలవ వోయి  కడపరాయా
కరుణించి నన్నంట గా cగడపరాయ-నిన్ను
గరిసించే దెవ్వతోయి కడపరాయా ॥ కానీ ॥

కలువదండ నీ కదె కడపరాయ- నన్నుఁ
గలసితి వింతలో నె కడపరాయా
కలికి శ్రీ వేంకటాద్రి కడపరాయ -నీకుఁ
గలది క నెవ్వతోయి కడపరాయా. ॥ కానీ ॥

కీర్తన. 500.594 వరేకు

భావం స్పష్టం . అన్న.శృం. సంకీ. సంపు. 13.

ఇట్టే విచ్చేసీ నతడేలే యింత
వొట్టివూరకున్న వారి నుడికించ నేటికే ॥ పల్లవి ॥

కప్పుర మంపె గదె కాంతుడు తా రాని -
కప్పురము వేడి చల్లీ గదవె నాకు
దప్పికి cబన్నీ రంపె cదమితో నీకు
నిప్పులను బొరలించి నీరు చల్లనేటికే ॥ ఇట్టే ॥

గంద మంపె గదె నీకు ఘనుడు తారాని -
గందమా అది పెద్ద గండము గాక
ముందరనే పువ్వులంపె ముడుచుకోవే
విందుగాc గాకలు చల్లి విసరగ నేటికే ॥ఇట్టే ॥

వుంగర మంపె గదవే వువిద తా రాకున్న
వుంగరమా అది నాకు వుంకువ గాక
కంగి కూడె శ్రీ వేంకట ఘనుడు కడపలోన
నింగు నెండ లోన బెట్టి నీడకు దియ్య నేలే ॥ఇట్టే ॥

కీర్తన. 225, 638 వరేకు
అన్న. శృం. సంకీ. సంపు. 14

వరహోత్కంఠిత యైన ప్రౌఢ నాయిక నాయకుని తలపోస్తూ "తన రాకకు సంకేతంగా కప్పురం, పన్నీరు, గంధం, పువ్వులు ఉంగరం మొదలైన వన్నీ పంపినాడుగదా! అవన్నీ నా విరహాన్ని అధికం చేస్తున్నాయి. జాగు చేయడమెందుకు? అలాంటివాడునాలో ఆశలు రేపడం ఏమైన బావుంటుందా? చెప్పు. ఇంత అరడిపెట్టిన వాడుమరలా అంతలోనే ప్రేమచూపుతూ (కడపలో) కలవడ మెందుకని" చెలికత్తెతో అంటున్న మాటలివి.

**విశేషాంశం :** కప్పురం, పన్నీరు, గంధం, పువ్వులు వగైరాలన్నీ మన్మథోద్దీపకాలు. అట్లే ప్రియుడు ప్రణయ చిహ్నంగా ప్రియరాలికి ఉంగరమియ్యడం ఒక ఆచారం.

తొలుత నిన్ను దిట్టే దోస కారిని
పలుమారు మా కేల బాతి పడేవయ్యా ॥ పల్లవి ॥

నిచ్చ నిచ్చ నీ మీద నేరములు యెంచి యెంచి
పచ్చి సేసే నేనెంత పాప జాతిని
మచ్చరపు వారమింతే మంచి వారమా నీకు
యిచ్చగించి మా చెరగు యేల పట్టేవయ్యా ॥ తొలుత ॥

యెవ్వతె జూచేవో యంటా నెంతైన నిన్ను నమ్మక
రవ్వ సేసె నేనెంత రాపు దాననో
దవ్వుల పంతాలే కాక దయపుట్టీనా మాకు
నవ్వులు మాతో నేల నటియించేవయ్యా ॥ తొలుత ॥

పట్టి నీవే పెనగ బలిమి దప్పించుకొనే
నెట్టన నే నెటువంటి నిష్టూరినో
దిట్టవై శ్రీ వేంకటేశ తేజాన నన్ను గూడితి
ఇట్టే కడపలోన నేల మొక్కేవయ్యా ॥ తొలుత ॥

కీర్తన: 257. 643 వ రేకు
అన్న. శృం. సంకీ. సంపు : 14

" ఎల్లపుడూ నిన్ను నిందిస్తూ నీ మీద నేరములు మోపి నిన్ను బాధపెట్టే పాపజాతిని.

మేము మంచి వారం కామయ్యా నీ మీద మాకు అసూయ. అట్టి మాకై ఎందుకు ఆరాట పడతావు? ఎవతెనో నీవు చూశావని నీపై కోపగించుకొని నీపై పంతంపూనే మమ్ము మరలా నీవు నవ్వించాలని అనుకుంటావు. అప్పటికీ మేమలుక పూనగా అదే పనిగా మటలాడాలని ప్రయత్నించావు. కాగా బలవంతంగా తప్పించు కొన జూచితిని నేనెంత నిష్ఠూరపు దాననో. అయినా కోపగించక ఘనుడవై నేర్పుతో నన్ను చేరినావు కదా! మరలా మాకు కైమోడ్పు లెందుకయ్యా స్వామి."

## రాగం -శ్రీరాగం

ఇప్పుడే విచారించుక ఇంతా cగరుణించవయ్యా
వుప్పతించితే నెట్లుండునో నీ మనసు ॥ పల్లవి ॥

అంగన నిన్నేమైనా నౌ గాదన గలదా
చెంగట నేమి సేసినా జేతువు గాక
కొంగు వట్టి తీసి మరి కొసరగ జూచితేను
యెంగిలి పెదవి సోకి యేరీ తానో మనసు ॥ ఇప్పుడే ॥

మగువ నీ గుణములు మానుపగ గలదా
జిగి నాకె భాగ్యము నీ చేతిది గాక
పగటున నిందుకు గా పట్టి పెనగ బోతే
చిగురు cబాదాలు దాకి సిగ్గానో మనసు ॥ ఇప్పుడే ॥

వెలది నిన్నిటు గూడి వేసరించ గలదా
వలపు గలిగి నంతె వాడికె గాక
అల కడపరాయడవై శ్రీ వెంకటేశ్వర
బలిమి మన్నించితి వే భావ మౌనో మనసు ॥ ఇప్పుడే ॥

కీర్తన. 449. 675 వ రేకు.
అన్న. శృం. సంకీ. సంపు. 14.

"చెంగట నుండి నీవు ముద్దాడినా నిన్ను ఏమి అనదు కదా! మాచెలి. అటు వంటప్పుడు కొంగు పట్టి లాగితే ఆమె మనసు బాధ పడుతుంది కదా!అలాగని నీ అల్లరి పనులేమైనా మాన్పలేదుగదా! పలుక లేదని బలవతం చెయ్య సాహసించినచో ఆమె లేత పాదాలు తగిలితే నీ మనస్సు క్షోభపడుతుంది కదా! నీపై ప్రేమ కలిగినది కనుకనే మౌనం వహించింది. అందుచే ఓ కడపరాయడా ! మా చెలిని మన్నించి కరుణించు. లేకుంటే మీ (ఆమె) మనసు వికలమవుతుందని" చెలికత్తె నాయకుని ప్రాధేయపడుతున్నది

నేరుపరి వైతేను నెలత నీ వాతనికి
నారు కొన్న ప్రియముతో నయములే చూపవే ॥ పల్లవి ॥

సన్నలనే పతికి నిచ్చకు రాలవై యుండవే
విన్నపాలు సేయకువే వేమారును
మిన్న కాతనికి మందె మేళముల మీరకువే
మన్నన సతుల మీద మచ్చరము మానవే ॥ నేరు ॥

తలపులో మెలగవే తప్పులు పట్టకువే
చలము సాదించకువే సముకానను
అలుగకువే నీవు అతనితో నెప్పుడును
బలిమి cబెనగు తాను పంతము లాడకువే ॥ నేరు ॥

వూడిగాలు సేయవే వొద్దనే గాచుండవే
వేడుకలు నెరపవే విసువకువే
కూడె శ్రీ వేంకటేశుడు కొంకక కడపలోన
మేడెపు రతుల నిట్టె మెప్పించవే. ॥ నేరు ॥

కీర్తన : 21. 704 వ రేకు
అన్న.శృం. సంకీ. సంపు : 16

“ నీలో నేర్పరితనముంటే ఆయనకు సమీప వర్తిగా ఉంటూ ప్రేమ చూపించు. అనేక మార్లు విన్నపాలు చేయవద్దు. నీ సవతులపై అసూయను కనపరచకు. ఎప్పుడూ ఆతని చేతలను తప్పు పట్టవద్దు. సంకోచించకుండా నీ వద్దకు వచ్చాడు కనుక ఆతనిని సాధించక నీ సేవలచే సంతోషింప జేస్తూ మేలిమి రతులలో తేలిస్తూ ఆతని మెప్పు పొందవే”-అని చెలికత్తె నాయకుని మనసును చూరగొనుమని నాయికతో చెప్తున్నది.

మరొక విధంగా చూస్తే అన్నమయ్య తండ్రియై అలమేలుమంగకు అప్పగింతలు చేస్తున్నాడేమోననిపిస్తుంది.

## రాగం -దేసాళం

ఏమి దప్పిపోయ నీకు నింతలోనను
కామిని మానాపతి కరుణించవయ్యా ॥ పల్లవి ॥

దేవర విచ్చేయ గాను దిగ్గన గద్దియ ఒగ్గి
యీవల నిలుచున్నది యిదివో చెలి
పూవువలె బట్టి నీవు పొదిగి కూచుండ బెట్టి
భావించి వెరపు దేర్చి పలికించవయ్యా ॥ ఏమి ॥

అల్లంతనే మిమ్ము గని అట్టే వుద్దాలూడిచి
యిల్లిదే తలవంచుక యింతి వున్నది
చెల్లబో నీమెట్టిన పసిడి పాదా లాపెకిచ్చి
మెల్లగా నీ తొడ మీద నిడుకొన వయ్యా ॥ ఏమి ॥

చేరి కాగాలించ గానే సిగ్గుతోడ dదలవంచి
మేరతో నీ యిచ్చలో నే మెలగీ జెలి
ఆ రీతినే కడపరాయడవై శ్రీ వెంకటేశ
సారె గూడితి విట్టి చన వియ్యవయ్యా ॥ ఏమి ॥

కీర్తన : 157, 728 వ రేకు
అన్న.శృం. సంకీ. సంపు : 16

మౌనంగా ఉన్న నాయికను చూపుతూ చెలికత్తె నాయకునితో "ఈమె అభిమానవతి. ఎంతో ఒద్దిక గా ఉండే యీమెను కరుణించు. నీ రాకను దూరాన్నుండే గమనించి వెంటనే ఆసనందిగి ఒక ప్రక్కగావచ్చి తలవంచి నిలుచున్నది కదా! సున్నితంగా దగ్గరికి తీసుకోగానే నీ కోరిక నను సరించి మసలుకొమ్మంది గదయ్యా !అటువంటి ఈమెకు నీ పాదాలవద్ద కాసింత చోటిచ్చి నీతొడపై కూర్చోబెట్టుకోవయ్యా" అని భావం.

**విశేషాంశం :** శ్రీ హరి నృసింహావతారంలోని లక్ష్మీదేవిని తన తొడపై కూర్చోబెట్టుకున్నాడు.ఆ విధానాన్ని గుర్తుకు తెస్తున్నది. చెలికత్తెతో పాటు అమ్మవారి తరపున అన్నమయ్య కూడా అర్థిస్తున్నాడు.

ఏమి ననకున్న వారి నేల రేచేవు
నేమాన వంచిన తల నిక్కి చూడరాదా ॥ పల్లవి ॥

యేకతాన నే నిన్ను యేమన్నా నమరు గాక
ఆకె ముందర నేనంటే నందమయ్యీనా
కాకు సేయ నిప్పుడేల కాని కాని లందుకేమి
చేకొని మొక్కిన చేత సేవ సేయరాదా ॥ ఏమి ॥

సరసమాడేటి వేళ చనవులు చెలు గాక
యెర పరికపు నీతో నింత దగునా
దొరవై వుండ గ నిన్ను తుదముట్టించ గ నేల
తిరుగ దిట్టిన నోర దీవించరాదా ॥ ఏమి ॥

నీవునేను నిట్టైతే నిర్మలమై వుండు గాక
వేవేలు తెరగులైతే వేడుకయ్యీనా
శ్రీ వేంకటేశ కూడితి చేకొని కడపలోన
వావి గలసిన చోట వన్నె చూపరాదా. ॥ ఏమి ॥

కీర్తన. 319. 755 వరేకు
అన్న. శృం. సంకీ. సంపు : 16

" నిన్ను ఏమీ అనలేదు కదా! ఎందుకయ్యా అలా కోపంతో తలవంచుకుంటావు? వంచిన తలను పైకెత్తి చూడ కూడదా? అని ఖండిత నాయికయై నాయకునితో అంటున్న మాటలివి.

"ఒంటరిగా నున్నపుప్పుడు ఏమి అనినా చెల్లుతుంది కానీ ఆమె ముందర మాట్లాడితే బాగుంటుందా? ఎందుకు నన్ను తిరస్కరిస్తావు? నిన్ను పెండ్లాడి నీకు మొక్కినాను గదా! అందుకైనా నన్ను దగ్గరి తీసుకో వచ్చును గదా! అయినా సరసమాడేటి సమయాన కోరికలు చెల్లుతాయి గానీ కోపగించుకొన్న నీతో చెల్లునా. ఏది ఏమైనా నా దొరవు నీవైనప్పుడు నీకెందుకు చేటుగలిగిస్తాను ? తిట్టిన నోటితోనే దీవించకూడదా ! అయినా ఇదంతా ఎందుకు స్వామీ? ఈ తిట్టుకోవడాలు, కొట్టుకోవడాలు, మనిద్దరి మధ్య ఉంటేనే నిర్మలంగా ఉండగలం. కానీ, అనేక విధాలుగా నీ మనసు వెళ్ళినట్లైతే ఎలా చెప్మా. ఓస్వామీ ! అన్నీ మరచి నీ ప్రేమ మాధుర్యాన్ని చవి చూపరాదా" - అని భావం.

## రాగం -వరాళి

ఇద్దరూ జాణలే మీరు యేమని పొగడవచ్చు
కద్దు మీ పొందులు వింటి cగడపలోపలను ॥ పల్లవి ॥

నిక్కి చూచి యాపె నిన్ను నిమ్మ పంట వేయ గాను
చొక్కి చొక్కి చేత నొడ్డించు కొనేవు
గక్కన నీవంత లోను గద్దెపైకి దీసుకొంటే
మొక్కి cజేతల నీకు మొనగోరు మోవను ॥ ఇద్దరూ ॥

కూరిమితో నాపె నీకొప్పు వట్టి తియ్య గాను
చీరకొంగు వట్టుకొని చిమ్మి రేచేవు
నేరుపుతోడ cజన్నులు నీ వప్పుటి బిసికితే
కేరుచు నీ మోవి మీద గెంపులు నించీనీ ॥ ఇద్దరూ ॥

వన్నతి నాపె చన్నుల నుదుటున నిన్నొత్తి తే
పన్నిన రతుల గూడి పంత మిచ్చేవు
చెన్ను మీర నీ వందుకు సిగ్గు లెల్లా బాపితేను
సన్నల శ్రీవేంకటేశ సతి వేడుకొనీని ॥ ఇద్దరి ॥

కీర్తన : 459. 778 వరేకు

అన్న. శృం. సంకీ.సంపు : 16

అన్నమయ్యే చెలికత్తెగా మారి నాయికా నాయకుల శృంగారాన్ని వివరిస్తూ ఇద్దరి జాణతనాన్ని ప్రశంసిస్తున్నాడు.

భావం స్పష్టమే.

## రాగం -పాడి

కంటిని మన్నన లెల్లాఁగడపరాయ మొల -
గంట లెంత వాయించేవు కడపరాయ ॥ పల్లవి ॥

కప్పుర మీ గదవోయి కడపరాయ మోవి -
కప్పు లేల రేచేవు కడపరాయ
కప్ప వోయి పచ్చడము కడపరాయ నీకుఁ
గప్పము నా వలపులు కడపరాయ ॥ కంటిని ॥

గరిసించకు రతి ఁగడపరాయ నీ
కరుణ లెల్లా నా సొమ్ము కడపరాయ
కరుగించకు మనసు కడపరాయ నాకు
గరిడీ నీ కాగిలి కడపరాయ ॥ కంటిని ॥

కలసి కాగిట నిట్టె కడపరాయ నన్నుఁ
గలికి జేసితి వింత కడపరాయ
కలకాలమును మాకు గడపరాయ
కలపు శ్రీ వేంకటాద్రి కడపరాయా ॥ కంటిని ॥

కీర్తన : 403. 868 వ రేకు

భావం స్పష్టం. అన్న.శృం. సంకీ.సంపు. 18

## రాగం -సామంతం

కన్నుల మొక్కేము నీకు cగడపరాయ నన్నుc
గన్నె నాడె యేలితివి కడపరాయ ॥ పల్లవి ॥

కందర్ప గురడ వో కడపరాయా మాకు
గంద మీయ గదవోయి కడపరాయా
కందము నీ గుణములు కడపరాయా తొంటి -
కందువకు రాగదోయి కడపరాయా ॥ కన్నుల ॥

కలువ పూవుల వేసి  కడపరాయా నేc
గలికి నంటా మెచ్చేవు కడప రాయా
కలకాలము బాయకు కడపరాయా నీ -
కలపుకో లెరుగుదు cగడపరాయా ॥ కన్నుల ॥

గరిమ శ్రీ వేంకటాద్రి కడపరాయా నన్నుc
గరుణించి కూడితివి కడపరాయా
గరిమెలు నేరుతువు కడపరాయా నా -
గరువ మీ దేర్చితివి కడపరాయా ॥ కన్నుల ॥

కీర్తన : 472.879 వ రేకు

భావం స్పష్టం. అన్న.శృం. సంకీ.సంపు. 18

## రాగం -కురంజి

మెచ్చ వలదా నీవు మెలుత నేరుపులకు
హెచ్చు కుందు లెంచుకొని యెగ్గులు వట్టుదురా || పల్లవి ||

పంత మాడి నీ మోవి ఁబచ్చి సేత సేసితేను
కాంత నేల దూరెదవు గద్దెనతోను
దొంతి నున్న వలపులు దోమటి దొడికితేను
చింత తోడ నిపుడేల శిరసు వంచేవు || మెచ్చ ||

ఇట్టె జవ్వన మదాన నెంగిలి నిన్ను జేసితే
తిట్టు లేల తిట్టేవు దీకొనుచు
గుట్టుతోడ ఁదరి తీపుగుణ మేరుపరచితే
వొట్టుకొని చింతలేల వొడి గట్టుకొనేవు || మెచ్చ ||

రావాడి కడపలోన రతి నలయించి తేను
శ్రీ వేంకటేశుడ యెంత చిమ్మి రేగేవు
వేవేలు తమకముల వీడుకోడు లాడితేను
చేవదేర నెంతేసి సెలవి నవ్వేవు || మెచ్చ ||

కీర్తన : 153. 928 వరేకు
అన్న.శృం. సంకీ. సంపు:19

"ఓప్రభూ! నీ మీది వ్యామోహంచే శృంగార పారవశ్యంలో నిన్ను తేలించుచూ, నీ అధరామృతాన్ని జుర్రుకుంటూ నిన్ను అలరించింది కదా! ఎందుకు కసురుకుంటావు? ఎలదేటిబోటిని నిందించడమెందుకయ్యా? పైగా అన్యథా ఆలోచిస్తూ తలవంచుకొని పరాకుగా వుంటావెందుకు? తనంత తానే నీ వద్దకు వచ్చి తన ప్రేమను వ్యక్తం చేస్తూ నీలో ఐక్యం కావాలని ఆరాటపడుతూంటే సంతోషించక ఆమెలో తప్పొపులు చూపుతూ దెప్పుటెందులకు? ఎందుకంత చెలరేగి సెలవి నవ్వు కనపరుస్తావు?" అని అన్నమయ్య చెలికత్తెగా మారి స్వామిని మందలిస్తున్నాడు.

**సెలవి నవ్వు :** మూతి బిగించి పెదవులు వెడల్పు చేసి ఎక్కువగా పరిహాసం చేయడం.

నేరిచి నాడన్నిటాను నెరతనాలు
తారు కాణలన్నియును తన వల్ల గంటిమే ॥ పల్లవి ॥

సెలవి నవ్విన వాడు చెక్కున ఁజెయ్యిడనేల
నెలకొన్న రాజసమె నెరపు గాక
నిలువు జెమట తోడ నీతితో నేకత మాడీ
చెలియరో వీని జాడ చెప్ప నెట్టువచ్చునే ॥ నేరిచి ॥

తప్పక చూచిన వాడు తలవూచి మెచ్చనేల
నెప్పున గైవశమై మన్నించు గాక
చిప్పిలు సిగ్గుల తోడ జెప్పీ నీకు బియములు
యిప్పు డీతని విద్య లేమని నేనెంతునే ॥ నేరిచి ॥

కాగిట నించిన వాడు కదు బుసకొట్టనేల
చేగ దేరే గుట్టుతోడ జెలగు గాక
ఆగుచు కడపరాయడై శ్రీ వెంకటేశుడు
వీగడు యీ వేసా లెట్టు వెలయించ వచ్చునే. ॥ నేరిచి ॥

కీర్తన. 252. 944 వ రేకు

అన్న. శృం. సంకీ. సంపు : 19

“అందంగా నవ్వినవాడు మరల అచ్చెరువు కలిగేలా ఏమీ ఎరుగునట్లు ఎందుకు ప్రవర్తించాలి? ఒక్కొక్కసారి తన రాజసం చూపుతాడు. నిక్కు చూపక ఒక్కొక్కసారి ప్రేమతో మంతనాలాడుతాడు. మరోసారి అదే పనిగా ఓరగా చూస్తాడు. నే నటు తిరగగానే సిగ్గుచే తలవంచు కుంటాడు. మరి కాసేసట్లో నాకు దాసుడై మంతనా లాడుతాడు. కౌగిలిలోని తీసుకుంటాడు ఆనందింప చేస్తాడు. నే పరవశింపచేలోగా చెలరేగి కసురుతాడు. ఈవిధంగా ఎప్పుడెలా ఉంటాడో ఎలా చెప్పాలి? ఎలా వేగాలి చెప్పు. జాణతనం బాగా నేర్చినాడు” - అని నాయకుని చేతలను వివరిస్తూ నాయిక చెలికత్తెతో వ్యథ చెందుతూఉంది.

ఆదరాని మా టది గుఱుతు
వేడుక తోనే విచ్చేయు మనవే ॥ పల్లవి ॥

కాయజ కేలికి గడు దమకించ గ
ఆయము లంటిన దది గుఱుతు
పాయపు cబతికిని cబరిణాము చెప్పి
మోయుచు దన కిటు మొక్కితి ననవే. ॥ ఆద ॥

దప్పి మోవితో తా నను దిట్ట గ
నప్పుడు నవ్విన దది గుఱుతు
యిప్పుడు దన రూపిటు దలచి బయలు
చిప్పిల గాగిట జేర్చితిననవే ॥ ఆద ॥

పరిపరి విధముల బలుకులు గులుక గ
అరమరచి చొక్కిన(ద)ది గుఱుతు
పరగ శ్రీ వేంకటపతి కడప లోన
సరవిగూడె నిక సమ్మతి యనవే ॥ ఆద ॥

కీర్తన : 334. 958 వ రేకు
అన్న. శృం. సంకీ. సంపు. 19

నాయకుడు తిరస్కరించి పోగా, ఆయన చేతలన్నిటిని తలపోస్తూ విరహించే కాలం గడుపుచున్నానని, మన్నించి ఒకసారి కరుణించుమని ప్రతిభా చతురయగు నాయిక చెలికత్తెతో సందేశ మంపుట.

" నా మీద అలిగి వెళ్ళాడు .రతి క్రీడలో (తన) ఆయములు తాకి పరవశింప చేసినట్లు నాలో మోహం హెచ్చిన వైనాన్ని తెలియ చెప్పి, అతనికి కోపం తెప్పించక క్షమాపణలు చెప్పవే. అదే విధంగా మరో మారు తన చేష్టలను ఎగతాళి చేసినట్లు గుర్తు.ఇప్పుడు తను లేని కారణంచే అవన్నీ తలపోసి ఆయన్ను కౌగిలించి ఆనందించినట్లు చెప్పు. ఇంకోసారి నా వద్ద అన్యసతీ ప్రస్తావన తెస్తూ నన్నలరింప ప్రయత్నింప ఆ భావన మరచి ఆనందించాను గదా! ఇన్ని విధాలుగా అతనినే ఊహించుకొని పరవశించాను గదా! కాకతాళీయంగా ఒకసారి పొరపడినందుకు అంత కోపమా. మన్నించి సంతోషంగా రమ్మని చెప్పు" - అని భావం

ఇక్కడ ప్రణయ కలహాలు తీర్చేటి సంధాన చతురుడుగా అన్నమయ్య వ్యవహరించాడనవచ్చు.

## రాగం -సాళంగం

మఱచిన పని రేచమా కేలే
తఱవాతి పన్నులిట్టే తమ కించనేలే ॥ పల్లవి ॥

పెనగి మా యింటికి బిలువగ నిలువగ
మనసు వచ్చునో రాదో మాకేలే
తన యంత లేనిది తడవ నేమిటి కెంత -
పని గలిగున్నా డో పలికించ నేలే ॥ మఱచి ॥

తెరయెత్తి నేజూచి తిరిగితే జరిగితే
మరుతంత్ర మేమౌను మావేలే
సరసాలే విరసాలు చవిగాని పనులకు
పరిణామ మడిగి నే cబచరించనేలే ॥ మఱచి ॥

అరసి యప్పటి సుద్దు లడుగగ నొడుగగ
మారాక కూరకుండగా మాకేలే
చేరువ cగడపలోన శ్రీ వేంకటేశ్వరుడు
గారవాన నన్ను గూడె గాదననేలే ॥ మఱచి॥

కీర్తన. 490.రేకు :984.
అన్న.శృం.సంకీ.సంపు:19

స్వామితో గడిపిన మధురసంఘటనలను గుర్తుచేసుకుంటూ నాయిక తన మనసును సమాధాన పరచుకుంటున్న వైనం.

నాపై అలిగి మా యింటికి రావడం మాను కున్నాడు. మరచిన పనిని జ్ఞాపకం చెయ్యడమెందుకు? తర్వాతి పనిని కూడా యిట్టే అలస్యం చేస్తాడేమో? అయినా మా కెందుకులే.మా యింటికి రావడానికి ఆయనకై కలగాలి అయినా అతని మనసొప్పునో లేదో. ఏదైనా రాచకార్యంలో ఉన్నాడేమో? పలుకరించడ మెందుకు? అలా కాక నాకైనేను అతనితో జత కూడాలను కుంటే పాడిగాదేమో?మన్మథునికే మచ్చు వచ్చునేమో? ఇష్టంలేని పనులు చేస్తే సరసం విరసం కావడం, కారణమడిగి తెలుసుకోవడం వృథా కదా!" అని భావం.

## రాగం -పాడి

నిక్కి యెండ దాక నేల నీడకు బోనేల నాకు
చక్కని నీ కెమ్మోవి చవిగొంటే చాలును || పల్లవి ||

కందువ నీమాటలకు ఁగల్ల పరచ గ నేల
అందుకొని  అవి నిజమన నేల
నిందలాడే వారు నీవు నెఱి దగవాడు కోగా
విందు వలె ఁజెవులార వింటే నాకు జాలును || నిక్కి ||

గుట్టున నీ చేతులకు గోపగించు కొన నేల
వెట్ట బడి కమ్మటిని వేడు కోనేల
తిట్టులాడి నీవు వారు ఁదీదీపులాడ గాను
నట్ట నడుమ నే వచ్చి నవ్వుటే చాలును || నిక్కి ||

చే సన్న చేసి నిన్ను జేర బిలువగనేల
దోసాలు నీపై నించి తోయనేల
సేస వెట్టి కడపలో శ్రీ వేంకటేశ నన్ను
వాసి మీర గూడితివి వద్ద నుంటే జాలును || నిక్కి ||

కీర్తన : 493. 985 వ రేకు.
అన్న. శృం. సంకీ. సంపు :19

“ నీ చేష్టలకు నే కోపగించుకోవడమెందుకు? మరలా బ్రతిమలాడు కోవడం ఎందుకు? సైగచేసి నిన్ను పిలవడమెందుకు? మరలా నీపై దోషమారోపించి నిన్ను కాదనడమెందుకు? ఇదంతా చూస్తే పూని ఎండలో తిరిగి వెంటనే నీడలో చేరినట్లున్నది ఎందుకు స్వామి ఇదంతా ?ఒక్కనీ అధరామృతం చాలు నాకు. ఇక ఏమీ అక్కరలేదు. నాకోరిక తీర నన్ను ఆనందింపచేశావు. నీచేతలు, మాటలు వీనుల విందయ్యాయి. నీ వద్ద నుండుటే చాలు. అదే నాకు కొండంత అండ, ఆనందం. ఇతరమేమీ అవసరం లేదు” అని నాయిక నాయకుని ప్రాధేయ పడుచున్నది.

ఎక్కడౌతా నెఱగదు యెంత వలచెనో కాని
చిక్కువడ్డ వేళ బుద్ధి చెప్పరే చెలులు ॥ పల్లవి ॥

కోరి మాటలాడీ గాని కొప్పువీడు టెఱగదు
ఆరయ విభుని తోడ నయ్యో చెలి
పారితెంచీ (జను గొంగు బయలౌతా నెఱగదు
గారవించి మీరైనా (గప్పరే చెలులు ॥ ఎక్క ॥

తప్పక చూచీ గాని తన్ను దానె యెఱగదు
అప్పుడే మోహము నాటీ నయ్యా చెలి
చిప్పిల (బై నొరగీని చెమరించు టెఱగదు
దప్పిదేర వసరరే దగ్గరైన (జెలులు ॥ ఎక్క ॥

కాగిలించుకొనీ గాని కళదాకు టెఱగదు
ఆగి తనివిదీరక అయయ్యో చెలి
వీగక కడపలోన శ్రీ వేంకటేశు (గూడి చెలి
చేగ దేర నవ్వీ సన్నసేయరే చెలులు ॥ ఎక్క ॥

కీర్తన : 577. 999 వ రేకు.
అన్న. శృం. సంకీ. సంపు :19

నాయిక విరహాన్ని చూచిన చెలి ఒకతె తన చెలులుతో "ఎంత అమాయకురాలమ్మా మన చెలి? పాపం ఏమీ ఎరుగదు. కాసంతైనా మీరు ఆమెకు సహాయం చెయ్యండి. ప్రభువుతో కలిసి తనివిదీర నవ్వుతుందే కానీ, తన కొప్పు జారి పోవడం కానీ,పయ్యెద జారి పోవడం కానీ గ్రహించనేలేదు. మెహం అధికమయ్యేలా చూస్తుందేకానీ మీదకు ఒరగాలని,కౌగిలించి తనివిదీరా రతిలో తేలాలని తెలియదు. స్వామిని ఎంతో గాఢంగా ప్రేమించింది కానీ ఏం లాభం! మన్మథుని బారి నుండి ఎలా తప్పించుకోవాలో తెలియక సతమత మవుతూంది కాస్త చేయూత నివ్వండి "- అని అంటూఉన్నది.

## రాగం -పాడి

కల మాట చెప్పే నీతో కల్లలాడ నేర గాని
చెలగి కడపలోన చిత్త గించవయ్యా || పల్లవి ||

కపట మించుక లేదు కాంతాళమే వుండీ గాని
వుపమల నన్నేల వొరసేవయ్యా
నెపములు వేయ నీపై నిందలే మోచీ గాని
చపల చిత్తము మాని చక్క వినవయ్యా || కల ||

జగడ మింతా దీరె చనవె మెరసే గాని
నాగుతానే నన్నేల నమ్మించేవయ్యా
పగటులు చూప నీతో పంతమే నెరపే గాని
మొగము చూతువుగాని ముందట నుండవయ్యా || కల ||

కోపము లెల్లా బాసెకొనగోరే నాటే గాని
తీపులు నీవేటికి సాధించేవయ్యా
యేపున నిన్ను శ్రీ వేంకటేశనే గూడితి గాని
చేపట్టితి విదె నీవు సిగ్గు వడవయ్యా || కల ||

కీర్తన : 21.వ రేకు1104
అన్న. శృం. సంకీ. సంపు :21

చెలికత్తె నాయిక అలుమేలు మంగను అనుగ్రహించుమని చెప్తూ "మా నాయిక ముగ్ధ, ఉన్న మాట చెప్పిందే కానీ నీతో అసత్యమాడాలని లేదు. నీవు పరకాంతాసక్తుడైనా వని తెలిసి సహించలేక పోయింది అంతేగానీ నిన్ను మోసం చెయ్యాలని కాదు. అది తెలుసుకోక ఊరకే నిందలు మోపుతూ ఎన్నెన్నో పోలికలచే ఎందుకు బాధిస్తావు. సరే ఇక కోపం, ప్రణయ కలహం తీరింది కదా! అంతలోనే మరలా ఎందుకు నమ్మబలుకుతావు. తన గొప్పతనం ప్రకటించేలా నీతో పంతమాడింది. అంతే కదా! ఇప్పుడామెకు నీపై కోపమంతా తొలగింది. ఇక ప్రేమతో రతిసాగిస్తూ ఆనంద పారవశ్యంలో తేలియాడుదువు గానీ ఆమెను స్వీకరించవయ్యా" అంటూ విన్నవిస్తున్నది.

## రాగం - రామ క్రియ

సారె నేలే జగడము సారెనేలే సణగులు
సారె నేలే పతితో cబంతము సారెనేలే ॥ పల్లవి ॥

పెదవుల గొణగుచు బీరములాడుచు
కొదలు దిట్ల నే కొసరుచును ॥ సారె ॥

సెలవుల నవ్వేవు చేతులు చాచేవు
సళుపు జూపులనె చల్లేవు ॥ సారె ॥

చిడుముడి పడకువె శ్రీ వేంకటపతి
కడపరాయడయి కయి కొనెను ॥ సారె ॥

కీర్తన :139. 1124.వ రేకు.

అన్న. శృం. సంకీ. సంపు :21

" ఏవో మాటాలతో సణుగుతూ, పంతపు మాటలాడుచూ అనుమానం చే కొసరి కసరి తిట్టుచూ మాటిమాటికి ఎందుకీ పోట్లాట? ఎందుకీ పంతం? అంతలోనే మరలా అరనవ్వు నవ్వి ఆయనకై వయ్యారి చూపులతో చేతులు చాస్తావు. ఇదంతా ఎందుకు గానీ అన్య కాంతా సక్తుడైనా దని, నీపై ప్రేమ చూపలేదని ఈర్ష్య పడక ఆ కౌగిలిలో కరిగి పో " - అని చెలికత్తె నాయికతోఅంటున్నమాటలు.

ఇక్కడ అన్నమయ్యే చెలికత్తెగా మారినాడేమోననిపిస్తుంది.

## రాగం - భైరవి

సిగ్గరి పెండ్లి కొడుక చెలువరాయ నన్ను
వెగ్గళించ కిక నీవు వెస ౘెలువరాయ ॥ పల్లవి ॥

చెరువుకో నీ తురుము చెలువరాయ నీవు
శిరసు వంచకు మంత చెలువరాయ
సిరితో వీధులనేగే చెలువ రాయ నీ
నెరబడి వారము చెలువరాయ ॥ సిగ్గ ॥

చెక్కులేల చెమరించె ౘెలువ రాయ అట్టె
చిక్కని బొంకు బొంకేవు చెలువరాయ
చిక్కువడె నీ నెరులు చెలువరాయ నన్ను
జిక్కించేవు మాటలనే చెలువరాయ ॥ సిగ్గ ॥

చెప్పరాని తమకపు చెలువరాయ నన్నుఁ
జిప్పిల గూడితివిగా చెలువరాయ
యిప్పుడే శ్రీవేంకటేశ యేకతము కడపలో
జెప్పితిగా అలనాడే చెలువరాయ ॥సిగ్గ॥

కీర్తన :108. 1218.వ రేకు.
అన్న. శృం. సంకీ. సంపు :22

స్వామిని దక్షిణ నాయకునిగా భావించి హెచ్చరిస్తున్నాడు అన్నమయ్య.

" ఓ శృంగార పురుషా! ఓ మన్మథా! సిగ్గు మాలిన పనులు చెయ్యవద్దు. లక్ష్మీదేవితో వీధులలో ఒయ్యారంగా ఊరేగే నీవు ఏమీ తెలియని అమాయకునిలా తలవంచి నిలబడకు. మేము నీ వ్యవహారమంతా చక్కగా తెలిసిన వారం. నీ శృంగార చేష్టలను యింకా అధికం చెయ్యవద్దు. ఎందుకా ఎరుపెక్కిన చెక్కిళ్ళ నోటితో చక్కగా అతికే విధంగా అసత్యాలాడతావు. ఇక మాటలతో మమ్ము మురిపించలేవు. అయినా నిన్ను మాటలలో ఎవరు గెలుస్తారు చెప్పు ? మమ్ములను చిక్కించు కున్నావు .చెప్పలేని మోహం వుంది కనుకనే పరవశించేలా శృంగారంలో ముంచెత్తావు. అయినా ఏకాంతగా కలవమని నీకు ఆనాడే చెప్పితిని కదయ్యా స్వామీ" - అని భావం.

కానీ లేవే అట్టె కానీ లేవే అట్టె కానీ లేవె
పోనీ చూత మింక దన పొందు చెరుచ నేల ॥ పల్లవి ॥

చలమా తనతో నాకు సరవి నడపినా గాదనను
వలచి తాబైకొని వచ్చినా వాదులడువ నేలా నాకు ॥ కానీ ॥

పగలా తనకు నాకు బాస సేసినా దగదనను
తగిలి తా రమ్మను నెడ నే cదామసించ నేలా నాకు ॥ కానీ ॥

ఒడి నే శ్రీ వేంకటగిరి పై cబంతమిచ్చే నిక నే మనను
కడపరాయడు నను నేలెను కడమ లెంచనేలా నాకు ॥ కానీ ॥

కీర్తన :123. 1221.వ రేకు.

అన్న. శృం. సంకీ. సంపు :22

నాయకుడు పరకాంతాసక్తుడైనాడని చెప్పగా నాయిక చెలికత్తెను మందలిస్తూ " వేంకటగిరి పైని శ్రీనివాసుడే కడపరాయుడై నన్నేలినాడు. ఇక నాకు ఇతరమేమీ అవసరం లేదు. ఎలాగైనా వెళ్ళనీ. ఆమె పొందును నేనెందుకు వద్దనాలి? తనతో నాకు జగడ మెందుకు. సవతిని సరసన నిలిపినా కాదనను. అలా కాదని నన్నే కోరి వచ్చినా కాదనను. నాతో ఊసులాడినా కాదనను తనకై తాను పిలిచినప్పుడు నేనెందుకు కోపగించాలి? ఏమైనా కానీలే" అని అన్న మాటలివి.

## రాగం - దేవగాంధారి

కానీ వోయి అందుకేమి కడపరాయ
కానవచ్చె నీ పనులు  కడపరాయా || పల్లవి ||

కప్పుర మియ్య గదోయి  కడపరాయ
కప్పవోయి పచ్చడము  కడపరాయ
కప్ప మివే మా చన్నులు  కడపరాయ నీకు
కప్పులు మోవి నున్నవి  కడపరాయ || కానీ ||

కాలు దాకించకు మంత  కడపరాయ
గాలపు చూపులు మావి  కడపరాయ
కాలమందె నీ వారము కడపరాయ మాలో
కైలాటాలు వెట్టకుమీ  కడపరాయ || కానీ ||

కందులేని వలపుల  కడపరాయ
గందము మామేన నిదె  కడపరాయ
కందర్ప జనకవో  కడపరాయ
కందువ శ్రీ వేంకటాద్రి  కడపరాయా || కానీ ||

కీర్తన.326 : 1355 వ రేకు
అన్న. శృం. సంకీ. సంపు : 23

భావం స్పష్టం.

ప్రియము చెప్పేదే మేలు బిగియ నేటికి
క్రియ గూడు మా మాటల cగృపసేయవయ్యా ॥ పల్లవి ॥

పంతగారి సతి నిన్ను బట్టిన దెల్లా దప్పే
యెంతని వుత్తరమిచ్చే వేమయ్యా
వింతగా చేతులు వట్టి వేడుకొని విడెమిచ్చి
పొంతనే యేకతమాడి బుజ్జగించవయ్యా ॥ ప్రియ ॥

చెందిన వాసికత్తె సేసినదెల్లా జేతే
యెందా కా cదారు కాణించే వేమయ్యా
కందువ నవ్వులు నవ్వి కదు బచ్చుడము గప్పి
ఇందరిలో గారవించి ఇచ్చ లాడవయ్యా ॥ ప్రియ ॥

మానవతులైన వారి మాటలెల్లా దగవులే
ఆసలేల పెట్టుకొనే వదేమయ్య
ఔను కడపరాయడవై శ్రీ వేంకటేశుడ
తానకమై దూరితివి దండ నుండవయ్యా ॥ ప్రియ ॥

కీర్తన : 539. 1390 వ రేకు
అన్న. శృం సంకీ.సంపు : 23.

అన్నమయ్య నాయికల తరపున స్వామికి విన్నవిస్తున్న వైనమిది.

"మానవతులైన వారి మాటలు న్యాయమైనవే. ఎందుకు ఒట్లు పెట్టుకుంటావు? కోపగించుకుంటావు. మంచి చెప్పడమే మేలుకదా! కాబట్టి మా మాటలు మన్నించి దయసేయవయ్యా! నీపై పంతం పూని నిన్ను సాధించాలను కుంటోంది మాచెలి. ఎన్నిటికని సమాధానమిస్తావు? అందుచే చేతులు పట్టి ప్రాధేయపడి దగ్గరకు తీసి ఇచ్చకాలాడవయ్యా" -అని భావం.

వారి వారి సహజాలు వెన్నెకెక్కి వుండు గాని
యీరసాన దలచితే యిక్కువలై తోచవు ॥ పల్లవి ॥

సతులు పెక్కు మాటల జరయుదు రూరకైనా
మతిలో నెగ్గు పట్టడు మగవాడు
చతురతలు మెరసి జంకింతురు పొలతులు
తతి నెంచ బోతేను తప్పుగా గై కొనడు ॥ వారి ॥

జవ్వనులు కా ౘతాళించి సణగులు రాలుతురు
రవ్వలు గా సలుగడు రమణు డెందు
పువ్వులు గొని వేతురు బుజముల నొరతురు
నవ్వుతానే వుండు గాని నలిరేగి తిట్టడు ॥ వారి ॥

జట్టి గొన్న మానినులు సమరతి మీరదురు
గుట్టు బయట వేయదు గుణవంతుడు
గట్టిగా శ్రీ వేంకటేశ కడపలో నన్నేలితి -
వెట్ట ఇనా దనవిభుడే ఇన్నిటాను ఘనుడు ॥ వారి ॥

కీర్తన : 396. 1466 వరేకు
అన్న. శృం. సంకీ. సంపు : 24

"గుణవంతుడు,ఉత్తముడగు నాయకుని లక్షణాలను తెలియజేస్తూ ఇతర స్త్రీలు ఎవరెన్నివిధాలుగా మాట్టాడినా అవన్నియూ మనసులో నుంచు కోడు. జాణతనం జూపి భయపెట్టినా తప్పుగా భావింపడు. తన పౌరుషాన్ని సంకోచించినా, గుసగుసలు వోయినా బాధపడడు. సరసత్వం మీర భుజాలను ఒరుసుకుంటూ, పువ్వులను చల్లినా కోపగించక మందహాసం చేస్తాడేగానీ నిందించడు. చివరకు తనివి తీరా కౌగిలించబోయినా వారి జాణతనాన్ని మన్నిస్తాడని, కాబట్టి ఏ విధంగా చూసినా నా భర్తయే గొప్పవాడని" నాయిక యగు అలమేలు మంగ ఆనందిస్తూ నాయకునిపై చాడీలు చెప్పిన తన చెలిని మందలిస్తోంది.

అందరి నడుగవయ్య అదేమని
సందడి నొకరొకరు సన్నలు సేసేరు || పల్లవి ||

పలువురు నీవు నాకు బాసలెల్లా జేయగాను
నలువంకల సతులు నవ్వేరు నిన్ను
కలయ నాగుబ్బలపై గంధము పూయ గాను
చలి వాసి తామేల జాణతనా లాడేరు || అందరి ||

అట్టె నీవు విడెమిచ్చి ఆసలు చూప గాను
దిట్టతనమున నదె తిట్టేరు నిన్ను
గుట్టున నీవు నాకు కొప్పు దువ్వి ముదువ గా
పొట్ట ంబొరుగున నుండి పొగడ వచ్చేరు || అందరి ||

గక్కన నీవు నన్ను గాగిలించు కొన గాను
చొక్కుచు సోలుచు వచ్చి చుట్టాలయ్యేరు
చిక్కితివి కడపలో శ్రీ వేంకటేశ్వర నాకు
మక్కువతో నీదిక్కు మగిడి చూచేరు || అందరి ||

కీర్తన:335. 1566 వ రేకు.
అన్న. శృం. సంకీ. సంపు : 25

" ఓ ప్రభూ! నీవు నాపై ఎక్కువ మక్కువ చూపుతున్నావని గుస గుసలు పోవుచూ, నీవు నా వక్షం పై గంధం పూసినా, పలుమార్లు ఊసులాడినా, కప్పూర విడెమిచ్చినా, కురులుదువ్వి సింగారించినా, కౌగిలించుకున్నా ఈర్ష్య చే నన్ను నిందిస్తున్నారు. నీవు నాకు వశమైనావని ఒకసారి పొగడుతారు మరోసారి సణుగుతారు. తమకంచే తాము కూడా నీ వారమే నంటూ అదే పనిగా నీవైపు చూసి నిన్నుకవ్విస్తారు. వారి అంతర్యమేమిటో ఆ వాగ్వివదగ్గలనడుగవయ్యా స్వామి! ఎందుకలా చేస్తున్నారో అడిగి తెలుసుకోవయ్యా !" అని నాయిక విన్నవించుకుంటోంది.

## రాగం - దేసాళం

కడపరాయుడు నీకు కప్పూర మందిచ్చీ నాడె
మడి చియ్యవే ఆకు మనసిచ్చీ నతడు ॥ పల్లవి ॥

ప్రియములు చెప్పగాను పెనగకువే నీవు
నయగారాలు చూపగా నవ్వకువే
నియతాన మొక్క గాను నిట్లింత యేటికే
క్రియగూడ నియ్యకోవే కేలు చాచీనతడు ॥ కడప
॥

చేరిమోము చూడగాను సిగ్గులు వడకువే
కూరిమి cగొసర గాను కోప మేటికే
గారవించి పిలువ గా కాcతాళించకు వే
పేరుకొని పాడ గదే పెర రేచీ నతడు ॥ కడప ॥

గక్కునc గాగిలించ గా గయ్యాళించకువే
ఇక్కువ లంట గ cగోప మి క నేటికే
అక్కరతో శ్రీ వేంకటాధిపతి కడపలో
వొక్కటాయ మెచ్చ గదె వొద్దనున్నా డతాడు ॥ కడప ॥

కీర్తన. 476. 1600 వ రేకు
అన్న. శృం. సంకీ. సంపు : 25

" ఓ చెలీ! ప్రణయోద్వేగంచే వెళ్ళిన ప్రియనాయకుడు మరాలా వచ్చి కప్పూర మందిచ్చాడు. మనసార నీవు ఆకు మడుపులివ్వు. నీతో ఇచ్చకాలాడుతూ నిన్ను రంజింప చేసే సమయంలో పరాకుగా వుండకు ఉన్నపళంగా కౌగిలించ బోతే ఛీత్కరించకు. అతని ఆరాటాన్ని వృథాచేయకు. మన్మథ పూజకు సిద్ధం కాగా సమ్మతించు కానీ మొగమాట పెట్టకు. అయినా అందరూ మెచ్చుకొనే విధంగా నీ దగ్గరే వున్నాడు కదా! కోపమెందుకు నీకు?' అని చెలికత్తె నాయికకు బుద్ధులు చెప్తున్నది.

ఏలేయింతేసి చేత యీ తా మోతా
వేళ వచ్చిన దాకా వెరగులే చాలు ॥ పల్లవి ॥

తప్పక చూడ వెరతు తలవంచుకో వెరుతు
అప్పటప్పటి సుద్దులు అవె చాలు
కప్పురము లంటనేల కాకల బొరల నేల
తెప్పల చెమట నీట దేలుటే చాలు ॥ ఏలే ॥

దగ్గరి రా నే నోప తప్పించుకొన నోప
తగ్గు ముగ్గ లేని పాటి తగులే చాలు
వొగ్గి తనవిడె మొల్ల వొగరొగరన నొల్ల
సిగ్గు వడ్డ చెక్కు చేతి చింతలే చాలు ॥ ఏలే ॥

మంతన మాడ నే నొల్ల మర్మము చొక్కించ నొల్ల
వంతుకు తా గూడేటి వరుసే చాలు
కాంతుడు శ్రీ వేంకటాద్రి కడపరాయడు నేడు
పంతమిచ్చి నన్ను గూడె భాగ్యమాయ జాలును ॥ ఏలే॥

కీర్తన. 55. 1610 వ రేకు
అన్న. శృం. సంకీ. సంపు. 26.

అలిగి వెళ్ళిన శ్రీనివాసుని అలుమేలు మంగ తలపోయు విధమిది. "ఆయన్న చూడాలని అనుకుంటాను కానీ ఏదో తెలియని భయం అలాగని చూడకుండా తలవంచుకోవాలనినా మనసొప్పదు. అప్పుడప్పుడు ఆయన చిలిపి మాటలే గురుకొస్తుంటాయి. ఆ రత్యానందమే చాలు నా విరహం కాస్త తొలగడానికి. ఎందుకు తన నుండి కర్పూరాన్ని తీసుకోవాలి? నా తాపాన్ని ఎందుకు పెంచుకోవాలి? తనను కాదని వెళ్ళిన పిదప ఆకప్పుర విడెం నా కెందుకు తను దగ్గరికి రావడానికి నేనొప్పుకోను. అలాగని తప్పించకపోలేను. ఆ అనుభవానందమే చాలు. తను దగ్గరికి వచ్చిప్పుడే రానీలే. అంతేగానీ బేరసారాలు పనికిరావు, నేనొప్పుకోను" అని అనుకొంటూ చివరకు" ఎలాగైతే నేం నా పట్టుదలను మెచ్చి ఈ నాటికి కలిసే భాగ్యం కలిగింది నా కదియే పదివేలు" అని భావం.

## రాగం - శంకరాభరణం

మాట లేల యిక మాట లేల
మాట లేలరా మాయకాడా ॥ పల్లవి ॥

చూచి చూచే చొక్కించితి
యేచి నీ చేత కేమందు రా
కాచె cబూచెను కాగిట చన్నులు
లోcచి చూడకు లోనైతి నీకు ॥ మాట ॥

నవ్వి నవ్వి నమ్మించితి
ఎవ్వరును నిక నేమనేరు
రవ్వ సేసెను రాపగు వలపులు
తవ్వకిcత జోలి దక్కితి నేను ॥ మాట ॥

చేరి చేరి చేకొంటివి యింత
దూర బోతే దోసమి cక
యేరా శ్రీ వేంకటేశ్వరుడా
రారా కడపలో రతికెక్కెcబనులు ॥ మట ॥

కీర్తన. 58. 1610 వ రేకు.
అన్న. శృం. సంకీ. సంపు. 26

" ఓ స్వామీ ! నీ అందచందాలు చూచి పరవశించాను. మొగ్గలైన నా చన్నులు నీ ప్రేమ జలంతో బాగుగా వికసించాయి. మొహంచే నావైపు చూడకు. నీ చేతలకు నేనెప్పుడో బానిసను. ఇంకా నన్ను పరీక్షించకు. నీ ప్రేమ నన్నారడి పెట్టింది కనుకే ఒక ఎల నవ్వుతోనే నన్ను వశ పరచుకున్నావు. ఇక ఎవరు ఏమన గలరు నిన్ను. అయినా నాపై నుండే గాఢ వలపుచే నన్ను చేరినావు మాటలెందుకు ఇకరారమ్ము' అని నాయిక అంటూఉన్నది.

చెల్లె జెల్లె బను లెల్ల జేత లింకేలే
కొల్లలాయె వలపులు కొసరు లింకేటికే ॥ పల్లవి ॥

చెక్కిట బెట్టిన చేత సేస వెట్టితివి నీవు
యెక్కడా రమణి నీకు నేలే చింత
ముక్కున బెట్టిన వేల ముద మంది మెచ్చితివి
చక్కనాయ బను లెల్ల జాణ తనాలేటికే ॥ చెల్లె ॥

తిట్టిన పెదవి పైనే తేట నవ్వులవె నిండె
పట్టిన చలము చెల్లె బదర నేలే
'కొట్ట గొన' తలపులు కోరి మొదలికి వచ్చె
చుట్టపు వరుస మించె సోక నాడ నేటికే ॥ చెల్లె ॥

వాడిన వదనమున వడి cగళలెల్లా నిండె
వేడుకలే దైవారె వేసట లేలే
కూడిత శ్రీ వేంకటేశు గూరిమి cగడపలోన
పాడి cబంతా లెల్ల జెల్లె పచ్చిసేయ నేటికే ॥ చెల్లె ॥

కీర్తన 101. 1617 వరేకు.
అన్న. శృం. సంకీ. సంపు:26

"ఓ రమణీ ! ఎందుకు నీకు విచారం? నన్ను ప్రేమిస్తాడా? నా వైపు చూస్తాడా? అని సందేహాస్పదంగా చెక్కిట చేయి చేర్చిన నీవు ఆనందంతో అదే చేతితో తలంబ్రాలు పట్టినావు. ఇంకా ఈ జాణతనా లెందుకు? చాలించు. ఒకప్పుడు నిన్ను నిరాకరించాడని, అన్య కాంతాసక్తుడైనాడని నిందించిన పెదవిపై ఈనాడు తేటనవ్వులను చూస్తున్నాం. ఎక్కడో కొనవూపిరితో ఉన్న ప్రేమలత మరలా చిగురించింది. పట్టిన పంతం నెరవేరింది. బంధుత్వం కలిసింది. ఆవేశ పడక, కొసరక నీ తమకాలు మాను. చాలు చాలు. ప్రేమ అధికమై వివాహానికీ నాందీ పలికింది"- అని చెలికత్తె నాయికతో అంటున్నది."

నా మోము చూచి చూచి నన్నేమి బుద్దెడిగేవు
కాముకునకు నీతి యెక్కడ నైనా గలదా || పల్లవి ||

నెమ్మది నీతో నేను నేరుపుల మాటలాడి
వుమ్మడి వుండే గాని వొరయ నోప
కమ్మటి నీకు నిచ్చకపు జేతలెల్లా జేసి
సమ్మతి మొక్కే గాని సాధించ నోప || నా మోము ||

అప్పటప్పటికి నీతో నంకెలకు నవ్వు నవ్వి
కొప్పు దువ్వే గాని కదుఁగొసర నోప
యెప్పుడు చూచినా నీకు యెవ్వతెనైనా దెచ్చి
నెప్పున మెప్పించే గాని నీరప మెంచ నోప || నా మోము ||

వూడి నట్లనే కూడి కొలువు లోపల నీచే
వీడె మందు కోనే గాని వెంగన కోప
యీడనే శ్రీ వేంకటేశ యేలితివి కడపలో
పాడి నెరపే గాని పంగించ నోప || నా మోము ||

కీర్తన 264. 1645 వరేకు
అన్న.శృం. సంకీ. సంపు : 26

అనుమానించిన నాయకునితో నాయిక "తన ధర్మాన్ని తాను నిర్వర్తిస్తున్నానే తప్పయితరమేమియూ లేదని తనపై అనుమానం తగదని" అంటున్నది. నీ కామాతురతను కప్పి వుచ్చి నంగనాచిలా పదేపదే నా ముఖాన్ని చూస్తావెందుకు?నీకిష్టమైన పనులు చేస్తూ,నీతో చతురులాడుచూ కలిసి ఉండెదనే కానీ ఇకపై సాధించను.నీమనసు నచ్చిన విధంగా చక్కగా సింగారించి నీ కోరిక మేరకు పరకాంత పొందుకు కల్పింతునే కానీ కలహించను.అన్నీ మరచి అందరి యెదుట నీచే ప్రణయ తాంబూల మందుకొందునే గానీ కోపగించుకొనను. ఓ వెంకటేశ! నీసతినైన ఈ భాగ్యం చాలు. ఆ ధర్మాన్ని నెరవేర్చెదనే కానీ నిన్నెపుడూ దెప్పిపొడవను"

## రాగం - రేవ గుప్తి

కడమ లెక్కడి విక కానవచ్చిన పనికి
జడిసి దోమటి విందు చవిపుట్టీనా ॥ పల్లవి ॥

మానిని మాటలే నీకు మదన రహస్యములు
నానగా నిన్న వెడుగ నాకు దగవా
తేనె గారే అధరపు తేనెలు నీ తల కెక్కె
వీనుల (లు) వూర cగతలు విన గూడీ నా ॥ కడమ ॥

యింతి కానుకలు నీకు యిచ్చిన సంచ కరువు
దొంతు లైన వవి మాకు తోయవసమా
చెంతల నెగరవేయ చేతులకు నీకు జిక్కె
యెంతవారు పిలిచినా నియ్యకొనేవా ॥ కడమ ॥

పొలితి కాగిలి నీకు భోగపు పెండ్లి చలికె
చెలులమ మా యెదుట సిగ్గు వడేవా
కలగంపలాయ cబొందు కడపలోపల నేడు
అలరి శ్రీ వేంకటేశ అడ్డమా దేవా ॥ కడమ ॥

కీర్తన:298, 1750 వరేకు
అన్న.శృం. సంకీ. సంపు : 27

"నీ చేతలకు అంతెక్కడిది? భయంతో ఆరగించే విందు రుచి కలిగిస్తుందా? అలుమేలుమంగ అధరపానం, ఆ మదన రహస్యాలు చెవికి పండుగ కాగా యితరం తలకెక్కుతుందా? అంతే కాక ఆమె సమర్పించే కానుకలు (ఇచ్చకాలు) నీకు సంచ కరువు కాగా వానిని మేమెలా తిరస్కరిస్తాం? ఆ కానుకలన్నీ నీ సొంతమైతే ఇక ఇతరులను కన్నెత్తి చూస్తావా? చివరకు ఆమె కౌగిలే అనుభవాల వేదికయింది నీకు. మా ప్రేమలన్నీ కలగూర గంపలయ్యాయి. ఇక నీ నటన చాలు' అని చెలులు నాయకుని ఆక్షేపిస్తున్నారు."

**విశేషాంశం : దోమటివిందు** : కేవలం పెళ్ళిభోజనం మాత్రమే కాక దంపతులిరువుర ఎప్పుడు బువ్వపు బంతిలో విడిగా గాని, కలిసిగాని కూర్చునే విందు.

- ఆరుద్ర. సమ.ఆం.సా.సం. 4 పుట.27

'తెనెగారే' అధరపు తేనెలు - ఇందులోని పునరుక్తి రుచిగాలేదు.

చెప్పరాని ముచ్చటల చిన్న దానవు
యిప్పుడిట్టె యిందరిలో నేమి నేర్చుకొంటివి ॥ పల్లవి ॥

తగుల నాడే యట్టి తరితీపు మాటలు
చిగురు బెదవి మీది చిరు సిగ్గులు
మొగము చూపులలోని ముప్పిరి గొనే నవ్వులు
ఇగురు బోడివి నీవు యెక్కడ నేర్చితివే ॥ చెప్ప ॥

పంతపు మాటలు తోడి పచ్చి పచ్చి చేతలు
దొంతులు వేరి చేయట్టి దొరతనాలు
మంతనాన రేచేటి మఱగుల సొలపులు
యెంత కెంత జవరాల వెట్టు నేర్చుకొంటివే ॥ చెప్ప ॥

తనివోని తమకపు తరితీపు జెనకులు
వినయపు టిచ్చగింపు వేడుకలు
ఘనుడు శ్రీ వేంకట కడపరాయని గూడి
యెన లేని సరసము లెందు నేర్చుకొంటివే ॥ చెప్ప ॥

కీర్తన 113. 1820 వరేకు
అన్న.శృం. సంకీ. సంపు : 28

" మాకు ప్రియాతి ప్రియమైన చిన్నదానవు. యిన్ని పనులు ఎలా నేర్చుకున్నావు?ఆ లేత పెదవి మీది చిరునవ్వులు, ముఖంలోని పారవశ్యపు నవ్వులు, మత్తెక్కించే మాటలు యింత లేత వయసులోనే ఎక్కడ నేర్చినావు? కాసేపు పచ్చిగా మాట్లాడుతావు. మరికాసేపు గుట్టుగా మంతనాలాడతావు. ఇంకాసేపు జాణవవుతావు. ఇవన్నీ ఎక్కడ నేర్చినావే అని తాను ఇష్టపడిన నాయకుని పొందుకై చేస్తున్న పనులను చూసి, శృంగారంలో అనుభవం లేని దానవు కదా దిట్టవైనావే' అని చెలికత్తెలు ప్రశ్నించుచున్నారు"

ఇటువంటి వినోదము లిద్దరికి దగునమ్మ
తటుకున జూడరమ్మ తరుణులాల ॥ పల్లవి ॥

యెదురు ఁగొండల మీద నెక్కుకొని లకిమమ్మ
పొదిగిన ఁదొంగి చూచి పొంచు కుండగా
గుది గొన వేదాద్రి గుహలోన గూచుండి
అదివొ చేతులు చా చీ నౌభళేశుడు ॥ ఇటు ॥

అందముగ భవనాశి యద్దరిని లకిమమ్మ
విందుగా జెలుల చే వీడె మంపగా
కుందణపు మేడలోన గూచుండి నవ్వు నవ్వి
అందుకొనీ వేడుకతో నౌభళేశుడు ॥ ఇటు ॥

కడప వాకిట నుండి గరిమతో లకిమమ్మ
తడయక మాటలాడి తమి రేచగా
తొడ మీద నిక్కించుక దోమటి పెండ్లి యాడి
అదరీ శ్రీ వేంకటాద్రి నౌభళేశుడు ॥ ఇటు ॥

కీర్తన : 190. 1942 వరేకు
అన్న.శృం. సంకీ. సంపు : 29

నాయికా నాయకుల శృంగారాన్ని చెలికత్తెలు వినోదంగా చెప్పుకుంటూ, అటువైపు కొండపై దాగుకొని లక్ష్మీదేవి తొంగి చూస్తూండగా, ఇటువైపు కొండలో తానూ దాగుకొని ఆమె కొరకై చేతులు చాచుతూ ఇద్దరూ దోబూచులాడుకొంటున్నారు. అలాగే మరోమారు భవనాశి ఆవలి తీరాన్నుండి లక్ష్మీదేవి కప్పుర విడెమంపగా ఆ భావాన్ని భావించి, అందంగా ఒక మందహాసం చేస్తూ, అమె మాటల చే తమిరేగ పెండ్లాడి తన తొడ మీద నుంచుకున్నాడు అహోబలేశుడై చూడండి. ఇటువంటి వినోదాలు వాళ్ళిద్దరికే తగునమ్మా" అంటున్నారు.

**విశేషాంశం** :ఈ కీర్తనలో చేంచు లక్ష్మీ వృత్తాంతం వర్ణితం.

**భవనాశి** : కడప నుండి అహోబిలం వెళ్ళేదారిలో కనపడుతుంది ఈ నది.

# పెద్ద తిరుమలాచార్యుల
# శృంగార సంకీర్తనలు

మనరాని మాయలు
కానీ యందుకేమి కలసీ గానీ ॥ పల్లవి ॥

చాలురా నీ సన్నలు నా
కాలు దాకీ గదియకు
కాల మందె యిన్ని గంటిమి నా
చేల విడువరా చెప్పీగాని ॥ మాన ॥

వద్దురా చల్లువలపూ యింత
ముద్దు లేల పల్లు మోచీ ని
అద్దొ కాలుదొక్కే వప్పటి వొక
కొద్ది నుండరా కూడీ గాని ॥ మాన ॥

చెల్లురానీ చేతలు నా
వొళ్లి చెమటంటీ నొరయకు
తొల్లి కడపలో దొరసితి నా
వుల్లపు శ్రీ వేంకటోత్తముడా ॥మాన॥

శ్రీ తాళ్ళపాక పెద్ద తిరుమలాచార్యుల
శృంగార సంకీర్తన 5. 1- వ రేకు
సంపుటం - 17.

## రాగం - ముఖారి

కాంతుని cదప్పక చూచి కన్ను లెల్లా యఱ్ఱనాయ
యెంతయినా మానదు కాక యిక నేమి సేతునే ॥ పల్లవి ॥

తా నిందా కా రానెందుకు దగ్గరి నేవాదు సేసి
వూని యంత దిట్టి నాను వోదు గోపము
ఆన వెట్టి రమణుని యంగము పచ్చి సేసినా
మానదు నా చల మిక మఱి యేమి సేతునే ॥ కాంతుని ॥

సారె బొంకి నందుకు సంగడి వారెల్లా జూడ
చేరి పాదాన జిమ్మినా చింత వాయదు
కూరిమి నాపతి నిట్టె కుచముల cగుమ్మినాను
తీరదు నా 'నెంజిలి' దీని కేమి సేతునే ॥ కాంతుని ॥

ఆకడ దా cబరాకైన యందుకు నెగడ వెట్టి
వాకిట దన్ను నా గినా వగపు వోదు
కై కొని శ్రీ వేంకటాద్రి కడపరాయడు గూడె
వాకున నాడక మానవదె నేమి సేతునే ॥ కాంతుని ॥

పెద్ద. తిరు. శృంగార సంకీర్తన 30
6 వ రేకు సం - 17.

'నెంజెరిలి' అని పాఠాంతరం.

## రాగం - దేసాళం

ఏలే తనకు నాకు నేటి మాటలే నన్ను
దేలించి యెద మాటాడే తెరవతోడ గాకా ॥ పల్లవి ॥

లేవే నే బిలిచితే లెక్క సేసీనా తాను
సావి వోయి వుమినాకీ? చవుతమా? యింక
వావాత దాను నేను వాదించితే నవ్వరా
వే వేలు నాయ బోయ వెనకకే పనులు ॥ ఏలే ॥

ఔనే తనకూ నాకూ నంత పొందా తిట్టినీ
మాని పండ్లు రాలితేను మానికిందనే
తానొకటీ నే నొకటీ తలపోతలా యింక
నానాటి మోహములెల్లా నాము వేసీ గాకా ॥ ఏలే ॥

వద్దే నాతో నింక వట్టి వట్టి సరసము
అద్దో ముంజేతి కంకణాన కద్దమా యింక
గద్దించి శ్రీ వేంకటాద్రి కడపరాయడు గూడె
పొద్దు వొద్దు వింతలును భోగము లే కాకా ॥ ఏలే ॥

పెద్ద. తిరు. శృం. కీర్తన. 44

సం - 17.

## రాగం - రామక్రియ

ఇన్నిటా దొరవు నీవు యిందరు నున్నారీడ
పన్ని నీ కతలు బట్ట బాయిట వేయింతునా ॥ పల్లవి ॥

నీ వేమి సేసి నాను నిన్ను మెచ్చ గల గాక
కావి కన్నులను నిన్ను cగసరగ గలనా
యీ వేళ నీవు బొంకితే యిది నిజ మందు గాక
భావించి నిన్ను cగల్ల పరచగ గలనా ॥ ఇన్నిటా ॥

వొద్ద నీవు గూచుండితే వోరుచు కో గల గాక
అద్దలించి నిన్ను వెంగ మాడ గలనా
పొద్దువోయి వచ్చినాను పొదిగి చేకొందు గాక
వద్దు వద్దనుచు నీతో వాదించ గలనా ॥ ఇన్నిటా ॥

కొంగు వట్టి తీసినాను కూరిమి జేకొందు గాక
చెంగి చెంగి పానుపు పై సిగ్గు వడ గలనా
రంగుగా శ్రీ వేంకటేశ రతుల cగడపలోన
అంగవించితివి ముద మణచు కో గలనా ॥ ఇన్నిటా ॥

పెద్ద. తిరు శృం. కీ.-67
సం : 17.

## రాగం - ఆహిరి

జరపుల నే పొద్దు వోయ చాలదా యింక
సరుస cగడపరాయ చాలదా యింకా ॥ పల్లవి ॥

కేరి కేరి చెలి నీవు కిల కిల నవ్వించ గ
సారెకు cజెమట జారె చాలదాయింక
గారవించి యా కె చేత cగతలు చెప్పించుకో గా
సారపు పెదవు లెండె చాలదా యింకా ॥ జరపుల ॥

సాజపు పిచ్చి మాటలు సతి తోడ నాడ గాను
జాజుకొన, బులకించె చాలదా యింకా
తేజమున బానుపు పై తెగి సరసమాడ గా
జాజుల కొప్పెల్లా వీడె చాలదా యింకా ॥ జరపుల ॥

నిరతి cజన్నులపై కిన్నెర వాయింపించ గాను
సరి నిట్టూర్పులు రేగె చాలదా యింకా
పరవశమై కూడగా భామను శ్రీ వేంకటేశ
సరుగ cబంతము చెల్లె చాలదా యింక ॥ జరపుల ॥

49 వ రేకు. సంపు. 17
పెద్ద. తిరు. శృం. కీ. -294

## రాగం - మాళవి గౌళ

ఏరా యిప్పుడు నా యెదుట cగడపరాయా
నారీ నేను నిన్నెఱు గుదు నను నీ వెఱుగుదువు ॥ పల్లవి ॥

పలుకుల బదరకురా కడు cబగటు చెలియ నేను
చెలగి యే పనులు మనసున గలిగిన జేసి చూపుదువు గాని ॥ ఏరా ॥

తనిసితి నీ కతలా మఱి తగవు చెప్పనేలా
వెనకటి వలెనే కద నీ బాసలు వింటి గంటి నలనాడే ॥ ఏరా ॥

నగవుల బని లేదు యింక నాకు నీకు బోదు
వెగటు వాయనను cగడప రాయ శ్రీ వేంకటగిరి పై గూడితివి ॥ ఏరా ॥

49 వ రేకు.
పెద్ద. తిరు. శృం. కీ. -295
సంపు - 17

## రాగం -రామక్రియ

కాంత(ల) గలనాడు యే కాంతముల మాట శ్రీ
కాంతు డవు నీవు యిందు కొఱకు నా కాక లేల కడపరాయ ॥ పల్లవి ॥

మానవతి నీవు చను మానమన బెంచితి నేడు
పూని నే మెంత పిలిచిన రావను మాన మేల కడపరాయ ॥ కాంతల ॥

మారు డంతలోనే నీ కుమారు డయ్యుండి
మారుకొనె జూడు సారె సారె నెడమాట లేల కడపరాయ ॥ కాంతల ॥

ఆడ జెలి జూచి మారాడ లేక నీవు
కూడితివి శ్రీ వేంకటగిరిపై గోరిక మీఱ ఁగడపరాయ ॥ కాంతల ॥

49 వ రేకు.

పెద్ద. తిరు. శృం. కీ. -296

సంపు - 17

## రాగం -రామ క్రియ

ఏమి నీకింత బలువు యెవ్వ రిచ్చిరి
మా మీఁది చలములు మాను మన్నా మానవు || పల్లవి ||

వాడు మోము వంచి నీతో వలపు చెప్పితినో
కూడు మని బత్తి నీకు గొట్టాన బెట్టితినో
యేడనుండో వచ్చి నీవు యిచ్చకము లెల్ల నాడి
వోడక వేడు కొనేవు వోపనన్నా మానవు || ఏమి ||

వట్టి చనవు సేసుక వద్దికి వచ్చితి నో
రట్టు తోడ రమ్మని యారడి బెట్టేనో
గుట్టుతో నుండక నన్ను కొంగు వట్టి తీసి నీవే
తట్టు వడ బెనగేవు తగ దన్నా మానవు || ఏమి ||

కన్ను లార్చి నీ మీద కాకలు చల్లితినో
తిన్నని మాటల తరితీపులు సేసితినో
కన్నచో శ్రీ వేంకటాద్రి కడప రాయడవై
సన్నల గూడితి వింకా cజాలు నన్నా మానవు. || ఏమి ||

పెద్ద. తిరు.శృం.కీ -386.
84 వ రేకు.సం17.

# చిన్న తిరుమలాచార్యుల
# శృంగార సంకీర్తనలు

## రాగం - శంకరాభరణం

చాలు cజాలు నే నెరంగనా నాడు వాడె
అలరి నీ సుద్దు లెల్ల నన్నీ గంటిని || పల్లవి ||

సారె సారె నన్ను నేల పిలిచేవు
యేరా నీ వలపు నే నెరగని దా
వూరకె యింకా నేలరా మాటలనె
దూరేవు నీ సుద్దు లెల్ల తొల్లె కంటిమి || చాలు ||

సన్నలు సేసే వేమి రా యెరగనా
చిన్ననాడె నీ చేత లెల్లాను
చన్నులు ముట్టే వేమిరా నాలికా డ
వున్నతి నీ సుద్దు లెల్లా నిన్న నె కంటి మి || చాలు ||

దగ్గకి చేయి వట్టేవురా యెరగానా
నిగ్గుల నీ చల మెల్లా నే నెర గనా
అగ్గమై శ్రీ వెంకటనాథ కడపలో
దగ్గరి నన్ను గూడగా తలపెల్లా cగంటిమి || చాలు ||

చిన్న తిరు. శృం. కీ. 7
రేకు. 2 : సం. 10

## రాగం - ఆహిరి

అయ్యో దయ వలదా ఆట దానికి
చయ్యాట మాడి నాను సంగతి గా వలదా ॥ పల్లవి॥

జీరల నీ మేను చూచి సిగ్గయ్యా నాకై తె
ఆరడి నీ కెట్లిత వాయనో కాని
కూరిమితో నాపెకు నీ కుందణము వంటి మేను
యీ రీతి జేయగ జేతు లెట్టాడెనో ॥ అయ్యో ॥

గంటైన నీ మోవి చూచి కనికి (క) రమయ్యాని
కంటకము నీ కెట్లా గాదో గాని
గొంటరి యాపె దానె చిగురు వంటి నీమోవి
అంటి యింత సేసె నెంత అగ్గలికో కాని ॥ అయ్యో ॥

కురులు నలగిన నీ కొప్పు చూచి వెరగయ్యా
శిరుసు నీ కెట్టోరిచెనో కాని
గరిమ గూడితి శ్రీ వెంకటనాథ నను నిటె
నిరతి ంగడప రాయ నిను మించ గలనా ॥ అయ్యో ॥

చిన్న.తిరు. శృం.కీ.86
రేకు 15 సం.10

# ఆరవ అధ్యాయం

# కడప రాయని కీర్తనల భాషా సౌరభం

జన జీవనఝురి నుండి వెలకట్టలేని భాషా విశేషాలను వెలికితీసి ఆయాకాలపు కవులు తమ రచనల్లో నిక్షిప్తం చేసినట్లుగా అన్నమయ్య కూడా తన కీర్తనలలో అనాటి భాషా విశేషాలెన్నింటినో పొందు పరచి ఆంధ్ర భాషా సరస్వతిని మురిపించి వాని ద్వారా కవితామాలికలల్లి ఆస్వామినర్చించి పదకవితా పితామహుడైనాడు. ఆ సౌరభాన్ని అఘ్రాణించండి.

## 6.1 సామెతలు:జాతీయాలు :

సామెతలు, జాతీయాలు భాషా స్రవంతికి యిరు దరులు. క్రీ.శ. 11 వ శతాబ్ది నుండి ఎందరెందరో మహామహులు ఆజీవ స్రంతిని కాపాడుతూనే వచ్చారు. అట్టి వారిలో మన తాళ్ళపాక అన్నమయ్య కూడా ఒకరు. తాను రచించిన కీర్తనలన్నింటిలోనూ ఆనాటి సామెతలు, జాతీయాలు, పలుకుబడులను, ఎన్నెంటినో పొందు పరిచిన కారణంచే ఈనాటికీ అవి వెల లేని మాణిక్యాలైనాయి. అట్టి వానిలో కొన్ని కడపరాయని కీర్తనలలో కూడా కనపడుతున్నాయి.

### అన్నమయ్య కడపరాయని కీర్తనలలో ఉపయోగించిన సామెతలు - జాతీయాలు

1. ఎండలోన బెట్టి నీడకు తియ్యు :

కంగి కూడె శ్రీ వేంకట ఘనుడు కడపలోన
నింగు నెండ లోన బెట్టి నీడకు దియ్య నేలే -14 . 225

2. చక్కెర యేదుగా నైతే చవి మొగచాటు కాదా :

మిక్కిలి నీవు మెచ్చగా మేనికి వెంగమై తోచీ
దిక్కుల వారు నవ్వేరంతే శాలయ్యా
చక్కెర యేదుగా నైతే చవిమొగ చాటు గాదా
వొక్క మారే యింత గద్దా వూరకుండవయ్యా -7 .108

3. <u>చిగురు మోవి మీద చిల్లులుండు :</u>

తగవరి తన మెల్లా  తన దున్నదంటిగాక
యెగసక్కేలకు మరి యేమంటినే
చిగురు మోవి మీద చిల్లులున్న వంటి గాక
వెగటుగా నేనేమి వెంగములాడితినే -13.357

4. <u>తరగని ధాన్యం :</u>

తలపులోని రతులు తరగని ధాన్యమాయ
యెల జవ్వనుల ముదమేమి చెప్పేదయ్యా - 13.68

5. <u>నూనె గొలచే కుంచెము నును పెక్కు :</u>

పూని సారె పొగడగా పొందులకు వేగయ్యా
తేనె గారీ తీపుల నంతే శాలయ్యా
నూనె గొలచే కుంచెము నును పెక్కు మీద మీద
ఆనకపై దిగు వారీ నాయ నాయనయ్యా -7.108

6. <u>నిక్కి యెండ తాకనేల నీడకు బోనేల :</u>

నిక్కి యెండ తాకనేల నీడకు బొనేల నాకు
చక్కని నీ కెమ్మోవి చవిగొంటే చాలును -19.493

7. <u>నిప్పులను బొరలించి నీరు చల్లు:</u>

దప్పికి బన్నీరంపె (దమితో నీకు
న్పిలను బొరలించి నీరు చల్లనేటికే -14.225

8. <u>పోకకు పుట్టెడు :</u>

అమ్మరో పోకకు పుట్టెడాయను సిగ్గులు నేడు
యెమ్మెల సతుల భాగ్యాలేమి చెప్పేదయ్యా - 13.68

9. <u>మాని పండ్లు రాలు :</u>

ఔనే తనకూ నాకూ నంత పొందా తిట్టీనీ
మాని పండ్లు రాలితేను మానికిందనే -17.44

10. <u>ముక్కున బెట్టిన వేలు :</u>

ముక్కున బెట్టిన వేల ముద మంది మెచ్చితివి
చక్క నాయ బనులెల్ల జాణ తనాలేటికే -26.101

11. <u>ముంజేతి కంకణాన కద్దము :</u>

వద్దే నాతో నింక వట్టి వట్టి సరసము
అద్దో ముంజేతి కంకణాన కద్దమా యింక -17.44

12. <u>వేడుకకు వెలలేదు:</u>

వీడె మందు కోవయ్య వింత వారమా
వేడుకకు వెల లేదు వెరపేల నీకు -7.532

## 6.2 : పలుకుబడులు - పదప్రయోగాలు

<u>అ</u>

1. అంకెల నవ్వు :
అప్పటిప్పటికి నీతో నంకెలకు నవ్వు నవ్వి, కొప్పు దువ్వేగానికడు ందగొసర నోప.
26.264

2. అంకెలకు రాక :
అందుకు నీ వెఱగక అంకెలకు రాకుండితే, విందులు చెప్పెపిలిచి వినవయ్యా.
9.161

3. అంగడి వలపు :
సింగారించుక చన్నుల జిగి నీ మొకము సేసి అంగడి వలపు చల్లెనదివో నీకు.
7.530

4. అంగవించు :
రంగుగా శ్రీ వేంకటేశ రతుల ందగడపలోన, అంగ వించితి ముదమణచుకో
గలనా. 17.67

5. అచ్చుగ :
వచ్చె వచ్చె నంత నింత వాసుదేవుని తేరు, అచ్చుగ దేవకామిను లాడి పాడగా.
3.93

6. అధరపు తేనెలు:
తేనెగారెె అధరపు తేనెలు నీ తలకెక్కు ,వీనుల (లు) వూర cగతలు విన గూడీనా.
27.298

7. అరమరచి :
పరి పరి విధముల బలుకులు గులుకగ, అర మరచి చొక్కినదది గుఱుతు
19.334

8. ఆకె :
యేక తాన నేనిన్ను యేమన్నా నమరు గాక, ఆకెముందర నేనంటే నందమయ్యీనా
16.319.

9. ఆయము :
నీ యంత సన్నెరగక నిండుకొని వుండి తేను, ఆయములుగోరనొత్తీ నదె కదవయ్యా
9.161

## ఇ

10. ఇక్కువలు :
గక్కున కాగిలించగా గయ్యాళించకువే, ఇక్కువ లంటగ గోప మిక నేటికే.
25.476

11. వారి వారి సహజాలు వన్నె కెక్కివుండు గాని, యీరసాన దలచితే యిక్కువలై తోచవు.
24.396

12. ఇమ్ము : ఇ (యి)మ్ముల నీ మహిమిదె యితరము లేలా.
4.209

## ఉ

13. ఉంకువ :
వుంగర మంపె గదవే వువిద తారాకున్న, వుంగరమా అదినాకు వుంకువ గాక.
14.225

14. ఉంకువ లిచ్చు:
వొల్లనే చేతులు చాచి వుడివోని వలపులు, చల్లి వుంకువలిచ్చేవు చతురుడవు.
8.148

15. ఉడివోవు :
వొల్లనే చేతులు చాచి వుడివోని వలపులు, చల్లి వుంకువలిచ్చేవు చతురుడవు.
8.148

16. ఉదుటున :
వున్నతి నాపె చన్నుల నుదుటున నిన్నొత్తితే, పన్నిన రతుల గూడి పంత మిచ్చేవు
16.459

## ఎ

17. ఎగసక్కెము :
తగవరి తనమెల్లా తన దున్నదంటి గాక, యెగసక్కేలకు మరి యేమంటినే
13.357

18. ఎన్నిక :
యెన్నికై కడపలోన నిట్టె నన్ను గూడితివి, విన్నపము నీకు జేసీ వింటివటయ్యా
9.161

## ఒ

19. ఒడికము :
వొడికాన విడె మిచ్చి వున్నతి జేతులు చాచి, కడపలోననె వుండి కాంతయదె.
9.248

## క

20. కందువ నవ్వులు :
కందువ నవ్వులు నవ్వి కడు బచ్చడము గప్పి, ఇందరిలో గారవించి ఇచ్చలాడవయ్యా.
23.539

21. కందువలు :
ముందరనె నిలుచుండి ముసిముసి నవ్వు నవ్వి, కందువలు నీకు జూపీ కలికి యదే
9.161

22. కందువ మాటలు :

కందువ మాటలనే కంకణాలు గట్టి కట్టి, సందడి బెండ్లాడేవు చతురుడవు.

8.148

23. కద్దు :

దిద్దరాని వాడవా దీనికి వచ్చినదేది,కద్దు నీ వొళ్ళ నిజము కాదు నీకు వెరపు.

7.532

24. కన్నుల మొక్కు:

కన్నుల మొక్కే నోయి కడపరాయ - నా, కన్నె చన్ను లేలంటేవు కడపరాయ

13.302

25. కన్నెచన్నులు :

కన్నుల మొక్కే నోయి కడపరాయ నా ,కన్నె చన్ను లేలంటేవు కడపరాయ

13.302

26. కప్పు మొయిలు :

కప్పు మివె కుచములు కడపరాయా - వో , కప్పు మొయిలు మేని చాయ కడపరాయ . 13.458.

27. కమ్మరించు :

చిమ్ముచు నీ కాగిటిలో చేతలెంత చేసినాను, కమ్మరించి నాతోను నీగుట్టు చెప్పేవా 27.298

28. కలగంపలు :

కలగంపలాయ బొందు కడప లోపల నేడు, అలరి శ్రీ వేంకటేశ అడ్డమాడేవా.

27.298

29. కళదాకు :

కాగిలించుకొనీ గానీ కళదాకు టెలుగదు, ఆగి తనివి దీరక అయ్యో చెలి.

19.577

30. కాకుసేయు :

కన్న విన్న వారెల్లా కాకుసేయరా, వున్నతుడ వైన నీకీ వొచ్చెము లేలయ్యా

3.90

31. కాఁతాళించు :

కపట మించుక లేదు కాఁతాళమే వుండీగాని, వుపమల నన్నేల వొరసేవయ్యా

21.21

32. గారవించి పిలువగా కాఁతాళించకువే, పేరుకోని పొడగదే పెర రేచీ నతడు.

25.476

33. జవ్వనులు కాఁతాళించిసణుగులు రాలుతురు, రవ్వలుగానలుగడు రమణుడెందు.

24.396

34. కాయకపు నీ సరిత :

ఆయములు సోక మాటలాడి యంత కొసరిన, చాయ కాడవె కాక సమ్మతించేవా

కాయకపునీ సరిత గట్టిగా నేనెరుగుదు, పాయపు నా వేడుకలు పై కొలిపీగాని.

11.45

35. కాయపువాడు :

కాయపువాడవై కైకొంటివి నన్ను నిట్టే, నీ యందు ఁగడమేది నీకేల వెరపు.

7.532

36. కావి కన్నులు :

నీ వేమి సేసినాను నిన్ను మెచ్చగల గాక, కావికన్నులను నిన్ను ఁగసరగలనా

17.67

37. క్రియగూడు :

ప్రియము చెప్పేదే మేలు బిగియ నేటికి, క్రియ గూడు మామాటల కృప సేయవయ్యా .

23.539

38. నియతాన మొక్కగాను నిట్లింత యేటికే, క్రియ గూడ నియ్యకోవె కేలు చాచీ నతడు.

25.476

39. కొటారు :

కొమ్మల చేత నెల్లాను కొలువు సేయించుకుంటా, కమ్మివలపు కొటారుగా బెట్టేవు.

13.68

40. కొదలు :

పెదవుల గొంటెగుచు బీరము లాడుచు, కొదలు దిట్ల నే కొసరుచును

21.139

41. కొప్పువీడు :

కోరి మాటలాడీ గాని కొప్పు వీడుటె ఉగదు, ఆరయవిభుని తోడ నయ్యో చెలి.

19.577

42. కైటాటాలు :

కాలమందె నీ వారము కడపరాయ - మాలో, కైలాటాలు వెట్టకు మీ కడపరాయ

23.326.

## గ

43. గరగర :

గరగరని వాడవు కడపరాయ - నాకు, గరగి వలవ వోయి కడపరాయా.

13.458

44. గరిడి :

కరగించకు మనసు కడపరాయ -నాకు గరిడీ నీ కాగిలి కడపరాయ

18.403

45. గరిమ :

కరుణించి నన్నేలితి కడపరాయ - నీ, గరిమ లెల్లా గంటి కడపరాయ

13.302

46. గరిడిసాము :

గరిడిసాము రతుల కడపరాయ- నీకు, యిరవు శ్రీ వెంకటాద్రి యిట్టే కడపరాయ

-13.302.

47. గయ్యాళించు :

గక్కున కాగిలించగా గయ్యాళించకువే, ఇక్కువ లంటగ గోప మిక నేటికే.

25.476

48. గాదెబోయు :

కాదనకు నా మాట కడపరాయ - నీకు, గాదె బోసే వలపులు కడపరాయ

13.458

49. గాలపు చూపులు :

కాలు దాకించకు మంత కడపరాయ, గాలపు చూపులు మావి కడపరాయ

23.326

50. గుదిగొను :

గుదిగొన వేదాద్రి గుహలోన గూచుండి, అదివో చేతులు చాచీ నౌభళేశుడు.

26.190

ఘ

51. ఘటన :

తటుకున నన్ను గూడేదయ నీకు తేకుండితే, ఘటన నెదురుకొని కాగిలింతువా

11.563

చ

52. చలివాయు :

కలయు నాగుబ్బల పై గంధము పూయగాను, చలివాసి తామేల జాణతనా లాడేరు. 25.335.

53. చిదుముడి :

చిదుముడి నీ వంతలో చేవట్టగా లోనాయ, కదు ముద్దరాలైన ఘనురాలు సుమ్మీ

9.248

54. చిదుముడి పడకువె శ్రీ వెంకటపతి, కడపరాయడయి కయికొనెను. 21.139

55. చీటికి మాటికి :

చీటికి మాటికి మై చెమరించెనంటి గాక, యేటికి నలసే వనియే మంటినే.

13.357

56. చేగదేరు :

కాగిట నించిన వాడు కదు బుసకొట్ట నేల, చేగదేరే గుట్టుతోడ cజెలగు గాక.

19.252

57. చేవదీరు :

చేవదేర నిన్నునదె చిలుకచే బిలిపించి,వోవరిలో బానుపై నుండి మగువ నీవంతలో లోని కేగి నెమ్మి గూడగా లోనాయ 9.248

58. వేవేలు తమకముల వీగుదోదులాడితేను, చేవదేర నెంతేసి సెలవి నవ్వేవు.

19.153.

59. చొక్కు :

చొక్కుల బెట్టుచు మాతో చుట్టరికము నెరప, వెక్కసాన నేడు నీకు వింత వారమా.

9.204

60. చొక్కుచు సోలుచు :
గక్కన నీవు నన్ను కాగిలించు కొన గాను, చొక్కుచు సోలుచు వచ్చి చుట్టాలయ్యేరు.
25.335

## జ.

61. జట్టిగొను :
జట్టిగొన్న మానిసులు సమరతి మీరుదురు, గుట్టు బయట వేయదు గుణవంతుడు.
24.396

62. జమళి :
అమరె శ్రీ వెంకటేశ అన్నియు cగడపలోన, జమళి బాసలియ్యు మెచ్చని వారమా.
9.204

## త

63. తగ్గుముగ్గ :
దగ్గరి రా నేనోప తప్పించు కొన నోప, తగ్గు ముగ్గ లేని పాటితగు లే చాలు
26.55

64. తట్టువడు :
గుట్టుతో నుండక నన్ను కొంగు వట్టి తీసి నీవే, తట్టు వడ బెనగేవు తగదన్నా మానవు.
17.386

65. తడవి :
నడుక కెట్టు నీటిలోననె యీదు లాడేని, తడవి పట్టెద మనిన దాగి పోయీని.

66. తత్తరించు :
వాలుక రెప్పలు నీపై వంచి నేనెంత లోచినా, తాలిమె చూపుదుగాక తత్తరించేవా
11.45

67. తమిరేచు :
కడపవాకిట నుండి గరిమతోల కిమమ్మ, తడయక మాటలాడి తమిరేచగా
తొడమీద నిక్కించుక దోమటి పెండ్లియాడి, అదరీ శ్రీ వెంకటాద్రి నౌభళేశుడు.
29.190

68. తనివోవు :
తనివోని తమకపు తరితీపు జెనకులు, వినయపు టిచ్చగింపు వేడుకలు.
28.113

69. తనియు :
తనిసితి నీ కతలా మఱి తగవు చెప్పనేలా, వెనుకటి వలెనే కద నీ బాసలు వింటి గంటి.
17.95

70. తరితీపు :
కన్నులార్చి నీ మీద కాకలు చల్లితినో, తిన్నని మాటల తరితీపులు సేసితినో
17.386

71. గుట్టు తోడ ౘరితీపు గుణమేరు పరచితే, వొట్టుకొనిచింతలేల వొడిగట్టు కొనేవు
19.153

72. తరితీపు :
తగుల నాడే యట్టి తరితీపు మాటలు, చిగురు పెదవి మీది చిరు సిగ్గులు.
28.113

73. తనివోని తమకపు తరితీపు జెనకులు, వినయపు టిచ్చగింపు వేడుకలు
28.113

74. తానకము :
ఔను కడపరాయడవై శ్రీ వెంకటేశుడ, తానకమై దూరితివి దండ నుండయ్యా
23.539

75. తారుకాణించు :
చెందిన వాసికతై సేసినదెల్లా జేతే, యెందాకా దారుకాణించే వేమయ్యా.
23.539

76. తీదీపులాడు :
తిట్టులాడి నీవు వారు ౘదీదీపు లాడగాను, నట్టనడుమ నేవచ్చి నవ్వుటే చాలును.
19.493

77. తీపులు :
కోపములెల్లా బాసె కొనగోరే నాటే గానీ, తీపులు నీ వేటికి సాంధించేవయ్యా.
21.21.

78. తెప్పల చెమట :
కప్పురము లంట నేల కాకల బొరలనేల, తెప్పల చెమట నీట ౘదేలుటే చాలు
26.55

## ద

79. దండి మొగ మాటము:
కొండవంటి చెలినిన్ను కొంగువట్టి తీసితేను, దండి మొగమాటమున దగిలితివి.
7.532

80. దిండుపడు :
ఇందరునున్నారు మీతో నేమంటినే, దిందు పడి తానేల తిట్టు దిట్టీని.
13.357

81. దొంతి :
యెంతకెంత వీనిసుద్దు లేలదాచేరే,దొంతిగా నాపెను వెంట దోడి తెచ్చేనా
11.501

82. దొంతి నున్న వలపులు దొమటి దొడికితేను, చింతతో నిపుడేల శిరసువంచేవు.
19.153

83. యింతికానుకలు నీకు యిచ్చిన సంచకరువు, దొంతు లైనవి మాకు తోయవశమా.
27.298

84. పంతపు మాటలతోడి పచ్చిపచ్చి చేతలు, దొంతులు వేరి చేయట్టి దొరతనాలు.
28.113

85. దొంతివలపు :
పంతాన నీవు మెచ్చ వుపరి సురతము సేసి, దొంతి వలపు చల్లె దొరసియాపె.
7.530

86. దప్పిపోయు :
ఏమి దప్పి పోయ నీకు నింత లోనను, కామిని మానాపతి కరుణించవయ్యా
16.157

87. దప్పిపోయు:
దప్ప మోవితో తా నను తిట్టగ, నప్పుడు నవ్విన దదిగుఅతు
19.334.

88. దారణలెక్కు :
కంటిమి నీ సుద్దు లెల్ల ౘగడపరాయ,యింటింట దారణ లెక్క నేమి చెప్పేదయ్యా
13.68

89. దిచ్చరీడు:
దిచ్చకీ డై యిట్లు ౘదిరు వెంకటేశ్వరుండు, నిచ్చ నిచ్చలును గడు బెచ్చు పెరిగీనీ
6.62

90. దిట్టతనము :
అట్టె నీవు విడెౝమిచ్చి ఆసలు చూపగాను దిట్ట తనమున నదె తిట్టేరు నిన్ను.
25.335

91. దువాళి వలపు :
భవంతి మేడలో నిన్ను cబారి తెంచి కాగలించి, దువాళి వలపు చల్లె తొయ్యలి నీకు.

7.530

92. దోమటి :
దొంతి నున్న వలపులు దోమటి దొడికితేను, చింత తోడ నిపుడేల శిరసు వంచేవు

19.153

93. దోమటి విందు :
కదమ లెక్కడి వికా కానవచ్చిన పనికి, జడిసి దోమటి విందు చవి పుట్టీనా.

27.298

న

94. నెంజిలి :
కూరిమి నా పతి నిట్టె కుచముల cగుమ్మి నాను, తీరదు నా నెంజలి దీని కేమిసేతునే. 17.30

95. నలిరేగు :
పువ్వులగొని వేతురు బుజముల నొరతురు, నవ్వుతానే వుండుగానినలిరేగి తిట్టదు.

24.396

96. నాన :
మానిని మాటలే నీకు మదన రహస్యములు, నాన గా నిన్న వెడుగు నాకు దగవా. 11.45

97. నాము:
నగవు లేదుగా గానాము గడువేసీని, తెగరాని చోట్లు అంతేశాలయ్యీ

7.108

98. నారుకొను :
నేరుపరి వై తేను నెలత నీ వాతనికి, నారు కొన్న ప్రియముతో నయములే చూపవే.

16.21

99. నిచ్చునిచ్చు :
నిచ్చు నిచ్చు నీ మీద నేరములు యెంచి యెంచి పచ్చి సేసె నేనెంత పాపజాతిని.

14.257

100. నిలుపు చెమట :
నిలుపు జెమట తోడ నీతితో నేకత మాడీ, చెలియరో వీని జాడ చెప్పనెట్టు వచ్చునే.
19.252

101. నివాళివలపు :
కువాడాన చెప్పరాని గురుతు కన్నుల జెప్పి, నివాళి వలపు చల్లె నీ మీద నాకె.
7.530

102. నెగడవెట్టు :
ఆ కడ cదా బరాకైన యందుకు నెగడ వెట్టి, వాకిట దన్ను నాcగినా వగపుపోదు
17.30

103. నెట్టన :
పట్టి నీవే పెనగ బలిమి దప్పించుకొనే, నెట్టన నే నెటువంటి నిష్ఠూరినో?
14.257

104. నెప్పు :
తప్పక చూచిన వాడు తలవూచి మెచ్చనేల, నెప్పున కైవశమై మన్నించు గాక
19.252

105. యెప్పుడు చూచినా నీకు యెవవతెనైనా దెచ్చి,నెప్పున మెప్పించే గాని నీరపమెంచనోప.
26.264

106. నెరబడి :
సిరితో వీధుల నేగే చెలువరాయ – నీ, నెరబడి వారము చెలువరాయ
22.108

107. నెరుసు :
నేను సేసే చేతలలో నెరుసున్నదా, వీనుల విను మంటేను వేసరేవు గాక
8.80

<u>ప</u>

108. పంతపు మోనము:
పంతపు మోనములిక బనికిరావె, సంతసమే చేసెగాక జగడించేనా
11.501

109. పగటు :
మగువ యెవ్వతె చేనోమర్మాలు తొరలి వచ్చి, పగటులనూరకే భ్రమసేవు గాక.
8.80

110. పగటున నిందుకుగా పట్టి పెనగబోతే, చిగురు పాదాలు దాకి సిగ్గానో మనసు
14.449

111. పలుకుల బదరకు రా కడు బగటు చెలియనేను, చెలగియే పనులు మనసున గలిగిన చేసి చూపుదువుగాని .
17.295

112. పగటులు చూపనీతో పంతమే నెరపే గానీ, మొగము చూతువుగాని ముందట నుండవయ్యా.
21.21.

113. పచ్చిసేయు :
నిచ్చ నిచ్చ నీమీద నేరములు యెంచి యెంచి, పచ్చిసేసె నేనెంత పాపపుజాతిని.
14.257

114. కూడితి శ్రీ వెంకటేశుగూరిమి ంగడపలోన, పాడిబంతా లెల్లా జెల్లెపచ్చిసేయనేటికే.
26.101

115. పాడిపంతాలు :
కూడితి శ్రీ వెంకటేశు ంగూరిమి ంగడపలోన, పాడి బంతా లెల్లా జెల్లె పచ్చిసేయనేటికే.
26.101

116. పాలుమాలు : పాలుమాలిన నాయాస పాయనీదు గాని.
11.45

117. పురిగొను :
గరిమ శ్రీ వెంకటాద్రి కడప రాయడ- నన్ను, పురిగొన గూడితివి పోపో నీవు
11.291

118. పెరరేచు :
గారవించి పిలువగా కాంతాళించకు వే, పేరుకొని పాడగదే పెరరే చీనతడు.
25.476

119. పొట్టంబొరుగు :
గుట్టున నీవు నాకు కొప్పుదువ్వి ముడువగా, పొట్టంబొరుగున నుండి పొగడ వచ్చేరు.
25.335

120. పొడవులు చూపు : కడనున్న యాడు వారి కాలుదొక్కవచ్చేవు పొడవులు, చూపక పోపోనీవు.

11.291

121. పొదరులాడు : పొదిగి మమ్మురేచక పోపోనీవు,పొదరు లాడక నీవుపోపో నీవు.

11.291

122. పోలించు : పోలించి లోకాలకెల్ల పొడవైన దేవుడవు, బాలుడవై రేపల్లెలో పొరాడనేలయ్య 3.90

## బ

123. బంతివలపు : యింతలో శ్రీ వెంటాద్రి నెనసితి విటు నన్ను, బంతి వలపులు చల్లె పయిపయి నీకు

7.530

124. బడి : బడినే శ్రీ వెంకట గిరిపై బంతమిచ్చేనిక నేమనను, కడపరాయడు నను నేలెను కడమ నెంచనేలా నాకు.

22.123.

125. బాతిపడు :
తొలుత నిన్ను తిట్టే దోసకారిని, పలు మారు మాకేల బాతిపడేవయ్యా

14.257

126. బీరము లాడు :
పెదవుల గొణగుచు బీరము లాడుచు,కొదలు దిట్టనే కొసరుచును

21.139

127. బొమ్మలమేలు :
పొద్దు వోని ఆపె నీకై బొమ్మల మేలు చల్లితే .గద్దించ జాలక నీవు గై కొంటివి

7.532

## మ

128. మందెమేళము :

మిన్నకాతనికి మందె మేళముల మీరకువే, మన్ననసతుల మీదమచ్చరము మానవే.

16.21

129. మారుకొను : మారుడంతలోనె నీ కుమారుడయ్యుండి,
మారు కొనే జూడు సారె సారె నడమాట లేల కడపరాయ

17.296

130. ముప్పిరి :

ముప్పిరి నాకిక నేటి మొకమాటమే, తప్పని బొంకని వాడు తానెందువోయీనే

11.501

131. మూపులు మూడు అగు : యెవ్వరైనా నాపెను పేరుకొంటె జాలు

అవ్వల మూపుల మూడు అవుదువు నీవు.

11.417

132. మేర : చేరి కాగిలించగానే సిగ్గు తోడ దలవంచి, మేరతో నీ యిచ్చలో నే మెలగీ చెలి

16.157.

133. మొక్కలపు కళలు :

మొక్కలపు కళలెల్ల మోము నిండె నంటిగాక, యెక్కడా లేని నేరాలేమంటినే

13.357

134. మొనగోరు మోపు :
గక్కననీ వంత లోను గద్దె పైకి దీసుకుంటె, మొక్కీ జేతుల నీకు మొనగోరు మోవను.

16.459

135. మెచు : వద్దురా చల్లు వలపూయింత, ముద్దు లేల పల్లు మోచీనీ

17.5

## య

136. యెంగిలి వలపు :

ముంగిట నీకు పారము మోవి తేనెలిటు చూపి, యెంగిలి వలపు చెల్లె నిదివో ఆకె.

7.530

137. యెరపరికము :

సరస మాడేటి వేళ చనవులు చెల్లుగాక, యెరపరికపు నీతో దగునా

16.319

138. యేతులు :

గాటపు శ్రీ వెంకటేశ కడపలో ఉన్న గూడి, యేటవెట్టే వంటిగాక యేతులే మాడితినే

13.357

## ర

139. రంతులు : యెంత దడ వాపె ఈయెదుట నుండి తేజాలు, రంతుల గిందు మీదు నరయవు నీవూ.

11.417

140. రవ్వ : ఎవ్వరితో గొడవేల యింకా నీవు, రవ్వగా నీయింటికి రమ్మనే నీవూ.

11.417

141. రవ్వసేయు : యెవ్వతెజూచేవో యంటా నెంతైనా నిన్ను నమ్మక,
రవ్వ సేసె నేనెంత రాపు దాననో.

14.257

142. రవ్వసేసెను రాపగు వలపులు, తవ్వకి cత జోలి దక్కి తినేను.

26.58.

143. రాపగువలపులు : రవ్వసేసెను రాపగు వలపులు, తవ్వకి cత జోలి దక్కితి నేను.

26.58

144. రాపు : ఎవ్వరితోనైనా జేయుమీ మాయలు, రవ్వల బెట్టగ నేము రాపు వారమా.

9.204

145. రేచు : ఏమీ ననకున్న వారి నేల రేచేవు, నేమాన వంచిన తలనిక్కి చూడరాదా

18.403

146. కప్పురమియ్య గదవోయి కడపరాయ మోవి, కప్పురేల రేచేవు కడపరాయ
18.403

147. మఱచిన పని రేచ మాకేలే, తఱవాతి పనులిట్టే తమకించనెలే.
19.490

148. మంతనాన రేచేటి మఱగుల సొలపులు, యెంతకెంత జవరాల వెట్టు నేర్చుకొంటివే
28.113

149. రేసురేచు : కప్పురమిచ్చితి గాక కవకవ నవ్వితినా, రెప్పల మొక్కితి గాక రేసు రేచేనా.

8.50

## ల

150. లచ్చన వెట్టు : కందువ నింతుల నిట్టే కాగిట బెనగుకొంటా, చెందుచు మోపులపై లచ్చన వెట్టేవు.

13.68

151. లోచు : కాచె బూచెను కాగిట చన్నులు, లోచి చూడకు లోనైతి నీకు
26.58

152. లోను : బలిమి నీ వంతలోనె పై కొనగా లోనాయ, యిలు వెళ్ళరాని యట్టి యిల్లాలు సుమ్మీ

9.248

## వ

153. వంతు :

మంతన మాడ నేనెల్ల మర్మము చొక్కించనొల్ల, వంతుకు తాగూడేటి వరుసే చాలు
26.55

154. వెంగమాడు :

వొద్ద నీవు గూచుండితే వోరచుకో గలగాక, అద్దలించి నిన్ను వెంగమాడ గలనా.

17.67

155. వాకట్టుగట్టు :

వడినెవ్వతో నిన్ను వాకట్టు గట్టుక యింత, ముడి వెట్టి విడిచి తా మొప్పెజేసెగాక
11.563

156. వాములు :

జలజ లోచనులతో సరసము లాడు కొంటా, మొలక నవ్వులను వాములు వేసేవు.

13.68

157. వాలాయించు :

వాలాయించి రాతి గుండె వాడ వౌతయెఱుగుదు, పొలుమాలిన నాయ్యాస పాయ సీదు గాని.

11.45

158. విసువకు : వూడిగాలు సేయవే వొద్ద నే గాచుండవే, వేడుకలు నెరపవే విసువకువే.

16.21.

159. వెగ్గళించు :

సిగ్గరి పెండ్లి కొడుక చెలువరాయ నన్ను, వెగ్గళించ కిక నీవువెస చెలువరాయ

22.108

160. వెట్టపడు :

గట్టున నాచేతలకును గోపగించుకొన నేల, వెట్ట బడి కమ్మటిని వేడుకోనేల

19.493

161. వెట్టిదైవాలు :

పట్టిన నీ చలమిదె బహుళ స్వతంత్రమిదె, వెట్టిదైవాల పనులు మరే లా

4.209

162. వేవేలు తెరగులు :

నీవు నేను నిట్లైతే నిర్మలమే వుండు గాక, వేవేలు తెరగులైతే వేడుయ్యానా

16.319

163. వేసరించు :

వెలది నిన్నటు గూడి వేసరించ గలదా, వలపు గలిగి నంతె వాడికె గాక.

14.449

164. వేసరు :

నేను సేసే చేతలలో నెరుసున్నదా, వీనుల విను మంటేను వేసరేవు గాక.

8.80

165. సంచకరువు :
యింతి కానుకలు నీకు యిచ్చిన సంచకరువు, దొంతులైనని మాకు తోయ వసమా

27.298

166. సటలు : సటల కెవ్వతో నిన్ను చండి సేసె గాకా

11.563

167. సన్న ఎరుగక :
నీయంత సన్నెరుగక నిండుకొని వుండితేను, అయములు గోరనొత్తీ నదె కదవయ్యా

9.161

168. సన్నలు :

కన్నుల తప్పక జూచి కానుకనీకియ్యగాను, సన్నలు సేసి యిట్టే జరయగాను.

13.197

169. సన్నలు :

కన్నవారెల్లా నవ్వేరు కడపరాయ - నాతో, సన్నలేల సేసేవు సారెకడపరాయ

13.302

170. చాలురా నీ సన్నలు నా, కాలు దాకీ గదియకు

17.5

171. కన్నచో శ్రీ వెంకటాద్రి కడపరాయడవై, సన్నల గూడితివింకా జాలు నన్నా మానవు

172. అందరి నడుగవయ్యా అదేమని, సందడి నొకరొకరు సన్నలు సేసేరు.

25.335

173. సరవి : పరగ శ్రీ వేంకటపతి కడపలోన, సరవి గూడె నిక సమ్మతియనవే

19.334

174. సరుగ :

పరవశమై కూడగా భామను శ్రీ వేంకటేశ, సరుగబంతము చెల్లె చాలదా యింక

17.294

175. సరుస :

తిరిగె తిరిగె నదె దేవదేవోత్తముని తేరు, సరుస దేవత లెల్లా జయవెట్టగా

3.93

176. జరవులనే పొద్దు వోయ చాలదా యింక, సరుస ంగడపరాయ చాలదా యింక.

17.294

177. సాజము : సాజపు పచ్చి మాటలు సతితోడ నాడగాను, జాజుకొన పులకించె చాలదాయింక

17.294

178 సారె సారె :

వేడుకతో నాపె నీకు విన్నపాలు సేయగాను, సూడిదగా సారె సారె సొలయగాను.

13.197

179. సావివోవు :

లేవే నే బిలిచితే లెక్క సేసీనా తాను, సావివోయి వుమినాకీ చవుతుమా యింక.

17.44

180. సెలవి నవ్వ :

వేవేలు తమకముల వీడు దోడు లాడితేను, చేవదేర నెంతేసి సెలవి నవ్వేవు.

19.153

181. సెలవి నవ్వినవాడు చెక్కున చెయ్యిడ నేల, నెలకొన్న రాజసమె నెరపు గాక.

19.252

182. సెలవుల నవ్వేవు చేతులు చాచేవు, సళువు , జూపులనె చల్లేవు.

21.139

183. సేసవెట్టు :

సేసవెట్టి కడపలో శ్రీ వెంకటేశ నన్ను. వాసి మీర గూడితివి వద్ద నుంటే జాలును.

19.493

184. సోకనాడు :

కొట్టగొన తలపులు కోరి మొదలికి వచ్చె, చుట్టపు వరుస మించె సోకనాడ నేటికె

26.101.

## 6.2.1 : అపురూప పదబంధాలు

1. గొంటరి ఆపె (10.86)
2. ఉడివోని తమకం (11.29)
3. గద్దరి మాటలు ( 11.91)
4. పంతపు మోనము (11-501)
5. ఎంగిలి వలపు, అంగడివలపు, నివాళి వలపు, దువాళి వలపు, దొంతి వలపు, బంతి వలపు (7.530)
6. కమ్మి వలపు (13.68)
7. కన్నె చన్నులు (13.302)
8. మేడెపు రతులు (13.21)
9. వేవేలు తెరగులు (13.319)
10. వేవేలు తమకములు (19.153)
11. జవ్వన మదము (19.153)
12. కొదలు తిట్లు (21.139)
13. సిగ్గరి పెండ్లికొడుకు (22.108)
14. నిచ్చ కొత్తలు (22.155)
15. కాచె cబూచెను (26.58 )

## 6.3 : సంధులు :

పారు+ఆడన్ = పారాడన్ ( 3.217) :

అంతేశి +అయ్యా = అంతేశయ్యా (7.108)

కడమ + ఏది = కడమేది

నన్నున్ +ఇట్టే = నన్నునిట్టే (7.532)

ఒక్కటే + ఒక్కటే = ఒక్కటొక్కటే ( 8.80)

తోడు + అంటు = తోడంటు (8.148)

సన్న + ఎరగక = సన్నెరగక (9.161)

లోను + ఆయె = లోనాయె

ఒడికము + ఆన = ఒడికాన

చేయి + పట్టు = చేపట్టు (9.248)

గంటు + ఐన = గంటైన (10.86)

తల + తల = తత్తల (11.45)

పంతము + మోనం = పంతపుమానం ( 11.501).

తాము + ఒప్పు = తామొప్పు ( 11.394)

మాకున్ + ఏమి = మాకేమి ( 11.292)

మమ్మ + అంత = మమ్మంత (11.291)

నన్ను + అలమి = నన్నలమి ( 13.68)

ఇంట +ఇంట = ఇంటింట (13. 65)

నిన్ను + ఆపె =నిన్నానె

ఇన్ని + నాళ్ళ = ఇన్నాళ్ల (13.197)

చేతి + అది = చేతిది

ఔను + కాదు + అన = ఔగాదన (14.449)

ఆ + అకె = ఆకె (16.319)

మాట + అది = మాటది

తనకున్ + ఇటు = తనకిటు

రూపు + ఇటు = రూపిటు (19.334)

వాదు + వాదు = వావాదు (17.44)

మాకున్ + ఏలే = మాకేలే (19.490)

నడుమ + నడుమ = నట్టనడుమ

కెంపు + మోవి = కెమ్మోవి (19.493)

కప్పము + ఇవే = కప్పమివే (23.326)

ఇట్లు + ఇంత = ఇట్లింత (25.476)

విడెము + ఒల్ల = విడెమోల్ల (26.55)

కొన + కొన = కొట్టకొన (26.101)

నన్నున్ +ఏలితిని = నన్నేలితివి (24.396)

లోను + ఐతి = లోనైతి

రాపు + అగు = రాపగు (26.58)

బుద్ది + అడిగేవు = బుద్ధడిగేవు (26.264)

నిన్నున్ +అవి + అదుగ = నిన్నవెదుగ (27.298)

వినయము + ఇచ్చగింపు = వినయపుటిచ్చగింపు (28.113)

నన్నున్ + ఏమి = నన్నేమి (27.298)

అప్పటికి + అప్పటికి= అప్పటప్పటికి

వెంగనక + ఓప = వెంగనకోప

జవ్వని + ఆలు = జవరాలు

నీరసము + ఎంచన్ + ఓప = నీరసమెంచనోప (26.264).

## 6.4 : సమాసాలు :

కైవల్య పదవులు - రూపకం - 4.209

కందువ మాటలు- విశేషణ పూర్వ పద కర్మధారయం - 8.148

నివ్వెరగు - విశేషణ పూర్వ పద కర్మధారయం -11.290

చపలచిత్తం -విశేషణ పూర్వ పద కర్మధారయం -21.21

జలజలోచనులు - బహువ్రీహి - 13.68

ఇగురుబోడి - బహువ్రీహి - 28.113

నలువంకలు - ద్విగువు - 25.335

వేవేలు తెరగులు - ద్విగువు - 16.319

చిగురు మోవి - ఉపమాన పూర్వ పద కర్మధారయం -13.357

చిగురు పాదాలు - ఉపమాన పూర్వ పద కర్మధారయం -14.449

పసిడి పాదాలు - ఉపమాన పూర్వ పద కర్మధారయం -16.157

కందర్ప గురుడు - షష్ఠీ తత్పురుషం - 18.472

వలపుల దోమటి - షష్ఠీ తత్పురుషం - 19.153

జవ్వనమదం - షష్ఠీ తత్పురుషం - 19.153

కాయజుకేళి -షష్ఠీ తత్పురుషం -19.334

## 6.5 : క్రియా పదాలు :

కాకుసేయు, పోలించు - (3.90)

చొక్కించు (6.55,58)

ఈదులాడేని, చావనడచీని, దుముకులాడు (6.62)

నెనసితివి - (7.530)

గద్దించ జాలు, కైకొంటివి (7.532)

వేసరేవు, కైకొను (8.80)

లోనాయ, చేవదేరు (9.248) అత్తినే, దూరేరు, పోనీడు -(11.290)

దారణలెక్కు -(13.68)

తారాని - (14.225)

రవ్వసేయు-(14.257)

నారుకొను -(16.21)

వెరవుదేర్చు -(16.157)

వన్నెచూపు - (16.319)

కుమ్మినాను- (17.30)

తేలించి -(17.44)

అద్దలించి,అంగలించి - (17.67)

పదరకు, తనిసితి -(17.295), గరిసించు - (18.403)

కాగిటనించు-(19.252)

కైకొను -(24.396)

ఆడేరు, తిట్టేరు, నవ్వేరు,సేసేరు, వచ్చేరు - (25.335)

సిగ్గువడు, వినగూడు -(27.298)

# ఏడవ అధ్యాయం

# కడప రాయుని కీర్తనలు సంగీత సౌరభం

అష్టాదశానం ఏతసాం విద్యానాం భిన్నవర్త్మనాం
ఆది కర్తా క విస్సా క్షాచ్ఛాల పాణిరితి శ్రుతి :[1]

అని రాజధర్మాన్ని వివరించే చోట మహాభారతం శాంతి పర్వం పెద్దెనిమిది విద్యలలోగాంధర్వం ఒకటని చెప్పబడింది. సంగీతానికి గాంధర్వ వేదమని నామాంతరం. శ్రోత్రానందం, ఆత్మానందం కలిగే విధంగా ముఖ స్వరం నుండి వెలువడే నాదం హృదయ కంఠ శిరస్సుల మంద్ర,మధ్య, తారములనెడి మూడు స్థాయిల పెరిగి బయల్వడి మరలా ఒక్కొక్క స్థాయియందు ఇరవైరెండు శ్రుతులు గా భాగింపబడి, ఆశ్రుతి సమూహంచే స, రి, గ, మ, ప, ద, ని సంకేతాక్షరాలుగా షడ్జ, ఋషభ, గాంధార, మధ్యమ, పంచమ, దైవత, నిషాదాలనెడి ఏడు శుద్ధ స్వరాలచే చిత్తైకాగ్రత కలిగించే విద్యను సంగీత శాస్త్రమంటారు. గానం వలన సర్వజ్ఞుడైన సదాశివుడు, వేణుగానం వలన విష్ణువు, సామగానం వలన చతుర్ముఖుడు, వీణాగానం వలన సరస్వతియు ప్రీతి నొందు చున్నారు. ఈ గానం వైదిక గానం, వ్యాఖ్యాగానం, లౌకిక గానం, కేవల లౌకిక గానం నాలుగు విధాలు.[2] వానిలో సంస్కృత దేశభాషలచే దేవతాస్తుతులుగా, నిబద్ధాలుగా, అనిబద్ధాలుగా గాని చేసెడి గానాన్ని లౌకికగానమంటారు. కేవల సంగీత జ్ఞాన మొక్కటే ధర్మార్థకామ మోక్షాలనిస్తుందని పరమేశ్వర వాక్యమై యుండుటచే చతుర్విధ పురుషార్థాలకు సంగీతమే మోక్ష సాధకమైంది. భగవంతుడు కూడా నా భక్తులు ఎచ్చట గానం చేయుచున్నారో అచట నేను వసించుచున్నాని [3] చెప్పుటచే సంగీతానికి మరింత ప్రాశస్త్యం లభించింది. కాబట్టి కొందరు కవీశ్వరులు తమ సాహిత్యానికి సంగీతాన్ని కూడా జోడించి వాగ్గేయకారులై ఆయోగీశ్వరుని సేవించి తరించినారు. అట్టి వాగ్గేయ కారులలో అన్నమాచార్యులదే అగ్రతాంబూలం.

సమాజంలోని అన్ని విషయాలపై దేశకాల పరిస్థితుల ప్రభావం వున్నట్లు గానే సాహిత్యంతో పాటు సంగీతం కూడా ఆ ప్రభావానికి లోనైంది. ఒకనాడు సంగీతం ఆలయం కేంద్రంగా వృద్ధిచెందగా ఈనాడు 'సభా' కేంద్రంగా వృద్ధి చెందుతూఉంది. నేడు సంగీతమందు సాహిత్యానికి గల స్థానం మునుపటివలె లేదు. పైగా హిందూస్థానీ కర్ణాటక సంగీతం అని యీనాడు విభజింపబడినట్లు ఆనాడు విభజన జరిగి ఉండక పోవచ్చు. భగవంతుని యందు గల తమ మనో భావాల ఆధారంగా ఆ స్వామియందలి

భక్తిని వ్యక్తం చేస్తూ గానం చేయడమే ప్రధానంగా భావించే వారు. అనగా సంగీతాన్ని కేవల మోక్ష సాధనగానే ఊహించి రచనలు చేస్తూ ఉండి ఉండవచ్చు. అందుచే కీర్తనలోని అను పల్లవి, సంకీర్తనలోని పల్లవిలో లీనమై పోయింది. చరణాలు మాత్రం నాలుగు పాదాలతో మూడు ఖండాలైంది. కేవలం రాగాల అవసరమేగానీ, తాళాల అవసరం లేక పోయింది.

అయితే అన్నమయ్య కేవల శాస్త్రీయ సంగీతాన్నే అవలంబనగా చేసికొనక తెలుగు దేశపు ప్రజల జీవితాన్ని, ఆటపాటలను, సుఖదుఃఖాలను, ఒడుదుడుకులను, తెలుగు పడచుల ఆశలను, స్వప్నాలను, వలపు ఒద్దికలను, తెలుగు ప్రేమికుల శృంగార వీరత్వాన్ని నాటి వాడుకలోని రాగాల నాధారంగా (నాటి రాగాలేవో తెలిసి రాలేదని సంగీతజ్ఞుల అభిప్రాయం) ఏలలు, జాజరలు,వెన్నెల పదాలు, లీలలు,లాలి, జోలపాటలు, శోభనాలు. మేలుకొలువులు, దంపుళ్ళు. నలుగులు, తందనాలు, అల్లో నేరేళ్ళు వంటి వాని నెన్నింటినో ప్రయోగించినాడు. తన 'సంకీర్తన లక్షణ గ్రంథంలో' నాటి దేశీగేయాల వివిధరీతులఃను గూర్చి

సరగున్ వృత్తము జాతియంతయు చతుష్పాద ద్విపాదా కృతియున్
వరుస సంకీర్తనముల్ తదాకృతులనే వర్తించు మానంబుతో
దరువుల్ జక్కుల రేకు లేలలును నిద్దంబైన గొబ్బిళ్ళు భా
సుర వాక్యంబులు, చందమామ పదముల్ శోభిల్లు నందంబులై [4]

అని తెలిపినాడు. అంతేగాకుండా ఆగేయాలలో ఉపయోగించదగే భాషను గూర్చి కూడా తెలిపినాడు.

" పురుషోక్తి సంస్కృతంబును
తరుణీ వాక్యమున ప్రాకృతము నీచ వధూ
పరిభాష నితర భాషలు
పరిగిన క్రియ నుచిత భాష పదముల చెల్లున్ [5]

అనగా సంస్కృత నాటకాలలో పురుషులకు సంస్కృతం, స్త్రీలకు ప్రాకృతం, నీచ స్త్రీ పాత్రాదులకు అపభ్రంశం మొదలైన యితర ప్రాకృతాలను వాడియుండినట్లుగా, యక్షగానాలలోను, దరువులలోను,శృంగారంలోను పురుషపాత్రలకు గ్రాంథికం, స్త్రీ పాత్రలకు మృదువైన గ్రామ్యం, ఆటవిక పాత్రలకు సహజమైన మిశ్రితయాస భాషనే వాడాలని శాసించినాడు. అన్నమయ్య పదాలలో నాయకుడెప్పుడూ శ్రీ వేంకటేశ్వరుడే

కాబట్టి ఆయనకు గ్రాంథిక భాష, ఆయనతో సంవాదం చేసే గోపికలకు, చెంచితలకు మిశ్రితమాండలికాలు, స్వీయ, సామాన్య, పరకీయ నాయికలకు యాసతో కూడిన జాను తెనుగును ప్రయోగించాడు. [6]

**7.1 అన్నమయ్య ఉపయోగించిన రాగాలు :** పాల్కురికి సోమనాథుడు (12 వ శతాబ్దం) పండితారాధ్య చరిత్రలో పేర్కొన్న 108 రాగాలలో 20 కి మించి రాగాలు తాళ్ళపాక కవులలో కనిపిస్తున్నాయని, సోమన తర్వాతి కాలంలో కూడా ప్రచారానికి వచ్చిన రాగాలలో కొన్ని తాళ్ళపాక వారి కీర్తనలలో కనబడుచున్నాయని 'తాళ్ళపాక వారి సంగీతం 'అనే ఆధ్యాయంలో శ్రీ రజనీ గారు అన్నమయ్య రాగాలను ఒక పట్టిక రూపంలో సూచించినారు. [7] అయితే అన్నమయ్య వాడిన రాగాలలో చాలా వాటికి రాగస్వరూపాలు తెలియడం లేదని, కొన్ని ఉన్నా వాటి పేర్లు మారివుండవచ్చునని, మరికొన్ని జానపద సంగీతపు పోకడలతోను, కొన్ని నేడు మనం వినుచున్న క్షేత్ర జ్ఞుల పదాలవలె, కొన్ని కేవలం సుగమ, భక్తి,సంగీత ఛాయలలో పాడటానికి అనువుగా నున్నాయని,ఎన్నియో రచనా వైవిధ్యంతో అగుపడుచున్నాయని మంచళ జగన్నాథరావు గారు అనుమానాన్ని వ్యక్తం చేశారు. [8] అందుచేతనే 12 వ శతాబ్దినాటికే జయదేవుడు తన అష్ట పదులకు రాగ, తాళాలను పేర్కొంటూ సంగీత పరిచయం గల వారందరికీ అది ఏ తాళానికి ఒదుగుతుందో తెలిసే విధంగా రచించారు. అష్టపదులతో సమానంగా సంస్కృతంలో కూడా కీర్తనలను రచించిన అన్నమయ్యకు జయదేవుని విషయం తప్పనిసరిగా తెలిసే ఉంటుంది. అయితే ఎందుకు తాళ నిర్దేశం చెయ్య లేదంటే నిబంధ పదాలలోని నడక,తాళ నిర్ణయం బహుశ రసజ్ఞలోక సుపరిచితాలు కాబట్టి కేవల రాగ నామాన్నే పేర్కొని వుండ వచ్చని ఆచార్య గంగప్ప గారభిప్రాయ పడినారు. అయినా నేటి కాలమాన పరిస్థితుల కనుగుణంగా పదాలనెంచుకొని నేటి రాగ లక్షణాల ననుసరించి స్వరపరచడం జరిగిందని కూడా సెలవిచ్చారు. [9] నేటి వరకు లభిస్తున్న కీర్తనలను పరిశీలించిన పిమ్మట అన్నమయ్య తన సంకీర్తనలలో దాదాపు 98 రాగాలను [10] ఉపయోగించినట్లు తెలుస్తున్నది.

అయితే ప్రస్తుత పరిశీలన 'కడపరాయని కీర్తనల' గురించి కాబట్టి అనంతమైన సంకీర్తనా సాహిత్యంలో లభించిన కడప రాయని కీర్తనలలో అన్నమాచార్యులు పయోగించినరాగాలు ఈవిధంగా వున్నాయి. అహిరి, దేసాళం, సామతం, శంకరా భరణం, సౌరాష్ట్రం. మంగళకౌశికి, ధన్నాసి, రామక్రియ, రీతిగౌళ, శ్రీరంగం, పాడి,కేదార గౌళ, బౌళి, శుద్ధవసంతం, మాళవి గౌళ,రేవగుప్తి, సాళంగనాట, సాళంగం,వరాళి, ముఖారి,

దేవగాంధారి, పడవంజరం (ఫలమంజరి,పళవంజరం), హిందోళ వసంతం, నారాయణి, కాంబోది, మధ్య మావతి, హెజ్జిజి, సింధురామ క్రియ,కురంజి, భైరవి, బౌళిరామక్రియ, వంటివి, కాగా కాంబోది, దేసాళం, నారాయణి (నారణి అని నామాంతరం) బౌళి రామ క్రియ, ముఖారి వంటివి అపూర్వరాగాలని, మిగిలినవి యితర ప్రసిద్ధ రాగాలని చెప్పవచ్చు. చివరగా " అన్నమాచార్యుడు నారు పోయని తెలుగు గేయక్షేత్రంలో క్షేత్రయ్య పదోద్యానవనం కాని, త్యాగయ్య కీర్తనా బృందావనం కాని ప్రభవించెడివి కావంటే ఎంత మాత్రం అతియెక్తి కాదు. " [11]

## సూచికలు

1. మహాభారతం - శాంతి పర్వం
2. సంగీత సంప్రదాయ దర్శిని - సంపు .1 - సుబ్బరామదీక్షితులు.
3. నాహంవసామి వైకుంఠే నయోగి హృదయయేరవౌ ।
   మద్భక్తా యత్ర గాయంతే తత్ర తిష్ఠామి నారద ॥ - విష్ణుపురాణం
4. సంకీర్తన లక్షణం
5. సంకీర్తన లక్షణం
6. అన్నమాచార్యుల ఆధ్యాత్మ, శృంగార సంకీర్తనలు (సంగీత నాటక అకాడమి) సంపు .3 పీఠిక - శ్రీ బాలాంత్రపు రజనీ కాంతరావు.
7. ఆంధ్ర వాగ్గేయ కార చరిత్ర - బాలాంత్రపు రజనీ కాంతరావు. పుట. 140
8. అన్నమాచార్యుల అధ్యాత్మ, శృంగార సంకీర్తనలు - పీఠిక (3వ సంపుటం) మంచాళ జగన్నాధరావు.
9. అన్నమాచార్యులు, ప్రముఖ వాగ్గేయకారుల తులనాత్మక అధ్యయనం, ఆచార్య గంగప్ప.
10. అన్నమాచార్య సంకీర్తన సుధ- ఆచార్య గంగప్ప - పుట 193.
11. ఆంధ్ర వాగ్గేయ కార చరిత్రం - శ్రీ బాలంత్రపు రజనీ కాంతరావు -పీఠిక

# ఎనిమిదవ అధ్యాయం

# సమాజంలో అన్నమయ్య కీర్తనల స్థానం

తెలుగు దేశ చరిత్రలో క్రీ.శ. పదిహేనవ శతాబ్ది కాలం చాలా ప్రాముఖ్యతను కలిగి వుంది. ఆ కాలంనాటికి ఉత్తరాన గజపతులు, రాజమహేంద్రవరంలో రెడ్డి రాజులు తెలంగాణాలో బహమనీలు,రాయలసీమలో విజయనగర రాజులు ప్రాబల్యం వహిస్తూ ఉండినారు. వీరందరిలోనూ విజయనగర రాజులకాలానికి ఒక ప్రత్యేకత వుందనవచ్చు. విక్రమశాలురై, సమర్థులై రాజ్య విస్తరణ చేసినట్లు గానే కళలను కూడా పోషించి సాహితీ సమరాంగణా సార్వభౌములని పించుకున్నారు. కళలలో ముఖ్యంగా సంగీత సాహిత్యాలు అనూహ్యంగా అభివృద్ధిని పొందినాయి. సాహిత్యంలో'వేదంబు తెనుగు గావించి సంసార ఖేదంబు మాన్పిన' కృష్ణమాచార్యులు గణబద్ధ ఛందస్సును కాదని, మాత్రాఛందస్సును త్రోసివైచి వ్యావహారిక భాషలో వచన కవితా రీతికి శ్రీ కారం చుట్టి ప్రజాసామాన్యానికి చేరువగా సాహిత్యాన్ని అందించాడు. అది విశ్లేషణా బుద్ధితో అంతస్థులు కల్పించు కొని స్వార్థాన్ని పోషించుకునే చిత్తవృత్తికి స్వస్తి పలికించింది.క్రమేణా అది 'తాళగంధి యన బొగడొంది' సంకీర్తనా కవితా పద్ధతిగా పరిణామం చెందింది. దాన్నా ధారం చేసికొని పదిహేనవ శతాబ్ధపు సాహిత్యాన్ని ప్రబంధ కవిత, నిబంధ కవిత అని రెండు రకాలుగా విభజించుకోవచ్చు [1]. వానిలో, ప్రబంధ కవిత మార్గ కవిత కాగా, నిబంధ కవిత దేశీయతను సంతరించుకొంది. ప్రకృష్టమైన లక్షణాలతో ప్రబంధ కవిత అలరారగా, భావప్రధానమై, చైతన్యస్ఫోరకమై అను భూతి ప్రధానంగా నిబంధ ప్రక్రియ పరిపూరతను సంతరించుకొంది. ఫలితంగా ఆంధ్ర కవితాపితామహులు, పదకవితా పితామహులు వెలశారు. అయితే ప్రబంధ కవిత క్రమేణా సమాజంలోని ఉన్నత వర్గాలకు పరిమితమైంది . నిబంధ కవిత చదువురాని వారికి కూడా వేదాంతాన్ని వెన్నముద్దలా చేసి పూజా హృదయాలలోకి చొచ్చుకొని పోయి అపరిమిత అదరణను పొందింది.

సంగీత పరంగా కూడా ఎనలేని అభివృద్ధిని సాధించిదనే చెప్పవచ్చు. మతంగుని 'బృహద్దేశి', విద్యారణ్య మహర్షి 'సంగీతసారం' రామయ మంత్రి 'స్వరమేళ కళానిధి' దేవనభట్టు'సంగీతముక్తావళి'. గోపతిప్పని తాళదీపిక, లక్ష్మీధరుని 'సంగీత సూర్యోదయం మొదలగునవి ఆ నాటి ప్రసిద్ధశాస్త్ర గ్రంథాలు. [2] అంతేగాక సంగమ వంశస్థుడైన ఇమ్మడి దేవరాయల ఆస్థానం సంస్కృతాంధ్ర కర్ణాట ద్రవిడ కవి పండితుల తోను, పాండిత్య స్పర్ధలతోను, అర్థహీనాలైన రాజస్తుతులతోను, తేనక పాటకాలతోను

(తరాన,తిల్లానలవలె) కూడిన ధ్రువ పదగానాలలో ( నేటిరాగం,తానం, పల్లవి వంటివి) స్పర్ధలుండేవి. సంగమ, సాళువరాజులే కాకుండా వెలమ, కొండవీటి రాజులు కూడా సంగీత సాహిత్యాలను పోషించినారు. రాచకొండ సర్వజ్ఞ సింగభూపాలుడు రసార్ణవ సుధాకరమనే అలంకార గ్రంథాన్ని, సంగీత రత్నాకరానికి 'సుధానిధి' అనే వ్యాఖ్యానాన్ని 'రత్నపాంచాలిక' అనే సంస్కృత నాటకాన్ని రచించిచాడు. ఇక రెడ్డి రాజుల విద్యాధికారి శ్రీనాథుడు 'కవిసార్వభౌముడై' నది ఈ కాలంలోనే. చాటువులలో ద్విపద కవితను దూషించినా తర్వాత 'పల్నాటి వీర చరిత్ర' రాసి దేశి కవితాచార్యుడైనాడు శ్రీనాథుడు. అన్నమాచార్యుల సంకీర్తన లక్షణ గ్రంథంలో అప్పటికీ ప్రమాణికాలైన లక్షణకర్తల గ్రంథాలను, భరతుని నాట్యశాస్త్రంతో కలిపి పేర్కొనడం జరిగింది. అలా శాస్త్ర గ్రంథాలే కాకుండా వాటికి వ్యాఖ్యానాలు కూడా రచింపబడినాయి. అట్టి వానిలో ఇమ్మడి నరసింహరాయల ఆస్థాన పండితుడై అభినవ భరతచార్యుడని బిరుదు వహించిన చతుర కల్లినాథుడు శార్ఙ్గ దేవుని సంగీత రత్నాకరానికి 'కలానిధి' అనే పేరుతో వ్యాఖ్యానాన్ని రచించిచాడు. ఇది అన్ని ప్రాంతాలలో ప్రసిద్ధి చెందింది.

సంగీత పరంగాయింత అభివృద్ధిజరిగినా 'దేశిసంగీతానికే ఎక్కువ ప్రాధాన్య మున్నట్లు అన్నమాచార్య చరిత్ర వల్ల తెలుస్తూంది. కారణం, సామాజికంగా చూసినట్లైతే అన్నమయ్య జనన కాలానికి తెలుగు దేశంలో ఏక ఛత్రాధిపత్యం లేదు. ఉత్తరంలో గజపతులు, తెలంగాణాలో బహమనీలు, రాజ మహేంద్రవరంలో రెడ్డిరాజులు, రాయల సీమలో విజనగర రాజులు పరిపాలన సాగిస్తూ ఉండినారు. విజయనగర రాజలలో వంశపాలన మొదలైంది. అన్నమయ్య నాటికి సాళువ వంశపాలన కొనసాగుతూ ఉండినది. వీరు కర్ణాటకలోని కల్యాణ నగరం నుండి ముస్లీంల దండయాత్ర కాలంలో వలస వచ్చి కర్నూలు, చంద్రగిరి ప్రాంతాలలో ప్రాబల్యం పొంది అక్కడే స్థిరపడి పోయారు. వీరి అసలు పేరేమిటో తెలియదంటారు ప్రఖ్యాత చరిత్ర పరిశోధకులు డా॥ బి.ఎస్.ఎల్. హనుమంతరావుగారు. ఈ సాళువ వంశంలో ముఖ్యుడు నరసింహరాయలు. కుమార కంపరాయలకు కుడిభుజమై 'పరపక్షి సాళువ' అనే బిరుదాన్ని పొందాడు. 'సాళువమంగు 'అనేపేర ప్రసిద్ధుడై చంద్రగిరిని పాలించాడు.[3] అట్టినేపథ్యంలో అన్నమయ్య వంశస్థులు కడప జిల్లా రాజంపేటతాలుకా తాళ్ళపాక గ్రామ వాసులే అయినా తిరుపతినే నివాసం చేసుకున్నారు. తరచూయుద్ధాలు జరుగుతూండడంచే ప్రజలలో అభద్రతా భావం ఏర్పడి శరణాగతితత్త్వం ప్రబలింది. భగవతత్త్వ చింతనకు ప్రాధాన్యత నిచ్చారు. భక్తి

గీతాలు పాడుకొని భజనలు చేయించే భక్త సమూహాల సంఖ్య ఆనాడు అతివేలు.[4] ఆలయాలను కేంద్రంగా చేసికొని సంగీత సాహిత్యాలు విలసిల్లుతూ వచ్చాయి. బ్రహ్మోత్సవాలు, వసంతోత్సవాలు, నితోత్సవాలు జరగడం ఆనాడు నిత్యకృత్యం. గ్రామాల్లో జాతరలు, తిరునాళ్ళు విస్తారంగా జరుగుతూండేవి. అందు పల్లెటూరి జనం ఎక్కువగా బయలాటలు, యక్షగానాలు, ఊరు పేరులేని దేశికవుల గేయాలు దేవోత్సవాలయందు, జాతరలందు ప్రదర్శించెడివారు. వానిలో పేరిణి, గొండ్లి, కోలాటం, గొబ్బి, చిందు వంటి దేశిగాన నృత్యాలు ప్రదర్శితమయ్యేవి.

ఇదిలా వుండగా తమిళదేశంలో పంచకావ్యాలు వెలువడే నాటికే భాషాపరంగా సంస్కృతం ఉచ్చస్థితిలో ఉండినది. పెక్కు ఛందో లంకార గ్రంథాలు వెలిశాయి. మరొక ప్రక్క తమిళం కూడా ఆదరింపబడుతూఉండిన కారణంచే ఆర్య దేశిభేదాలు వ్యాప్తిలోకి వచ్చాయి. కరికాళచోళుని సభా భవనంలో 'మాధవి' అనే వేశ్యతొలుత దేశినాట్యం గావించి, అటు పిమ్మట ఆర్య పద్ధతిలో నృత్యం చేసేదని శిలప్పదిగారం చెప్తోంది. పర్వత ప్రాంతాలలో 'కుఱవ' అనే దేశి నాట్య విశేషంలో సిద్ధహస్తు లైన వారుండినారని, అది 'రాసక్రీడ' వంటిదని సుప్రసిద్ధ విద్వాంసులు రాఘవయ్యంగారు విశ్వసించారు. కొందరు బ్రాహ్మణులు వేదా ధ్యయనం మాని నృత్య గీతాది లలిత కళలను చేపట్టినారు. మతపరంగా శైవ, వైష్ణవ శాఖా భేదాలేర్పడి నాయన్మారుల - అళ్వారుల సంప్రదాయమేర్పడింది. అరువది ముగ్గురు నాయనార్లు పంద్రెడు గురు ఆళ్వారులు భక్తి భావంచే వారి దేవతలను స్తుతించినగీతాలనేకం గ్రంథస్థం గావింప బడినాయి. నా యనారులలో తిరుజ్ఞాన సంబంధుని' తేవారం',తిరునావుక్కరశర్ సుందరమూర్తి, మాణిక్య వాచకర్‌ల గీతాలలో అక్షరరమ్యత గల గీతాలు, శాస్త్ర వైదుష్యం , ఐతిహాసిక పరిజ్ఞానం, నిర్మల భక్తి భావం ప్రస్ఫుటంగా కనపడుతాయి. ప్రత్యేకించి మాణిక్య వాచకుని కృతులలో దేశి కవితా శాఖకు చెందిన అమ్మానై ( అచ్చన గాయలాడు సందర్భంలో స్త్రీలు పాడేపాట ) తెళ్లేణం (గొబ్బిపాటలు), సాళల్ (జోలలు), మొదలైయన వానికి పండిత పామరుల ఆదరాభిమానాలతో మిక్కిలి ప్రచారం లభించింది. ఆశ్వారులలో కూడా ఒకే ఒక్కరు వేలకొలది గీతాలు రచించి నిశ్చల భక్తిభావాన్ని వెలయించారు. అవే తర్వాత 'నాదముని' అనే విష్ణు భక్తునిచే సంకలనం గావింపబడి 'నాలాయిర' మనే దివ్య ప్రబంధమై వైష్ణవ ఆరాధ్య గ్రంథమైంది. [5]

అన్నమయ్య విష్ణు సాక్షాత్కారం పొందే నాటికి దక్షిణ భారతంలో ఈ మార్పులన్నీ జరిగినాయి. ఈ మార్పులతో పాటు విశిష్టాద్వైతం కూడా ప్రాధాన్యత వహించింది. కడప మండలం చుట్టూ అనేక శైవ వైష్ణవాలయాలు సామరస్యంతో తమ వైభవాన్ని చాటుతూ వుండినాయి. [6] చిన్న నాటి నుండి తల్లి దండ్రులతో కలిసి అన్నమయ్య అక్కడక్కడా జరుగుచుండిన ఉత్సవాలకు, జాతరలకు వెళ్తూండేవాడు. ఆ కారణంచే తాను చూసిన, వినిన సంఘటనలచే మిక్కిలి ప్రభావితుడే 'భగ్నకృషీ భగవతా భవంతు' అన్నట్లు భగవతత్త్వ చింతనకు మనసొగ్గి రామానుజుల విశిష్టా ద్వైతం వైపు ఆకర్షితుడైవుంటాడు. సరిగ్గా అదే సమయంలో పాండిత్య ప్రదర్శనకు తావీయక తేలిక పదాలతో కూడిన ' చూర్ణిక' లను రచించిన ప్రథమ సంకీర్తనాచార్యులైన కృష్ణమాచార్యుల వచనాలు ప్రభావితం చేసివుంటాయి. పిమ్మట శఠకోపయతీంద్రుల వద్ద గురూపదేశాన్ని పొంది అనేక దివ్య కీర్తనలను వెలయించి ఉంటాడు. ఆళ్వారులు రచించింది ద్రావిడ వేదమైతే [7] అన్నమాచార్యుల సంకీర్తనలు ఆంధ్రవేదాలని శ్రీ రజనీ కాంతరావు గారభిప్రాయ పడినారు. అప్పటికి సాళువ నరసిహరాయలు రాజంపేట తాలుకా లోని టంగుటూరు దండనాయకుడుగా ఉంటూఉండిన కారణంచే ఆయనకు విజయనగర సింహాసనం దెక్కేలా అనుగ్రహించి పిదప ఆతని ఆస్థాన గాయకుడై అనేక శృంగార కీర్తనలు రచించాడు. అయితే అన్నమయ్య అహోబిలంలో ఉండే రోజులలోనే సాళువ నరసింహరాయలతో పరిచయం కలిగినట్లు, బంగారు జరీవున్న పచ్చడాలు, కెంబట్టు కుళాయిలు, అంగదాలు, ఆతపత్రాలు, వింజామరల జోడు వంటి వానిని రాయలు బహుకరించినట్లు కథనం సాక్ష్యమిస్తోంది. [8]

క్రమేణా రాచరిక వ్యవస్థ ప్రబలిపోవడంచే సాళ్వభూపతిలో మార్పు వచ్చి వుంటుందనే చెప్పాలి. సరిగ్గా అదే సమయంలో ముఖ్యంగా గ్రామ ప్రజలు పడ్తున్న అవస్థలను చూసి మనసు మథన పడి రాచరిక వ్యవస్థ పై విసుగు చెంది శరణాగతి తత్త్వంవైపు ప్రజలను మరలించడానికి జన సామన్య హృదయ రంజకత్వం విజ్ఞానదాయకత్వం, సంస్కరణ, అభ్యుదయ భావోపదేశం, మత ప్రచార భక్తి బోధ,అధ్యాత్మ తత్త్వ విచార ప్రబోధ, ఇహలోక జీవిత విలువలు, స్త్రీ జనోద్ధరణ, మత సామరస్యం, కుల భావ ఖండన, సర్వజన సమానత్వం మొదలగు వానినెన్నింటినో గమ్యంగా పెట్టుకొని,ప్రజలభాషలోనే భావాన్ని విడమర్చి వారికి ఆ ధర్మపరమార్థాన్ని తెలిపి, వారి హృదయాల్లో ఆనందాన్ని, తృప్తిని, గౌరవాన్ని భక్తిని ప్రతిష్ఠింప జేయుదానికి అధ్యాత్మ

కీర్తనలను రచించి ఉంటాడు [9]. అంతేగాక భాషను సులభతరం చేసి, అలతి పదాలతో అనల్ప గూఢ భావనలు కలిగించే విధంగా సామాన్యతను సంతరింప చేస్తూ తెలుగు భాష తీయ్యదనాన్ని చవి చూపించాడు. అందుకే "తెలుగు పదాలను జోడించడంలో తిక్కన్నకు కుడి చేయి అన్నమయ్య. అయన చేతిలో భాష మైనం వలె వంగును. అన్నమయ్యలో కవిత్వం వెదకుట సముద్రానికి ఏతమెత్తుట వంటిదని" [10] కీ.శే. సరస్వతీ పుత్ర పుట్టపర్తి నారాయణాచార్యుల వారు అన్నమయ్యను ప్రశంసించారు. అలగే రాళ్ళపల్లి వారు కూడా అసాధారణ భావన, స్వతంత్ర మధుర ధార, భావాలలోని అసందిగ్ధమైన ఆర్జవం, విషయ వైవిధ్యం అన్నమయ్య కవితలో ప్రధాన గుణ మని అన్నాడు" [11]. ఇంత ప్రత్యేకత కలిగి వుండినా సమకాలికులు మాత్రం అతని కీర్తనలలోని శృంగారాన్ని ఈసడిం చినట్లు 1950 లో ప్రచురితమైన 'గురురాజచరిత్ర' వల్ల తెలియుచున్నది. అందు మాతాపితారుల విట శృంగారాన్ని రచ్చకెక్కించు వాడు స్వతంత్రడు కాజాలడని, ఈవిషయన్ని తిరుపతి తిమ్మప్ప (శ్రీ వేంకటేశ్వర స్వామి) చేతనే పలికింతునని " ఆక్షేఃశిద వైష్ణవాచార్య కన్నమయ్య నిగె" అని అన్నమయ్యను కన్నమయ్యగా పేర్కొనుటను శ్రీ గురుచరిత్ర సాక్ష్యమిస్తోంది. [12] పిమ్మట కాలానుగుణాంగా వచ్చిన మార్పుల దృష్ట్యా కొంతకాలం ఈయన కీర్తనలకు సరైన స్థానం లభింపక అసూర్యంపశ్య లైనాయన వచ్చు.

ఇక ప్రస్తుత కాలానికి వస్తే ప్రజలే ప్రభువులైనారు. సామాజిక జీవనం వేగం పుంజు కుంది. కళలను ఆదరించే వారే కరువయ్యారు. ముఖ్యంగా సంగీత సాహిత్యాల మాటకు వస్తే అవి స్వతంత్రంగా నిలబడలేని స్థాయికి వచ్చాయి. సంగీతంలో అనేక ఆధునిక పోకడలు, సాహిత్యంలో అంగ్ల విద్యాప్రభావంచే అనేక ప్రక్రియలు వెలువడినాయి. ఆ కారణంచే వాటి మనుగడ ప్రశార్థకమైంది.కేవలం ఉదరపోషణార్థమే అయ్యాయి. తిరుణాలలు, జాతరలు, ఉత్సవాలు జరిగినా ఆనాటి కీర్తనా సాహిత్యాన్ని పోషించ లేక పోయాయి. అట్టి తరుణంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారు కీ.శే. శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి, కీ.శే. రాళ్లపల్లి అనంత కృష్ణశర్మ వంటి ప్రముఖుల నేతృత్వంలో కీర్తనలను పరిష్కరింప జేశారు. ఇదంతా కొన్ని దశాబ్ధుల క్రిందటి మాట. క్రమక్రమంగా జనజీవనంవేగం పుంజుకోవడంచే కొంత కాలం అన్నమయ్య కీర్తనలకు గ్రహణం పట్టిందనే చేప్పాలి. అయితే ఇటీవల ప్రకృతి పరంగా కలుగుచున్న మార్పుల దృష్ట్యా, మనుగడ కోసం జరిపే పోరాట దిశలో జన సామాన్యంలో అధ్యాత్మిక భావనలు క్రమేణా పుంజుకుంటూండంచే మరలా మునుపటి వైభవం కలుగుతూందన వచ్చు. ప్రతి యేటా

ప్రముఖుల జయంత్యుత్సవాలు, వర్ధంతులు వీనితో పాటు ఉత్సవాలు నిర్వహింపబడుతూ ప్రజలలో భక్తి భావనలు పెంపొందింపజేయడానికి కృషి చేస్తున్నాయి ఆలయాలు. ఆ కారణంచే మరలా అన్నమయ్య కీర్తనలకు ప్రముఖ స్థానం ఏర్పడింది.


## సూచికలు


1. తెలుగు వాగ్గేయకారులు - డా ॥ ఎస్. గంగప్ప
2. అన్నమాచార్యుల ఆధ్యాత్మ - శృంగార కీర్తనలు (స్వరబద్ధం) సంపుటం - 3 - పీఠిక.
3. సమగ్రాంధ్ర సాహిత్యం - (అరవ సంపుటం) - ఆరుద్ర- పుట. 8
4. తాళ్ళపాక అన్నమయ్య సాహిత్యం - శ్రీ ఇరి వెంటి కృష్ణమూర్తి -తెలుగుసాహిత్యం మరో చూపు. పుట. 118.
5. దక్షిణ భారత సాహిత్యాలు - తమిళ సాహిత్యం - పుట 20.
6. తాళ్ళపాక అన్నమయ్య సంగీత, నృత్య, కళాభిజ్ఞత - డా॥ శారదాపూర్ణ పుట. 201.
7. 'ద్రావిడ వేదం' -తమిళంలో ఆళ్వారులచే రచింపబడిన 4000 కీర్తనలు గల నాలాయిరం అనే దివ్య గ్రంథం.
8. సమగ్రాంధ్ర సాహిత్యం (6 వ సంపుటం) ఆరుద్ర -పుట. 153
9. తాళ్ళపాక అన్నమయ్య సంగీత, నృత్య కళాభిజ్ఞత - డా॥ శొంఠి శారదాపూర్ణ.
10. పదకవితాపితామహుడు అన్నమయ్య - శ్రీ పుట్టపర్తి నారాయణా చార్యులు - తెలుగులో పదకవిత. పుట. 31.
11. పదకవితాపితామహుడు అన్నమయ్య - శ్రీ పుట్టపర్తి - తెలుగులో పదకవిత. పుట. 30
12. అన్నమాచార్యుల ఆధ్యాత్మ శృంగార కీర్తనలు (స్వరబద్ధం) - సంపుటం 3.పీఠిక పుట - 10.

# అనుబంధాలు

# అను బంధం-1

## అన్నమయ్య వంశ వృక్షం




- రేవణూరి తిరుమల కొండయ్య అని 'ఆరుద్ర '
  సమగ్రాంధ్ర సాహిత్యం - సంపు. 6 - 153 పుట.

# <u>అను బంధం-2</u>

అన్నమయ్య జాతక చక్రం

| | | | |
|---|---|---|---|
| కే | ర బు శు | | |
| | | | గు |
| | | | |
| | | ల శ చం | కు .రా |

జననం : “అనుపమ లగ్నంబు నందు వైశాఖ
మున విశాఖను జగంబున నులసిల్ల
జనియించె నన్న మాచార్యుండు”

------- అన్నమాచార్య చరిత్రం -పుట. 9
తాళ్ళపాక చిన తిరు వేంగళ నాథుడు.

శాలివాహన శకం 1330 సర్వధారి నామ సంవత్సరం వైశాఖ శుద్ధ 15.విశాఖ నక్షత్రంలో జననం. అనగా 09.05.1408.ఈ లెక్క ప్రకారమే తి.తి.దే. వారు 1978 నుండి అన్నమయ్య జయంత్యుత్సవాలు నిర్వహిస్తూన్నారు.

1. ఈ తిథిలో జన్మించిన వారికి తులారాశిలో చంద్రుడు, మేషంలో రవి ఉండి ఉంటారు. గురు. బుధ బలంచే ధారాశుద్ధి, కవితావేశం, సంగీత నృత్యాలలో మేళవించి ఉండటం జరుగుతుంది. అంతే గాక 3 గ్రహాలు ఉచ్ఛలో ఉన్నట్లాధారాలున్నాయి. కనుక మేషంలో రవి, కర్కాటకంలో గురుడు, తులో శని ఉండి ఉండాలి.

2. అన్నమయ్య సంకెళ్లచే బంధింపబడినట్లు చారిత్రక ఆధారాలున్నాయి. కనుక వ్యయస్థానమైన కన్యలో కుజ, రాహువుల స్థితియుతుల వల్ల సంభవించి ఉంటుంది

3. కేంద్రే బాణాంగ సంసే శశి ముఖ ధిషణౌదీర్ఘ మాయః ప్రసూతః - అనే శాస్త్ర ప్రమాణాన్ని బట్టి గురు, బుధ, శుక్ర, చంద్రులు కేంద్ర స్థితిలో ఉండటంచే దీర్ఘాయువు కూడింది. అందుకే 95 సం॥లు జీవించారు.

4. చంద్ర శని లగ్నాలకు తప్ప మిగత వానికి కాల సర్పయోగం పట్టడంచే వారి రచనలు మరుగున పడినాయని చెప్పవచ్చు.

5. తృతీయ, షష్ఠాధిపతి గురుడైనందున (14, 15 సం॥ వరకు) అనగా భ్రాతృస్థానాధి పతి యైన గురుడు షష్ఠాధిపతియై ఉచ్ఛలో ఉండటంచే వదినగారి బాధలు, ఇల్లు వదిలి వెళ్ళడాలు తప్పలేదు.

6. కళత్ర స్థానమైన సప్తమంలో శుక్ర, బుధ, రవి ల కలయికచే, దీనికి తోడు కుజ దృష్టి కలగడంచే ఇద్దరు భార్యలుండటం తటస్థించింది.

**సూచన :** పాఠకుల సౌకర్యార్థం డా॥ శౌంరి శారదా పూర్ణ గారి ' అన్నమాచార్యుని సంగీత నృత్య కళాభిజ్ఞత' అనే గ్రంథం నుండి యథా తథంగా పొందుపరచడమైంది.

# అను బంధం-3

## సంకీర్తనల అకారాది సూచిక

| క్రమ సంఖ్య | సంకీర్తన | రాగం | రేకు నెంబరు | సంకీర్తన సంఖ్య | సంపుటం |
|---|---|---|---|---|---|
| 1. | అందరి నడుగవయ్యా | దేసాళం | 1566 | 335 | 25 |
| 2. | అటువంటి వాడవా అద్దో నీవు | సామంతం | 394 | 563 | 11 |
| 3. | ఆదరాని మాటది | శంకరాభరణం | 958 | 334 | 19 |
| 4. | ఇటువంటి వినోదము | బౌళి | 1942 | 190 | 29 |
| 5. | ఇట్టే విచ్చేసీ నతడేలే | సౌరాష్ట్రం | 638 | 225 | 14 |
| 6. | ఇందరు నున్నారు మీతో | మంగళకౌశిక | 570 | 357 | 13 |
| 7. | ఇందిరా నాథుడవు | కేదారగౌళ | 336 | 209 | 4 |
| 8. | ఇద్దరు జాణలే మీరు | వరాళి | 778 | 459 | 16 |
| 9. | ఇన్నాళ్ళు నెఱుగ నైతిమి | ధన్నాసి | 544 | 197 | 13 |
| 10. | ఇప్పుడే విచారించుక | శ్రీ రాగం | 675 | 449 | 14 |
| 11. | ఎక్కడౌ తానెఱుగదు | శంకరాభరణం | 999 | 577 | 19 |
| 12. | ఎఱిగి వుందువుగాని | పాడి | 292 | 248 | 9 |
| 13. | ఎవ్వరితో గొడ వేల | శంకరాభరణం | 370 | 417 | 11 |
| 14. | ఎవ్వరితోనైనా జేయుమీ | బౌళి | 284 | 204 | 9 |
| 15. | ఏమి దప్పిబోయ నీకు | దేసాళం | 728 | 157 | 16 |
| 16. | ఏమీననకున్నవారి నేల | శుద్ధ వసంతం | 755 | 319 | 16 |
| 17. | ఏలేయింతేసి | సౌరాష్ట్రం | 1610 | 55 | 26 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 18. | కంటిని మన్నన లెల్ల | పాడి | 868 | 403 | 18 |
| 19. | కంటిమి నీ సుద్దులెల్ల | దేసాళం | 512 | 68 | 13 |
| 20. | కడపరాయడు నీకు | దేసాళం | 1600 | 476 | 25 |
| 21. | కడమ లెక్కడి | రేవ గుప్తి | 1750 | 298 | 27 |
| 22. | కన్న విన్న వారెల్లా | దేశాక్షి | 217 | 90 | 3 |
| 23. | కన్నుల పండుగ లాయె | సాళంగ నాట | 217 | 93 | 3 |
| 24. | కన్నుల మొక్కేము నీకు | సామంతం | 879 | 472 | 18 |
| 25. | కప్పుర మందు కొంటి | శంకరాభరణం | 561 | 302 | 13 |
| 26. | కలమాట చెప్పే నీతో | పాడి | 1104 | 21 | 21 |
| 27. | కాదనకు నా మాట | సాళంగ నాట | 587 | 458 | 13 |
| 28. | కానీవయ్యా అందుకేమి | శంకరాభరణం | 594 | 500 | 13 |
| 29 | కానీవే తన వేసాలు | శంకరాభరణం | 384 | 501 | 11 |
| 30. | కానీ లేవే అట్టే కానీ లేవే | ఆహిరి | 1221 | 123 | 22 |
| 31. | కానీ వోయి అందుకేమి | దేవగాంధారి | 1355 | 326 | 23 |
| 32. | చెప్పరాని ముచ్చటల | మాళవి గౌళ | 1820 | 113 | 28 |
| 33. | చెల్లె జెల్లె పనులెల్ల | సామంతం | 1617 | 101 | 26 |
| 34. | తొలుత నిన్ను దిట్టే | పడవంజరం | 643 | 257 | 14 |
| 35. | నయగారినీ సుద్దులు | సౌరాష్ట్రం | 118 | 108 | 7 |
| 36. | నామోము చూచి చూచి | రీతిగౌళ | 1645 | 264 | 26 |
| 37. | నిక్కి యెండ దాక | పాడి | 985 | 493 | 19 |
| 38. | నీకేల వెరపు | సామంతం | 277 | 161 | 9 |
| 39. | నేను సేసే చేతలలో | హిందోళ వసంతం | 214 | 80 | 8 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 40. | నేను పరులకు నెల్లా | బౌళిరామక్రియ | 225 | 148 | 8 |
| 41. | నేరిచి నాడన్ని టాను | సింధు రామక్రియ | 944 | 252 | 19 |
| 42. | నేరు పరివైతేను | నారాయణి | 704 | 21 | 16 |
| 43. | ప్రియము చేప్పేదే మేలు | కాంబోది | 1390 | 536 | 23 |
| 44. | పొదిగి మమ్ము రేచక | మధ్యమావతి | 349 | 291 | 11 |
| 45. | మఱచిన పని | సాళంగం | 984 | 490 | 19 |
| 46. | మాట లేల యిక | శంకరాభరణం | 1610 | 58 | 26 |
| 47. | మానవెప్పుడు నీమాయ లెల్లాను | పాడి | 308 | 45 | 11 |
| 48. | మెచ్చ వలదా నీవు | కురంజి | 928 | 153 | 19 |
| 49. | వట్టి సిగ్గులిక నేల | భైరవి | 189 | 350 | 7 |
| 50. | వారి వారి సహజాలు | బౌళి | 1466 | 396 | 24 |
| 51. | వీడె మిందుకోవయ్య | బౌళి | 190 | 532 | 7 |
| 52. | సాకిరి మీరే సుండీ | దేసాళం | 349 | 290 | 11 |
| 53. | సారె నేలే జగడము | రామక్రియ | 1124 | 139 | 21 |
| 54. | సిగ్గరి పెండ్లి కొడుక | భైరవి | 1218 | 108 | 22 |

## పెద్ద తిరుమలాచార్యుని శృంగార సంకీర్తనలు

| క్రమ సంఖ్య | సంకీర్తన | రాగం | రేకు నెంబరు | సంకీర్తన సంఖ్య | సంపుటం |
|---|---|---|---|---|---|
| 1. | ఇన్నిటా దొరవు నీవు | రామక్రియ | - | 67 | 17 |
| 2. | ఏమినీకింత బలువు | రామక్రియ | 84 | 386 | 17 |
| 3. | ఏరా యిప్పుడు నా యెదుట | మాళవిగౌళ | 49 | 295 | 17 |
| 4. | ఏలే తనకు నాకు | దేసాళం | 07 | 44 | 17 |
| 5. | కాంత గలనాడు | రామక్రియ | 49 | 296 | 17 |
| 6. | కాంతుని దప్పక జుచి | ముఖారి | 06 | 30 | 17 |
| 7. | జరపులనే పొద్దు | ఆహిరి | 49 | 294 | 17 |
| 8. | మానరాని మాయలు | హిజ్జిజి | 01 | 05 | 17 |

## చిన్న తిరుమలాచార్యుని శృంగార సంకీర్తనలు

| క్రమ సంఖ్య | సంకీర్తన | రాగం | రేకు నెంబరు | సంకీర్తన సంఖ్య | సంపుటం |
|---|---|---|---|---|---|
| 1. | అయ్యో దయ వలదా | ఆహిరి | 15 | 86 | 10 |
| 2. | చాలు జాలునేనెఅంగనా | శంకరాభరణం | 02 | 07 | |

# అనుబంధం-4

## అకారాది రాగ సూచి :

1. ఆహిరి : 6.62.10.86,17.294,22.123
2. కాంబోది : 23.539
3. కురంజి : 19.153
4. కేదార గౌళ : 4.209
5. దేవగాంధారి :23.326
6. దేశాక్షి :3.90
7. దేశాళం : 11.290, 16.157, 17.44, 25.335, 476.
8. ధన్నాసి : 13.197
9. నారాయణి : 16.21
10. పడవంజరం: 14.257
11. పాడి : 9.248, 11.45, 18.403, 19.493, 19.493, 21.21
12. బౌళి : 7.532, 9.204, 29.190, 24.396
13. బౌళి రామక్రియ : 8.148
14. భైరవి : 7.530,22.108
15. మంగళకైశికి: 13.357
16. మధ్యమావతి: 11.291
17. మాళవిగౌళ : 17.295, 28.113
18. ముఖారి : 17.30
19. రామక్రియ : 17.67, 296, 386, 21.139
20. రీతిగౌళ : 26.264

21. రేవగుప్తి : 27.298

22. వరాళి : 16.459

23. శంకరాభరణం: 10.7, 11.417, 12.501, 13.302, 500, 19.334, 577, 26.58.

24. శుద్ధవసంతం: 16.319

25. శ్రీరాగం : 14.449

26. సామంతం : 9.161, 11.563, 18.472, 26.101

27. సాళంగం : 19.490

28. సాళంగనాట : 2.91, 3.93, 13.458.

29. సింధు రామక్రియ: 19.252

30. సౌరాష్ట్రం : 7.108, 14.225, 26,55

31. హిందోళ వసంతం :8.80

32. హిజ్జిజి : 17.5

## కొన్ని పదాలకు అర్థాలు

అ

అంకెలు = దగ్గరలు

అంగవించు = సాహసం

అంది = సమీపించి

అద్దలించు = హద్దుమీరు

అలము = కౌగిలించు

అతీముతీ = తబ్బిబ్బు

అకె = ఆమె

ఆపె = ఆమె

ఆయము = రహస్యము, అయువుపట్టు

ఇ

ఇక్కువ = స్థానం

ఇయ్యకొను = అంగీకరించు

ఉ

ఉంకు = గౌరవం

ఉంకువ = అంగీకారం

ఉడివోవు = నశించు, తొలగు

ఉదుటున = శీఘ్రము, వెంటనే

ఉప్పతిల్లు = తటస్థించు

ఎ

ఎమ్మె = విలాసం, మనోజ్ఞం, ప్రీతి

ఎర = కోపం

ఎరపరికము = భేదం, అరమరిక

ఏదు = పెరుగు, వృద్ధి, దండిగ

ఏల = ఎందుకు

ఒ

ఒడికము = అందం ,నేర్పు

ఒరయు = పరీక్షించు

ఒళ్ళ = మర్మం

క

కంత = సందు

కందం = ఘనం

కందువ = జాడ, ఏకాంతం

కొంకు = అనుమానం

కడమ = తుద, తక్కువ, కొఱత, అన్యం

కప్పము = కట్నం

కప్పు = నలుపు

కమ్మి= తియ్యని

కవకవ = నవ్వుచప్పుడు

కాక = కోపం

కాకు = నింద, తిరస్కారం

కాంతాళము = సంకోచించు, ఓర్పులేకపోవడం

కాయజుడు = మన్మథుడు

కాయము = స్వభావం

కెరలించు = కోపించు

కేరు = చెలరేగు, గేలిసేయు, తిరస్కరించు

కొటారు = బాధించు

కొద = అనుమానం

గ

గద్దె = సోదె

గద్దతి = చతురుడు

గయ్యాళించు = ధిక్కరించిమాట్లాడు

గరిడి = సన్నిధి

గరిమ = గొప్పతనం, శ్రేష్ఠత

గరువము = అహంభావం

గుది = పూలు

గుదికొను = అతిశయం

ఘటన = ప్రయత్నం

చ

చండి = మిక్కిలి కోపంగల, క్రూరుడు

చెంగలి = సమీపం

చెంగలించు = అతిశయం

చలము = పట్టుదల

చవి = రుచి, ప్రేమ

ఛాయ = నీడ

చిగురు = లేత

చిడుముడి = కోపం, తొట్రుపాటు

చిమ్మిరేగు = చెలరేగు

చేకొను = ఆదరించు

చేగ = సారం, దృఢం

చెలువ = అందం

చేను = పొలం

చొక్కు = పరవశం

త

తక్కు = మోసం

తగులు = ఆసక్తి

తగ్గు = వెలితి

తడవు = వెదకు, నిమురు

తతి =యుక్త సమయం

తమకం = మోహం, తహతహ

తఱి = వెన్న

తాకు = అంటు

తారుకాణము = గుర్తు, దృష్టాంతం

తాలిమి = ఓర్పు, ధైర్యం

తీసివేయు = ఎత్తి వేయు

తుద = అంతం, చేటు

తురుము = వేగం

ద

దండి = సమృద్ధి

దొంతి = వరుస, పరంపర

దారుణ = కలుషాన్ని విరుచునది

దోమటి = బువ్వపు బంతి (అన్నం)

న

ననుపు = సౌందర్యం

నయము = అందం

నాన = సిగ్గు

నాము = మొలక

నిచ్చ = ప్రతిదినం

నివ్వటిల్లు = అతిశయం

నెప్పు = భయం, నేర్పు

నెరతనము = నేర్పరితనం

నేమము = నియమం

ప

పంతం = పౌరుషం, పోటీ

పగటు = లావణ్యం

పదరు = వికసించు

పచ్చి = మఱుగు లేనిది. కొత్తది

పాడి = ధర్మం, వ్యవహారం, స్వభావం

పాయము = యౌవనం

పుడుకు = ఇచ్చు

పురికొను = క్రమ్ము, కవయు

పెనగు = మాఱుపలుకు, కలియు, చుట్టుకొను

పెఱ = ఇతరం

పేరుకొను = పొగడు

పై కొను = కలియు

పొడవు = పెద్ద, ఉన్నతి, గొప్ప

పొలయు = సమీపించు, సంచరించు

పోలు = ఒప్పు

బ

బడి = క్రమం, వెంబడి, కప్పం

బాతి = తత్తరపాటు

బొమ్మ = ప్రతిమ, బిరుదచిహ్నం

భ్రమ = విహారం

మ

మంతనం = రహస్యం, ఏకాంతం

మన్నన = గౌరవం

మలయు = ఉద్రేకం

మారుకొను = నశించు

మెలుత = ఆడుది

మెచ్చు = ప్రీతి

మెఋగు = తళతళయ నెడు కాంతి

మేడెము = శ్రేష్ఠం

మేలు = ప్రేమం, ప్రశంసార్థం, ఉపకృతి

మొగము = ముఖం

మొరము = మ్రోగు,ధ్వనించు

ర

రంగు = సొంపు

రంతు = కలకల ధ్వని

రవ్వ = బాధ, నింద, దూఱు

రాపు = సంఘర్షణ, ఉపద్రవం కలిగించు

రావడి = ఉపద్రవం

రేచకము = ఉపిరి విడుచు

రేచు = పురికొల్పు, రేగజేయు

వ

విందు = అతిథి సత్కారం

వెంగలి = వెఱ్ఱివాడు

వాలాయము = అవశ్యం, అనవరతం

వావాదు = ఉపన్యాసం, వాగుడు స్వభావం

వావి = బంధుత్వం, వరుస

వెగ్గలం = అధికం

వెట్ట = తాపం

వెలి = బాహ్యం

వేడుక = ఇచ్ఛ, వినోదం

వేసరు = విసుగు, నొచ్చుకొను

స

సతము = ఎల్లప్పుడు

సన్నలు = సైగలు

సరవి = క్రమం

సరిత్తు = ప్రవహించు, స్వభావం

సరుగ = వర్ధిల్లు

సళుపు = ఓరచూపు

సొాజము = స్వభావం, సహజం

సొావి = సమయం

సిగ్గరి = శృంగారి

సిగ్గళు = సిగ్గువీడు

సెలవి = పెదవి మూల

సోకనాడు = ఆవేశంతో మాట్లాడు

సోగు = దీర్ఘం,నిడుద

సేస = పాపిట, అక్షతల బొట్టు

# <u>అను బంధం-6</u>

అన్నమయ్య నాడు సందర్శించిన ప్రదేశాలలో కొన్ని



కడప జిల్లా

# ఉపయుక్త గ్రంథావళి

1. అన్నమాచార్య చరిత్ర - తాళ్ళపాక చిన్నన్న

2. అన్నమాచార్య పదకవితలు - మధురభక్తి - డా॥యద్దనపూడి శ్యామల (1998)

3. అన్నమాచార్యులు - ప్రముఖవాగ్గేయ కారులు - తులనాత్మక పరిశీలన (1992) డాఎస్. గంగప్ప

4. అన్నమాచార్య సంకీర్తనలలోని వర్ణనలు (1990) - గుమ్మా సాంబశివరావు.

5. అన్నమాచార్య సంకీర్తన సుధ ( 1995)-డా॥ ఎస్. గంగప్ప

6. అన్నమాచార్యుని సంగీత నృత్య కళాభిజ్ఞత (1998) -డా॥ శౌంరి శారదాపూర్ణ

7. అన్నమాచార్య సాహిత్య కౌముది (1981) - డా ॥ ముట్నూరి సంగమేశం

8. అన్నమయ్య శృంగారసంకీర్తనలు(స్వరసహితం)సంపు.3 మంచాల జగన్నాథరావు

9. అమృతవర్షిణి (1987)- ఐ.వి. సీతాపతి.

10. ఆంధ్ర ప్రబంధాలు - శృంగారం - ప్రయోగాలు ( 1991)-డా॥ బి.జయరాములు.

11. ఆంధ్ర వాగ్గేయ కార చరిత్రం (1958)- డా॥ బాలాంత్రపు రజనీ కాంతరావు.

12. ఆర్షవిజ్ఞాన సర్వస్వం - ప్రథమభాగం (1965)- శీలప్ప రామకృష్ణ శాస్త్రి

13. కడపజిల్లా ఊర్లపేర్లు డా॥ కేతు. విశ్వనాథరెడ్డి

14 కడపజిల్లా చరిత్ర (1968) - సి. బాలిరెడ్డి

15. కడపజిల్లా శాసనాలు - సంస్కృతి చరిత్ర (1995) - డా॥ అవధానం ఉమామహేశ్వర శాస్త్రి.

16. కుమార సంభవం

17. గాన కళాబోధిని (1995) - శ్రీమతి ద్వారకా పార్థసారథి

18. చాటుపద్య మణి మంజరి - వేటూరి ప్రభాకర శాస్త్రి

19. చెళ్ళపిళ్ళరాయ చరిత్ర - పరిష్కర్త - ఆశావాది ప్రకాశరావు

20. తాళ్ళపాక అన్నమయ్య జీవిత చరిత్ర (1997) -డా॥ కేసర్ల వాణి.
21. తాళ్ళపాక కవుల పదకవితలు- భాషావిశేషాలు (1976)- డా॥ వేటూరి ఆనందమూర్తి
22. తాళ్ళపాక వారి పలుకు బడులు (1971) - శ్రీమతి రామలక్ష్మి ఆరుద్ర
23. తాళ్ళపాక పదకవుల సంకీర్తనలు - 1 నుండి 29 సంపుటాలు (1998) -తి.తి.దే. తిరుపతి
24. తెలుగు వాగ్గేయకారులు -డా॥ ఎస్. గంగప్ప
25. తెలుగు సాహిత్యం మరోచూపు - (1981)-డా॥ కె.కె. రంగనాథాచార్యులు.
26. తొలి సమాజ కవులు (1983) -కె.కె. రంగనాథాచార్యులు.
27. తెలుగులో పదకవిత - డా॥ ఎస్ గంగప్ప
28. దక్షిణ భారత సాహిత్యాలు- అకాడమి ప్రచురణ
29. నాట్య శాస్త్రం - పోణంగి అప్పారావు.
30. పద కవితా వైజయంతి (1993) -డా ॥పొన్నా లిలావతి.
31. భీమఖండం - శ్రీనాథుడు.
32. భక్తి రసామృతం (1972) -బొమ్మకంటి శ్రీనివాసా చార్యులు
33. మహాభారతం - శాంతిపర్వం.
34. రసోల్లాసం (1990) -డా॥ జి.వి. సుబ్రమణ్యం
35. వాత్స్యాయన కామసూత్రాలు (1974) - రెంటాలగోపాలకృష్ణ
36. వ్యాస వింశతి - నేతి అనంతరామశాస్త్రి
37. విష్ణుపురాణం - తి.తి.దే.ప్రచురణ
38. వేటూరి వారి పీఠికలు - 2 వ భాగం ( 1990)
39. శృంగార పదములు (1972) - డా॥ వడ్లమూడి గోపాలకృష్ణయ్య
40. శృంగార సంకీర్తనలు - సం. 12 -పాత ప్రచురణ - తి.తి.దే తిరుపతి

41. సంకీర్తన లక్షణం (1935) - తాళ్ళపాక చినతిరుమలయ్య

42. సంగీత సంప్రదాయ దర్శిని - సంపు. 1 (1973) - సుబ్బరామదీక్షితులు

43. సమగాంధ్ర సాహిత్యం - సంపు. 6 - అరుద్ర

44. సారస్వత వ్యాసాలు - సంపు. 1 (1981)

డా॥ జి.వి. సుబ్రమణ్యం - అకాడమీప్రచురణ

45. సారస్వత వ్యాసాలు- సంపు. 5 (1979) - అకాడమీప్రచురణ

46. సాహిత్య చరిత్రలో చర్చనీయాంశాలు(1991)- డా॥ జి.వి. సుబ్రమణ్యం

47. సాహిత్యోపన్యాసాలు- సంపు. 3 (1963)- ఆం.ప్ర.సా.అ. ప్రచురణ

48. స్వయం వ్యక్తక్షేత్రం -సిద్దవటం (2004) - పోతురాజు సుబ్బరాజు

49. క్షేత్రయ్య పదకవితా వైభవం (1974) - డా॥ ఎస్. గంగప్ప.

50. క్షేత్రయ్య పదములు (శృంగార మంజరి) (1950) - విస్సా అప్పారావు.

**సంచికలు :**

1. కడప జిల్లా సమాచార దర్శిని - (1992)

2. కడపపోత్సవ సంచిక -(2003)

3. తెలుగులో పదకవిత (1993)

4. సనాతన సారధి (1980)

5. సాహిత్య సురభి ( ఆచార్య సర్వోత్తమరావు అభినందన సంచిక) (2000)

6. రస నిష్పత్తి వాదాలు - ఉస్మానియా యూనివర్సిటీ దూర విద్యా విభాగం (2003).

# మంగళం

" మదన గురునకును మంగళమూ, మా
మదిలో హరికిని మంగళము
మదరిపు హరునకు మంగళము
చదువుల మూర్తికి జయమంగళమూ"

- శృంగార సంకీర్తన, సంపు. 17 - 287 కీర్తన.

**సమాప్తం**

నీతి కోవిదు లెల్ల నీతిసూత్రము లనగ
తాత్త్వికులెల్ల తత్త్వ పదములనగ
సాహితీ పరులెల్ల రమ్యరసకావ్యములనగ
శృంగారులెల్ల రసగుళికలనగ
భక్తవరులెల్ల భావబంధురములనగ
ముముక్షువులెల్ల మోక్ష ద్వారములనగ
సంగీతజ్ఞులెల్ల నాద శ్రేష్ఠములనగ
జానపదులెల్ల అల జావళీలనగ
పరిపరి విధముల పొగడబడుచుండ
పండించె పదములను ఇల అన్నమయ్య
హరినామాంకితముగ సాహితీ కేదారమున
కవితాపితామహుడై జగద్ధితంబుగన్.

